
'జాతికి జల సౌభాగ్యం కల్పించిన
రోజే నాకు అసలైన పండగ రోజు'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 12+12+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00

సంపుటి: 16
సంచిక: 38

ఆదివారం 30-4-2023

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

వైరల్

కష్టాలే ఇంధనంగా..

నీతా గత జీవితంలోకి తొంగిచూస్తే 'బాధలు' 'కష్టాలు' తప్ప ఏమీ కనిపించనంత చీకటి. నీతా చిన్న వయసులో ఉన్నప్పుడే తల్లి చనిపోయింది. తండ్రి తాగుబోతు. ఆయన పెట్టే హింస భరించలేక అమ్మమ్మ వాళ్ల ఇంటికి పారిపోయి అక్కడే ఉంది. 14 సంవత్సరాల వయసులో 22 ఏళ్ల వ్యక్తితో నీతాకు పెళ్లి జరిగింది. పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడ్డట్టు అయింది.

భర్త తాగుబోతు. రకరకాలుగా హింస పెట్టేవాడు.

భర్త పెట్టే బాధలు భరించలేక అతడి నుంచి వేరుపడింది. ముగ్గురు పిల్లలు తనతో పాటే ఉన్నారు. చిన్నాచితకా పనులు చేస్తూనే ఆగిపోయిన చదువును కొనసాగించింది. పిల్లలతో పాటు చదువుకుంది.

'నీకు ఏ పనీ చేతకాదు' అని భర్త ఎప్పుడూ తిట్టేవాడు. దీన్ని దృష్టిలో పెట్టుకొని స్కూటర్ నడపడం నేర్చుకుంది. ఆ తరువాత వ్యాన్, బస్ డ్రైవింగ్‌లను నేర్చుకుంది.

ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ ఇప్పుడు ముంబయిలో 13 బస్సులకు యజమాని అయింది. ముగ్గురు పిల్లలు బాగా చదువుకుంటున్నారు. కుమారుడు కెనడాలో ఉంటున్నాడు.

స్టోరీ టెల్లింగ్ ప్లాట్‌ఫామ్ 'హ్యూమన్స్ ఆఫ్ బాంబే' నీతా స్టోరీని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. ఆన్‌లైన్‌లో ఈ ఇన్‌స్పైరింగ్ స్టోరీ వైరల్‌గా మారింది.

'నేను ఎన్నోసార్లు నీతా ట్రావెల్ బస్సులలో ప్రయాణం చేశాను. ఆమె వెనుక ఇన్ని కష్టాలు ఉన్నాయని తెలియదు. ఎంతోమంది మహిళలకు స్ఫూర్తిని ఇచ్చే స్టోరీ ఇది' అని ఇన్‌స్టాగ్రామ్ యూజర్ ఒకరు స్పందించారు.



బ్లాక్ అండ్ వైట్ డేస్... ఎంత బంగారమో!

కేబుల్ ఛానల్స్, ఆన్‌లైన్ స్ట్రీమింగ్ సర్వీసులకు ముందు వినోదానికి దూరదర్శన్ పెద్ద దిక్కు. దూరదర్శన్‌కు, ప్రేక్షకులకు మధ్య దూరం పెరిగినా ఆ నాస్టాల్జియాకు మాత్రం దూరం కాలేదు. దీనికి ఉదాహరణ వైరల్ అయిన ఈ వీడియో.

'అల్బేల' సినిమాలోని 'షోల జో బడ్కే' పాటను హార్మోనియం వాయిస్తూ సి.రామచంద్ర, కవితా కృష్ణమూర్తితో కలిసి పాడుతున్న బ్లాక్ అండ్ వైట్‌కు సంబంధించిన వీడియోను నటి హేమమాలిని పరిచయం చేస్తున్న దూరదర్శన్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఒకరకంగా చెప్పాలంటే ఈ వీడియో నెటిజనులను టైమ్‌మిషన్‌లో బ్లాక్ అండ్ వైట్ జమానాలోకి తీసుకువెళ్లింది.

ఆరోజుల్లో దూరదర్శన్‌లో తమకు నచ్చిన కార్యక్రమాలతోపాటు 'మహా... భారత్' అనే టైటిల్ సాంగ్ వినిపించగానే తాము రెక్కలు కట్టుకొని టీవీల ముందు వాలిన దృశ్యాలను కూడా నెటిజనులు గుర్తుతెచ్చుకున్నారు. ఈ వీడియోను 'గోల్డ్' అండ్ 'ప్యూర్' అని ఆకాశానికెత్తారు నెటిజనులు.



సంగీతానికి సరిహద్దులు లేవోయ్!

దేశానికి సరిహద్దులు ఉండొచ్చుగానీ సంగీతానికి ఉండవు అని మరోసారి గుర్తు చేసిన ఈ వీడియో అంతర్జాలంలో వైరల్ అవుతూ 'ఆహా' అనిపిస్తోంది.

విషయం ఏమనగా...

భారతీయ యువతి ఒకరు లండన్‌లోని బిగ్‌బెన్(గ్రేట్ బెల్ ఆఫ్ ది గ్రేట్ క్లాక్ ఆఫ్ వెస్ట్ మినిస్టర్)కు సమీపంలో బాలీవుడ్ సినిమా 'క్వీన్'లోని 'లండన్ తుమ్మదా' పాటకు డ్యాన్స్ చేయడం మొదలుపెట్టింది.



చుట్టుపక్కల జనాలు గుంపులుగా చేరి ఆ డాన్స్‌ను ఆసక్తితో చూడడం మొదలుపెట్టారు. సీన్ ఇదే అయితే ఈ సీన్ గురించి చెప్పడానికి అంత సీన్ ఉండేది కాదు.

అయితే హిందీ భాషలో ఒక్క ముక్క కూడా అర్థం కాని ఆ జనాలు యువతితోపాటు డ్యాన్స్ చేయడం కోసం కాలు కదపడమే విషయం. .

'ఇలాంటి దృశ్యాన్ని లండన్‌లో మాత్రమే చూడగలం' అనే కాప్షన్‌తో ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఈ వీడియో వైరల్ అయింది.

డీఐవై లేడీ

'డూ ఇట్ యువర్ సెల్ఫ్' (డిఐవై) పాలసీని అనుసరిస్తే ఏమొస్తుంది? మెదడుకు పనిదొరుకుతుంది. షార్ప్ అవుతుంది.

తనను తాను 'డీఐవై లేడీ'గా పిలుచుకునే నటి, కంటెంట్ క్రియేటర్ శ్వేతా మహదిక్ పాత ఖాళీ రైస్ బ్యాగును స్టైలిష్ హ్యాండ్‌బ్యాగ్‌గా మలిచింది. కత్తిరింపు నుంచి మెషీన్‌పై కుట్టువరకు అన్నీ తానే స్వయంగా చేసింది. ఈ అందమైన బ్యాగ్‌కు గోల్డెన్‌కలర్ చైన్ జత చేసి 'అప్‌క్లచ్‌డ్ బ్యాగ్' అని నామకరణం చేసింది.

బ్యాగు తయారీ ప్రక్రియకు సంబంధించిన వీడియోను శ్వేతా మహదిక్ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేస్తే వైరల్ అయింది.

బాలీవుడ్ ప్రముఖ నటి ఉర్ఫీ జావెద్, శ్వేతా మహదిక్‌ను ప్రశంసలతో ముంచెత్తింది.

నెటిజనులు రకరకాల కామెంట్స్‌తో భారీగా స్పందించారు. వాటిలో మచ్చుకు మూడు...

'ఇట్స్ రాకింగ్'

'మీకు ఎన్విరాన్‌మెంట్ ఫ్రెండ్లీ ఆర్టిస్ట్ అవార్డ్ తప్పనిసరిగా ఇవ్వాలి'

'మీ వీడియో చూసి ఇప్పటికే రెండు హ్యాండ్ బ్యాగ్‌లు తయారుచేశాను.'



5 టు 95



మానవ పరిణామక్రమం లాగే మనిషి వయసుకు సంబంధించిన రూప పరిణామక్రమం కూడా ఆసక్తికరమే.

అయిదు సంవత్సరాల వయసు ఉన్న బాలిక 95 ఏళ్ల వృద్ధురాలు అయ్యేక్రమంలో ఎన్ని రూపాల్లో కనిపిస్తుందో చూపే ఈ వీడియో వైరల్ అవుతోంది.

పారిశ్రామిక దిగ్గజం ఆనంద్ మహీంద్రా ఈ హైపర్ రియలిస్టిక్ ఏఐ జనరేటెడ్ వీడియో క్లిప్‌ను ట్విట్టర్‌లో పోస్ట్ చేస్తే 1.8 లక్షల వ్యూస్ వచ్చాయి. బోలెడు లైక్‌లు వచ్చాయి.

'మా అమ్మ వయసు 72 సంవత్సరాలు. ఆమె పన్నెండేళ్ల వయసులో ఉన్నప్పుడు దిగిన ఫొటో మా ఇంట్లో ఉంది. ఆ ఫొటోను, అమ్మను చూసినప్పుడల్లా ఈ ఇద్దరూ నిజంగా ఒకరేనా? లేకపోతే వయసు ఆధారంగా కొత్త వ్యక్తులు ఆ వ్యక్తిలోకి వస్తుంటారా!' అనే ధర్మసందేహాన్ని వెలిబుచ్చాడు ఒక నెటిజనుడు.

ఈ సందేహం మాట ఎలా ఉన్నా 'ఈ హైపర్ రియాలిటీ ఏఐ టెక్నాలజీతో 95 ఏళ్ల వయసులో నేను ఎలా ఉంటానో చూసుకోవాలని ఉంది' అని సందడి చేస్తున్న నెటిజనుల సంఖ్యే ఎక్కువ.

మెడి టిప్: సర్కేడియన్ రిథమ్ సక్రమంగా ఉండటం కోసం...

రాత్రి నిర్ణీత వేళకు మంచి నిద్ర పట్టి... ఉదయం మళ్లీ అదే సమయానికి నిద్రలేవడం అనేది సక్రమంగా కొనసాగడానికి మెదడులో సర్కేడియన్ రిథమ్ అనే ఓ క్రమబద్ధమైన ప్రక్రియ నడుస్తూ ఉంటుంది. ఈ రిథమ్ దెబ్బతినడం వల్ల నిద్రలేమితో పాటు పనిమీద దృష్టి కేంద్రీకరించలేకపోవడం, గుండెజబ్బులు, మెదడు పనితీరులో మార్పులు వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలూ కనిపిస్తాయి. ఇవి రాకుండా ఉండటానికి నిపుణులు చెబుతున్న కొన్ని జాగ్రత్తలివి...

- రాత్రి భోజనం కాస్త త్వరగా రోజూ అదే సమయానికి తినేయాలి. రాత్రి భోజనం కాస్తంత తేలిగ్గా ఉండటం మంచిది.
- నాణ్యమైన నిద్ర కోసం స్లీప్ హైజీన్ పాటించాలి. నిద్రరాకపోయినా... అదే టైముకు నిద్రను అలవాటు చేసేందుకు రోజూ అదే వేళకు పక్క మీదికి చేరడం, ఉదయం సక్రమంగా దాదాపుగా నిర్ణీత వేళకు నిద్రలేకవడానికి ప్రయత్నించడం చేయాలి.
- గదిలో కాంతి బాగా ఎక్కువగా లేకుండా చూసుకోవాలి. కాంతి బాగా తక్కువగా ఉన్నప్పుడే మెలటోనిన్ అనే నిద్రకు అవసరమైన హార్మోన్ స్రవిస్తుంది.
- రాత్రి నిద్రకు ఉపక్రమించే ముందు కెఫీన్ ఎక్కువగా ఉండే కాఫీ, కూల్‌డ్రింక్స్ లాంటి ద్రవాహారాలకు, నికోటిన్, ఆల్కహాల్ వంటి వాటికి దూరంగా ఉండాలి.

ఆటిజమ్ అండ్ ఏడీహెచ్‌డీ అంటే..?

ఆటిజమ్ అనే సమస్య, అటెన్షన్ డెఫిసిట్ హైపర్ యాక్టివ్ డిజార్డర్ (ఏడీహెచ్‌డీ)... ఈ రెండూ చిన్నపిల్లల్లో కనిపించే మానసిక సమస్యలు. ఈ రెండింటి మధ్య సాధారణ పోలిక ఉండే అంశం ఏమిటంటే... ఈ కండిషన్స్ రెండింటిలోనూ పిల్లలు చాలా ఎక్కువ చురుగ్గా ఉంటారు. ఈ అతి చురుకుదనంతో కొంతమంది ఈ రెండింటినీ కలిపి చెబుతూ ఆటిజమ్ అండ్ ఏడీహెచ్‌డీ అంటూ ఉంటారుగానీ... వీటి మధ్య స్పష్టమైన తేడా ఉంటుంది.

పిల్లల ప్రవర్తనపై ప్రభావం చూపే ఈ రెండింటి గురించి సమాచారంతో పాటు వీటి మధ్య తేడాలేమిటో కూడా తెలిపే కథనం ఇది.



ఆటిజమ్ అంటే...

ఆటిజమ్ ఉన్న పిల్లల్లో అతిచురుకుదనం ఉంటుంది గానీ వారిలో ఏదైనా పనిచేసేప్పుడు ఆ లక్ష్యం చివరివరకూ వారి సంకల్పం స్థిరంగా ఉండదు. ఈ అతి చురుకుదనం మినహా తెలివితేటల్లోనూ అంతగా మెరుగుదల ఉన్నట్లు కనిపించదు. ఆటిజమ్‌తో బాధపడే పిల్లలు ఎదుటివారితో నేరుగా కళ్లలోకి చూస్తూ మాట్లాడలేరు. ఆ మాట్లాడటంలోనూ కొన్ని సమస్యలు (స్పీచ్ ప్రాబ్లమ్స్) ఉండవచ్చు. ఉదాహరణకు తాము నేర్చుకున్న పదాన్ని అదేపనిగా మాటిమాటికీ దాన్నే ఉచ్చరిస్తూ ఉంటారు. పైగా దాన్ని అర్థం చేసుకుని మాట్లాడరు సరికదా పదే పదే దాన్నే వల్లెవేస్తుంటారు. ఆటిజమ్ ఉన్న పిల్లలకు తమ చుట్టూ ఉన్న మనుష్యులూ, వాళ్ల వ్యవహారాలపై ఎలాంటి ఆసక్తీ ఉండదు. తోటి పిల్లలతో ఆడుకోవడంలోనూ అనాసక్తంగా ఉంటారు. ఏదో లోకంలో ఉన్నట్లుగా ఉంటారు. సామాజిక అనుబంధాలను కలిగి ఉండరు. ఆ వయసు వాళ్లతో పోలిస్తే సోషలైజింగ్ స్కిల్స్ చాలా తక్కువ.

ఏడీహెచ్‌డీ అంటే...

ముందుగా చెప్పుకున్నట్లుగా ఏడీహెచ్‌డీ ఉన్న చిన్నారులు కూడా అతి చురుగ్గానే ఉంటాడు. కొత్త విషయాన్ని చాలా వేగంగా నేర్చుకోగలరు. కానీ ఏ విషయంపైనా దృష్టి కేంద్రీకరించి, దాని మీదే ఫోకస్డ్‌గా ఉండలేరు. ఇవన్నీ చూసే తల్లిదండ్రులకు వారు స్కూల్లో పాఠాలపైన దృష్టి కేంద్రీకరించడం లేదనే విషయాన్ని మాత్రమే ఫిర్యాదు చేస్తుంటారు. అయితే ఏడీహెచ్‌డీ అనేది జ్ఞాపకశక్తికి సంబంధించిన సమస్య కాదు. సమస్యల్లా దీనితో బాధపడే పిల్లలకు ఏ విషయంపైనా నిర్దిష్టంగా చాలాసేపు దృష్టి కేంద్రీకరించలేరు. కానీ నిజానికి ఇంట్లోని విషయాలూ, బయటి అంశాలూ, స్కూల్లోని అంశాలను చాలా చురుగ్గా, త్వరగా నేర్చుకోగలరు. ఆటిజమ్ పిల్లలతో పోలిస్తే వీళ్ల తెలివితేటలు ఎక్కువ. దాదాపుగా నార్మల్. వీళ్ల అతి చురుకుదనమే వీళ్ల సమస్య. ఉదాహరణకు మైకెల్ ఫెల్ప్స్ అనే పిల్లాడికి ఏడీహెచ్‌డీ ఉండటంతో అతడి అతి చురుకుదనం భరించలేని తల్లిదండ్రులు అతడిని స్విమ్మింగ్ ప్రాక్టీస్ చేయించడం మొదలుపెట్టారు. ఎంత ఆడినా అలసిపోని అతడి ధోరణికి నీళ్లలో స్విమ్మింగ్ చేయించడమే సరైనదని వారు భావించారు. అలా ఈత ప్రాక్టీస్ చేసిన అతడు తన క్రీడాజీవితంలో ఒలింపిక్స్‌తో సహా 28 మెడల్స్ సాధించాడు. కాబట్టి ఒకవేళ ఏడీహెచ్‌డీ ఉన్నప్పటికీ నిరాశ చెందాల్సిన అవసరం లేదు.

నిర్ధారణ/చికిత్స :

కొన్ని పరీక్షలు, సైకలాజికల్ ఇవాల్యుయేషన్ ద్వారా డాక్టర్లు ఈ సమస్యలను నిర్ధారణ చేస్తారు. ఒకసారి సమస్య నిర్ధారణ అయ్యాక పిల్లలకు తరచూ తగిన ఫాలోఅప్‌తో కూడిన వైద్య చికిత్సలు అవసరం. ఇక ఆటిజమ్ ఉన్న పిల్లలకు స్పెషల్ స్కూల్స్ ద్వారా చదువు చెప్పించడం చాలావరకు ప్రయోజనాన్నిస్తుంది.



డాక్టర్ శ్రీకాంత్ దోమల
కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్
రెయిన్‌బో చిల్డ్రెన్స్ హాస్పిటల్స్, విజయవాడ
ఫోన్స్: 8882 593 593, 97030 57701
www.rainbowhospitals.in

హెల్త్

బర్న్ ఔట్ సిండ్రోమ్ & మూన్‌లైటింగ్ అంటే..?



లక్షణాలు

* తీవ్రమైన నిస్సత్తువ. * పని పైన ఆసక్తి లేకపోవడం * పని మీద దృష్టి కేంద్రీకరించలేకపోవడం * వృత్తికి సంబంధించిన ప్రతి అంశంలోనూ ప్రతికూల ధోరణి (నెగెటివిజమ్) * భవిష్యత్తు గురించి నిరాశాజనకంగా ఆలోచించడం * తనను తాను ప్రోత్సహించుకుని, పని చేయడానికి పురిగొల్పుకునే ధోరణి (మోటివేటెడ్‌గా) లేకపోవడం.

విపరీతంగా ఆలోచించినప్పుడు బుర్ర వేడెక్కిపోయింది అంటుండటం సాధారణం. మరి అంతకంటే ఎక్కువ తీవ్రతతో కూడిన ఒత్తిడితో పని చేస్తుంటే దాన్ని కాలిపోవడంతో పోల్చవచ్చా అంటే అవునంటున్నారు వైద్యనిపుణులు. నియంత్రణ ఏమాత్రం లేకుండా, తీవ్ర ఒత్తిడితో పనిచేస్తే కలిగే దుష్ప్రభావాలను "బర్న్ ఔట్ సిండ్రోమ్"గా చెబుతున్నారు. దీనికి ఒకింత తీవ్రత ఎక్కువగా ఉన్న మరో స్థితి కూడా ఉంది. దాని పేరే 'మూన్‌లైటింగ్' ఎఫెక్ట్. ఈ మాటలిప్పుడు మరింత ప్రాచుర్యంలోకి రావడానికి కారణం ఉంది. కోవిడ్ సమయంలో లాక్‌డౌన్ విధించడంతో కొన్ని వృత్తులవారు... ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, ఆమాటకొస్తే డాక్టర్లు, నర్సుల వంటి వారూ ఈ 'బర్న్ ఔట్ సిండ్రోమ్', 'మూన్ లైట్ ఎఫెక్ట్' బారిన పడ్డట్లుగా అధ్యయనాల్లో తేలడంతో వాటి ప్రభావమిప్పుడు చర్చనీయాంశమైంది. 'బర్న్ ఔట్ సిండ్రోమ్', 'మూన్ లైట్ ఎఫెక్ట్‌'పై అవగాహన కల్పించే కథనమిది.

లాక్‌డౌన్ లేని సమయంలో సాఫ్ట్‌వేర్ వృత్తుల వారు ఎవరి ఆఫీసుల్లో వారు... వారి సంస్థకు చెందిన పనులు చేసుకునేవారు. లాక్‌డౌన్ విధించాక ఇంట్లోనే ఉండి పనిచేసుకోవచ్చనే వెసులుబాటు రావడంతో... కొంతమంది సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్స్ ఒకటి కంటే ఎక్కువ సంస్థల నుంచి పనులు స్వీకరించి పనిచేయడం మొదలుపెట్టారు. మామూలుగానే ఒత్తిడితో కూడిన వృత్తి... దానికి తోడు మరిన్ని సంస్థలకు పనిచేయాల్సి రావడంతో ఏర్పడ్డ అదనపు ఒత్తిడి కారణంగా 'బర్న్ ఔట్ సిండ్రోమ్'కు గురికావడం ఎక్కువయ్యింది. ఒక సంస్థకు తెలియకుండా మరొక సంస్థలో పనిచేస్తూ... ఒకటి కంటే ఎక్కువ సంస్థలకు చెందిన కార్యకలాపాలు నిర్వహించడంతో... అనూహ్యంగా పెరిగిపోయిన తీవ్రమైన ఒత్తిడిని 'మూన్‌లైట్ ఎఫెక్ట్'గా వైద్యులు పేర్కొంటున్నారు. వీటివల్ల మెదడులో అనూహ్యపరిణామాలు చోటు చేసుకుంటున్నట్లు వెల్లడిస్తున్నారు. దీని ఫలితంగా చాలామంది ఉద్యోగాలనూ, ఉపాధిని కోల్పోవడమూ జరిగిందంటే దీని తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.

'బర్న్‌ఔట్' తాలూకు తీవ్రతలూ - దశలు...

ఈ దుష్ప్రభావల తీవ్రత... ఒకేసారి కాకుండా దశలవారీగా కనిపిస్తుంది. అవే...

1. **హనీమూన్ ఫేజ్ :** పని పెరిగినప్పటికీ అదనపు ఆదాయం సమకూరుతుండటం, డబ్బు కళ్లబడుతుండటంతో మొదట్లో చాలా ప్రోత్సాహకరంగా, హాయిగా, ఆనందంగా ఉంటుంది. అందుకే దీన్ని 'హనీమూన్ ఫేజ్'గా చెబుతారు.
2. **అర్లీ స్ట్రెస్ ఫేజ్ :** ఒత్తిడి తాలూకు మొదటి దశ ఇది.
3. **క్రానిక్ స్ట్రెస్ ఫేజ్ :** ఒత్తిడి మొదటి దశ దాటిపోయి... ఎల్లప్పుడూ అదే ఒత్తిడితో ఉండటం జరుగుతుంది. అందుకే దీన్ని 'క్రానిక్ స్ట్రెస్ ఫేజ్'గా చెబుతారు.
4. **ఎస్టాబ్లిష్‌డ్ బర్న్ ఔట్ :** నిత్యం ఒత్తిడి కారణంగా కనిపించే దుష్ప్రభావాలు స్పష్టంగా వెల్లడవుతూ ఉండటం (ఎస్టాబ్లిష్ అవుతుండటం) వల్ల దీన్ని ఈ పేరుతో పిలుస్తారు.
5. **హ్యాబిచ్యువల్ బర్న్ ఔట్ :** నిత్యం కనిపించే ఒత్తిడికి పూర్తిగా అలవాటు పడిపోయి, దాన్లోంచి తప్పించుకోలేక, ఒప్పుకున్న పనినుంచి తప్పుకోలేక ఒకరకమైన నిస్పృహకూ, నిరాసక్తతకూ లోనుకావడాన్ని 'హ్యాబిచ్యువల్ బర్న్ ఔట్' దశగా చెప్పవచ్చు. పైగా ఈ దశలన్నీ వ్యక్తుల్లో మంచి అభివృద్ధికి తోడ్పడే కీలకమైన వయసులో అంటే 30 నుంచి 35 ఏళ్ల మధ్యన కలగడంతో తీవ్రమైన నిరాశ, నిస్పృహలకు లోనుకావడంతో ఆ కుటుంబం అతలాకుతలం కావడం, ఛిన్నాభిన్నమైపోవడం లాంటి పరిణామాలు సంభవిస్తుంటాయి.

మెదడుపైనా దుష్ప్రభావాలు

ప్రీ-ఫ్రంటల్ కార్టెక్స్ ప్రాంతంలో : బర్న్ ఔట్ కారణంగా మెదడులోని ప్రీ-ఫ్రంటల్ కార్టెక్స్ ప్రాంతంలోని 'గ్రే మ్యాటర్' బాగా పలచబారినట్లు ఇటీవలి తాజా పరిశోధనలు చెబుతున్నాయి. దీని కారణంగా జ్ఞాపకశక్తి బాగా తగ్గడం, ఏ విషయాన్నైనా సమగ్రంగా ఆకళింపు చేసుకోవడంలో లోపాలు, చేసిన తప్పిదాలే మళ్లీ మళ్లీ చేయడం, కొత్త విషయాలు నేర్చుకోవడంలో నైపుణ్యాలు తగ్గడం వంటి లోపాలు కనిపించాయి.

టెంపోరల్ లోబ్ ప్రాంతంలో : మెదడులోని మధ్య (మీడియల్) టెంపోరల్ లోబ్ అనే చోట బాదం కాయ ఆకృతిలో 'ఎమిగ్డలా' అనే ఓ ప్రదేశం ఉంటుంది. (నిజానికి గ్రీకు భాషలో ఎమిగ్డలే అంటే బాదం కాయ అనే అర్థం. అందుకే దానికా పేరు). భయాలూ, ఆందోళనల్లాంటి అనేక ఉద్వేగాలకు కారణమయ్యే, ఆవిర్భవించే ప్రదేశమది. బర్న్ ఔట్‌కు లోనైన వారిని పరిశీలించినప్పుడు వాళ్లలో 'అమిగ్డలా' బలంగా మారినట్లు తేలింది. ఫలితంగా తమ చుట్టూ ఉన్న ప్రపంచమంతా భయంకరంగా అనిపించడం లాంటి అనుభవాలకు గురిచేస్తుందన్న మాట. ఒకవైపు గ్రేమ్యాటర్ పలచబారడం, మరోవైపు ఎమిగ్డలా బలపడటం... ఈ రెండింటి మధ్య సమన్వయం లేకపోవడంతో బర్న్‌ఔట్ తీవ్రత మరింతగా పెరుగుతోంది.


ఎవరిలో ఎక్కువంటే...

సాఫ్ట్‌వేర్ ఉద్యోగులే కాకుండా, కోవిడ్ సమయంలో కీలకమైన బాధ్యతలు నిర్వహించిన వైద్యవర్గాలూ 'బర్న్ ఔట్ సిండ్రోమ్'కు గురికావడం ఆసక్తికరమైన అంశం. గణాంకాల్ని చూసినప్పుడు ఈ వైద్యవర్గాల్లోనూ ఎమర్జెన్సీ వైద్య విభాగాల్లో పనిచేసేవారు 65%, కార్డియాలజీ విభాగానికి చెందిన వారు 43%, న్యూరోసర్జరీ విభాగాల్లో పనిచేసే వైద్యుల్లో 21% మంది దీని బారిన పడ్డారని తేలింది. వీళ్లే కాదు... ఫాస్ట్‌ఫుడ్ డెలివరీ వర్కర్లు, ట్రాఫిక్ పోలీసులు, ఫైర్ ఫైటర్లూ దీనికి గురవుతుంటారు. మహిళలు దీని బారిన ఎక్కువగా పడుతుంటారు. దీనికి తోడు వ్యాయామం చేయని వాళ్లూ, ఊబకాయం ఉన్నవారూ, ఒంటరివాళ్లూ, బాగా ఎక్కువగా ఆల్కహాల్ తాగేవారిలోనూ బర్న్ ఔట్ సిండ్రోమ్ బారిన పడే అవకాశాలు మరీ ఎక్కువ.


మూన్‌లైటింగ్ ఎఫెక్ట్ అంటే...

తక్కువ సమయంలో ఎక్కువ ఆదాయం పెంచుకోవాలనే కోరికతో, ఎలాగూ తమపై ఆఫీసు నిఘా ఉండదు కాబట్టి పలుచోట్ల పనులను ఒప్పుకున్నవారు మరింత ఎక్కువ ఒత్తిడికి గురికావడాన్ని 'మూన్‌లైటింగ్ ఎఫెక్ట్' అంటారు. మామూలుగా మనం పగలు పనిచేస్తుంటాం. అదనపు పనిని ఒప్పుకున్నందున నిద్రమానేసి విశ్రాంతి లేకుండా రాత్రుళ్లూ పని చేస్తూపోవడాన్ని 'మూన్‌లైటింగ్'గా చెబుతున్నారు. మొదట్లో దీన్ని ఓ వైవిధ్యమైన పరిస్థితిగా అనుకున్నప్పటికీ విస్తృత అధ్యయనం తర్వాత 'మూన్‌లైటింగ్' కూడా 'బర్న్‌ఔట్' తాలూకు మరో రూపమనీ, దానికంటే ఒకింత తీవ్రత ఎక్కువని తేలింది. దీనివల్ల ఆఫీసులో జరిగే తప్పులే కాకుండా... భవిష్యత్తులో హైబీపీ, గుండెజబ్బులకూ, డిప్రెషన్‌కూ దారితీయవచ్చని పరిశోధనల్లో తేలింది.

విముక్తి ఎలా... ఈ సమస్యల నుంచి బయటపడటం కూడా తేలికే. అవసరమైనంత విశ్రాంతి తీసుకోవడం, వీలైనంత వరకు మధ్యాహ్నాలు ఓ అరగంట నిద్ర (పవర్‌న్యాప్), రాత్రుళ్లు కంటి నిండా కనీసం ఎనిమిది గంటల పాటు నిద్రపోవడం, ఆరోగ్యకరమైన ఆహారం తినడం, వీలైనంతవరకు చక్కెర పదార్థాలు చాలా తక్కువగా తీసుకోవడం ద్వారా ఈ సమస్యల నుంచి బయటపడవచ్చు. అన్నిటికంటే ముఖ్యంగా ఆల్కహాల్‌కూ, నిద్రపట్టనప్పుడు స్లీపింగ్ పిల్స్ వాడేవారు వాటికి దూరంగా ఉండాలి. క్రమం తప్పకుండా వ్యాయామం, ధ్యానం చేయాలి. తమ పట్ల తాము జాగ్రత్తలు తీసుకోవడం మాత్రమే కాకుండా... ఇతరులకు సహాయం చేయడంలోని ఆనందమూ వారిని బర్న్ ఔట్ నుంచి రక్షిస్తుందని అధ్యయనాలు తేల్చాయి. అప్పటికీ నిరాశ, నిస్పృహ, నిస్సత్తువ, అనాసక్తి వంటి లక్షణాలు చాలాకాలం పాటు కనిపిస్తుంటే ఒకసారి డాక్టర్‌ను సంప్రదించడం మంచిది.



డా॥ పి. రంగనాథం
సీనియర్ న్యూరో సర్జన్


'గ్రామాల్లో సంపద పెరగాలి. పెరిగిన సంపద గ్రామీణ ప్రజలకే చెందాలి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 12+12+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00

సంపుటి: 16 సంచిక: 38

SUNDAY Special

ఆదివారం 30-4-2023

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



సన్‌రైజర్స్ విజయం

ఐపీఎల్ మ్యాచ్‌లో హైదరాబాద్ 9 పరుగుల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఓడించింది. మరో మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ 7 వికెట్ల తేడాతో కోల్‌కతా నైట్ రైడర్స్‌పై విజయం సాధించింది.


- వివరాలు 9లో



ఫైనల్లో సాత్విక్-చిరాగ్

భారత క్రీడాకారులు సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి తమ అద్భుత ప్రదర్శనతో ఆసియా బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ ఫైనల్లోకి ప్రవేశించారు.

- వివరాలు 9లో



91 సార్లు దూషించారు

కాంగ్రెస్ తనను 91 సార్లు దూషించిందని ప్రధాని మోదీ చెప్పారు. లింగాయత్‌లను కూడా కాంగ్రెస్ అవమానించిందన్నారు.

వివరాలు 4లో ►



క్రిమియాపై ఉక్రెయిన్ దాడులు

రష్యా ఆక్రమణలోని క్రిమియాపై ఉక్రెయిన్ డ్రోన్లు విరుచుకుపడ్డాయి. చమురు కేంద్రానికి నిప్పు అంటుకుని మంటలు ఎగసిపడుతున్నాయి.

వివరాలు 4లో ►



మొదటి రైల్వే కేబుల్ బ్రిడ్జి సిద్ధం

దేశంలోనే మొట్టమొదటి రైల్వే కేబుల్ బ్రిడ్జిని జమ్మూ కశ్మీర్‌లోని అంజీ ఖద్‌లో నిర్మించినట్లు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

వివరాలు 4లో ►



ఈ ఎన్నికలే సింహద్వారం

కర్ణాటకలో కాంగ్రెస్‌దే విజయమని.. సార్వత్రిక ఎన్నికల విజయానికి ఇది సింహద్వారమని ఆ పార్టీ నేత డీకే శివకుమార్ అన్నారు.

వివరాలు 4లో ►

ఉప్పొంగిన 'నమ్మకం'

సీఎం జగన్ ప్రభుత్వానికి మద్దతుగా 1.16 కోట్ల కుటుంబాల మిస్డ్ కాల్స్

- 'జగనన్నే మా భవిష్యత్తు' విజయవంతంతో శ్రేణుల్లో నూతనోత్సాహం
- 22 రోజుల్లో 1.45 కోట్ల కుటుంబాలను కలుసుకున్న జగనన్న సైన్యం
- పీపుల్స్ సర్వేలో 80 శాతానికిపైగా కుటుంబాల ఆదరణ సీఎం జగన్‌కే
- టీడీపీ సంప్రదాయ ఓటర్లు కూడా వైఎస్సార్‌సీపీ వైపే మొగ్గు



సాక్షి, అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటా 'మా నమ్మకం నువ్వే జగన్..' నినాదం ప్రతిధ్వనించింది. ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వానికి మద్దతు పలికి ఆశీర్వదిస్తూ మళ్లీ ఆయనే అధికారంలోకి రావాలని ఆకాంక్షిస్తూ 1.16 కోట్ల కుటుంబాల ప్రజలు మెగా పీపుల్స్ సర్వేలో చాటిచెప్పారు. తద్వారా రాష్ట్రంలో 80 శాతానికిపైగా కుటుంబాల ప్రజలు సీఎం జగన్ పాలనకు మద్దతు తెలిపినట్లు స్పష్టమవుతోంది. టీడీపీ సంప్రదాయ ఓటర్లు కూడా వైఎస్సార్‌సీపీ వైపు మొగ్గుచూపుతున్నారనడానికి మెగా పీపుల్స్ సర్వే ఫలితాలే తార్కాణమని రాజకీయ విశ్లేషకులు తేల్చి చెబుతున్నారు.

ప్రతి గడపనూ పలుకరించిన జగనన్న సైన్యం

జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించడం..

మిగతా 2వ పేజీలో ▶

22 రోజుల్లో 1.45 కోట్ల కుటుంబాలతో మమేకం..

రాష్ట్రంలో ఈనెల 7న ప్రారంభమైన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం శనివారంతో ముగిసింది. మొత్తం 22 రోజుల్లో 15,004 సచివాలయాల పరిధిలోని 1.45 కోట్ల కుటుంబాల ప్రజలతో వైఎస్సార్‌సీపీ శ్రేణులు మమేకమయ్యాయి. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో సీఎం జగన్ 98.5 శాతం అమలు చేయడంతోపాటు 46 నెలల్లోనే సంక్షేమ పథకాల ద్వారా పేదల ఖాతాల్లో నేరుగా రూ.2 లక్షల కోట్లకుపైగా జమ చేయడాన్ని ప్రతి కుటుంబానికి వివరించాయి. సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజల ఇంటి వద్దకే తేవటాన్ని గుర్తు చేశాయి. పరిపాలన సౌలభ్యం, ప్రజల సౌకర్యం కోసం 13 జిల్లాలను 26 జిల్లాలుగా పునర్వ్యవస్థీకరించడాన్ని వివరించాయి. సొంతింటి స్వప్నాన్ని సాకారం చేస్తూ 30 లక్షల మందికిపైగా అక్కచెల్లెమ్మలకు ఇంటి స్థలాలను ఇవ్వడంతోపాటు, 17,005 జగనన్న కాలనీల్లో ఇళ్లను నిర్మించి ఇస్తుండటాన్ని ప్రతి ఇంటికీ చాటి చెప్పాయి. టీడీపీ హయాంలో సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందాలంటే జన్మభూమి కమిటీల్లోని టీడీపీ నేతలకు లంచాలు ఇవ్వనిదే పనులు జరగని విషయాన్ని గుర్తు చేశాయి.

జేఈఈ మెయిన్ ఫలితాల్లో
తెలుగు తేజాలు

- 43 మందికి 100 పర్సంటైల్
- అందులో 16 మంది తెలుగు రాష్ట్రాలకు చెందిన వారే
- అలాగే, 100 లోపు ర్యాంకుల్లో 40కి పైగా తెలుగు విద్యార్థులు
- టాప్-10 ర్యాంకుల్లో తొలి స్థానంలో శింగరాజు వెంకట కౌండిన్య.. రెండో స్థానంలో కాళ్లకూరి సాయినాథ్ శ్రీమంత్
- పునుమల్లి లోహిత్ ఆదిత్యసాయికి 12, సి.మిఖిల్‌కు 35, నిమ్మకాయల ధర్మతేజారెడ్డికి 37, దుగ్గినేని వెంకట యుగేష్‌కు 38వ ర్యాంకు
- తెలంగాణ నుంచి రిజిస్టరైన వారిలో 11 మందికి టాప్ ర్యాంకులు
- గత ఏడాది కన్నా భారీగా పెరిగిన కటాఫ్
- ఏపీ గురుకులాలు, రెసిడెన్షియల్ స్కూళ్ల విద్యార్థులకూ ఈసారి గణనీయ ర్యాంకులు
- జూన్ 4న అడ్వాన్స్‌డ్ పరీక్ష
- నేటి నుంచి రిజిస్ట్రేషన్లు

సాక్షి, అమరావతి: ఐఐటీ, ఎన్ఐటీ, ఐఐఐటీ తదితర జాతీయస్థాయి ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశానికి నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) మెయిన్-2023 ఫలితాల్లో తెలుగు విద్యార్థులు విజయఢంకా మోగించారు. ఈ ఫలితాల్లో జాతీయస్థాయిలో మొదటి రెండు ర్యాంకులను మన తెలుగు విద్యార్థులే కైవసం చేసుకున్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) శనివారం ఉదయం ఈ పరీక్ష తుది ఫలితాలను, స్కోర్లు, ర్యాంకులను విడుదల చేసింది. ఇందులో 100 పర్సంటైల్ సాధించిన వారు 43 మంది ఉండగా అందులో 16 మంది తెలుగు వారే కావడం విశేషం. వీరిలో ఐదుగురు ఆంధ్రప్రదేశ్ వారు కాగా.. మిగిలినవారు తెలంగాణ నుంచి


వెంకట కౌండిన్య (ఫస్ట్ ర్యాంకు)


లోహిత్ ఆదిత్యసాయి (12వ ర్యాంకు)

రిజిస్టరై పరీక్ష రాసిన అభ్యర్థులు. టాప్-10 ర్యాంకుల్లో తొలిస్థానాన్ని దక్కించుకున్న శింగరాజు వెంకట కౌండిన్య తెలంగాణ నుంచి రిజిస్టరై పరీక్ష రాసిన ఏపీ విద్యార్థి కాగా.. రెండో స్థానంలోని కాళ్లకూరి సాయినాథ్ శ్రీమంత్ ఏపీ నుంచే పరీక్ష రాసి..

మిగతా 8వ పేజీలో ▶

న్యూస్‌రీల్

ఎండ ప్రచండ'మే'



మే నెలలో అధిక ఉష్ణోగ్రతలతో పాటు వడగాడ్పులు ఎక్కువగా ఉంటాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు తీర ప్రాంత జిల్లాల్లో అధిక ప్రభావం ఉంటుందని తెలిపింది. రాయలసీమలో తీవ్రత కాస్త తక్కువగా ఉంటుందని అంచనా వేసింది.

వివరాలు 4లో ►

పర్యాటక ద్వీపం.. హోప్ ఐలాండ్



మనకు సమీపంలోనే బంగాళాఖాతంలో ఉన్న హోప్ ఐలాండ్ పర్యాటకులను ఆకర్షిస్తోంది. కాకినాడ సముద్ర తీరానికి 30 నాటికల్ మైళ్ల దూరంలో ఉన్న ఈ ద్వీపం దాదాపు 150 ఏళ్ల క్రితం సహజసిద్ధంగా ఏర్పడింది. ఎన్నో తుపాన్ల నుంచి కాకినాడ నగరాన్ని, నౌకాశ్రయాన్ని హోప్ ఐలాండ్ రక్షించింది.

వివరాలు 5లో ►

భవిష్యత్తు భరోసాకు దూరంగా..



భారతీయ ఉద్యోగులు పొదుపు సూత్రాన్ని మర్చిపోయి చిక్కుల్లో పడుతున్నారని ఫినాలజీ సంస్థ సర్వేలో తేలింది. జీవిత, ఆరోగ్య బీమాల గురించి పట్టించుకోవట్లేదని పేర్కొంది. 15 రోజులకే జీతం ఖాళీ చేస్తున్నారని.. అత్యవసర పరిస్థితి వస్తే కుటుంబం, స్నేహితులపైనే ఆధారపడుతున్నారని తెలిపింది.

వివరాలు 8లో ►

ఇదండీ సంగతి



'మార్గదర్శి'లో రాష్ట్రమంతా సోదాలు

- మొత్తం 37 కార్యాలయాల్లో ఏకకాలంలో సీఐడీ తనిఖీలు
- మార్గదర్శి చిట్‌ఫండ్స్ అక్రమాలు సీఐడీ సోదాల్లో బట్టబయలు
- ఫేక్ చందాదారులు.. ఫేక్ డిపాజిట్‌దారులు
- ఆ ముసుగులో భారీగా నల్లధనం చలామణిలోకి
- ఆ నిధులే రామోజీ గ్రూప్‌లో అక్రమ పెట్టుబడులు
- కీలక రికార్డుల ధ్వంసంపై ఫోరెన్సిక్ ఆడిట్


మచిలీపట్నంలోని మార్గదర్శి కార్యాలయంలో తనిఖీ చేస్తున్న సీఐడీ అధికారులు

సాక్షి, అమరావతి: దశాబ్దాలుగా వేళ్లూనుకున్న మార్గదర్శి చిట్‌ఫండ్స్ అక్రమాలను కూకటి వేళ్లతో సహా తొలగించే విస్తృత కార్యాచరణకు సీఐడీ విభాగం ఉపక్రమించింది. రాష్ట్రంలోని మొత్తం 37 మార్గదర్శి బ్రాంచి కార్యాలయాల్లో ఏకకాలంలో విస్తృత సోదాలు చేపట్టింది. నిధుల మళ్లింపు, అక్రమ పెట్టుబడులు, అక్రమ డిపాజిట్ల వ్యవహారాల్లో కీలక ఆధారాలు లభ్యమైన నేపథ్యంలో చందాదారుల ఫిర్యాదులతో కార్యాచరణ చేపట్టింది. ఫేక్ డిపాజిట్‌దారుల పేరిట మార్గదర్శి చిట్‌ఫండ్స్‌లో భారీగా నల్లధనాన్ని చేతులు మారుస్తుండటంపై సీఐడీ కీలక ఆధారాలు సేకరించినట్లు తెలుస్తోంది. మరోవైపు ఆర్థిక అక్రమాలకు సంబంధించిన ఆధారాల ధ్వంసానికి పాల్పడటంపై ఫోరెన్సిక్ ఆడిటింగ్ చేపట్టడంతో సంస్థ చైర్మన్ చెరుకూరి రామోజీరావు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. మార్గదర్శి చిట్‌ఫండ్స్ ఆర్థిక అక్రమాలు వెలుగు చూసిన తరువాత సీఐడీ విభాగం ఇప్పటివరకు రాష్ట్రంలోని ఏడు బ్రాంచి కార్యాలయాలు, హైదరాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో మాత్రమే సోదాలు నిర్వహించింది. ఈ కేసులో ఏ-1గా ఉన్న చెరుకూరి రామోజీరావు..

మిగతా 2వ పేజీలో ▶

కుల ధ్రువీకరణ పత్రాలు రెడీ..



- కొత్త విధానానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రభుత్వం
- అడక్కుండానే 10 లక్షల మంది విద్యార్థుల కుటుంబాల ధ్రువీకరించిన డేటా సిద్ధం.. టెన్త్ రాసిన విద్యార్థులందరికీ ప్రయోజనం
- విద్యార్థుల డేటా గ్రామ, వార్డు సచివాలయం డేటా బేస్‌కు అనుసంధానం
- పరీక్షలు రాసిన విద్యార్థులు క్యాస్ట్ సర్టిఫికెట్ కోసం తిరక్కుండా ముందుగానే జారీ

- వివరాలు 3లో

సూడాన్ నుంచి ఏపీకి 48 మంది క్షేమంగా..

మిగతా వారినీ తీసుకొచ్చేందుకు ఏపీఎన్‌ఆర్టీఎస్ చర్యలు

సాక్షి, అమరావతి: సూడాన్‌లో చిక్కుకున్న ప్రవాసాంధ్రులను రాష్ట్ర ప్రభుత్వం క్షేమంగా రాష్ట్రానికి తీసుకొస్తోంది. ఇప్పటి వరకు 48 మంది సూడాన్ నుంచి ఇక్కడకు చేరుకున్నట్లు ఏపీఎన్ఆర్టీఎస్ సీఈవో వెంకట్ మేడపాటి తెలిపారు. సూడాన్‌లో అంతర్గత యుద్ధం కారణంగా రాష్ట్రానికి చెందిన 58 మందిని స్వస్థలాలకు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. అయితే ఇప్పటి వరకు ప్రభుత్వం 37 మందిని రాష్ట్రానికి క్షేమంగా తీసుకొచ్చింది. శుక్రవారం బెంగళూరుకు 33 మంది, మరో నలుగురు ముంబై, ఢిల్లీలకు చేరుకున్నారు. వీరిలో 34 మంది స్వస్థలాలకు చేరుకోగా, మిగిలిన ముగ్గురు ఎల్లో ఫీవర్ వ్యాక్సినేషన్ కార్డు లేని కారణంగా క్వారెంటైన్‌లో ఉన్నారు. ఇదిలా ఉండగా.. ప్రభుత్వంతో సంబంధం లేకుండా వారు పనిచేస్తున్న ప్రయివేటు కంపెనీల సహకారంతో, సొంతంగా ఇప్పటి వరకు మరో 11 మంది రాష్ట్రానికి చేరుకున్నారు. శనివారం అర్ధరాత్రి తర్వాత ఢిల్లీకి మరో ఆరుగురు..

మిగతా 2వ పేజీలో ▶

అచంచలమైన నమ్మకాన్ని ఉంచినందుకు కృతజ్ఞతలు

ప్రజలకు, వైఎస్సార్‌సీపీ శ్రేణులకు ధన్యవాదాలు తెలుపుతూ సీఎం వైఎస్ జగన్ ట్వీట్



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమంలో భాగంగా చేపట్టిన మెగా పీపుల్స్ సర్వేలో ప్రభుత్వానికి మద్దతు తెలుపుతూ 1.16 కోట్ల కుటుంబాల ప్రజలు తనకు ఫోన్లు చేసినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. 'మన పాలన పట్ల... మన ప్రభుత్వ విధానాల పట్ల... అచంచలమైన నమ్మకాన్ని ఉంచి... ఫోన్లు చేసి నాకు మద్దతు తెలిపిన 1.16 కోట్ల కుటుంబాలకు, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వైఎస్సార్‌సీపీ శ్రేణులకు ధన్యవాదాలు. మీకు మరింత సేవ చేసేందుకు, దేవుని దయ, మీ చల్లని ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని మనసారా కోరుకుంటున్నాను' అని సీఎం వైఎస్ జగన్ శనివారం ట్వీట్ చేశారు.

పలువురు ఐఏఎస్‌లు బదిలీ

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఎక్సైజ్, రిజిస్ట్రేషన్స్–స్టాంప్స్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న రజత్ భార్గవ నుంచి రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్‌ను తొలగించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్)కి అప్పగించారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు సీఎస్ ఆ బాధ్యతలను కూడా నిర్వర్తిస్తారు. రజత్ భార్గవ సాంస్కృతిక, పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పూర్తి స్థాయి అదనపు బాధ్యతల్లో కొనసాగుతారని సీఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మైనార్టీ సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న అనంతరామును బీసీ సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించారు. అలాగే ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాల శాఖ ముఖ్య కార్యదర్శిగా అనంతరాముకు అదనపు బాధ్యతలను అప్పగించారు. సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శిగా జయలక్ష్మిని నియమించారు. అడిషనల్ సీసీఎల్ఏ, కమిషనర్‌గా ఉన్న ఇంతియాజ్‌కు మైనార్టీ శాఖ కార్యదర్శిగా పూర్తి స్థాయి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీగా ఉన్న లక్ష్మీషాకు గ్రామ, వార్డు సచివాలయ డైరెక్టర్‌గా పూర్తి స్థాయి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటి వరకు అదనపు బాధ్యతలు చూస్తున్న భావనను.. వాటి నుంచి తప్పించారు.

సూడాన్ నుంచి ఏపీకి 48 మంది క్షేమంగా..

▶ మొదటి పేజీ తరువాయి

ఆదివారానికి మరికొందరు బెంగళూరు ఎయిర్‌పోర్టుకు చేరుకునే అవకాశం ఉందని అధికారులు చెప్పారు. మిగిలిన వారిని కూడా క్షేమంగా తీసుకొచ్చేలా రాయబార కార్యాలయంతో ఏపీఎన్‌ఆర్టీఎస్ అధికారులు చర్చలు జరుపుతున్నారు. సీఎం వైఎస్ జగన్ ఆదేశాలకు అనుగుణంగా అధికారులు ప్రవాసాంధ్రులను రాష్ట్రానికి క్షేమంగా తీసుకువచ్చేలా ఏర్పాట్లు చేశారు. ఇందుకోసం 58 మంది ప్రవాసాంధ్రులతో వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నారు.

జన నీరాజనం

- సీఎం జగన్ పాలనపై 80 శాతానికిపైగా ప్రజల్లో సంతృప్తి
- మెగా పీపుల్స్ సర్వేతో 1.45 కోట్ల కుటుంబాలతో మమేకం
- దేశ చరిత్రలో ఏ పార్టీ సాహసించని రీతిలో సర్వే చేసిన వైఎస్సార్‌సీపీ
- 22 రోజుల పాటు 'జగనన్నే మా భవిష్యత్తు' విజయవంతంగా నిర్వహణ



ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటలో జగనన్నే మా భవిష్యత్ విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

సాక్షి,అమరావతి/చిలకలూరిపేట/గంగాధరనెల్లూరు (చిత్తూరు జిల్లా): రాష్ట్రంలో 46 నెలలుగా సంక్షేమాభివృద్ధి పథకాలు, సుపరిపాలన ద్వారా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేకూరుస్తున్న మేలును వివరించడం, విపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడమే లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ కావడంపై వైఎస్సార్ సీపీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఇంటింటా సీఎం జగన్‌కు ప్రజలు నీరాజనం పలికారని చెప్పారు. ఈ నెల 7న ప్రారంభమైన ఈ కార్యక్రమం శనివారంతో ముగిసింది. 22 రోజుల్లో 1.45 కోట్ల కుటుంబాలతో జగనన్న సైన్యం మమేకమైందని తెలిపారు. మెగా పీపుల్స్ సర్వేలో 1.16 కోట్ల కుటుంబాల ప్రజలు సీఎం జగన్ ప్రభుత్వానికి మద్దతు తెలుపుతూ 82960–82960 నెంబర్‌కు మిస్డ్ కాల్స్ ఇచ్చారన్నారు. రాష్ట్రంలో 80 శాతానికి పైగా కుటుంబాలు ముఖ్యమంత్రి జగన్ పాలన పట్ల సంపూర్ణ విశ్వాసంతో ఉన్నట్లు మెగా పీపుల్స్ సర్వేతో నిరూపితమైందన్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ముగింపు సందర్భంగా శనివారం 175 నియోజకవర్గాలలో పార్టీ ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు మెగా పీపుల్స్ సర్వే వివరాలు వెల్లడించారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఎంపీ ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే మల్లాది విష్ణు, విజయవాడ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త దేవినేని అవినాష్ మీడియాతో మాట్లాడారు.

రాజకీయాల్లో నూతన ఒరవడి



దేశంలో ఎన్నడూ లేని రీతిలో ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు మెగా పీపుల్స్ సర్వే నిర్వహించడం ద్వారా రాజకీయాల్లో నూతన ఒరవడిని సీఎం జగన్ సృష్టించారు. ఎన్నికల హామీల్లో 99 శాతం అమలు చేసి రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాల ఫలాలను అందించారు. సుపరిపాలన ద్వారా ప్రజలకు చేరువయ్యారు. సీఎం జగన్ నాయకత్వం పట్ల 80 శాతం కుటుంబాలు పూర్తి సంతృప్తిగా ఉన్నట్లు పీపుల్స్ సర్వేలో వెల్లడైంది. సీఎం జగన్ పాలనకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి కార్యకర్త, నాయకులకు అభినందనలు.

– ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, ఎంపీ

విశేష స్పందన



మా పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జగనన్నే మన భవిష్యత్' కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వానికి మద్దతు పలుకుతూ 1.16 కోట్ల మంది నుంచి మిస్డ్‌కాల్స్ వచ్చాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలే ఇందుకు కారణం. ప్రతి గడపలోనూ ప్రజలందరు జగనన్న వెంటే ఉన్నామని స్పష్టంచేశారు. ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన చంద్రబాబును ప్రోత్సహించే వారిని ఏమనాలో కూడా అర్థం కావడం లేదు. ఎస్సీ, ఎస్టీలకు టీడీపీ ప్రభుత్వంలో మేలు జరిగిందని చంద్రబాబు చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది. ఓట్ల కోసం చంద్రబాబు నీచ రాజకీయాలు చేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీలకు సీఎం వైఎస్ జగన్ పాలనలోనే అత్యంత ఎక్కువగా మేలు కలుగుతోంది.

– నారాయణస్వామి, డిప్యూటీ సీఎం

ధైర్యంగా ప్రజల ముందుకు...



మా ప్రభుత్వం ప్రజలకు మంచి చేసింది. అందువల్లే మేం ధైర్యంగా ప్రజల ముందుకు వెళ్లి చేసిన మంచిని చెప్పగలుగుతున్నాం. మేం చెప్పడమే కాదు... ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పనితీరు గురించి అడిగి వివరాలు తీసుకున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. మొత్తం 1.1 కోట్లకు పైగా మిస్డ్ కాల్స్ వచ్చాయి. వారంతా ముఖ్యమంత్రి జగన్ సందేశాన్ని తమ ఫోన్ ద్వారా విన్నారు. నా నియోజకవర్గంలో 83 శాతం అంటే 77,534 కుటుంబాలను గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు కలిశారు. ఏ గడపకు వెళ్లినా చిరునవ్వుతో ప్రజలు ఆహ్వానించారు. జగనన్న అందిస్తున్న సుపరిపాలనే దీనికి కారణం. ఈ మెగా పీపుల్స్ సర్వే విజయవంతం కావడంతో టీడీపీ అధినేత చంద్రబాబుకు, ఆ పార్టీ నాయకులకు నిద్ర పట్టడంలేదు. మా పార్టీకి లభిస్తున్న ప్రజా మద్దతును సహించలేక చంద్రబాబు ప్రజలను దూషించడం మొదలు పెట్టారు. ఇటీవల పల్నాడు జిల్లా పర్యటనలో ప్రజలకు దయ్యం పట్టిందంటూ పిచ్చిపిచ్చి వ్యాఖ్యలు చేశారు.

– విడదల రజిని, రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి

ప్రజాభిప్రాయానికి ప్రతీక



అధికారంలోకి వచ్చిన దాదాపు నాలుగేళ్ల తర్వాత ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకోవాలనే ఆలోచన దేశంలో ఏ ఒక్క సీఎంకు రాలేదు. ప్రజల్లోకి నేరుగా వెళ్లి అభిప్రాయాలను సేకరించడం ద్వారా సీఎం జగన్ నూతన ఒరవడి సృష్టించారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా అన్ని రాజకీయ పార్టీలకు చెందిన వారి ఇళ్లకు వెళ్లాం. ప్రజా మద్దతు పుస్తకంలో ఐదు ప్రశ్నలను చదివి, వారి అభిప్రాయాలను కోరి నమోదు చేశాం. 80 శాతం ప్రజలు సీఎం జగన్ పాలనకు మద్దతు తెలిపారు. ప్రజా మద్దతు పుస్తకం ప్రజాభిప్రాయానికి ప్రతీకలా నిలిచింది. చంద్రబాబు మాదిరిగా దొంగ లెక్కలు వైఎస్సార్‌సీపీ ఎన్నటికీ చెప్పదు. సీఎం జగనన్న పరిపాలన పట్ల నమ్మకం ఉంది కాబట్టే జగనన్నే మా భవిష్యత్తు మెగా సర్వేను ప్రజలు విశేష స్థాయిలో ఆదరించారు.

– దేవినేని అవినాష్, విజయవాడ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త

మా నమ్మకం నువ్వే జగన్



జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంతో రాష్ట్రవ్యాప్తంగా 1.45 కోట్ల కుటుంబాల ప్రజలతో వైఎస్సార్‌సీపీ శ్రేణులు నేరుగా కలిశాయి. ఏడు లక్షల మంది గృహసారథులు, సచివాలయాల కన్వీనర్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. రాష్ట్రంలో 80 శాతానికిపైగా కుటుంబాలు సీఎం జగన్ ప్రభుత్వానికి మద్దతు తెలిపాయి. ప్రజలు వారి భవిష్యత్తు కోసం.. మా నమ్మకం నువ్వే జగన్ అంటూ నినదిస్తున్నారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సీఎం జగన్‌తోనే సాధ్యమని విశ్వసిస్తున్నారు. ప్రజా మద్దతు పుస్తకంలో ప్రశ్నలకు ప్రజలు స్వచ్ఛందంగా సమాధానాలు ఇచ్చారు. ప్రజల అంగీకారంతోనే సీఎం జగన్ ఫొటోతో కూడిన స్టిక్కర్లను అతికించాం. చంద్రబాబు సంస్కార హీనుడిలా మాట్లాడటం సరికాదు.

– మర్రి రాజశేఖర్, ఎమ్మెల్సీ

ప్రజా మద్దతు వైఎస్సార్‌సీపీకే



రాష్ట్రంలో ఇంతవరకు ఏ రాజకీయ పార్టీ ఇలాంటి కార్యక్రమాన్ని చేయలేదు. మెగా సర్వేతో ప్రజా మద్దతు వైఎస్సార్‌సీపీకే ఉందని స్పష్టమైంది. సీఎం జగన్ పాలనకు అనుకూలంగా 80 శాతం ప్రజలు తీర్పు ఇచ్చారు. అవినీతి, వివక్ష లేని పాలనకు మద్దతుగా నిలిచారు. సర్వేలో ఇదే స్పష్టమైంది. 15 వేల సచివాలయాల పరిధిలో ఈ కార్యక్రమం నిర్వహించాం. చంద్రబాబు ఇలాంటి సర్వే జీవితంలో ఎప్పుడైనా చేశారా?

– మల్లాది విష్ణు, ఎమ్మెల్యే

ఇలాంటి సర్వే ఇదే తొలిసారి



దేశంలోనే ఇలాంటి సర్వే చేసిన మొదటి ప్రభుత్వం మాదే. 40 ఏళ్ల అనుభవం ఉందని చెప్పుకునే వారు కూడా ఇలాంటి సర్వేకు సాహసించలేదు. కేవలం 22 రోజుల్లో 1.45 కోట్ల కుటుంబాలను కలిశాం. ఇలాంటి కార్యక్రమం చేసే దమ్ము చంద్రబాబుకి ఉందా? కులం, మతం, వర్గం, పార్టీలకు అతీతంగా వైఎస్సార్‌సీపీ పాలన చేస్తోంది. ఈ మాట చంద్రబాబు ఒక్కసారైనా ఆయన ప్రభుత్వ హయాంలో చెప్పగలిగారా? మెగా సర్వేను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు.

– వెలంపల్లి శ్రీనివాస్, మాజీ మంత్రి

ఉప్పొంగిన 'నమ్మకం'

▶ మొదటి పేజీ తరువాయి

మెగా పీపుల్స్ సర్వేలో 80 శాతానికిపైగా కుటుంబాలు సీఎం జగన్‌కు మద్దతు తెలపడంతో వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో సరికొత్త జోష్ నెలకొంది. రాష్ట్రంలో 46 నెలలుగా అమలవుతున్న సంక్షేమాభివృద్ధి పథకాలు, సుపరిపాలన ద్వారా సీఎం జగన్ ప్రభుత్వం చేకూరుస్తున్న మేలును వివరించడం, విపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడమే లక్ష్యంగా ఈనెల 7న 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. సచివాలయానికి ముగ్గురు చొప్పున నియమించిన కన్వీనర్లు, 50 నుంచి వంద ఇళ్లకు ఇద్దరు చొప్పున నియమించిన గృహ సారథులు వెరసి ఏడు లక్షల మందితో కూడిన క్షేత్ర స్థాయి సైన్యం ప్రతి గడపనూ పలుకరించింది. టీడీపీ సర్కారు, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మధ్య తేడాలను వివరిస్తూ రూపొందించిన కరపత్రాన్ని చదివి ఆయా కుటుంబాలకు గృహ సారథులు అందజేశారు. మెగా పీపుల్స్ సర్వేలో భాగంగా ప్రజా మద్దతు పుస్తకంలో ఐదు ప్రశ్నలను చదివి వినిపించి ప్రజాభిప్రాయాన్ని నమోదు చేశారు. ఆ తర్వాత రసీదు అందచేశారు. సీఎం జగన్ ప్రభుత్వానికి మద్దతు తెలుపుతూ 82960–82960 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆయా కుటుంబాల అంగీకారం మేరకు సీఎం జగన్ ఫోటో ఉన్న స్టిక్కర్లను ఇంటి తలుపులు, మొబైల్ ఫోన్లకు అతికించారు.

1.16 కోట్ల కుటుంబాల మిస్డ్ కాల్స్

వైఎస్సార్‌సీపీ శ్రేణులు వెల్లడించిన అంశాలతో ఏకీభవిస్తూ 1.16 కోట్ల కుటుంబాలు ప్రభుత్వానికి మద్దతు తెలుపుతూ మిస్డ్ కాల్స్ ఇచ్చాయి. గృహ సారథుల వద్ద సీఎం వైఎస్ జగన్ ఫోటోతో ఉన్న స్టిక్కర్లను అడిగి మరీ తీసుకుని ఇంటి తలుపులకు, మొబైల్ ఫోన్లకు అతికించుకుని తమ అభిమానాన్ని చాటుకున్నారు. అధికారంలో ఉన్న పార్టీ తమ ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు నేరుగా జనంలోకి వెళ్లడం ఇదే తొలిసారి అని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు. సంక్షేమాభివృద్ధి పథకాల ద్వారా రాష్ట్రంలో 87 శాతం కుటుంబాలకు మేలు చేసిన సీఎం జగన్ ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు క్షేత్ర స్థాయిలోకి పార్టీ శ్రేణులను పంపి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారని ప్రశంసిస్తున్నారు.

వెల్లువలా మద్దతు..

సార్వత్రిక ఎన్నికల్లో 50 శాతానికిపైగా ఓట్లతో 151 శాసనసభ, 22 లోక్‌సభ స్థానాలను దక్కించుకోవడం ద్వారా వైఎస్సార్‌సీపీ చరిత్ర సృష్టించింది. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 95 శాతానికి పైగా హామీలను అమలు చేసి ఎన్నికల మేనిఫెస్టోకు సీఎం జగన్ సరి కొత్త నిర్వచనం ఇచ్చారు. దేశంలో తొలిసారిగా నామినేటెడ్ పదవుల్లో 50 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు, మహిళలకు రిజర్వు చేస్తూ చట్టం చేసి మరీ పదవులిచ్చారు. నామినేటెడ్ నుంచి కేబినెట్ వరకూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సింహభాగం పదవులు కల్పించి సామాజిక విప్లవాన్ని ఆవిష్కరించారు. విద్య, వైద్య, వ్యవసాయ రంగాలలో విప్లవాత్మక మార్పులను తెచ్చి ప్రజలకు చేరువయ్యారు. కరోనా మహమ్మారిని సమర్థంగా నియంత్రించి ప్రజల ప్రాణాలకు భరోసా ఇవ్వడంతోపాటు ఆ కష్టకాలంలో ఆర్థిక ఇబ్బందులను లెక్క చేయకుండా సంక్షేమ పథకాలను కొనసాగించి ప్రజల మన్ననలను చూరగొన్నారు. దీంతో పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్, మున్సిపల్ ఎన్నికలతోపాటు తిరుపతి లోక్‌సభ, బద్వేలు, ఆత్మకూరు ఉప ఎన్నికలలో వైఎస్సార్‌సీపీకి తిరుగులేని విజయాన్ని ప్రజలు కట్టబెట్టారు. తాజాగా మెగా పీపుల్స్ సర్వేలో 80 శాతానికిపైగా కుటుంబాల ప్రజలు సీఎం జగన్ పాలనకు మద్దతు తెలిపారు. దీనిని బట్టి వైఎస్సార్‌సీపీకి నానాటికీ ప్రజల్లో మద్దతు పెరుగుతున్నట్లు స్పష్టమవుతోంది. ఇది ప్రతిపక్షాలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

'మార్గదర్శి'లో రాష్ట్రమంతా సోదాలు

▶ మొదటి పేజీ తరువాయి

ఏ–2గా ఉన్న చెరుకూరి శైలజలను విచారించింది.

సహాయ నిరాకరణతో..

చిట్‌ఫండ్ చట్టం 1982కి విరుద్ధంగా రామోజీరావు యథేచ్ఛగా పాల్పడిన ఆర్థిక అక్రమాలపై సీఐడీ ఇప్పటికే కీలక ఆధారాలను సేకరించింది. నిధుల మళ్లింపు, అక్రమ డిపాజిట్లు, అక్రమ పెట్టుబడులపై ఆధారాలను ప్రదర్శిస్తూ మార్గదర్శి చిట్‌ఫండ్స్ ప్రధాన కార్యాలయంలోని కీలక అధికారులను ప్రశ్నించింది. చట్ట ప్రకారం బ్రాంచి మేనేజర్లకు చెక్ పవర్ ఉండాలి. చందాదారులు చెల్లించిన సొమ్మును సంబంధిత బ్రాంచి కార్యాలయాలున్న నగరాలు / పట్టణాల్లోని జాతీయ బ్యాంకుల్లోనే డిపాజిట్ చేయాలి. అయితే అందుకు విరుద్ధంగా చందాదారుల సొమ్మును హైదరాబాద్‌లోని ప్రధాన కార్యాలయానికి తరలించి అక్రమ పెట్టుబడులు పెట్టినట్టు వెల్లడైంది. ఈ నిధుల మళ్లింపులో చెరుకూరి శైలజా కిరణ్‌తోపాటు 11 మంది మార్గదర్శి ఉన్నతాధికారులు కీలక భూమిక పోషించారు. వారిలో ఏడుగురు ఆంధ్రప్రదేశ్‌లోని బ్రాంచిలకు సంబంధించి వ్యవహారాలు నిర్వర్తించారు. కీలక ఆధారాలను ఎలా ధ్వంసం చేయాలో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా బ్రాంచి మేనేజర్లకు వివరించారు. దీనిపై ఆ ఏడుగురు ఉన్నతాధికారులను సీఐడీ అధికారులు ప్రశ్నించారు. అయితే రామోజీ ఆదేశాలతో వారు సీఐడీ దర్యాప్తునకు ఏమాత్రం సహకరించలేదు. దీంతో ఈ కేసులో దూకుడు మరింత పెంచాలని నిర్ణయించిన సీఐడీ ఏకకాలంలో రాష్ట్రంలోని 37 బ్రాంచి కార్యాలయాల్లో శనివారం సోదాలు చేపట్టింది. ఉదయం ప్రారంభించిన సోదాలు అర్ధరాత్రి వరకూ కొనసాగుతున్నాయి. మార్గదర్శి బ్రాంచి కార్యాలయాల్లో వారం రోజుల పాటు సోదాలు నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

ఫేక్ చందాదారులు.. జాడలేని కీలక రికార్డులు

ఏకకాలంలో బ్రాంచి కార్యాలయాల్లో సోదాలు చేపట్టిన సీఐడీ అధికారులు మార్గదర్శి అక్రమాలను గుర్తించి విస్తుపోయారు. చిట్‌ఫండ్ చట్టం ప్రకారం నిర్వహించాల్సిన రికార్డులు ఏవీ బ్రాంచి కార్యాలయాల్లో లేవు. చందాదారుల సొమ్మును జాతీయ బ్యాంకుల్లో జమ చేసినట్లు రికార్డులు సైతం లేకపోవడం గమనార్హం. నిధుల మళ్లింపునకు సంబంధించిన కనెక్టింగ్ రికార్డులు, లెడ్జర్ పుస్తకాలు లేకపోవడంతోపాటు బ్రాంచి కార్యాలయాల వార్షిక నివేదికల్లో వాటి ప్రస్తావనే లేదు. ఒక్కో బ్రాంచి కార్యాలయంలో నిర్వహిస్తున్న చిట్లు ఎన్ని? ఎంతమంది చందాదారులున్నారు? ప్రతి నెలా చందా మొత్తం ఎంత వస్తోంది? ఆ నిధులను ఏం చేస్తున్నారు? అనే రికార్డులేవీ మార్గదర్శి చిట్‌ఫండ్స్ సక్రమంగా నిర్వహించడం లేదని వెల్లడవుతోంది. పలువురు చందాదారులకు సంబంధించి సరైన చిరునామాలు కూడా లేవు. చందాదారుల ముసుగులో భారీ ఎత్తున నల్లధనాన్ని బ్రాంచి కార్యాలయాల నుంచి ప్రధాన కార్యాలయానికి తరలిస్తున్నట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. ఆ నిధులను రామోజీరావు కుటుంబానికి చెందిన ఉషాకిరణ్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, మార్గదర్శి చిట్‌ఫండ్స్(కర్ణాటక)– బెంగళూరు, మార్గదర్శి చిట్‌ఫండ్స్(తమిళనాడు)– చెన్నైలలో పెట్టుబడిగా చూపించారు. ఉషాకిరణ్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్‌సిటీలోనే ఉంది. అంటే భారీ ఎత్తున నల్లధనాన్ని రామోజీ ఫిల్మ్ సిటీలో పెట్టుబడి పెట్టినట్టు స్పష్టమవుతోంది.



మండపేట మార్గదర్శి కార్యాలయంలోకి వెళుతున్న అధికారులు

ఫిర్యాదులపై కార్యాచరణ

మార్గదర్శి చిట్‌ఫండ్స్ చందాదారులు సీఐడీకి పెద్ద ఎత్తున ఫిర్యాదులు చేస్తున్నారు. తాము ష్యూరిటీ సమర్పించినా చిట్టీ మొత్తాన్ని ఇవ్వడం లేదని, చిట్టీ మొత్తంలో కొంత భాగం డిపాజిట్లుగా ఉంచారని, తమను వేధిస్తూ ఆస్తులు అటాచ్ చేశారని... పలు ఫిర్యాదులు సీఐడీ దృష్టికి వచ్చాయి. వీటికి సంబంధించి బ్రాంచి కార్యాలయాల్లో రికార్డులను పరిశీలిస్తున్నారు. అక్రమ డిపాజిట్లు సేకరించినట్లు, ష్యూరిటీలు ఇచ్చినా చిట్టీ మొత్తాన్ని చెల్లించకుండా వేధిస్తున్నట్లు ఆధారాలు సేకరించారు. మరోవైపు ష్యూరిటీకి సంబంధించి మార్గదర్శి విధించిన షరతులు కేంద్ర చిట్‌ఫండ్స్ చట్టంలోని మార్గదర్శకాలకు విరుద్ధంగా ఉన్నట్లు వెల్లడైంది. వీటిపై కీలక రికార్డులను సీఐడీ అధికారులు జప్తు చేశారు.

విచారించి వాంగ్మూలాలు నమోదు

మార్గదర్శి చిట్‌ఫండ్స్ బ్రాంచి కార్యాలయాల్లో వారం రోజుల పాటు క్షుణ్నంగా సోదాలు కొనసాగించాలని సీఐడీ భావిస్తోంది. ప్రతి బ్రాంచి కార్యాలయం పరిధిలోని చందాదారుల్లో కనీసం 25 శాతం మందిని విచారించి వాంగ్మూలాలు నమోదు చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. డిపాజిట్లు పెట్టిన చందాదారులపై దృష్టి సారించనున్నారు. వారు చేసిన డిపాజిట్లకు ఎక్కడ నుంచి నిధులు తెచ్చారు? సంబంధించిన పత్రాలున్నాయా? ఆదాయపన్ను రిటర్న్‌లలో వాటిని చూపిస్తున్నారా? అనే కోణంలో దర్యాప్తు చేయనున్నారు. ఫేక్ డిపాజిట్‌దారుల పేర్లతో మార్గదర్శి చిట్‌ఫండ్స్‌లో భారీ ఎత్తున డిపాజిట్లు చూపుతున్నట్లు గుర్తించడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీన్ని పక్కాగా నిర్ధారించేందుకు చందాదారులు, డిపాజిట్‌దారుల ఇళ్లకు వెళ్లి ఆరా తీయనున్నారు.

సీఐడీ సోదాలు చేపట్టిన మార్గదర్శి చిట్‌ఫండ్స్ బ్రాంచి కార్యాలయాలు	
శ్రీకాకుళం	గుడివాడ
విజయనగరం	గుంటూరు
విశాఖపట్నం 8 కార్యాలయాలు	- 2 బ్రాంచి కార్యాలయాలు
కాకినాడ	తెనాలి
రాజమహేంద్రవరం	నరసరావుపేట
అమలాపురం	ఒంగోలు
మండపేట	చీరాల
సామర్లకోట	నెల్లూరు - 2 బ్రాంచి కార్యాలయాలు
ఏలూరు	
భీమవరం	కడప
తణుకు	ప్రొద్దుటూరు
మచిలీపట్నం	చిత్తూరు
విజయవాడ - 3 బ్రాంచి కార్యాలయాలు	తిరుపతి
	కర్నూలు
	అనంతపురం



ఒంగోలు మార్గదర్శి కార్యాలయంలో సీఐడీ సోదాల సందర్భంగా పోలీస్ బందోబస్త్

ఆధారాల ధ్వంసంపై ఫోరెన్సిక్ ఆడిట్

మార్గదర్శి చిట్‌ఫండ్స్ బ్రాంచి కార్యాలయాల్లో సోదాలతోపాటు సీఐడీ అధికారులు సమాంతరంగా ఫోరెన్సిక్ ఆడిట్ కూడా చేపట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఆర్థిక అక్రమాలను కప్పిపుచ్చేందుకు ఈ కేసులో ఏ–1గా ఉన్న చెరుకూరి రామోజీరావు మరిన్ని అక్రమాలకు పాల్పడినట్లు ఇటీవల ఏడు బ్రాంచి కార్యాలయాల్లో నిర్వహించిన సోదాల్లో వెల్లడైన విషయం తెలిసిందే. నిధుల మళ్లింపు, అక్రమ పెట్టుబడులకు సంబంధించిన ఆధారాలను ధ్వంసం చేయడంతోపాటు కంప్యూటర్లలో కీలక రికార్డులను డిలీట్ చేసినట్లు సీఐడీ విభాగం గుర్తించింది. బ్రాంచి మేనేజర్లతో మార్గదర్శి యాజమాన్యం ప్రత్యేకంగా జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి మరీ ఆధారాల ధ్వంసానికి పాల్పడినట్లు వెల్లడైంది. కేసు దర్యాప్తులో ఉండగా ఆధారాలను ధ్వంసం చేయడం తీవ్రమైన నేరం. సీఐడీ అధికారులు దీన్ని శాస్త్రీయంగా నిరూపించే ప్రక్రియను చేపట్టారు. నిపుణుల బృందాలను నియమించి మొత్తం రికార్డులను విశ్లేషిస్తున్నారు. వారం పది రోజుల క్రితం ఏడు బ్రాంచి కార్యాలయాల్లో డిలీట్ చేసిన రికార్డులను రిట్రీవ్ చేసి వెలికి తీశారు. ప్రస్తుతం మొత్తం 37 బ్రాంచి కార్యాలయాల్లోనూ ధ్వంసం చేసిన రికార్డులను వెలికి తీయడంతోపాటు రికార్డులను ధ్వంసం చేసినట్టు శాస్త్రీయంగా రికార్డు చేస్తున్నారు. ప్రధాన కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాలతోనే కీలక రికార్డులను ధ్వంసం చేసినట్లు బ్రాంచి కార్యాలయాల సిబ్బంది సీఐడీ ఎదుట అంగీకరించినట్లు తెలుస్తోంది. ఆధారాలను ధ్వంసం చేసినట్లు ఫోరెన్సిక్ ఆడిటింగ్ ద్వారా నిరూపించడం ద్వారా న్యాయస్థానంలో సమర్పించేందుకు కీలక సాక్ష్యాధారాలను సేకరించే ప్రక్రియను సీఐడీ వేగవంతం చేసింది.

క్లుప్తంగా...

నేటితో ముగియనున్న పాలిసెట్ దరఖాస్తుల స్వీకరణ

సాక్షి, అమరావతి: ఏపీలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల్లో పలు కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే పాలిసెట్-2023కు ఆదివారం (ఏప్రిల్ 30)నాడు కూడా దరఖాస్తులు స్వీకరించనున్నట్లు రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ కమిషనర్, రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ మండలి చైర్మన్ చదలవాడ నాగరాణి తెలిపారు. సెలవు అయినప్పటికీ రాష్ట్రంలోని అన్ని పాలిటెక్నిక్ కళాశాలల్లో పాలిసెట్ దరఖాస్తు స్వీకరణ కేంద్రాలు యథావిధిగా పనిచేస్తాయన్నారు. మే 10న ప్రవేశ పరీక్ష జరగనుండగా, ఏప్రిల్ 30 ఆదివారమే దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేదీగా ఉందని, ఎట్టి పరిస్థితులలోనూ పొడిగింపు ఉండబోదని పేర్కొన్నారు. 2023–24 విద్యా సంవత్సరం కోసం పాలిసెట్ పరీక్ష రాసేందుకు 10వ తరగతి/తత్సమాన పరీక్ష పాసైన విద్యార్థులు, 2023 ఏప్రిల్‌లో పరీక్షకు హాజరైన విద్యార్థులు అర్హులన్నారు. ఓసీ, బీసీ అభ్యర్థులకు దరఖాస్తు ఫీజు రూ.400 కాగా, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.100గా నిర్ణయించామన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయడానికి https:// polycet.-nic.inను సందర్శించాలన్నారు. పూర్తి సమాచారం కోసం https://sbtet.ap.gov. inను చూడవచ్చని తెలిపారు. ఆదివారం సాయంత్రం 5 గంటల వరకే దరఖాస్తు సమర్పణకు అవకాశం ఉంటుందన్నారు.

పలుచోట్ల భారీ వర్షాలు

గన్నవరం ఎయిర్‌పోర్టు వద్ద 11 సెంటీమీటర్ల వర్షం



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో శనివారం పలుచోట్ల భారీ వర్షాలు కురిశాయి. మధ్యాహ్నం వరకు ఒకవైపు ఎండ చిర్రెత్తించినా మధ్యాహ్నం నుంచి చాలా ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడ్డాయి. కృష్ణా జిల్లా గన్నవరం ఎయిర్‌పోర్టు వద్ద అత్యధికంగా 11.6 సెంటీమీటర్ల వర్షం కురిసింది. కృష్ణా జిల్లా పెదఅవుటపల్లిలో 10.2, గన్నవరంలో 7.2, శ్రీసత్యసాయి జిల్లా గాండ్లపెంటలో 6.9, అనకాపల్లి జిల్లా రాజాంలో 6.8, కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం ఆత్కూరులో 6.4, తేలప్రోలులో 6.3, శ్రీ సత్యసాయి జిల్లా నల్లచెరువులో 6 సెంటీమీటర్ల వర్షం పడింది. ఉపరితల ఆవర్తనం, ఆగ్నేయ/నైరుతి గాలుల ప్రభావంతో వర్షాలు కురుస్తున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. వచ్చే 3 రోజులు రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల వడగండ్ల వాన కురిసే అవకాశం ఉందని తెలిపింది.

కుల ధ్రువీకరణ పత్రాలు రెడీ

కొత్త విధానానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రభుత్వం

సాక్షి, అమరావతి: పదో తరగతి విద్యార్థులు అడక్కుండానే.. వారికి కుల ధ్రువీకరణ సర్టిఫికెట్లు జారీచేసే కొత్త విధానానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో మెరుగైన సేవల్ని అందించే క్రమంలో ఎక్కడా, ఎప్పుడూ లేనివిధంగా సరికొత్తగా రాష్ట్రంలో ఈ విధానాన్ని తీసుకువచ్చారు. సాధారణంగా పదో తరగతి పూర్తయిన విద్యార్థులు.. ఇంటర్, ఆపై చదువుల కోసం తప్పనిసరిగా కుల ధ్రువీకరణ సర్టిఫికెట్లు ఇవ్వాల్సి ఉంటుంది. అంతకుముందు కుల ధ్రువీకరణ సర్టిఫికెట్లు తీసుకున్నా.. పదో తరగతి ఉత్తీర్ణులయ్యాక తాజా సర్టిఫికెట్ తీసుకోవడం తప్పనిసరి. దీంతో విద్యా సంవత్సరం ప్రారంభంలో ఈ సర్టిఫికెట్ల కోసం గతంలో మీసేవ, తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ విద్యార్థులు తిరిగేవారు. దీంతో ఆయా కార్యాలయాలు విద్యార్థులతో కిటకిటలాడేవి. దీనిని గమనించిన ప్రభుత్వం విద్యార్థులు అడక్కుండానే కుల ధ్రువీకరణ పత్రాల జారీని చేపట్టింది. ఇందుకోసం ఈ సంవత్సరం పదో తరగతి పరీక్షలు రాసిన 10 లక్షల మంది విద్యార్థుల వివరాల డేటాను విద్యా శాఖ ద్వారా తీసుకున్నారు. ఆ డేటా మొత్తాన్ని గ్రామ, వార్డు సచివాలయం డేటా బేస్‌కు అనుసంధానించారు.



వీఆర్వోల ద్వారా తనిఖీ చేయించి..

సేకరించిన డేటాను రెవెన్యూ శాఖ గ్రామాల వారీగా విభజించి గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో పనిచేసే వీఆర్వో లాగిన్‌లకు పంపించింది. వీఆర్వోలు తమ పరిధిలోని పదో తరగతి విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారి కుల ధ్రువీకరణను పరిశీలించి నివేదికలు రూపొందించారు. విద్యార్థితోపాటు వారి కుటుంబ సభ్యులందరి సామాజిక వర్గాన్ని కూడా నిర్ధారించారు. అంటే ఒక్కో కుటుంబానికి నలుగురు సభ్యుల లెక్కన దాదాపు 40 లక్షల మంది సామాజిక వర్గాన్ని ధ్రువీకరించారు. ఈ సర్టిఫికెట్లు వీఆర్వో లాగిన్ నుంచి తహసీల్దార్లకు పంపించారు. అక్కడి నుంచి సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారు. ఇప్పుడు పదో తరగతి విద్యార్థి ఎవరైనా తమ పరిధిలోని గ్రామ, వార్డు సచివాలయానికి వెళ్లి.. వెంటనే తమ కుల ధ్రువీకరణ పత్రం పొందే అవకాశం కల్పించారు.

దరఖాస్తులతో పని లేదు

గతంలో మాదిరిగా విద్యార్థులు కుల ధ్రువీకరణ పత్రం కోసం దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేకుండా.. వెరిఫికేషన్ చేయాల్సిన పని లేకుండా నేరుగా విద్యార్థులకు సర్టిఫికెట్లు జారీ చేస్తారు. ప్రస్తుతం సేకరించిన 40 లక్షల మంది వివరాలు గ్రామ, వార్డు సచివాలయ డేటాబేస్‌లో నిక్షిప్తమై ఉంటాయి. భవిష్యత్‌లో 40 లక్షల మందిలో ఎవరికైనా కుల ధ్రువీకరణ పత్రం కావాల్సి వస్తే.. గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలోనే ఎలాంటి వెరిఫికేషన్ లేకుండానే తక్షణం జారీ చేస్తారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా పల్లె ముంగిటకు వచ్చిన పరిపాలన, సాంకేతికతను అనుసంధానించి సర్టిఫికెట్ల జారీని ప్రభుత్వం సులభతరం చేసింది. తద్వారా 10 లక్షల మంది విద్యార్థులు, వారి కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చిపెట్టింది.

ఇకపై ఒక్కరు కాదు ఇద్దరు

- బ్యాంకుల నుంచి పింఛన్ నగదు విత్‌డ్రా చేసి తెచ్చే బాధ్యతల్లో మార్పులు
- గ్రామ, వార్డు సచివాలయాల్లో ఇద్దరేసి సిబ్బందికి అప్పగింత

సాక్షి, అమరావతి: ప్రతి నెలా అవ్వాతాతల పింఛన్లకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న డబ్బులను బ్యాంకుల నుంచి విత్ డ్రా చేసే బాధ్యతను ఇకపై ఇద్దరేసి సచివాలయ ఉద్యోగులు నిర్వర్తించనున్నారు. ఈ మేరకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) సీఈవో ఏఎండీ ఇంతియాజ్ శనివారం ఉత్తర్వులిచ్చారు. గ్రామాల్లో సచివాలయ పంచాయతీ కార్యదర్శి, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ సెక్రటరీ ఇద్దరూ కలిసి బ్యాంకుల నుంచి డబ్బులు విత్ డ్రా చేయాలని ఆదేశాలిచ్చారు. పట్టణ ప్రాంతాల్లో వార్డు అడ్మిన్ సెక్రటరీ, వెల్ఫేర్ డెవలప్‌మెంట్ సెక్రటరీ ఈ బాధ్యతను నిర్వర్తించాలని స్పష్టం చేశారు. ప్రతి నెలా రూ.1,750 కోట్లను ప్రభుత్వం పింఛన్లుగా అందజేస్తోంది. లబ్ధిదారుల సంఖ్య మేరకు పింఛన్ డబ్బులను ఆయా సచివాలయాల బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తోంది. సచివాలయ సిబ్బంది ఒకరు బ్యాంక్‌కు వెళ్లి ఆ డబ్బులను తీసుకువచ్చి.. వలంటీర్లకు అప్పగిస్తారు. ప్రస్తుతం గ్రామ సచివాలయాల్లో వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ సెక్రటరీ, పట్టణాల్లో వార్డు వెల్ఫేర్ డెవలప్‌మెంట్ సెక్రటరీలు బ్యాంకుల నుంచి డబ్బులు విత్ డ్రా చేస్తున్నారు. కొన్నిచోట్ల సిబ్బంది నగదు విత్ డ్రా చేసి తీసుకెళ్తున్నప్పుడు దొంగతనాలు జరుగుతున్నాయి. వీటి వల్ల లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం మళ్లీ నిధులు విడుదల చేయాల్సి వస్తోంది. ఏప్రిల్ 3న అనకాపల్లి జిల్లా మాకవరపాలెం మండలంలో ఓ సచివాలయ మహిళా ఉద్యోగి బ్యాంక్ నుంచి రూ.16.15 లక్షలు తెస్తుండగా.. దొంగలు దోచుకెళ్లారు. ఇలాంటి ఘటనలను నివారించేందుకు తాజా ఆదేశాలు జారీ చేశారు. బ్యాంక్‌ల నుంచి పింఛన్ డబ్బులు డ్రా చేసిన దగ్గర నుంచి వలంటీర్లు నగదు పంపిణీ చేసే వరకు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సచివాలయ ఉద్యోగులిద్దరూ నగదుకు బాధ్యత వహించాలన్నారు. ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ల పర్యవేక్షణలోనే సొమ్మును విత్ డ్రా చేయాలన్నారు.



‘సీలేరు’లో మరో రెండు విద్యుదుత్పత్తి యూనిట్లు

దిగువ సీలేరు హైడ్రో ప్రాజెక్ట్ విస్తరణకు కేంద్రం పర్యావరణ అనుమతి

- అదనంగా 230 మెగావాట్ల జల విద్యుత్ ఉత్పత్తి
- రూ.415 కోట్లతో నిర్మాణం
- 2024 చివరికి అందుబాటులోకి తేనున్న ఏపీ జెన్‌కో

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో విద్యుదుత్పత్తి సామర్థ్యాలను పెంచడంలో భాగంగా జల విద్యుత్ ప్రాజెక్టులకు అనుమతులను సాధించడంలో మరో ముందడుగు పడింది. దిగువ సీలేరు హైడ్రో పవర్ హౌస్ వద్ద 115 మెగావాట్ల సామర్థ్యం గల రెండు యూనిట్ల ఏర్పాటుకు కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ పర్యావరణ అనుమతులిచ్చింది. ప్రస్తుతం ఇక్కడ 115 మెగావాట్ల సామర్థ్యంతో నాలుగు యూనిట్లు పనిచేస్తున్నాయి. తాజా అనుమతులతో యూనిట్ల సంఖ్య ఆరుకు పెరగనుంది. మరో 230 మెగావాట్ల విద్యుత్తు అందుబాటులోకి రానుంది. ప్రాజెక్టు నిర్మాణం కోసం అల్లూరి సీతారామరాజు జిల్లా మోతుగూడెం వద్ద పవర్ కెనాల్ పనులను మెరుగుపరచనున్నారు. ఈ మేరకు కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇంపాక్ట్ అసెస్‌మెంట్ విభాగం నుండి ఏపీ జెన్‌కోకు ఆదేశాలు అందాయి.

ఉత్పత్తి సామర్థ్యం పెంచేలా

రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు వైఎస్ జగన్ ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపడుతోంది. మోతుగూడెం వద్ద గల సీలేరు కాంప్లెక్స్‌లో హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ స్థాపిత సామర్థ్యం 460 మెగావాట్లు. పవర్ హౌస్ నిర్మాణ సమయంలోనే 115 మెగావాట్ల సామర్థ్యం గల మరో రెండు యూనిట్ల ఏర్పాటుకు అవకాశం ఉండేలా చర్యలు తీసుకున్నారు. రూ. 415 కోట్లతో నిర్మించే ఈ యూనిట్లు అందుబాటులోకి వస్తే భవిష్యత్తులో రాష్ట్రంలో ఇంధన డిమాండ్‌ను తీర్చడానికి దోహదపడుతుంది. ఈ యూనిట్ల పనులను 2024 చివరికి పూర్తి చేయాలని ఏపీ జెన్‌కో లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రంలో ఇప్పటికే థర్మల్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతున్నారు. ఏపీ పవర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీపీడీసీఎల్) శ్రీ దామోదర సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్ 2వ దశలో 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ యూనిట్–3 ఈ ఏడాది మార్చిలో ఉత్పత్తి ప్రారంభించింది. ఈ యూనిట్ రోజూ దాదాపు 16 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను రాష్ట్రానికి అందిస్తోంది. డాక్టర్ నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్ (డాక్టర్ ఎన్‌టీటీపీఎస్)లో 800 మెగావాట్ల నూతన యూనిట్ మరో నెల రోజుల్లోనే వినియోగంలోకి వస్తుందని అధికారులు చెబుతున్నారు. ఈ యూనిట్ ప్రారంభించిన 3 నెలల తర్వాత వాణిజ్య కార్యకలాపాలు మొదలవుతాయి.



దిగువ సీలేరులో జల విద్యుత్ కేంద్రం విస్తరణ ప్రాంతం

కాంట్రాక్టర్ సిద్ధం

దిగువ సీలేరు హైడ్రో ప్రాజెక్ట్ విస్తరణకు పర్యావరణ అనుమతి వచ్చిన విషయాన్ని ఏపీ జెన్‌కో ఎండీ, ట్రాన్స్‌కో జేఎండీ కేవీఎస్ చక్రధర్‌బాబు రాష్ట్ర ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఏపీ ట్రాన్స్‌కో సీఎండీ కె.విజయానంద్‌కు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పీక్ టైమ్ డిమాండ్‌ను తీర్చడానికి, ప్రీమియం ధరకు విద్యుత్ కొనుగోలును నివారించడానికి అదనపు యూనిట్ల నిర్మాణాన్ని ఏపీ జెన్‌కో చేపట్టిందని, తద్వారా విద్యుత్, డబ్బు రెండూ ఆదా అవుతాయని చక్రధర్‌బాబు తెలిపారు. సీలేరులో అదనపు యూనిట్ల ఏర్పాటుకు అవసరమైన సదుపాయాలన్నీ ఉన్నాయని, కాంట్రాక్టర్ కూడా సిద్ధంగా ఉన్నందున, పనులను వీలైనంత తక్కువ సమయంలో పూర్తి చేస్తామని వివరించారు. విజయానంద్ స్పందిస్తూ.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరంతర పర్యవేక్షణ, ఇంధన శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సహకారం వల్లనే ఇంధన రంగంలో ఇన్ని మైలురాళ్లను సాధించగలుగుతున్నామని అన్నారు. ఈ సమావేశంలో జెన్‌కో డైరెక్టర్లు సత్యనారాయణ, వెంకటేశులురెడ్డి పాల్గొన్నారు.

న్యాయవాదులు నీతివంతంగా వ్యవహరించాలి

హైకోర్టు జడ్జి జస్టిస్ శ్రీనివాసరెడ్డి

తిరుపతి లీగల్: యువ న్యాయవాదులు వృత్తిని నీతివంతంగా నిర్వహించాలని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం ఇక్కడ జరిగిన ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) చిత్తూరు జిల్లా సదస్సులో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి, జస్టిస్ రవి చీమలపాటి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జస్టిస్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పుస్తకాలను చదవడం వల్లనే జ్ఞానాన్ని పొందవచ్చన్నారు. చదివిన దాన్ని ఇతరులతో పంచుకోవడం వల్ల జ్ఞానం మరింత పెరుగుతుందని తెలిపారు. వాక్ స్వాతంత్ర్యాన్ని మితంగా ఉపయోగించుకోవాలని సూచించారు. సుప్రీం కోర్టు 13 మంది న్యాయమూర్తులతో ఇచ్చిన కేశవానంద భారతీ కేసు తీర్పు చెప్పి 50 సంవత్సరాలైన సందర్భంగా వివిధ అంశాలపై న్యాయమూర్తి యువ న్యాయవాదులకు అవగాహన కల్పించారు.

సామాజిక బాధ్యత అవసరం

మానవ జీవితంలో సామాజిక, నైతిక బాధ్యత పాటించిన వ్యక్తి అన్ని రంగాల్లో విజయం సాధిస్తారని జస్టిస్ రవి చీమలపాటి తెలిపారు. వృత్తిలో విలువలు పాటిస్తూ కష్టపడితే గాడ్ ఫాదర్స్, రాజకీయ నాయకుల సహాయ సహకారాలు అవసరం ఉండదని చెప్పారు. సమాజంలో న్యాయవాది పాత్ర కీలకమని అన్నారు. యువ న్యాయవాదుల పాత్ర అనే అంశంపై సుప్రీం కోర్టు ఇదివరలో ఇచ్చిన తీర్పులను వివరించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా జడ్జి ఇ.భీమారావు, తిరుపతి 3వ అదనపు జిల్లా జడ్జి వై.వీర్రాజు, ఐఏఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి చలసాని అజయ్‌కుమార్, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు వి.చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర ఐఏఎల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్‌కుమార్ తదితరులు ప్రసంగించారు. హైకోర్టు న్యాయమూర్తులను ఐఏఎల్ కార్యవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎర్రచందనం కేసుల విచారణ సెషన్స్ కోర్టు జడ్జి నాగరాజు, జూనియర్ జడ్జిలు గ్రంధి శ్రీనివాస్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



జస్టిస్ రవి చీమలపాటిని సత్కరిస్తున్న హైకోర్టు జస్టిస్ శ్రీనివాసరెడ్డి తదితరులు

వార్డు సభ్యుల అసమ్మతి దుష్ప్రవర్తన కిందకు రాదు

- అసమ్మతి వ్యక్తం చేయడం వారి ప్రజాస్వామ్య హక్కు
- కలెక్టర్ ఇచ్చిన ఆ షోకాజ్ నోటీసులను రద్దు చేస్తున్నాం
- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రఘునందన్‌రావు తీర్పు



సాక్షి, అమరావతి: సర్పంచ్ ప్రతిపాదనలపై వార్డు సభ్యులు అసమ్మతి తెలియచేయడం దుష్ప్రవర్తన కిందకు రాదని హైకోర్టు స్పష్టం చేసింది. సర్పంచ్ ప్రతిపాదనలను వ్యతిరేకిస్తున్నందుకు పంచాయతీ వార్డు సభ్యులను తొలగించేందుకు కలెక్టర్ జారీ చేసిన షోకాజ్ నోటీసులను తప్పుపట్టింది. ఈ విషయంలో జోక్యం చేసుకునే పరిధి పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 249 ప్రకారం కలెక్టర్‌కు లేదని చెప్పింది. శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ జారీ చేసిన షోకాజ్ నోటీసులను రద్దు చేసింది. గ్రామ పంచాయతీకి ఎన్నికైన సభ్యుడు అసమ్మతిని తెలియచేయడం దుష్ప్రవర్తనగా పరిగణిస్తే, మెజారిటీ సభ్యులతో విభేదించే సభ్యుడిని తొలగించేందుకు ఆస్కారం కల్పించినట్లవుతుందని, ఇది పంచాయతీ రాజ్ వ్యవస్థ కుప్పకూలిపోవడానికి దారి తీస్తుందని తెలిపింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ రావు రఘునందన్‌రావు ఇటీవల తీర్పు వెలువరించారు.

షోకాజ్ నోటీసులను రద్దు చేయండి

తమను పంచాయతీ సభ్యులుగా తొలగించేందుకు జిల్లా కలెక్టర్ జారీ చేసిన షోకాజ్ నోటీసులను రద్దు చేయాలని కోరుతూ శ్రీకాకుళం జిల్లా పెనుబర్తి గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు పొన్నాడ ధర్మారావు, తమ్మినేని శ్రీదేవి, చౌదరి సావిత్రమ్మ, పొన్నాడ సీతారాం, కూర్మన పద్మావతి దాఖలు చేసిన వ్యాజ్యాలపై జస్టిస్ రఘునందన్‌రావు విచారణ జరిపారు. పిటిషనర్ల తరఫు న్యాయవాది ఎస్.శ్రీనివాసరావు వాదనలు వినిపిస్తూ.. అసమ్మతిని వ్యక్తం చేయడం ప్రజాస్వామ్య హక్కులో భాగమన్నారు. సర్పంచ్ ప్రతిపాదనలతో విభేదించడం చట్ట ఉల్లంఘన కిందకు రాదన్నారు. పంచాయతీరాజ్ శాఖ తరఫున ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. వార్డు సభ్యుల తీరుతో గ్రామంలో అభివృద్ధి స్తంభించిపోయిందన్నారు. ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా పిటిషనర్లు వ్యవహరిస్తున్నారని కోర్టుకు నివేదించారు. వాదనలు విన్న న్యాయమూర్తి తీర్పు వెలువరిస్తూ.. వార్డు సభ్యుల తీరు పంచాయతీరాజ్ చట్టం ప్రకారం దుష్ప్రవర్తన కిందకు వచ్చినప్పుడు మాత్రమే వారిని తొలగించేందుకు కలెక్టర్‌కు అధికారం ఉందని చెప్పారు. వార్డు సభ్యులు ప్రజాస్వామ్య హక్కులో భాగంగానే సర్పంచ్ ప్రతిపాదనలపై అసమ్మతిని వ్యక్తం చేశారని, దీన్ని దుష్ప్రవర్తనగా భావించడానికి వీల్లేదని తెలిపారు.

వైఎస్సార్‌సీపీ మద్దతుదారు కుటుంబంపై

టీడీపీ నేతల దాడి

మహిళా కౌన్సిలర్‌పై దుర్భాషలు

కుప్పం(చిత్తూరు జిల్లా): కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో వైఎస్సార్‌సీపీ మద్దతుదారుల కుటుంబంపై టీడీపీ నేతలు దాడులకు బరితెగించి వీరంగం సృష్టించారు. ప్రశ్నించేందుకు వెళ్లిన వారి కళ్లల్లో కారం కొట్టి రాళ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. పోలీసుల కథనం మేరకు వివరాలు.. లక్ష్మీపురం గ్రామంలో జరుగుతున్న అగ్ని మారెమ్మ జాతరలో భాగంగా శుక్రవారం రాత్రి సాంస్కృతిక కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు బాలు, లోకేష్ వారి అనుచరులు 20 మంది కలసి వేదికపైకి వెళ్లి మహిళా కళాకారులతో అసభ్యంగా ప్రవర్తించారు. దీన్ని అడ్డుకునేందుకు వైఎస్సార్‌సీపీకి చెందిన 25వ వార్డు కౌన్సిలర్ మంజులమ్మ తనయుడు మణి తన బృందంతో కలిసి యత్నించాడు. దీంతో మంజులమ్మ బంధువుల ఇళ్లకు వెళ్లి టీడీపీ సానుభూతిపరులు దుర్భాషలాడి నానా రాద్ధాంతం చేశారు. ఈ క్రమంలో శనివారం మణి, కొందరు గ్రామ పెద్దలు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు కలిసి కుప్పం హెచ్‌పీ రోడ్డులో నివసిస్తున్న బాలును ప్రశ్నించేందుకు వెళ్లారు. ఆ సమయంలో బాలు, అతడి కుటుంబ సభ్యులు ఇంట్లోంచి కారం పొడి తీసుకొచ్చి వైఎస్సార్‌సీపీ మద్దతుదారుల కళ్లలో చల్లి ఇటుక రాళ్లతో దాడులు చేశారు. దీంతో ఇరువర్గాల మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వాదం జరిగింది. అనంతరం కౌన్సిలర్ మంజులమ్మ, వారి మద్దతుదారుల ఇళ్ల వద్దకు టీడీపీ మద్దతుదారులు బాలు, లోకేష్‌తో పాటు 50 మంది అనుచరులు వచ్చి దాడులు చేశారు. వివాదాన్ని పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నా.. టీడీపీ నేతలు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. దీంతో రెచ్చిపోయిన ఆ పార్టీ మద్దతు దారులు వైఎస్సార్‌సీపీ మద్దతుదారుల ఇళ్లపై దాడి చేసి ట్రాక్టర్లు, గృహోపకరణాలు ధ్వంసం చేశారు. సాయంత్రం వరకు కూడా పరిస్థితి ఉద్రిక్తంగానే ఉంది. మద్యం మత్తులో వీరంగం సృష్టించి మహిళా కౌన్సిలర్ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన టీడీపీ మద్దతుదారులు బాలు, లోకేష్ అనుచరులపై కేసు నమోదు చేయాలని మున్సిపల్ చైర్మన్ సుధీర్‌తో పాటు వైఎస్సార్‌సీపీకి చెందిన కౌన్సిలర్లు 19 మంది అర్బన్ సీఐ శ్రీధర్‌కు ఫిర్యాదు చేశారు.



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



● తెలంగాణ

నేడు తెలంగాణ నూతన సచివాలయం ప్రారంభోత్సవం

- మధ్యాహ్నం తన చాంబర్‌లో కొలువుదీరనున్న ముఖ్యమంత్రి
- 2.15 గంటలకు కేసీఆర్ ప్రసంగం.. 2,500 మందికి ఆహ్వానం

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర నూతన సచివాలయం నుంచి పరిపాలనకు రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం శ్రీకారం చుట్టనుంది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పేరు పెట్టిన కొత్త సెక్రటేరియట్‌ను ఆదివారం మధ్యాహ్నం 1.30 గంటలకు సీఎం కె.చంద్రశేఖర్‌రావు ప్రారంభించనున్నారు. తర్వాత సీఎంతోపాటు మంత్రులు తమకు కేటాయించిన చాంబర్లలో ఆసీనులై.. కొత్త సెక్రటేరియట్ నుంచి తొలి సంతకాలు చేయనున్నారు. ఆ తర్వాత రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి సీఎం కేసీఆర్ ప్రసంగించనున్నారు. నూతన సచివాలయ ప్రారంభోత్సవానికి సుదర్శన యాగంతో శ్రీకారం చుట్టనున్నారు. శృంగేరి పీఠానికి చెందిన వైదికుల ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 6 గంటలకు సుదర్శన యాగం ప్రారంభం కానుంది. మధ్యాహ్నం 1.20 నుంచి 1.30గంటల మధ్య యాగం పూర్ణాహుతిలో సీఎం కేసీఆర్, శోభ దంపతులు పాల్గొంటారు. తర్వాత కేసీఆర్ రిబ్బన్ కట్ చేసి భవన సముదాయాన్ని ప్రారంభిస్తారు. ఆ తర్వాత తన సీటులో ఆసీనులై పలు కీలక నిర్ణయాలకు సంబంధించిన ఫైళ్లపై సంతకాలు చేస్తారు. మధ్యాహ్నం 1.58 - 2.04 గంటల మధ్య మంత్రులు, అన్నిశాఖల కార్యదర్శులు, అదనపు/సంయుక్త/ఉప కార్యదర్శులు, సెక్షన్ అధికారులు, అదనపు సెక్షన్ అధికారులు తమకు కేటాయించిన చాంబర్లు/ సెక్షన్లలో ఆసీనులై ఏవైనా ఫైల్స్‌పై తొలి సంతకాలు చేస్తారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు 2,500 మందిని రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానించింది.

'మన్‌కీ బాత్'పై డాక్యుమెంటరీ ప్రదర్శన

గోల్కొండ: ప్రధాని నరేంద్రమోదీ ప్రజలతో నేరుగా మాట్లాడేందుకు ప్రారంభించిన 'మన్ కీ బాత్' కార్యక్రమంపై శనివారం గోల్కొండ కోటలో డాక్యుమెంటరీ ప్రదర్శించారు. 'మన్ కీ బాత్' 100 ఎపిసోడ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ డాక్యుమెంటరీ ప్రదర్శించారు. ప్రచార సాధనాలు కొత్త పుంతలు తొక్కుతున్నా నరేంద్రమోదీ 'మన్ కి బాత్' కార్యక్రమానికి ప్రాధాన్యమిచ్చారని డాక్యుమెంటరీలో వివరించారు. కార్యక్రమం హైదరాబాద్‌లోని కేంద్ర పురాతత్వ సర్వేక్షణ శాఖ రీజియన్ ఎస్పీ స్మితా ఎస్.కుమార్ పర్యవేక్షణలో జరిగింది. తెలంగాణ రాష్ట్రానికి చెందిన స్కౌట్ అండ్ గైడ్స్ బృందాలు పాల్గొన్నాయి.

ఎండ ప్రచండమే



రాష్ట్రంలో పెరగనున్న వడగాడ్పులు

- అధిక ఉష్ణోగ్రతలు నమోదు
- అడపాదడపా వర్షాలు, గాలులు, పిడుగులు
- ఉత్తర, దక్షిణ కోస్తాంధ్రలపై అధిక ప్రభావం
- రాయలసీమకు ఒకింత ఉపశమనం
- తాజా నివేదికలో వెల్లడించిన ఐఎండీ

సాక్షి, విశాఖపట్నం: భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వేడి వార్త మోసుకొచ్చింది. మే నెలలో తీవ్రమైన వేడిని వెదజల్లే వాతావరణం నెలకొంటుందని బాంబు పేల్చింది. అధిక ఉష్ణోగ్రతలతోపాటు వడగాడ్పులు కూడా ఎక్కువగానే ఉంటాయని వెల్లడించింది. సాధారణంగా వేసవి మొత్తమ్మీద మే నెలలోనే ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుంది. కానీ.. ఈ ఏడాది ఏప్రిల్‌లోనే ఎండలు మండిపోయాయి. మే నెలను తలపించే ఎండలు, వడగాడ్పులు రాష్ట్రంలో అనేకచోట్ల కొనసాగాయి. వివిధ ప్రాంతాల్లో గరిష్ట (పగటి) ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల వరకు నమోదయ్యాయి. దీంతో మే నెలలో వేసవి తాపం ఎలా ఉండబోతోందోనన్న ఆందోళన సర్వత్రా నెలకొంది. అందుకు అనుగుణంగానే మే నెలలో ఎండలు, వడగాడ్పులు తీవ్ర ప్రభావం చూపుతాయని ఐఎండీ వెల్లడించింది. తాజాగా విడుదల చేసిన మే నెల ముందస్తు అంచనాల నివేదికలో బీహార్, జార్ఖండ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, తెలంగాణ, గుజరాత్ రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోనూ సాధారణం కంటే ఎక్కువ స్థాయిలో వడగాడ్పులు వీస్తాయని పేర్కొంది. సాధారణంగా మే నెలలో ఆరేడు రోజుల పాటు వడగాడ్పులు వీస్తాయి. అయితే ఐఎండీ అంచనాలను బట్టి ఈసారి మరో ఆరేడు రోజులు అధికంగా వడగాడ్పులు/తీవ్ర వడగాడ్పులు వీచే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం డైరెక్టర్ ఎస్.సెల్లా తెలిపారు.

కోస్తాంధ్ర కుతకుత

ఐఎండీ అంచనాల ప్రకారం మే నెలలో ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తాంధ్రలో ఉష్ణతీవ్రతతో పాటు వడగాడ్పుల ప్రభావం అధికంగా ఉండనుంది. శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు తీర ప్రాంత జిల్లాల్లో ఉష్ణతాపం కొనసాగుతుంది. అయితే, ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తాలతో పోల్చుకుంటే రాయలసీమలో వేసవి తీవ్రత ఒకింత తక్కువగా ఉంటుందని అంచనా వేసింది. ఫలితంగా సీమ ప్రాంతానికి ఉపశమనం కలగనుంది. మరోవైపు మే నెలలో రాష్ట్రంలో రాత్రి (కనిష్ట) ఉష్ణోగ్రతలు మాత్రం సాధారణం కంటే తక్కువగా నమోదు కానున్నాయి. దీని ఫలితంగా పగలంతా సెగలు పుట్టించినా రాత్రి వేళ మాత్రం కాస్త వాతావరణం ఊరట కలిగించనుంది.

ఈదురు గాలులు, పిడుగుల ప్రతాపం!

కాగా, మే నెలలో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు సైతం కురవనున్నాయి. అదే సమయంలో పిడుగులు కూడా పడే ప్రమాదం ఉంది. అయితే, రాష్ట్రంలో మే నెలలో కురిసే సాధారణ వర్షపాతం కంటే కాస్త తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేస్తోంది. ఉష్ణతీవ్రత, వడగాడ్పులు, ఈదురుగాలులు, పిడుగులు సంభవించే వాతావరణం నేపథ్యంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

కావేరికి 'గోదారే'!

- ఛత్తీస్‌గఢ్ కోటాలో వాడుకోని 141.3 టీఎంసీలను కావేరికి తరలించాలని ఎన్‌డబ్ల్యూడీఏ ప్రతిపాదన
- తమ నీటిని ఎలా తరలిస్తారంటూ ఇప్పటికే ఛత్తీస్‌గఢ్ అభ్యంతరం
- ఆ రాష్ట్రం అంగీకరించినా కావేరికి గోదారి కష్టమేనంటున్న సీడబ్ల్యూసీ మాజీ చైర్మన్ ఏబీ మొహిలే
- ఛత్తీస్‌గఢ్ వదులుకున్న నీటిని తమకే పంచాలని బేసిన్‌లోని రాష్ట్రాలు ట్రిబ్యునల్‌కు వెళ్లే అవకాశం
- శాస్త్రీయంగా నీటి లభ్యత తేల్చి.. బేసిన్‌లోని రాష్ట్రాలను ఒప్పిస్తేనే కావేరికి గోదావరి అంటున్న నిపుణులు



సాక్షి, అమరావతి : గోదావరి–కావేరి అనుసంధానానికి జాతీయ జలవనరుల అభివృద్ధి సంస్థ (ఎన్‌డబ్ల్యూడీఏ) రూపొందించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)పై నీటిపారుదలరంగ నిపుణులు ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. ఛత్తీస్‌గఢ్ సర్కార్ అంగీకరించకున్నా.. ఆ రాష్ట్ర వాటాలో వాడుకోని 141.3 టీఎంసీలను తరలించాలని ప్రతిపాదించడాన్ని వారు తప్పుపడుతున్నారు. మా నీళ్లను కావేరికి ఎలా తరలిస్తారంటూ ఛత్తీస్‌గఢ్ సర్కార్ అభ్యంతరం తెలపడాన్ని ప్రస్తావిస్తున్నారు. ఒకవేళ 141.3 టీఎంసీలపై ఛత్తీస్‌గఢ్ సర్కార్ హక్కులను వదులుకోవడానికి అంగీకరించినా ఆ జలాలను కావేరికి తరలించడానికి న్యాయపరమైన ఇబ్బందులు వస్తాయని స్పష్టంచేస్తున్నారు. ఛత్తీస్‌గఢ్ వదులుకున్న 141.3 టీఎంసీలను పునఃపంపిణీ చేయాలని గోదావరి నదీ పరివాహక ప్రాంతం (బేసిన్) పరిధిలోని రాష్ట్రాలు ట్రిబ్యునల్‌ను ఆశ్రయించే అవకాశం ఉంటుందని సీడబ్ల్యూసీ (కేంద్ర జలసంఘం) మాజీ చైర్మన్ ఏబీ మొహిలే చెబుతున్నారు. గోదావరిలో నీటి లభ్యతను శాస్త్రీయంగా తేల్చి.. బేసిన్ పరిధిలోని రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం సాధిస్తేనే గోదావరి–కావేరి అనుసంధానం సాధ్యమవుతుందని స్పష్టంచేశారు. ఛత్తీస్‌గఢ్ కోటాలో వాడుకోని 141.3 టీఎంసీలకు 106 టీఎంసీల మిగులు జలాలను జతచేసి.. 247 టీఎంసీలను ఇచ్చంపల్లి నుంచి నాగార్జునసాగర్ (కృష్ణా), సోమశిల (పెన్నా) మీదుగా గ్రాండ్ ఆనకట్ట (కావేరి)కి తరలించేలా 2018లో ఎన్‌డబ్ల్యూడీఏ ప్రతిపాదన రూపొందించింది. ఇందులో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడులకు తలా 80 టీఎంసీలను కేటాయించాలని ప్రతిపాదించారు.

ఆదిలోనే సీడబ్ల్యూసీ అభ్యంతరం..

గోదావరి–కావేరి అనుసంధానానికి ఎన్‌డబ్ల్యూడీఏ రూపొందించిన ప్రతిపాదనపై ఆదిలోనే సీడబ్ల్యూసీ అభ్యంతరం వ్యక్తంచేసింది. గోదావరిలో 75 శాతం నీటి లభ్యత ఆధారంగా చూస్తే మిగులు జలాలు లేవని సీడబ్ల్యూసీ స్పష్టంచేసింది. ఈ నేపథ్యంలో 106 టీఎంసీలను ఎలా తరలిస్తారని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు ఎన్‌డబ్ల్యూడీఏను నిలదీశాయి. దాంతో గోదావరి–కావేరి అనుసంధానంలో ఎన్‌డబ్ల్యూడీఏ మార్పులు చేసింది. ఛత్తీస్‌గఢ్ కోటాలో వాడుకోని 141.3 టీఎంసీల గోదావరి జలాలను తరలించేలా డీపీఆర్‌ను రూపొందించింది. ఆవిరి ప్రవాహ నష్టాలుపోనూ ఆంధ్రప్రదేశ్‌కు 41.8, తెలంగాణకు 42.6, తమిళనాడుకు 38.6, పుదుచ్చేరికి 2.2, కర్ణాటకకు 9.8 టీఎంసీలు అందిస్తామని పేర్కొంది. దీనిపై బేసిన్ పరిధిలోని రాష్ట్రాలతో గత మార్చి 6న టాస్క్‌ఫోర్స్ కమిటీ సంప్రదింపులు జరిపింది.

ఛత్తీస్‌గఢ్ అభ్యంతరం చెబుతున్నా..

టాస్క్‌ఫోర్స్ కమిటీ నిర్వహించిన ఈ సమావేశానికి ఛత్తీస్‌గఢ్ సర్కార్‌ను ఆహ్వానించలేదు. ఇదే అంశాన్ని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు ప్రస్తావిస్తూ.. ఛత్తీస్‌గఢ్ సర్కార్‌ను ఆహ్వానించకుండా, ఆ రాష్ట్ర కోటా నీటి తరలింపుపై ఎలా చర్చిస్తామని టాస్క్‌ఫోర్స్ కమిటీని ప్రశ్నించాయి. ఛత్తీస్‌గఢ్ సర్కార్‌తో ఉన్నతస్థాయిలో చర్చించి.. ఆ రాష్ట్ర కోటా నీటిని తరలించడానికి అంగీకరింపజేస్తామని కమిటీ చెప్పుకొచ్చింది. కానీ, ఇది ఆచరణ సాధ్యం కాదని సీడబ్ల్యూసీ చైర్మన్ ఏబీ మొహిలే స్పష్టంచేశారు. గోదావరి ట్రిబ్యునల్ కేటాయించని జలాలపై పూర్తి హక్కు తమకుందని.. తమ నీటిని ఎలా తరలిస్తారని ఛత్తీస్‌గఢ్ సర్కార్ ఇప్పటికే అభ్యంతరం వ్యక్తంచేసింది. ఈ నేపథ్యంలో.. గోదావరి–కావేరి అనుసంధానంపై ఎన్‌డబ్ల్యూడీఏ ఎలా ముందడుగు వేస్తుందన్నది వేచిచూడాల్సిందే.

కిడ్నీ బాధితుడిని ఇంటికి తీసుకెళ్లిన బంధువులు

ఇంటి వద్దే వైద్య సేవలందిస్తున్న వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది



కిడ్నీ రాకెట్ బాధితుడు వినయ్‌కుమార్‌కు మధురవాడ వాంబేకాలనీలోని ఇంటి వద్ద చికిత్స అందిస్తున్న వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది


మహారాణిపేట(విశాఖ దక్షిణ): విశాఖలో కేజీహెచ్ యూరాలజీ వార్డులో చికిత్స పొందుతున్న కిడ్నీ రాకెట్ బాధితుడు వినయ్‌కుమార్‌ను శనివారం బంధువులు ఇంటికి తీసుకెళ్లారు. కేజీహెచ్‌లో వైద్యం సరిగా అందడం లేదని వినయ్‌కుమార్ బంధువులు ఆరోపించారు. ఈ నెల 27న రాత్రి 8 గంటల సమయంలో కేజీహెచ్ క్యాజువాలిటీలో కిడ్నీ బాధితుడు వినయ్‌కుమార్‌ను వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, పోలీసులు చేర్పించారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి సూపర్‌స్పెషాలిటీ బ్లాక్‌లో ఉన్న యూరాలజీ వార్డుకు తరలించారు. 28వ తేదీన అన్ని రకాల పరీక్షలు నిర్వహించారు. శనివారం ఎంఆర్ఐ స్కానింగ్ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్న సమయంలో రోగి బంధువులు వచ్చి.. ఇక్కడ ఎలాంటి వైద్యం అందడం లేదని చెప్పి ఆటోలో ఇంటికి తీసుకెళ్లారు. వైద్యులు, పోలీస్ సిబ్బంది, కేజీహెచ్ సెక్యూరిటీ సిబ్బంది ఎంత చెప్పినా వినకుండా.. వారిపై అరుపులు, కేకలు వేస్తూ తీసుకెళ్లినట్టు కేజీహెచ్ సూపరింటెండెంట్ అశోక్‌కుమార్ చెప్పారు. ఇక్కడ వైద్యం సరిగా అందడంలేదన్న రోగి బంధువుల ఆరోపణలను ఆయన ఖండించారు. కేజీహెచ్‌లో అన్ని రకాల సూపర్‌స్పెషాలిటీ వైద్యులున్నారని, ఇక్కడ కంటే మెరుగైన వైద్యం ఎక్కడా అందదని తెలిపారు. వినయ్‌కుమార్‌ను కేజీహెచ్ నుంచి మధురవాడ వాంబేకాలనీలోని ఇంటికి తీసుకెళ్లిన కొద్ది సేపటికి వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు ఆదేశాల మేరకు మధురవాడ యూపీహెచ్‌సీ వైద్యులు అక్కడకు చేరుకుని వైద్యం అందిస్తున్నారు. ఒక వైద్యుడు, ఇతర వైద్య సిబ్బందిని రోగి ఇంటికి పంపి వైద్య సేవలు అందిస్తున్నామని డీఎంహెచ్‌వో వివరించారు.

వృద్ధులు, దివ్యాంగుల ఇంటి వద్దకే పోలింగ్ బూత్

కర్ణాటకలో బ్యాలెట్ పోలింగ్ ప్రారంభం

సాక్షి బెంగళూరు: దేశంలో తొలిసారిగా 80 ఏళ్ల దాటిన వృద్ధులు, 40 శాతం అంగవైకల్యం కలిగిన దివ్యాంగులు ఇంటి వద్ద నుంచే ఓటు వేసే ప్రక్రియను ఎన్నికల సంఘం శనివారం నుంచి ప్రారంభించింది. ఈ ప్రక్రియ మే 6 వరకు కొనసాగుతుంది. బెంగళూరుతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో 80 ఏళ్ల దాటిన 12.15 లక్షల మంది, 5.71 లక్షల మంది దివ్యాంగులు ఓటర్లుగా ఉన్నారు. వీరిలో 80 ఏళ్ల దాటినవారు 80,250 మంది, 19,729 మంది దివ్యాంగులు ఇంటి నుంచే ఓటు హక్కు వినియోగించుకునేందుకు దరఖాస్తు చేసుకున్నారు. శనివారం ఉదయమే ఎన్నికల అధికారులు వారి ఇళ్లకు వెళ్లి ఓటు ఎలా వేయాలో వివరించి వారి ఓటును నమోదు చేశారు. ఈ ఓట్లను లెక్కింపు జరిపే తేదీ వరకు రహస్యంగా ఉంచుతారు. ఓటు వేసే సమయంలో ఇద్దరు ఎన్నికల అధికారులు, ఒక వీడియోగ్రాఫర్, ఒక పోలీసు, రాజకీయ పార్టీల ఏజెంట్లు హాజరయ్యారు. సీనియర్ సినీ నటి లీలావతి ఇంటి వద్ద నుంచే ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాగా, సాధారణ పోలింగ్ మే నెల 10న జరగనుంది.

జాతీయం / అంతర్జాతీయం



మోదీ మన్ కీ బాత్ నేడు వందో ఎపిసోడ్ ప్రసారాన్ని పురస్కరించుకుని పూరీలో సముద్రతీరంలో శిల్పి సుదర్శన్ పట్నాయక్ చెక్కిన సైకత శిల్పం

కాంగ్రెస్ 91 సార్లు దూషించింది

- ఎవరెంత అవమానించినా ప్రజల కోసం, దేశం కోసం పనిచేస్తూనే ఉంటా
- ప్రధాని మోదీ స్పష్టీకరణ
- కర్ణాటకలో ఎన్నికల ప్రచారం



బెంగళూరులో జరిగిన రోడ్ షోలో అభిమానులకు మోదీ అభివాదం

హుమ్నాబాద్/విజయపుర/కుడచీ: కాంగ్రెస్ పార్టీ తనను దూషించడమే పనిగా పెట్టుకుందని ప్రధాని మోదీ ఆరోపించారు. మోదీ విషసర్పమంటూ కాంగ్రెస్ చీఫ్ ఖర్గే చేసిన వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు తనను ఇప్పటిదాకా 91 సార్లు దూషించారని చెప్పారు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్, స్వాతంత్ర్య సమర యోధుడు వీర సావర్కర్‌ను, లింగాయత్ సామాజిక వర్గాన్ని కాంగ్రెస్ అవమానించిందని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకుల తిట్లకు ప్రజలు ఓట్ల రూపంలో ప్రతిస్పందిస్తారని, తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ప్రధాని మోదీ శనివారం కర్ణాటకలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. బీదర్ జిల్లాలోని హుమ్నాబాద్‌లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తర్వాత ఆయన ప్రచారం చేయడం ఇదే మొదటిసారి.

తిట్టడమే కాంగ్రెస్ చరిత్ర

'సామాన్య ప్రజల గురించి మాట్లాడే ప్రతి ఒక్కరినీ కాంగ్రెస్ ద్వేషిస్తూనే ఉంటుంది. కాంగ్రెస్ నేతల అవినీతిని బయటపెట్టిన వారిని ఆ పార్టీ సహించదు. వారి రాజకీయ స్వార్థంపై దాడి చేస్తే ఒప్పుకోదు. శాశ్వత శత్రువుగా భావిస్తుంది. ఈ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ మళ్లీ నన్ను దూషిస్తోంది. ప్రజల కోసం, పేదల కోసం పనిచేసేవారిని తిట్టడమే కాంగ్రెస్ చరిత్ర. చౌకీదార్ చోర్, మోదీ చోర్, ఓబీసీ వర్గం చోర్ అంటూ నన్ను తిట్టారు. కాంగ్రెస్ నేతలు నన్ను తిట్టిన సందర్భాలను ఒకరు లెక్కించారు. నాకు పంపించారు. ఇప్పటివరకు 91 సార్లు వేర్వేరు విధాలుగా నన్ను తిట్టారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదు' అని మోదీ తేల్చిచెప్పారు.

'ఈ బారియా నిర్ధార.. బహుమతదా బీజేపీ సర్కార'

అంబేడ్కర్‌ను, వీర సావర్కర్‌ను కాంగ్రెస్ నేతలు ఘోరంగా దూషించారు. అదే తరహాలో నన్ను కూడా తిడుతున్నారు. అది ఒక బహుమానంగా భావిస్తా. తిట్టేవారిని తిట్టనివ్వండి. ఎవరెంత అవమానించినా దేశం కోసం, ప్రజల కోసం పనిచేస్తూనే ఉంటా. ప్రజల ఆశీస్సులతో ఆ తిట్లన్నీ బురదలో కలిసిపోతాయి. కర్ణాటకలో బలమైన, సుస్థిర ప్రభుత్వ ఏర్పాటు కోసం బీజేపీని పూర్తి మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరుతున్నా. 'ఈ బారియా నిర్ధార.. బహుమతదా బీజేపీ సర్కార'(ఈసారి నిర్ణయం.. పూర్తి మెజార్టీతో బీజేపీ ప్రభుత్వం) ఈ ఎన్నికల్లో ఇదే మన నినాదం. రాష్ట్రంలో అభివృద్ధి వేగవంతం కావాలంటే డబుల్ ఇంజన్ ప్రభుత్వం కావాలి. కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే పార్టీ ప్రభుత్వం ఉంటే రెండింటి మధ్య సమన్వయం చక్కగా ఉంటుంది. అప్పుడు అభివృద్ధికి ఎలాంటి అవరోధాలు ఉండవు. ఈ ఎన్నికలు కేవలం ఐదేళ్ల ప్రభుత్వ ఏర్పాటు కోసం కాదు, రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్‌గా మార్చడానికి జరుగుతున్నాయి. డబుల్ ఇంజన్ ప్రభుత్వం అధికారంలో ఉంటే రాష్ట్రం నెంబర్ వన్‌గా మారడం తథ్యం. డబుల్ ఇంజన్ అంటే అర్థం డబుల్ ప్రయోజనాలు, డబుల్ వేగం'' అని ప్రధాని నరేంద్ర మోదీ తేల్చిచెప్పారు.

అలసిపోయిన వారిని ప్రజలు గెలిపించరు

పదవీ విరమణ(రిటైర్‌మెంట్) పేరుతో కాంగ్రెస్ ఓట్లు అడుగుతోందని ప్రధాని మోదీ అన్నారు. క్రియాశీల రాజకీయాల నుంచి రిటైర్ అవుతానని, ఇదే చివరి ఎన్నిక, ఈసారి గెలిపించాలని కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత సిద్ధరామయ్య చేసిన విజ్ఞప్తిని మోదీ ప్రస్తావించారు. అలసిపోయిన వారిని(టైర్డ్) ప్రజలు గెలిపించరని చెప్పారు. బీజేపీ ఉత్సాహంతో ఉరకలేస్తోందని, ప్రజలు తమ పార్టీకే పట్టం కడతారని ధీమా వ్యక్తం చేశారు. విజయపుర, బెళగావి జిల్లాల్లో బహిరంగ సభల్లో మోదీ ప్రసంగించారు.

దేశంలో తొలి రైల్వే కేబుల్ బ్రిడ్జి సిద్ధం



జమ్మూ: దేశంలోనే మొట్టమొదటి రైల్వే తీగల వంతెన నిర్మాణం పూర్తయ్యింది. ఈ విషయాన్ని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్వయంగా వెల్లడిస్తూ శుక్రవారం ట్వీట్ చేశారు. కేవలం 11 నెలల్లో ఈ వంతెన నిర్మాణం పూర్తయ్యిందని తెలియజేశారు. వంతెన వీడియోను షేర్ చేశారు. జమ్మూకశ్మీర్‌లోని రియాసీ జిల్లా అంజీ ఖడ్‌లో ఈ కేబుల్ బ్రిడ్జిని నిర్మించారు. దీని మొత్తం పొడవు 473.25 మీటర్లు. 96 ప్రధాన తీగలు ఉన్నాయి. ఉదంపూర్–శ్రీనగర్–బారాముల్లా రైల్ లింక్(యూఎస్‌బీఆర్ఎల్)లో ఈ బ్రిడ్జిని నిర్మించారు. కాట్రా వైపు ఉన్న టన్నెల్ టీ2, రియాసీ వైపు ఉన్న టన్నెల్ టీ3ని ఇది అనుసంధానిస్తుంది. వంతెన నిర్మాణంలో ఉపయోగించిన మొత్తం తీగల పొడవు 653 కిలోమీటర్లు కావడం విశేషం. జమ్మూకశ్మీర్‌లో చీనాబ్ నదిపై ఉన్న రైల్వే వంతెన తర్వాత ఇది దేశంలోనే రెండో అత్యంత ఎత్తయిన రైల్వే వంతెన. బలమైన గాలులు, తుఫాన్లు, పేలుళ్లను సైతం తట్టుకొనేలా డిజైన్ చేశారు. రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ చేసిన ట్వీట్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎక్సలెంట్(అద్భుతం) అంటూ స్పందించారు.

రేపటి నుంచి కొత్త పార్లమెంట్ కమిటీలు

న్యూఢిల్లీ: 2023–24 ఆర్థిక సంవత్సరంలో నూతన పార్లమెంట్ కమిటీలు మే 1 నుంచి అమల్లోకి రానున్నాయి. వచ్చే ఏడాది ఏప్రిల్ 30 దాకా ఇవి కొనసాగుతాయి. ఈ మేరకు లోక్‌సభ, రాజ్యసభ నోటిఫికేషన్ జారీ చేశాయి. కీలకమైన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్‌గా కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష నేత అధీర్ రంజన్ చౌదరికి మరోసారి అవకాశం దక్కింది. పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ కమిటీ చైర్మన్‌గా బీజేపీ సభ్యుడు సంతోష్ కుమార్ గంగ్వార్ నియమితులయ్యారు. పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ కమిటీలో రాజ్యసభ నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ వి.విజయసాయిరెడ్డిని సభ్యుడిగా నియమించారు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్‌గా కిరీట్ ప్రేమ్‌జీభాయి సోలంకీ నియమితులయ్యారు.

కూటమిపై విపక్షాల భేటీలో చర్చిస్తాం: నితీశ్

పట్నా: 2024లో కేంద్రంలో బీజేపీని ఓడించడమే లక్ష్యంగా ప్రతిపక్షాలు చేతులు కలిపి, బలమైన కూటమిగా ఏర్పడాల్సిన అవసరం ఉందని జేడీ(యూ) చీఫ్ నితీశ్ కుమార్ చెప్పారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు ముగిశాక విపక్ష నేతల భేటీ జరుగుతుందని తెలిపారు. ప్రధానంగా విపక్షాల ఐక్యత, కూటమి ఏర్పాటుపై విస్తృతంగా చర్చించనున్నట్లు వివరించారు. కొన్ని పార్టీల నాయకులు ప్రస్తుతం కర్ణాటక ఎన్నికల ప్రచారంలో తీరిక లేకుండా ఉన్నారని, ప్రతిపక్షాల సమావేశ వేదికను ఇంకా ఖరారు చేయలేదని చెప్పారు. పాట్నాలో నిర్వహించాలని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తనకు సూచించారని గుర్తుచేశారు. విపక్షాలకు ఏకం చేయడమే ధ్యేయంగా ఇప్పటికే వివిధ పార్టీల ముఖ్య నేతలతో మాట్లాడానని, త్వరలో మరికొన్ని బీజేపీయేతర పార్టీల నాయకులను కలిసి చర్చిస్తానని వెల్లడించారు.

సూడాన్ నుంచి వచ్చిన వారిలో ఎల్లో ఫివర్

బనశంకరి: సూడాన్ నుంచి వెనక్కి వస్తున్న భారతీయులకు ప్రమాదకరమైన ఎల్లో ఫివర్ భయం పట్టుకుంది. సూడాన్ నుంచి ఇటీవల బెంగళూరుకు చేరుకున్న 362 మందిలో 45 మంది ఎల్లో ఫివర్‌తో బాధపడుతున్నట్లు తేలింది. అధికారులు వీరిని బెంగళూరులోని రాజీవ్‌గాంధీ ఆసుపత్రిలో క్వారంటైన్‌కు తరలించారు. చర్మం, కళ్లు పచ్చగా మారడం, జ్వరం, తలనొప్పి, గొంతునొప్పి, వాంతులు ఈ జ్వరం లక్షణాలు. పరిస్థితి విషమిస్తే 15 రోజుల్లో అంతర్గత రక్తస్రావం సంభవించి, అవయవాలు పనిచేయడం మానేస్తాయి. ఒక్కోసారి మరణానికి కూడా దారితీయవచ్చు. మరోవైపు, 'ఆపరేషన్ కావేరి'లో భాగంగా సూడాన్ నుంచి మరో 365 మంది భారతీయులను శనివారం తీసుకువచ్చినట్లు విదేశాంగ మంత్రి జై శంకర్ ట్వీట్ చేశారు.

క్రిమియా చమురు నిల్వకేంద్రంపై దాడులు

ఇది ఉక్రెయిన్ పనే: రష్యా



కీవ్: తొమ్మిదేళ్ల క్రితం రష్యా ఆక్రమించుకున్న ఉక్రెయిన్ ద్వీపకల్ప ప్రాంతం క్రిమియాపై శనివారం ఉక్రెయిన్ డ్రోన్లు విరుచుకుపడ్డాయి. దీంతో క్రిమియాలోని తీరప్రాంత నగరం సెవస్తపోల్‌లోని చమురు నిల్వ కేంద్రానికి నిప్పు అంటుకుని అగ్నికీలలు ఎగసిపడుతున్నాయి. 'ఈ దాడి ఉక్రెయిన్ డ్రోన్ల పనే. పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. ప్రస్తుతానికి ఒక్కచోట మాత్రమే మంటలు ఆర్పగలిగాం' అని నగర గవర్నర్ మిఖాయిల్ రజవోజయేవ్ చెప్పారు. మరణాల వివరాలను ఆయన వెల్లడించలేదు. ప్రతిదాడి చేసి క్రిమియాను మళ్లీ ప్రధాన భూభాగంలో కలిపేసుకునేందుకు ప్రయత్నిస్తామని ఇటీవల ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రకటించడం, శుక్రవారమే 20 క్రూయిజ్ క్షిపణులతో దాడి చేసి రష్యా 23 మంది పొట్టనబెట్టుకున్న నేపథ్యంలో ఈ దాడులకు ప్రాధాన్యత ఏర్పడింది. ఆయిల్ డిపోలో 10 ట్యాంకుల్లో అగ్గిరాజుకోవడం దేవుడు వేసిన శిక్ష అంటూ ఉక్రెయిన్ సైనిక నిఘా అధికార ప్రతినిధి ఆంద్రీ యుసోవ్ వ్యాఖ్యానించారు. కాగా, రష్యా అక్రమంగా విలీనం చేసుకున్న ఖేర్సన్ ప్రావిన్స్‌లోని నోవా కఖోవ్కా సిటీపైకి ఉక్రెయిన్ సేనలు భారీ స్థాయిలో కాల్పుల మోత మోగించాయి.

గంగ-గోదావరి సంగమంలా పుష్కరాలు

- కాశీతో తెలుగు వారికి ప్రత్యేక అనుబంధం
- కాశీ తెలుగు సంగమంలో ప్రధాని మోదీ

సాక్షి, న్యూఢిల్లీ: కాశీ ఘాట్లలో గంగా పుష్కరాల కార్యక్రమం చూస్తుంటే గంగా–గోదావరి సంగమం మాదిరిగా ఉందని ప్రధాని మోదీ అభివర్ణించారు. కాశీ తెలుగు సంగమం వంటి కార్యక్రమాలు భారతదేశ ప్రాచీన నాగరికతలు, సంప్రదాయాల సంగమమన్నారు. గంగా పుష్కరాల్లో భాగంగా వారణాశిలో శ్రీకాశీ తెలుగు సమితి అధ్యక్షుడు, ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కాశీ తెలుగు సంగమంలో ప్రధాని వర్చువల్‌గా పాల్గొన్నారు. కార్యక్రమంలో సామవేదం షణ్ముఖ శర్మ ప్రవచనం చేశారు. తెలుగు యాత్రికులను ఉద్దేశించి ప్రధాని ప్రసంగించారు. కాశీకి, ఇక్కడి తెలుగు వారితో ఎంతో గాఢమైన అనుబంధం ఉందని ప్రతి ఒక్కరికీ తెలుసునన్నారు. తెలుగు వారికి కాశీతో అనుబంధం, కాశీ మాదిరిగానే అంతటి ప్రాచీనమైందని మోదీ తెలిపారు. కాశీ ఎంత పవిత్రమైనదో, అంతే పవిత్రమైన నమ్మకం తెలుగు వారికి కాశీపై ఉందని అభినందించారు. ఇప్పటికీ కాశీకి వచ్చే అత్యధిక యాత్రికుల్లో ఏపీ, తెలంగాణ వారే ఉంటారని ప్రధాని అన్నారు. కాశీ విశ్వనాథుడి దర్శనం చేసుకుని, అనంతరం విజయనగరంలో జన్మించిన తైలంగ స్వామి ఆశీర్వాదం తీసుకొనేందుకు ఆయన ఆశ్రమానికి తెలుగు వారు వెళ్తారన్నారు. జిడ్డు కృష్ణమూర్తి వంటి అనేక మందిని ఇప్పటికీ కాశీ వాసులు గుర్తు చేసుకుంటారన్నారు. తెలుగు వారు కాశీని తమ సొంత ప్రాంతంగా భావిస్తారని మోదీ పేర్కొన్నారు. అందుకే వేములవాడను దక్షిణ కాశీ అని పిలుస్తారని, తెలుగునాట దేవాలయాల్లో చేతికి కట్టే నల్లదారాన్ని కాశీ దారం అంటారని గుర్తు చేశారు. కాశీ భౌగోళికంగా తెలుగు రాష్ట్రాలకు దూరంగా ఉన్నప్పటికీ ప్రజల మనసులకు మాత్రం చాలా దగ్గరగా ఉందన్నారు.

సైన్యాధికారిణిగా గల్వాన్ అమరుని అర్ధాంగి

న్యూఢిల్లీ: గల్వాన్ లోయలో చైనా సైన్యంతో ఘర్షణల్లో అమరుడైన భారత సైనికుడు నాయక్ దీపక్ సింగ్ అడుగుజాడల్లో నడుస్తూ ఆయన సతీమణి సైతం కదనరంగంలోకి దూకారు. చెన్నై కేంద్రంగా పనిచేసే ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీ(ఓటీఏ)లో విజయవంతంగా ఆర్మీ శిక్షణ పూర్తిచేసుకున్నాక 29 ఏళ్ల లెఫ్టినెంట్ రేఖా సింగ్.. ఆర్మీ ఆర్డినెన్స్ కోర్ విభాగంలో శనివారం విధుల్లో చేరారు. తూర్పు లద్దాఖ్‌లో ఫ్రంట్‌లైన్ యూనిట్‌లో ఆమె కర్తవ్య దీక్షను మొదలుపెట్టారని ఆర్మీ ఉన్నతాధికారులు చెప్పారు. ఆర్మీ మెడికల్ కోర్‌లో సభ్యుడైన నాయక్ దీపక్ సింగ్ ఆ తర్వాతికాలంలో బిహార్ రెజిమెంట్ 16వ బెటాలియన్‌లో నర్సింగ్ అసిస్టెంట్‌గా చేరారు. 2020 జూన్‌లో గల్వాన్‌లోయలో చైనా సైనికులతో పోరాడింది ఈ బెటాలియన్ బృందమే. ఘర్షణల్లో గాయపడినా నాయక్ తోటి 30 మంది క్షతగాత్రులైన సైనికులకు అత్యవసర వైద్యసాయంచేశారని కేంద్రం శ్లాఘించింది.

'సార్వత్రిక' విజయానికి ఈ ఎన్నికలే సింహద్వారం

- కర్ణాటక ఎన్నికల్లో గెలుపు ధీమాతో డీకే శివకుమార్ వ్యాఖ్య

బెంగళూరు: కర్ణాటకలో శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమని రాష్ట్రంలో ఆ పార్టీ సీనియర్ నేత, కర్ణాటక పీసీసీ సారథి డీకే శివకుమార్ బల్లగుద్ది చెప్పారు. పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూ సందర్భంగా ఆయన పలు విషయాలు చెప్పారు. వివరాలు ఆయన మాటల్లోనే..

- నా 35 ఏళ్ల రాజకీయ అనుభవం, సర్వే ఫలితాలను అనుసరించి చెప్తున్నా.. కన్నడ నాట ఈసారి 141 శాసనసభ స్థానాల్లో విజయఢంకా మోగిస్తాం. దక్షిణభారతంలో మోదీమేనియా పనిచేయదు. ఇక్కడ స్థానిక, అభివృద్ధి అంశాలే ఎన్నికల్లో కీలకంగా నిలుస్తాయి. ఈ ఎన్నికల్లో పార్టీ గెలుపు వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికల విజయానికి సింహద్వారంగా నిలుస్తుంది. గెలిచాక పార్టీ నుంచి ముఖ్యమంత్రి అయ్యేది సిద్ధరామయ్యనా లేక నేనా అనేది అనవసర చర్చ. ఇక్కడ బీజేపీని ఓడించడమే అసలైన లక్ష్యం.
- రాష్ట్రం జ్ఞాన రాజధాని. బీజేపీవారు హిజాబ్, హలాల్ వంటి నాటకాలు ఆడుతున్నారు. కర్ణాటక ప్రజల్లో ఎంతో పరిణతి ఉంది. రాష్ట్రాభివృద్ధికి ఇలాంటివి కొత్త సమస్యలు తెస్తాయని జనం భయపడుతున్నారు
- బీజేపీ అగ్రనేతల మేజిక్ ఇక్కడ పనిచేయదు. తమిళనాడు, కేరళ, పశ్చిమబెంగాల్‌లలో మోదీ ఛరిష్మా పనిచేసిందా? ప్రజల కడుపు నింపితేనే, చక్కని పాలన అందిస్తేనే మీ గురించి జనం ఆలోచిస్తారు. ఈసారి ఇక్కడా జరిగేది అదే.

నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు

'ఈనాడు'పై వైఎస్ వివేకా పీఏ కృష్ణారెడ్డి మండిపాటు



పులివెందుల: తాను పారిపోయానంటూ 'ఈనాడు' తప్పుడు ప్రచారం చేస్తోందని వైఎస్ వివేకా పీఏ కృష్ణారెడ్డి మండిపడ్డారు. వైఎస్సార్ జిల్లా పులివెందులలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. తాను కాలేజీ పని మీద కడపకు వెళితే.. ఈనాడు పత్రిక వాళ్లు 'కృష్ణారెడ్డి అజ్ఞాతంలోకి వెళ్లారు.. పారిపోయారు' అంటూ తప్పుడు కథనాలు రాశారని మండిపడ్డారు. సీబీఐ అధికారులు తనకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని, ఫోన్ కూడా చేయలేదని తెలిపారు.

రజనీకాంత్ అక్కడ హీరో.. ఇక్కడ జీరో

- ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి సిగ్గు, శరం లేకుండా పొగుడుతారా?
- గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని



గుడివాడ టౌన్: చంద్రబాబు నాయుడును తమిళ హీరో రజనీకాంత్ పొగడ్తలతో ముంచెత్తడాన్ని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) తీవ్రంగా ఖండించారు. తమిళనాడు రాష్ట్రంలో హీరో, ఇక్కడ జీరో అయిన రజనీకాంత్ మాటలను ఈ రాష్ట్ర ప్రజలు పట్టించుకోరని చెప్పారు. కృష్ణాజిల్లా, గుడివాడ పట్టణంలో కొడాలి నాని శనివారం విలేకరులతో మాట్లాడారు. హైదరాబాద్‌లోని వైస్రాయ్ హోటల్ నుంచి ఎన్టీఆర్‌పై చంద్రబాబు చెప్పులు విసిరించినప్పుడు, ఆయనను క్రూరంగా వెన్నుపోటు పొడిచి పదవిని లాక్కునప్పుడు వీరంతా ఏమయ్యారని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్‌ను పదవి నుంచి దించేసినప్పుడు ఆయనను మెచ్చుకున్న నీచాతినీచుల్లో రజనీకాంత్ ఒకడని గుర్తుచేశారు. ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు చేసిన శత జయంతి వేడుకల్లో పాల్గొని చంద్రబాబు పరిపాలనా దక్షుడని కీర్తించి శాలువాలు కప్పించుకోడానికి రజనీకాంత్ వచ్చినట్లు ఉందని ఎద్దేవా చేశారు. గతంలో చంద్రబాబు గురించి ఎన్టీఆర్ మాట్లాడుతూ.. బాబు ఒక ఔరంగజేబు వంటి వాడని, పిల్లనిచ్చిన మామను పదవి కోసం వెన్నుపోటు పొడిచిన నీచుడన్నారని గుర్తుచేశారు. కరకట్టపై చంద్రబాబు పెట్టిన తిండితిని ఇక్కడకు వచ్చి రజనీకాంత్ మొరుగుతున్నాడని దుయ్యబట్టారు. ఎన్టీఆర్ యుగపురుషుడు, గొప్పనాయకుడు అని పొగుడుతున్న రజనీకాంత్..ఆనాడు వైస్రాయ్ హోటల్‌లో ఎందుకు మద్దతు ఇచ్చారని నిలదీశారు. సిగ్గు, శరం లేకుండా వంద సంవత్సరాలు పూర్తయిన సభలో ఆయన ఆత్మ శాంతిస్తుందని అనడం నీచంగా ఉందన్నారు. ఎన్టీఆర్, వైఎస్ రాజశేఖరరెడ్డిని ఆదర్శంగా తీసుకుని డాక్టర్ బీఆర్ అంబేద్కర్, జ్యోతీరావు పూలే, బాబూ జగ్జీవన్‌రామ్ చూపిన సామాజిక సమానత్వాన్ని పాటిస్తూ సీఎం జగన్ పాలన చేస్తున్నారని కొడాలి వివరించారు.

పర్యాటక ద్వీపం.. హోప్‌ఐలాండ్



కాకినాడ తీరంలో హోప్ ఐలాండ్

- తీరంలో తుపాన్ల బారి నుంచి కాపాడుతున్న దీవి
- కాకినాడ నగరంతోపాటు పోర్టుకూ పెట్టనికోట
- 150 ఏళ్ల క్రితమే ఆవిర్భావం
- రాష్ట్రంలో ఏకైక సముద్ర ద్వీపం ఇదే
- పర్యాటకులకు ఆకర్షణీయ గమ్యస్థానం
- మరింత మెరుగైన వసతుల కల్పనకు ప్రతిపాదనలు

సాక్షి ప్రతినిధి, కాకినాడ: మనకు అండమాన్ నికోబార్, లక్షదీవుల గురించి తెలుసు. అక్కడ విహరించాలనుకునేవారూ ఎక్కువే. అయితే దూరాభారం, అధిక వ్యయం వల్ల వెనుకడుగు వేస్తుంటారు. ఈ నేపథ్యంలో మనకు సమీపంలోనే బంగాళాఖాతంలోనే ఉన్న హోప్ ఐలాండ్ పర్యాటకులను ఆకర్షిస్తోంది. కాకినాడ సముద్ర తీరానికి 30 నాటికల్ మైళ్ల దూరంలో ఉన్న ఈ ద్వీపం దాదాపు 150 ఏళ్ల క్రితం సహజసిద్ధంగా ఏర్పడింది. ఈ కాలంలో వచ్చిన ఎన్నో తుపాన్ల నుంచి పెట్టని కోటగా నిలిచి కాకినాడ నగరాన్ని, నౌకాశ్రయాన్ని హోప్ ఐలాండ్ రక్షించింది. 1996లో నవంబర్ 6న తుపాను విజృంభణతో తీరమంతా చిగురుటాకులా వణికిపోయి వందలాది మంది మత్స్యకారులు మృత్యువాతపడ్డారు. అంతటి విలయంలో సైతం హోప్ ఐలాండ్‌ను విడిచి ఒక్క కుటుంబం కూడా బయటకు రాకపోవడం విశేషం.

వృద్ధ గౌతమి, తుల్యభాగ నదీ పాయలతో..

మన రాష్ట్రంలోని సముద్ర జలాల్లో ఉన్న ఏకైక ద్వీపం.. హోప్ ఐలాండ్. ధవళేశ్వరం ఆనకట్ట దిగువన వృద్ధ గౌతమి నదీ పాయ యానాం సమీపంలో సముద్రంలో కలుస్తోంది. అలాగే కోరింగ మడ అడవుల సమీపంలో తుల్యభాగ పాయ సముద్రంలో అంతర్భాగమవుతోంది. ఈ రెండు పాయల నుంచి వచ్చిన ఇసుక కారణంగానే హోప్ ఐలాండ్ ఏర్పడిందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. గోదావరి బంగాళాఖాతంలో కలిసే ప్రాంతానికి 50 కిలోమీటర్ల ఎగువన 1850లో కాటన్ ఆనకట్ట నిర్మాణం జరిగింది. ఈ బ్యారేజ్ నిర్మాణం తర్వాత ఈ హోప్ ఐలాండ్ వేగంగా విస్తరించిందని భూగర్భ శాస్త్రవేత్తలు నిర్ధారించారు. బ్యారేజ్‌తో గోదావరి సహజ ప్రవాహానికి అడ్డుకట్ట పడ్డాక నదీ ప్రవాహంలో వచ్చిన మార్పులతో ఇసుకమేటలు పేరుకుపోయాయి. ఈ మేటలతోనే ద్వీపం ఏర్పడిందని చెబుతున్నారు. 18 కిలోమీటర్లు పొడవు, 1.8 కిలోమీటర్ల వెడల్పు ఉన్న ఈ ద్వీపం కాకినాడ నగరానికి, పోర్టుకు ఆయువుపట్టుగా నిలుస్తోంది.

వందేళ్ల క్రితమే జనసంచారం..

ఈ ద్వీపంలో జనసంచారం వందేళ్ల క్రితమే మొదలైంది. ఇప్పుడు అక్కడున్నది రెండో తరం. హోప్ ఐలాండ్‌లో నివసిస్తున్న వారి పూర్వీకులంతా సముద్రతీరంలోని వివిధ గ్రామాల నుంచి వలస వచ్చి స్థిరపడ్డవారే. సముద్రంలో వేటకు వెళ్లే సమయంలో ఈ ద్వీపాన్ని గుర్తించి వేటకు అనుకూలమని అక్కడే నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. ఐలాండ్‌లో తొలి నివాసం ఏర్పాటు చేసుకున్న పుత్రయ్య పేరుతో దాన్ని పుత్రయ్యపాకలుగా పిలుస్తున్నారు. మొదట్లో సీజన్ సమయంలో ఈ ఐలాండ్‌కి వచ్చి, చేపల వేట పూర్తి అయ్యాక తిరిగి స్వగ్రామాలకు వెళ్లిపోయే వారు. కాలక్రమంలో అక్కడే శాశ్వత నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. ఇక్కడ సోలార్ విద్యుత్ సదుపాయం ఉంది. చుట్టూ సముద్రం ఉన్నప్పటికీ ఎక్కడ బోరు వేసినా మంచినీరే లభిస్తుండటం విశేషం. సముద్రం నడిబొడ్డున ఉన్న ఆ పల్లెలో 118 కుటుంబాలు నివసిస్తున్నట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి.

మక్కువతో అక్కడే నివాసం..

హోప్ ఐలాండ్‌లో నివసించేవారు ఏ చిన్న సరకులు కావాల్సినా పడవపైన సముద్రం దాటి కాకినాడ రావాల్సిందే. ఐలాండ్‌లో ఉంటున్న పలువురికి కాకినాడ రూరల్ మండలం తూరంగి పంచాయతీ పరిధిలో ఇళ్ల స్థలాలు ఇచ్చారు. అయినా వారంతా అక్కడి వాతావరణంపై మక్కువతో తిరిగి ద్వీపానికి వెళ్లిపోయారు. వీరి ఓట్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం తాళ్లరేవు మండలం కోరంగిలో ఉన్నాయి.

హోప్ ఐలాండ్‌కు ఇలా చేరుకోవాలి..

హోప్ ఐలాండ్ పర్యాటకులు ఆస్వాదించేందుకు ఎంతో అనువైన ప్రాంతం. ఇక్కడకు వెళ్లడానికి కాకినాడ నుంచి సూర్యోదయానికి ముందు బయలుదేరితే సముద్ర అలల ఉధృతి తక్కువగా ఉండి ప్రయాణం సాఫీగా సాగుతుంది. కాకినాడ నుంచి హోప్ ఐలాండ్ చేరుకోవాలంటే సాధారణ ఇంజిన్ బోటులో గంట ప్రయాణం. కాకినాడ హార్బర్ నుంచి లేదా నగరంలోని జగన్నాథపురం నుంచి బోటులో హోప్ ఐలాండ్‌కు చేరుకోవచ్చు. అయితే పర్యాటకులు ముందుగా హార్బర్‌లో అటవీ అధికారుల అనుమతులు తీసుకోవాలి. గతంలో ఏపీ టూరిజం అధికారులు ద్వీపానికి వెళ్లే పర్యాటకుల కోసం కాకినాడ జగన్నాథపురం బకింగ్‌హామ్ కెనాల్ నుంచి బోట్లు కూడా నడిపారు. ఇరుగు, పొరుగు రాష్ట్రాల నుంచి కూడా సముద్ర ప్రయాణం, హోప్‌ఐలాండ్ తీరం ఆస్వాదించేందుకు పర్యాటకులు వచ్చేవారు. ఈ నేపథ్యంలోనే దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో దీన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలని ప్రయత్నాలు జరిగాయి.

పర్యాటక అభివృద్ధికి ప్రతిపాదనలు



హోప్ ఐలాండ్‌కు పర్యాటకులు రావడానికి ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో దీన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారుచేస్తాం. అక్కడున్న కుటుంబాలకు సదుపాయాలు మెరుగుపరుస్తాం.

–కృతికా శుక్లా, జిల్లా కలెక్టర్, కాకినాడ

ఇక్కడే పుట్టాం.. ఇక్కడే ఉంటాం



ఇక్కడే పుట్టాం.. ఇక్కడే ఉంటాం. మా పూర్వీకులు కూడా ఇక్కడే గంగమ్మతల్లి ఒడిలో జీవించారు. మాకు సముద్రమంటే భయం లేదు. తుపానులతో కూడా మాకేమీ కాదు. హోప్ ఐలాండ్‌లో పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం ఉన్నాయి. ఇంకా సౌకర్యాలు మెరుగుపరచాలని కోరుతున్నాం. ఇలా చేస్తే పర్యాటకంగానూ అభివృద్ధి చెందుతుంది.

– మచ్చా బాగయ్య, స్థానికుడు, హోప్ ఐలాండ్

బాబు వెన్నుపోటుతో ఎన్టీఆర్ ప్రధాని అవకాశం కోల్పోయారు

- ఈ వెన్నుపోటు విషయం రజనీకాంత్‌కు తెలియదా?
- ఎన్టీఆర్‌కు నాడు అసెంబ్లీలో మైకు కూడా ఇవ్వలేదు
- చంద్రబాబు గురువు తన పత్రికలో బట్టల్లేకుండా ఎన్టీఆర్ కార్టూన్లు వేశాడు
- ఇప్పుడు శతజయంతి ఉత్సవాలంటూ ఆర్భాటం చేస్తున్నాడు
- సీఎంగా, ప్రతిపక్షనేతగా ఉన్న బాబుకు అప్పుడు ఎన్టీఆర్ ఎందుకు గుర్తుకు రాలేదు?
- రాష్ట్ర పర్యాటకశాఖ, సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్‌కే రోజా



విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి రోజా చిత్రంలో ఎంపీ నందిగం సురేష్, ఎమ్మెల్యే కోన రఘుపతి

సాక్షి, అమరావతి/సాక్షి ప్రతినిధి, బాపట్ల/బాపట్ల: చంద్రబాబు వెన్నుపోటు పొడవడం వల్లే ఎన్.టి.రామారావు ప్రధాని అయ్యే అవకాశాలు కోల్పోయారని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్‌కే రోజా పేర్కొన్నారు. దేశానికి ప్రధానమంత్రి అయ్యే అవకాశాలు ఉన్నా అల్లుడు చంద్రబాబు వెన్నుపోటు పొడిచి చంపేయడంతో ఎన్టీఆర్‌కు ఆ అవకాశం లేకుండా పోయిందన్నారు. ఈ విషయం రాష్ట్ర ప్రజలందరూ చర్చించుకొనే విషయమన్నారు. శనివారం బాపట్ల మండలం అడవిపల్లిపాలెంలో వీ రిసార్ట్స్‌ను మంత్రి రోజా ప్రారంభించారు. అనంతరం ఎంపీ నందిగం సురేష్, బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో సూపర్‌స్టార్ రజనీకాంత్ చేసిన పలు వ్యాఖ్యలపై మంత్రి రోజా తీవ్రంగా స్పందించారు. రజనీకాంత్ మాటలను చూస్తే.. చంద్రబాబు పిలిచాడు కాబట్టి సభను ఆయన భజన సభగా మార్చేందుకు మాట్లాడినట్లుందని ధ్వజమెత్తారు. చంద్రబాబు రాసిచ్చిన స్క్రిప్ట్ చదివినట్లు అనిపించిందని రోజా విమర్శించారు. చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడని, ఉత్సవాలు చేయడం చూసి ఎన్టీఆర్ సంతోష పడతారని, పైనుంచి ఆశీర్వదిస్తారని రజనీకాంత్ అనడం మరింత హాస్యాస్పదమన్నారు. నాడు ఎన్టీఆర్‌కు చంద్రబాబు వెన్నుపోటు పొడిచారన్నారు. ఆయన గురువు గారి పత్రికలో ఎన్టీఆర్‌వి బట్టల్లేకుండా అనేక కార్టూన్‌లు వేసి అవమానించారని గుర్తు చేశారు. నేడు శతజయంతి ఉత్సవాలు జరుపుతున్న చంద్రబాబు గొప్పోడంటే ఎవరు నమ్ముతారని రోజా ఎద్దేవా చేశారు. సూటిగా అడుగుతున్నా...నిజంగా చంద్రబాబు ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన విషయం నీకు తెలియదా? అంటూ రోజా రజనీకాంత్‌ను ప్రశ్నించారు. ఎన్టీఆర్ నుంచి నాడు ఎమ్మెల్యేలను విడదీసి అసెంబ్లీలో ఆయనకు మైక్ కూడా ఇవ్వలేదన్నారు. ఆయన ఏడుస్తూ బయటకు వెళ్లి పోయిన విషయం నీకు తెలియదా? అంటూ ప్రశ్నించారు. ఆ తర్వాత ఎన్టీఆర్ మీటింగ్ పెట్టి నా అల్లుడు చంద్రబాబు పెద్దదొంగ, తడిగుడ్డలతో గొంతు కోసే రకం, జామాతా దశమగ్రహం అని తిట్టిన విషయం మీరు వినలేదా? వినలేదంటే నేను సీడీలు పంపుతా ఒకసారి చూడు అని రోజా రజనీకాంత్‌కు సూటిగా చెప్పారు. ఎన్టీఆర్ గొప్పవ్యక్తి అని అందరికీ తెలుసన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా 13 సంవత్సరాలు ప్రతిపక్ష నేతగా ఉండి ఏనాడూ పట్టించుకోక, ఇప్పుడు ఎన్టీఆర్ యుగపురుషుడు, భారతరత్న ఇప్పిస్తా, స్మృతివనం కడతా అంటూ చంద్రబాబు చెప్పడంపై రోజా విరుచుకుపడ్డారు. ఈమధ్య హైదరాబాద్‌ను చూస్తే న్యూయార్క్ అనే అనుమాన మొచ్చిందన్న రజనీకాంత్ మాటలపై రోజా విమర్శలు గుప్పించారు. 2004కు ముందు వరకు మాత్రమే చంద్రబాబు హైదరాబాద్‌కు ముఖ్యమంత్రిగా ఉన్నారన్నారు. బాబు హైదరాబాద్ వదలి 20 సంవత్సరాలు పైబడిందని తెలిపారు. చంద్రబాబు లేరు కాబట్టే హైదరాబాద్ అభివృద్ధి జరిగిందని, ఈ విషయం తెలుసుకోవాలని మంత్రి రోజా రజనీకాంత్‌కు సూచించారు. విదేశాల్లో తెలుగువారు ఉద్యోగాలు పొందడానికి కారణం దివంగత మహానేత వైఎస్సార్ అని గుర్తుచేశారు. చంద్రబాబు విజన్ 2020 వల్ల టీడీపీ 23 సీట్లకు పరిమితమైందని, విజన్ 2047కి చంద్రబాబు ఏ దశలో ఉంటారో రజనీకాంత్‌కు తెలుసా..? అని ప్రశ్నించారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సాంస్కృతిక వేడుకలు

- పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్కే రోజా



కళాగురువులను సన్మానిస్తున్న మంత్రులు రోజా, అంబటి, ఎమ్మెల్యే విష్ణు తదితరులు

సాక్షి, అమరావతి: సంస్కృతి, కళలకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తోందని రాష్ట్ర పర్యాటక, సంస్కృతిక శాఖ మంత్రి ఆర్కే రోజా చెప్పారు. ఇకపై రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సాంస్కృతిక వేడుకలు సాగుతాయని తెలిపారు. నటరాజ రామకృష్ణ శతజయంతి వేడుకలు, అంతర్జాతీయ నృత్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం రాత్రి విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న మంత్రి రోజా మాట్లాడుతూ.. తెలుగు నేలపై పుట్టిన కూచిపూడి నృత్యాన్ని, ఆంధ్ర నాట్యం పేరిణి, శివతాండవ నృత్యరీతులను నటరాజ రామకృష్ణ ప్రపంచవ్యాప్తం చేశారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నటరాజ రామకృష్ణ శత జయంతి ఉత్సవాలను నిర్వహిస్తోందన్నారు. మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ పవిత్రమైన భక్తి భావంతో చేసే నృత్యాన్ని ప్రభుత్వం ప్రోత్సహించడం సంతోషకరమన్నారు. రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షుడు పి.విజయబాబు, అభినయ సత్యభామ, సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత కళాకృష్ణ ,ఏపీ రాష్ట్ర సృజనాత్మకత – సంస్కృతి సమితి క్రియేటివ్ హెడ్ జోగినాయుడు, తెలుగు అకాడెమీ అధ్యక్షురాలు లక్ష్మీపార్వతి కళా గురువులను సత్కరించారు. భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు రేగుళ్ల మల్లికార్జునరావు రాసిన 'నాట్య శిఖామణి పద్మశ్రీ నటరాజ రామకృష్ణ' పుస్తకాన్ని ఆవిష్కరించారు. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు పాల్గొన్నారు.

రజనీకాంత్ ద్వారా బీజేపీకి దగ్గరవ్వాలని చంద్రబాబు ప్లాన్

- వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి నందమూరి లక్ష్మీపార్వతి



సాక్షి,అమరావతి: రజినీకాంత్ ద్వారా బీజేపీకి దగ్గరవ్వాలని చంద్రబాబు ప్లాన్ చేస్తున్నాడని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందమూరి లక్ష్మీపార్వతి విమర్శించారు. శనివారం ఆమె మాట్లాడుతూ..రజనీకాంత్‌కు చిత్తశుద్ధి ఉంటే ఎన్టీఆర్ చివరి రోజుల్లో మాట్లాడిన మాటలు తెలుసుకోవాలన్నారు. అవేమీ లేకుండా పుస్తకాలు రిలీజ్ చేసినంత మాత్రాన జనం నమ్మరన్నారు. ఎన్టీఆర్ శతజయంతి వేడుకలో రజనీకాంత్ చేసిన వ్యాఖ్యలకు నందమూరి లక్ష్మీపార్వతి కౌంటర్ ఇచ్చారు. బాలకృష్ణ రెండు సినిమాలు తీస్తే ఏమైందో.. రజనీకాంత్ మాటలకు కూడా అలాంటి స్పందనే ఉంటుందన్నారు. ఇంకోసారి ఎన్టీఆర్ గురించి రజనీకాంత్ మాట్లాడితే సహించేది లేదన్నారు. వెన్నుపోటు సమయంలో చంద్రబాబుకు రజనీకాంత్ అండగా నిలిచాడని గుర్తుచేశారు. తర్వాత ఎన్టీఆర్‌ని కలిసి తాను తప్పు చేశానని క్షమించమని అడిగారన్నారు. అనేక సర్వేల్లో సీఎం వైఎస్ జగన్ పాలనపై ప్రజలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్న నేపథ్యంలో చంద్రబాబు తట్టుకోలేక మళ్లీ సినిమావాళ్లతో డ్రామాలాడుతున్నాడన్నారు.

టీడీపీకి అధికారమిస్తే రాష్ట్రాన్నే తగలబెట్టేస్తారు

- మంత్రులు ధర్మాన ప్రసాదరావు, ఆదిమూలపు సురేశ్
- శ్రీకాకుళం పాత్రునివలసలో టిడ్కో గృహ సముదాయం ప్రారంభం



టిడ్కో ఇళ్లను పరిశీలిస్తున్న మంత్రులు సురేష్, ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం రూరల్: టీడీపీకి అధికారమిస్తే ఆ పార్టీ నేతలు ఈ రాష్ట్రాన్నే తగలబెట్టేస్తారని రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. శ్రీకాకుళంలోని పాత్రునివలస గ్రామంలో శనివారం టిడ్కో గృహ సముదాయాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, వైఎస్సార్–జగనన్న నగర్ కింద 1,280 ఇళ్లను ప్రారంభించడంపై మంత్రి ధర్మాన సంతోషం వ్యక్తం చేశారు. పేదవాడికి స్థిర నివాసం కల్పించే లక్ష్యంతో సీఎం జగన్ రూ.కోట్లు వెచ్చిస్తుంటే.. టీడీపీ నాయకులు హేళన చేసి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. శ్రీకాకుళంలోని 80 ఫీట్ రోడ్డులో పేదలకు ఉద్దేశించిన స్థలాల్లో దర్జాగా టీడీపీ కార్యాలయాన్ని నిర్మించుకున్నారు గానీ పేదల గూడు గురించి ఆలోచించారా అని ప్రశ్నించారు. చంద్రబాబు హయాంలో పేదల కోసం డబ్బులు పెట్టి సెంటు భూమినైనా కొన్నారా అని నిలదీశారు. సీఎం జగన్ పేదలందరికీ ఇళ్లు కట్టించి ఇస్తున్నారని వివరించారు. మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేశ్ మాట్లాడుతూ.. సీఎం జగన్ పాలనలో పేదవాడి సొంతింటి కల నెరవేరిందన్నారు. ఎన్నికలకు ముందు టీడీపీ ప్రభుత్వం ఎలాంటి మౌలిక సదుపాయాలు లేకుండా.. కేవలం పలకలతో ఉన్న ఇళ్లను ప్రారంభించేందుకు సిద్ధపడిందని చెప్పారు. కార్యక్రమంలో కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్, మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేషు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్‌లు అంధవరపు సూరిబాబు, జమ్మాన ప్రసన్నకుమార్, మామిడి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు జీవితమే ఓ రక్తచరిత్ర

- ఎన్టీఆర్‌ను తప్పించడంలో రజనీకాంత్ పాత్ర
- గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్



సాక్షి, అమరావతి: ఎన్టీఆర్‌ను చంపిన ఖూనీకోరులంతా ఒకే వేదిక మీదకు వచ్చి ఆయనను పొగుడుతున్నారని గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ధ్వజమెత్తారు. 'చంద్రబాబు ఒక క్రిమినల్. ఆయన జీవితమే ఓ రక్తచరిత్ర' అంటూ మండిపడ్డారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు రక్తచరిత్రపై చర్చించేందుకు తాను ఎప్పుడైనా సిద్ధమని పేర్కొన్నారు. '27 ఏళ్ల క్రితం ఎన్టీఆర్‌ను తడిగుడ్డతో గొంతు కోసి చంపిన ఖూనీకోరులంతా ఒకే వేదికపై వచ్చారు. ఎన్టీఆర్‌కు దండ వేసి పొగుడుతున్నారంటే ఆశ్చర్యం వేస్తోంది. ఈ సన్నివేశాలు చూసి ప్రజలు నవ్వి‌పోతున్నారు' అని మంత్రి పేర్కొన్నారు. చంద్రబాబు, రజనీకాంత్ తోడు దొంగలని.. అందుకే చంద్రబాబును పొగడ్తలతో ముంచెత్తారని అన్నారు. ఎన్టీఆర్‌ను వీళ్లే చంపి.. ఇప్పుడు దండలేసి దండం పెడతారా అని ప్రజలు ఆశ్చర్యపోతున్నారన్నారు. రంగా, పింగళి దశరథరామ్‌లను పొట్టనపెట్టుకున్న చంద్రబాబుది రక్తచరిత్ర అన్నారు. ఈ యుగానికి యుగపురుషుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అయితే.. ఈ యుగానికి నరరూప రాక్షసుడు నారా చంద్రబాబు నాయుడు అని ఎద్దేవా చేశారు.

రజనీకాంత్ కుట్ర కూడా ఉంది

'ఏ ముఖం పెట్టుకుని ఎన్టీఆర్‌కు దండేసి దండం పెడుతున్నావ్ రజనీకాంత్. ఎన్టీఆర్ పదవీచ్యుతుడు కావడంతోపాటు ఆయన చనిపోవడం వెనుక రజనీకాంత్ పాత్ర ఉంది. ఆ రోజు చంద్రబాబు పక్కన, రామోజీ పక్కన రజనీకాంత్ కూర్చున్నారు. వీరంతా కుట్రపన్ని ఎన్టీఆర్‌ను పైకి పంపించారు' అని మంత్రి రమేష్ మండిపడ్డారు. బాబు రక్తచరిత్రలో భాగస్వామి కాబట్టే రజనీకాంత్ ఇక్కడకు వచ్చారని.. ఇక్కడి పరిస్థితులు ఏమీ తెలియకపోయినా చంద్రబాబును పొగుడుతున్నారన్నారు. రజనీకాంత్‌ను కనీసం తమిళనాడులోనే చూసే దిక్కులేదని, పార్టీ పెడతానని పారిపోయి ఇక్కడకొచ్చి చెప్పేదేముంటుందని ఎద్దేవా చేశారు. బాలకృష్ణ ఓ సిగ్గులేని మనిషని, తన తండ్రి ఎన్టీఆర్‌ను చంపిన చంద్రబాబుకు వత్తాసు పలికి.. ఆయనను పైకి పంపించి శత జయంతి ఉత్సవాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.

భారత్ గౌరవ్ యాత్ర రైలుకు విశేష స్పందన


ప్రయాణికులతో మాట్లాడుతున్న డీసీఎం

రైల్వేస్టేషన్ (విజయవాడ పశ్చిమ): ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌సీటీసీ) ఆధ్వర్యంలో నడుస్తున్న భారత్ గౌరవ్ యాత్ర గంగా పుష్కరాల ప్రత్యేక రైలుకు విజయవాడ పరిసర ప్రాంతాల యాత్రికుల నుంచి విశేష స్పందన లభించింది. శనివారం సికింద్రాబాద్ నుంచి బయలుదేరిన ఈ రైలు సాయంత్రం 6.10 గంటలకు విజయవాడ చేరుకుంది. విజయవాడ రైల్వే డివిజన్ డీసీఎం ఎండీ ఆలీఖాన్ రైలుకు స్వాగతం పలికారు. విజయవాడ నుంచి 110 మంది యాత్రికులు గంగా పుష్కరాల యాత్ర రైలులో బయలు దేరారు. డీసీఎం ఆలీఖాన్ ప్రయాణికులతో మాట్లాడి రైలులో సౌకర్యాలపై అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. డీసీఎం మాట్లాడుతూ పూరి, జగన్నాథస్వామి దేవాలయం, కోణార్క్ సూర్యదేవాలయం, గయా విష్ణుపాద ఆలయం, వారణాసి కాశి విశ్వేశ్వరస్వామి ఆలయం, కాశివిశాలాక్షి, అన్నపూర్ణదేవి ఆలయం, గంగా హారతి, అయోధ్య రామజన్మభూమి, హనుమాన్‌గర్హి, ప్రయాగ్‌రాజ్ త్రివేణి సంగమం, హనుమాన్ మందిరం, శంకర విమాన మండపం తదితర పుణ్యక్షేత్రాలను రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు దర్శించుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. యాత్రికుల నుంచి మరింత స్పందన రావడంతో మే 13, 27 తేదీల్లో మరో రెండు రైళ్లు నడపనున్నట్లు తెలిపారు. స్టేషన్ డైరెక్టర్ పీబీఎన్ ప్రసాద్, ఐఆర్‌సీటీసీ ఏవో యజ్ఞేశ్వరప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మోదీని ఢీకొనే శక్తి కాంగ్రెస్‌కు లేదు

కేంద్ర సహాయ మంత్రి ప్రహ్లాద్ సింగ్ పటేల్


కొండపల్లి ఖిల్లాపై పర్యటిస్తున్న కేంద్ర మంత్రి ప్రహ్లాద్ సింగ్ పటేల్

సాక్షి, అమరావతి/కొండపల్లి (ఇబ్రహీంపట్నం): ప్రధాని నరేంద్ర మోదీని రాజకీయంగా ఢీకొనే శక్తి కాంగ్రెస్ పార్టీకి లేదని, మళ్లీ అధికారంలోకి రావాలన్న కాంగ్రెస్ ఆశ నెరవేరదని కేంద్ర జలశక్తి, ఆహార శుద్ధి కర్మాగారాల శాఖ సహాయ మంత్రి ప్రహ్లాద్ సింగ్ పటేల్ అన్నారు. రాష్ట్రంలో బీజేపీని సంస్థాగతంగా బలోపేతం చేసే కార్యక్రమాల్లో భాగంగా శనివారం ఆయన రాష్ట్ర పర్యటనకు వచ్చారు. విజయవాడ నగరంలోని నాగార్జున నగర్‌లో పార్టీ ప్రచార కార్యక్రమంలో పాల్గొని స్వయంగా గోడలపై పార్టీ గుర్తు కమలం బొమ్మలను గీశారు. సాయంత్రం విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. దేశ ప్రజల ఆశీర్వాదం మోదీకి ఉందని, 2024లో మరోసారి బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. దేశంలో ప్రజలు భోజనం చేస్తున్నా పౌష్టికాహారం తీసుకోవడం లేదని తెలిపారు. ఈ నేపథ్యంలో చిరు ధాన్యాల ప్రచారాన్ని మోదీ స్వయంగా తీసుకున్నారని చెప్పారు. చిరు ధాన్యాల ద్వారానే ప్రతీ ఒక్కరికీ పౌష్టికాహారం అందుతుందన్నారు. ఆదివారం ప్రధాని మోదీ వంద మన్‌కీబాత్ కార్యక్రమం ప్రసారం కానుందని, దేశ ప్రజల్లో నూరు కోట్ల మంది మన్‌కీబాత్ కార్యక్రమాన్ని ఒక్కసారైనా విన్నారని రికార్డులు చెబుతున్నాయని, అది ఎంతో జనప్రియ కార్యక్రమంగా మారిందని చెప్పారు. ఆదివారం ప్రతి ఒక్కరూ మన్‌కీబాత్ కార్యక్రమం వినాలని విజ్ఞప్తి చేశారు.

కొండపల్లి ఖిల్లాకు పూర్వ వైభవం తెస్తాం

కొండపల్లి ఖిల్లాకు పూర్వ వైభవం తెస్తామని ప్రహ్లాద్ సింగ్ పటేల్ అన్నారు. ఎన్టీఆర్ జిల్లా కొండపల్లిలోని ఖిల్లా ప్రాంతాన్ని పురావస్తు శాఖ అధికారులతో కలసి శనివారం ఆయన సందర్శించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బబ్బూరి శ్రీరామ్, జిల్లా కిసాన్‌మోర్చా అధ్యక్షుడు రేగళ్ల రఘునాథరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పాతూరి నాగభూషణం పాల్గొన్నారు.

వైజాగ్ ఎయిర్‌పోర్టు నుంచే ఎక్కువ ప్రయాణాలు

2022-23లో రాష్ట్రంలోని ఎయిర్‌పోర్టుల నుంచి 48.25లక్షల మంది ప్రయాణం

విశాఖ నుంచే 24.35 లక్షల మంది రాకపోకలు



సాక్షి, విశాఖపట్నం: దేశీయ (డొమెస్టిక్) ప్రయాణికులు రాకపోకలు సాగించడంలో విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయం రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచింది. రాష్ట్రంలోని ఎయిర్‌పోర్టులు అన్నింటి కంటే ఈ విమానాశ్రయం నుంచే అత్యధికంగా స్వదేశీ ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. 2022-23లో రాష్ట్రంలోని విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి, కడప, తిరుపతి, కర్నూలు విమానాశ్రయాల నుంచి 48,25,904 మంది స్వదేశీ ప్రయాణికులు రాకపోకలు సాగించారు. వారిలో విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నుంచే 24,35,320 మంది రాకపోకలు సాగించారు. అంటే మొత్తం ప్రయాణికుల్లో 50 శాతానికి పైగా విశాఖ విమానాశ్రయం నుంచి వచ్చి వెళ్లిన వారే ఉన్నారు. ఆ తర్వాత 9,29,765 మందితో రెండో స్థానంలో విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం, 9,19,267 మంది స్వదేశీ ప్రయాణికులతో తిరుపతి విమానాశ్రయం మూడో స్థానంలో నిలిచాయి. అత్యల్పంగా కర్నూలు ఎయిర్‌పోర్టు నుంచి 38,622 మంది రాకపోకలు సాగించారు.

ఏడేళ్లలో భారీగా పెరిగిన ప్రయాణికులు

రాష్ట్రంలోని వివిధ విమానాశ్రయాల నుంచి 2015-16వ ఆర్థిక సంవత్సరంలో 26,76,624 మంది స్వదేశీ ప్రయాణికులు రాకపోకలు సాగించారు. ఏడేళ్లలో ఆ సంఖ్య 48,25,904కు చేరింది. 2016-17లో 36.29 లక్షల మంది, 2017-18లో 39,45,699 మంది ప్రయాణించగా, 2018-19 నాటికి ఆ సంఖ్య 2015-16తో పోల్చుకుంటే 52,68,789కు చేరుకుని రెట్టింపయింది. కోవిడ్ మహమ్మారి ప్రభావంతో 2020-21లో ఒక్కసారిగా 21.47 లక్షలకు తగ్గింది. 2021-22లో కాస్త పుంజుకుని 31,29,947కి చేరింది. కోవిడ్ తగ్గుముఖం పట్టడంతో ఏడాదిలోనే బాగా పుంజుకుని 2022-23 నాటికి 48,25,904కి పెరిగింది.

2022-23లో స్వదేశీ ప్రయాణికుల రాకపోకలు

విమానాశ్రయం	ప్రయాణికుల సంఖ్య
విజయవాడ	9,29,765
విశాఖపట్నం	24,35,320
రాజమండ్రి	4,32,804
కడప	70,126
తిరుపతి	9,19,267
కర్నూలు	38,622
మొత్తం	48,25,904

2015 నుంచి స్వదేశీ పర్యాటకుల సరళి

సంవత్సరం	ప్రయాణికులు
2015-16	26,76,624
2016-17	36,29,911
2017-18	39,45,699
2018-19	52,68,789
2019-20	50,16,796
2020-21	21,47,627
2021-22	31,29,947
2022-23	48,25,904

'రాష్ట్రాభివృద్ధికి మోకాలడ్డుతున్న చంద్రబాబుకు రాజకీయ సన్యాసమే'

తాడికొండ: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరకుండా అక్రమంగా కేసులు వేస్తూ మోకాలడ్డుతున్న బాబుకు రాజకీయ సన్యాసం తప్పదని బహుజన పరిరక్షణ సమితి నాయకులు హెచ్చరించారు. తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు శనివారం నాటికి 944వ రోజుకు చేరాయి. పలువురు మాట్లాడుతూ.. ప్రభుత్వాన్ని రాజకీయంగా ఎదుర్కోలేక చేతులెత్తేసిన చంద్రబాబు ఏపీలో వ్యవస్థలను అడ్డుపెట్టుకుని ఇబ్బందులకు గురిచేయడం దుర్మార్గమన్నారు.

ముస్లింలకు తీరని అన్యాయం చేసింది బాబే

ముస్లిం జేఏసీ కన్వీనర్ మునీర్ అహ్మద్



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ముస్లింలకు తీరని అన్యాయం చేసింది చంద్రబాబేనని ఆంధ్రప్రదేశ్ ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ షేక్ మునీర్ అహ్మద్ విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించడంతోపాటు ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ఎన్నో వరాలు ఇచ్చారని గుర్తు చేశారు. ఆ తర్వాత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రంలో ముస్లింలు ఆర్థిక, సామాజిక, రాజకీయంగా నిలదొక్కుకున్నారని చెప్పారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. చంద్రబాబు మాత్రం ముస్లింలపై దేశద్రోహం కేసులు పెట్టడం, పదవులు ఇవ్వకుండా రాజకీయంగా అణగదొక్కడం వంటి అనేక వికృత చర్యలకు పాల్పడ్డారని మండిపడ్డారు. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో ముస్లింలకు రిజర్వేషన్ తీసేస్తామని బీజేపీ అగ్రనేతలు బహిరంగ ప్రకటనలు చేస్తున్నారని, వారిని ప్రశ్నించకుండా బీజేపీ విధానాలకు అనుకూలమైన ప్రకటనలు చేయడం చంద్రబాబు స్వార్థ రాజకీయాలకు పరాకాష్ట అని విమర్శించారు. బీజేపీతో అధికారం పంచుకున్నప్పుడు ముస్లింలను రాజకీయంగా దూరంగా ఉంచారని గుర్తు చేశారు.

వక్ఫ్ బోర్డు ఆధీనంలోనే అనంతపురం జామియా మసీదు

- సోషల్ మీడియాలో చేస్తున్నది తప్పుడు ప్రచారం
- వక్ఫ్ బోర్డు ప్రత్యేక అధికారి షిరీన్ బేగం

సాక్షి, అమరావతి: అనంతపురం జామియా మసీదు, దాని అనుబంధ సంస్థలు వక్ఫ్ బోర్డు ఆధీనంలోనే కొనసాగుతాయని రాష్ట్ర వక్ఫ్ బోర్డు ప్రత్యేక అధికారి షేక్ షిరీన్‌బేగం స్పష్టం చేశారు. కొందరు జామియా మసీదు, దాని అనుబంధ సంస్థలను హైకోర్టు వారికి ఇచ్చినట్టు సోషల్ మీడియాలో చేసుకుంటున్న ప్రచారంలో వాస్తవం లేదని ఆమె శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురం జామియా మసీదు, దాని అనుబంధ సంస్థల విషయంలో వచ్చిన ఆరోపణలపై వక్ఫ్ బోర్డు విచారణ జరిపిందన్నారు. ఆరోపణలు రుజువు కావడంతో అందుకు బాధ్యులైన కేఎం షఫీవుల్లా, షకిల్ షఫీలను పది రోజులు సస్పెండ్ చేసినట్టు తెలిపారు. దీనిపై వారిద్దరూ హైకోర్టులో రిట్ పిటిషన్ వేయగా, దానిని కోర్టు డిస్మిస్ చేసిందని చెప్పారు. మసీదు, దాని అనుబంధ సంస్థల విషయంలో వక్ఫ్ బోర్డు విచారణ కొనసాగుతోందన్నారు. మే 4న వక్ఫ్ బోర్డు విచారణకు హాజరు కావాలని మాజీ ముతవల్లీలకు నోటీసులు జారీ చేశామని చెప్పారు. వక్ఫ్ స్వాధీనంలో ఉన్న జామియా మసీదు, అనుబంధ ఆస్తుల విషయాల్లో జోక్యం చేసుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని షిరీన్ బేగం స్పష్టం చేశారు.

విజ్ఞాన్ లారాకు ప్రతిష్టాత్మక నాక్ ఏ+ అక్రిడిటేషన్

చేబ్రోలు: చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్ లారా ఇంజినీరింగ్ కళాశాల నాక్ ఏ+ (నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్) గ్రేడు సాధించిందని కళాశాల ప్రిన్సిపల్ కే ఫణీంద్ర కుమార్ చెప్పారు. కళాశాలలో శనివారం నిర్వహించిన సక్సెస్ మీట్ కార్యక్రమంలో విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ లావు రత్తయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని అతికొన్ని ఇంజినీరింగ్ కళాశాలలకు మాత్రమే ఉన్న నాక్ అక్రిడిటేషన్ గుర్తింపు విజ్ఞాన్ లారా ఇంజినీరింగ్ కళాశాలకు లభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సంవత్సరంలోనే జేఎన్‌టీయూ-కాకినాడ నుంచి పర్మినెంట్ అఫ్లియేషన్ పొందామని తెలిపారు. ఇప్పటికే న్యూఢిల్లీ కేంద్రంగా పనిచేసే ఎన్‌బీఏ నుంచి 5 అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులకు విజ్ఞాన్స్ లారా ఇంజినీరింగ్ కళాశాలకు ఎన్‌బీఏ అక్రిడిటేషన్ లభించడం గర్వకారణమన్నారు. అక్రిడిటేషన్ ఉండడం వల్ల జాతీయ, అంతర్జాతీయ స్థాయి ర్యాంకింగ్స్‌లో స్థానం లభిస్తుందన్నారు. ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అసత్యాలతో రాష్ట్రం ఇమేజ్ దెబ్బతీసే కుట్ర

మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు


నివేదిక విడుదల చేస్తున్న కొమ్మినేని తదితరులు

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధితో దేశప్రగతిలో కీలకంగా మారిందని, అయినా ఒక వర్గం మీడియా అసత్య ప్రచారం చేస్తూ రాష్ట్రానికి తీవ్ర ద్రోహం చేస్తోందని ఏపీ సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధిపై ఎడిటర్స్ అసోసియేషన్ రూపొందించిన నివేదికను కొమ్మినేని శనివారం ఆవిష్కరించారు. విజయవాడలోని మీడియా అకాడమీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. రాష్ట్రంలో 2018-19లో 12,885 ఫ్యాక్టరీలు ఉండగా, 2022-23 సంవత్సరానికి 16,924కు పెరిగాయని వివరించారు. ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వీవీఆర్ కృష్ణంరాజు మాట్లాడుతూ 2022-23 ఆర్థిక సంవత్సరంలో జీఎస్‌డీపీ 16.22 శాతం వృద్ధి రేటు సాధించి దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచిందన్నారు. లోక్‌సత్తా నగర అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది బి.అశోక్‌కుమార్ మాట్లాడుతూ ప్రతిపక్షాలు ఎంత విష ప్రచారం చేసినా ప్రజలు జగన్ వెంటే ఉన్నారన్నారు. లోక్‌సత్తా తరఫున తాను ఎన్నికల్లో పోటీ చేసినా తన తండ్రి కూడా జగన్ పార్టీకే ఓటు వేస్తారన్నారు. ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ టాక్స్ ప్రాక్టీషనర్స్ (సౌత్ జోన్) డిప్యూటీ చైర్మన్ డాక్టర్ రామరాజు శ్రీనివాస్, బెటర్ ఆంధ్రప్రదేశ్ సంస్థ కో-కన్వీనర్ సునీత, ఏపీ ఎన్జీవో ఫోరం ప్రధాన కార్యదర్శి కొండపల్లి సాల్మాన్, విద్యావేత్త పూలబాల వెంకట్, మీడియా అకాడమీ కార్యదర్శి ఎంబీజీ తిలక్, నాగార్జున ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

విజయవాడ మీదుగా నడిచే పలు రైళ్లు రద్దు

ట్రాక్ మెయింటినెన్స్ పనుల కారణంగా..

రైల్వేస్టేషన్(విజయవాడ పశ్చిమ): వాల్తేర్ డివిజన్‌లోని దువ్వాడ సెక్షన్‌లో జరుగుతున్న ట్రాక్ మెయింటినెన్స్ పనుల కారణంగా విజయవాడ డివిజన్ మీదుగా నడుస్తున్న పలు రైళ్లను పూర్తిగానూ, మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేస్తున్నట్లు రైల్వే అధికారులు ప్రకటించారు.

రద్దయిన రైళ్లు..


- విశాఖపట్నం-రాజమండ్రి పాసింజర్ (07467/07466) ఈ నెల 30 నుంచి మే 7 వరకు
- కాకినాడ-విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ (17267/17268) ఈ నెల 30 నుంచి మే 7 వరకు.
- విశాఖపట్నం-మచిలీపట్నం (17220) ఈ నెల 30 నుంచి మే 7 వరకు
- మచిలీపట్నం-విశాఖపట్నం (17219) ఈ నెల 29 నుంచి మే 6 వరకు
- పూరి-తిరుపతి ఎక్స్‌ప్రెస్ (17479/17480) మే 5 నుంచి మే 8 వరకు
- విశాఖపట్నం-విజయవాడ (22701/22702) ఈ నెల 6న
- విశాఖపట్నం-కాచిగూడ (12861) మే 6, 7 తేదీలలో
- బిలాస్‌పూర్-తిరుపతి (17481) మే 6న
- విశాఖ-సికింద్రాబాద్ (22203) మే 7న
- సికింద్రాబాద్-విశాఖపట్నం (22204) మే 6న
- గుంటూరు-రాయగడ (17243) ఈ నెల 29 నుంచి మే 6 వరకు
- రాయగడ-గుంటూరు (17244) ఈ నెల 30 నుంచి మే 7 వరకు

పాక్షికంగా రద్దు..

- సికింద్రాబాద్-విశాఖపట్నం (12784) మే 6న అనకాపల్లి-విశాఖపట్నం మధ్య
- విశాఖపట్నం-సికింద్రాబాద్ (12783) మే 7న విశాఖపట్నం-అనకాపల్లి మధ్య
- తిరుపతి-విశాఖపట్నం (22708) మే 5న విజయవాడ-విశాఖపట్నం మధ్య
- విశాఖపట్నం-తిరుపతి (22707) మే 6న విశాఖపట్నం-విజయవాడ మధ్య
- గుంటూరు-విశాఖపట్నం (17239) ఈ నెల 29, 30, మే 1 నుంచి 5, 7 తేదీలలో అనకాపల్లి-విశాఖపట్నం మధ్య
- విశాఖపట్నం-గుంటూరు (17240) ఈ నెల 30, మే 1 నుంచి 6, 8 తేదీలలో విశాఖపట్నం-అనకాపల్లి మధ్య
- విశాఖపట్నం-విజయవాడ (12717/12718) ఈ నెల 30 నుంచి మే 7 వరకు విశాఖపట్నం-అనకాపల్లి మధ్య రద్దు.

రాష్ట్రంలో పశువుల ఆరోగ్యానికీ భరోసా

ప్రపంచ పశువైద్య దినోత్సవంలో మంత్రి సీదిరి అప్పలరాజు


బ్రోచర్ ఆవిష్కరిస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని పశువుల ఆరోగ్యానికి కూడా భద్రత, భరోసా కల్పిస్తూ పాడి రైతులకు, పశువుల పెంపకందారులకు మేలు చేసే అనేక విప్లవాత్మక పథకాలను సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని పశుసంవర్ధక, డెయిరీ, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం ప్రపంచ పశువైద్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒక దేశ ప్రగతి... ఆ దేశంలోని పశువుల ఆరోగ్య స్థితిని బట్టి చెప్పవచ్చన్న మహాత్మాగాంధీ స్ఫూర్తితో పని చేస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో పశు ఆరోగ్య సంరక్షణ కార్డులను జారీ చేశామని, డాక్టర్ వైఎస్సార్ సంచార పశు ఆరోగ్యసేవ ద్వారా పశువులకు కూడా అంబులెన్స్ సేవలు తీసుకొచ్చామని చెప్పారు. పాడిరైతులకు అభయమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ వైఎస్సార్ పశు నష్ట పరిహార పథకాన్ని తీసుకొచ్చిందని, ప్రమాదవశాత్తూ జీవాలు చనిపోతే నష్టపరిహారం అందించి ఆదుకుంటున్నామని వివరించారు. రూ.40 కోట్లతో మిషన్ పుంగనూరు ప్రాజెక్టు, ముర్రా బ్రీడింగ్ సెంటర్‌ను ప్రారంభించామని తెలిపారు. పశుసంవర్ధక శాఖ ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది మాట్లాడారు.

పలువురికి అవార్డుల ప్రదానం

పశుసంవర్ధశాఖ సంచాలకుడు డాక్టర్ ఆర్.అమరేంద్రకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ సీకే రావు ఎండోమెంట్ ట్రస్ట్ 22వ అవార్డులను రెండు తెలుగు రాష్ట్రాల్లో నిష్ణాతులైన 16 మంది పశు వైద్యులను, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, విద్యార్థులకు మంత్రి ప్రదానం చేశారు. తొలిసారిగా డాక్టర్ ఎస్ఎస్ కృష్ణమూర్తి ఫౌండేషన్ ద్వారా 8 మంది పశువైద్యులు, ఔత్సాహికులు, విద్యార్థులతోపాటు ఆంధ్రప్రదేశ్ వెటర్నరీ అసోసియేషన్ తరఫున ఇద్దరు పశు వైద్యులను, పశుసంవర్ధక శాఖలో నలుగురు పశు వైద్యులను సన్మానించారు.

జాతీయ అవార్డు గ్రహీతలు వీరే..

డాక్టర్ ఎల్.మోహన్ లైఫ్ టైమ్ ఎచీవ్‌మెంట్ అవార్డును డాక్టర్ ఎస్‌కే బంధోపాధ్యాయకు, బెస్ట్ వెటిర్నేరియన్ (సర్జరీ) అవార్డును డాక్టర్ ఎం. మాలకొండయ్యకు, గైనకాలజీ విభాగంలో డాక్టర్ ఎం.సెల్వరాజు, మెడిసిన్ విభాగంలో డాక్టర్ ఎస్.శరవణన్, బెస్ట్ లేడీ వెటిర్నేరియన్ అవార్డును డాక్టర్ బి.శ్రీదేవికి ప్రదానం చేశారు.

రైతుల మేలు కోసమే అమూల్‌తో ఒప్పందం

రాష్ట్రంలో పాడి రైతులకు మేలు చేసేందుకే ప్రభుత్వం అమూల్‌తో ఒప్పందం చేసుకుందని మంత్రి సీదిరి తెలిపారు. వాస్తవాలు తెలుసుకోకుండా కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో రోజుకు 4 కోట్ల లీటర్లకు పైగా పాల ఉత్పత్తి జరుగుతోందని, ఇందులో స్థానిక అవసరాలకు 2 కోట్ల లీటర్లు పోగా, మరో 60 లక్షల లీటర్లు స్థానిక డెయిరీలు కొనుగోలు చేస్తున్నాయని తెలిపారు. మిగిలిన 1.40 కోట్ల లీటర్ల పాలను పాడి రైతులు అమ్ముదామంటే ప్రైవేటు డెయిరీలు, స్థానిక వ్యాపారులు కొనుగోలు చేయడం లేదని, అందుకే అమూల్‌ను రప్పించామని చెప్పారు.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు.** కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



రజక/కట్నప్రసక్తి లేదు/B.Tech/ Govt. కస్టమ్స్ ఆఫీసర్/80,000/-PM/5'10" ఎత్తు /29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 7075953400, 7842467951 [HA-13748]

యాదవ/B.Tech/Govt.A.E.E./ట్రాన్స్‌కో /2 Lakyhs. PA/5'8"ఎత్తు/28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. కట్న ప్రసక్తి లేదు. Ph: 9515755529 [HA-13748]

SC మాల & క్రిస్టియన్/కట్న ప్రసక్తి లేదు/ B.Tech(EEE)/Govt.క్వాలిటీ మేనేజర్/ FCI.65000/-PM / 5'8"ఎత్తు /28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9676995093 [HA-13748]

SC మాదిగ & క్రిస్టియన్/ M.Tech/NIT/ C.Govt.A.E.E/ONGC/14 Lakhs. PA/ 5'9"ఎత్తు/28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9515755529 [HA-13748]

రజక/B.Tech/C.Govt.Asst.మేనేజర్/ ఇండియన్ బ్యాంక్/ 78000/-PM/ 5'10" ఎత్తు/ 28 సం॥ల వరుడికి వధువు కావలెను. Ph: 9515942275 [HA-13748]

వడ్డెర/కట్న ప్రసక్తి లేదు/B.Tech/ C.Govt. Asst.ఇంజనీర్ / R&B Dept/80,000/-PM/ 5'10" ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 8341650195 [HA-13748]

SC మాల/కట్న ప్రసక్తి లేదు/ B.Tech/ Govt. రెవెన్యూ ఇన్స్‌పెక్టర్/ 80,000/-PM/5'10"ఎత్తు/32 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 8897389698 [HA-13748]

SC మాదిగ/ఏకైక కుమారుడు/ B.Tech/ Govt.సబ్ ఇంజనీర్/TSNPDCL /1 లక్ష PM /5'8"ఎత్తు/31 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 7032058965 [HA-13748]

2వ పెళ్ళి/B.Tech/Govt. మేనేజర్/ కెనరా బ్యాంక్/80,000/-PM/5'9" ఎత్తు /30 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9963757612 [HA-13748]

కట్నం, కుల ప్రసక్తి లేదు/Govt. ఎంప్లాయి/ PHC/సొంత ఇల్లు/ Rs.45,000/-PM/2 కోట్ల ప్రాపర్టీ గల వరుడికి అందమైన వధువు కావలెను. Ph: 9393119991, 9440500373 [H-796849]

2వ పెళ్లి/క్రిస్టియన్ మాల/కుల ప్రసక్తి లేదు / PG /Govt.Jr.Asst / పంచాయతీరాజ్ Dept/50,000/-PM/5'8"ఎత్తు/42 సం॥ల పిల్లలు లేని వరునికి వధువు కావలెను. Ph: 9550650024 [HA-13749]

Govt.ఎంప్లాయి/1 Lakh. PM, 43Yrs, లేట్ మ్యారేజ్ వరునికి 1వ, 2వ పెళ్లి అయిన వధువు కావలెను. కుల పట్టింపులేదు. Ph: 9542098659 [HA-13749]

క్రిస్టియన్ మాల/55Y/డైవర్సీ/గుడ్ లుకింగ్/ C.Govt.ఆఫీసర్/వెల్ సెటిల్ వరునికి బాదరబందీ, పిల్లలులేని విడో వధువు కావలెను. CNB, నో బ్రోకర్స్ డైరెక్ట్. Ph: 8341014737 [HA-13749]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: koreddy43@gmail.com, Facebook.com/koreddymarriagebureau

వధువు కావలెను

Reddy/Business/B.Tech/Very Handsome Boy/1997/5'11"/100Cr/Hyd. *1993/5'7"/50Cr. * Cont : K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/SWE/Hyd/V.Handsome Boy/39L/yr/20Cr. *1994/5'8". *1994/5'10"/ IIM/ 35L/yr. * 1992/5'9"/25L/yr/10Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/High Society / Business/Hyd/ B.Tech/1997/5'11"/100Cr. *1995/5'9"/ 250 Cr. 1994/5'11"/250Cr. * Cont : K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/H1/USA/Rich. 1997/ 6'/400Cr. *1995/5'10"/70Cr. *1991/5'10"/ 200Cr. 1995/6'/200Cr. *1992/5'9"/50Cr. *Cont: K.C. Reddy- Hyd Ph: 9849321309

Reddy/MBBS/PG/DM.*1994/5'10"/ 75Cr. *1993/5'10"/50Cr. *1989/5'9"/30 Cr. * 1995/5'10"/400Cr. *Cont: K.C. Reddy-Hyd Ph: 9849321309/ 9347807015

Reddy/IIT/BITS/1994/5'10"/35L/yr. *1992/5'9"/25L/yr. *32L/yr/1992/5'7"/USA-1992/400K. *1995/300K/5'7" *1994/5'7"/ 230K. * Cont: K.C. Reddy-Ph: 9849321309

Reddy/B.Tech/MS/H1/USA/1991/5'10"/30 0K/40Cr. 1992/6'/130K/10Cr. *1988/ 5'11"/150K/10Cr. *1992/5'9"/185K/40Cr. * Cont: K.C. Reddy - Hyd. Ph: 9347807015

Reddy/Australia Citizen/PR. *1994/ 5'8"/150K/30Cr. *1996/6'/25Cr. *1994/ 5'11"/50Cr. *1991/5'10"/30Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/(Divorcee)/B.Tech/MBA/1981/5'8"/ 250Cr. *1994/5'10"/300Cr. *1979/5'9"/300Cr. *MD/1994/5'9"/50Cr. *1986/5'8"/50Cr. * Cont: K.C.Reddy-Hyd. Ph: 9849321309

Reddy/(Divorcee USA) B.Tech/MS/USA/ 1986/ 5'11"/350K/40Cr. *1986/6"220K/15Cr. 1974/5'11"/50Cr. *1988/5'11"/200K/100Cr. *Cont: K.C. Reddy-Hyd- Ph: 9849321309

వరుడు కావలెను

Reddy/MBBS/MD/DM/Beautiful/ 1994/5'6"/200Cr/Needs any well settled. *Cont: K.C. Reddy-Hyd-Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/Most Beautiful/ 1997/5'5"/25Cr/Needs any well settled or USA alliance. *Cont: K.C. Reddy-Hyd- Ph: 9347807015

Reddy/B.Tech/MS/H1/USA/Most Beautiful/1997/5'5"/10Cr. * Needs USA or India well settled. *Cont: K.C. Reddy-Hyd- Ph: 9849321309

Reddy/B.Tech/MS/H1/USA/Royal Family/1990/5'8"/160K/30Cr & Needs India or USA well settled. * Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015

Reddy/IIT/B.Tech/MS/USA/1994/5'4 "/10Cr. *1996/5'7"/ *1997/5'4"/200K. * K.C. Reddy-Mar-Bureau-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/Job/Hyd/B.Tech/1994/5'7"/2 0Cr. *1990/5'3"/50Cr *1991/5'4"/10Cr. *Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd- Ph: 9849321309/9347807015

Reddy / Most Beautiful (Divorcee)/ B.Tech/1988/5'6"/50Cr/5L/M Rental income/2.5 Cr-Bank Balance. *Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/Most Beautiful(Divorcee) B.Tech(CBIIT) 1991/5'4"/ SWE/Hyd/ 10Cr. *Needs India or Abroad. *Cont: K.C. Reddy -Hyd Ph: 9347807015

Reddy/Most Beautiful/Rich/Family. *B.Tech /1993/5'3"/1000Cr. *1997/5'4"/ 100Cr. *1994/5'6"/100Cr. * Cont: K.C. Reddy- Hyd- Ph: 9849321309

Reddy/Most Beautiful/ V.Young/ 2001/ 5'3"/20Cr. *1998/5'4"/25Cr. *2002/ 5'7"/ 20Cr. *1998/5'7"/50Cr. *Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

[D-511]

2nd మ్యారేజ్/CNB/43Y/5'6"/MBA/ Business/1LK Per Month/5Cr Property/Hyd వరుడుకు అందమైన వధువు కావలెను. 9182970057 [H-781667]

Muslim, Retd. Principal 62 Yrs, Healthy Good Looking, Pension & Crores Property Seeks Life Partner, Caste No Bar, From Highly Educated Family, Ph: 9391143795 [H-797671]

★★

డైరెక్ట్: కాపు/5'5"/ 55 Years/ M.Sc, కుల పట్టింపులేదు, నెలకు రూ.40 వేల ఆదాయం కలిగి, 70 లక్షల స్థిరాస్తి గల వ్యక్తికి మంచి మనస్సున్న మహిళ కావలెను. వివరాలకు: 8341482731 [HA-1215853]

డైరెక్ట్: మంచి వ్యక్తి కి ఆస్తి ఉన్న వధువు కావాలి. వయస్సు, కుల, మత పట్టింపులు లేవు. Ph: 9113679022 [WB-4408]

రెడ్డి/32 సం॥/ 5:10/ ఫెయిర్/ MS USA / 20L Per Year /2.5 కోట్లు ప్రాపర్టీ గల వరునికి డిగ్రీ చదివిన 26+ వయస్సు గల చురుకైన వధువు కావలెను. సంప్ర: 94932 42896 [G-795372]

దేవాంగుల వెల్ సెటిల్డ్ వరుడుకి వధువు కావలెను. లేట్ మ్యారేజెస్, కన్సరైట్, రెండవ వివాహ సంబంధము లు కూడా అన్ని కులముల వారికి చూడబడును. మణి శ్రీ మ్యారేజ్ బ్యూరో (8), పత్తేబాద-ఏలూరు, దేశ వ్యాప్తంగా నెట్‌వర్క్ కలిగిన సంస్థ. సంప్ర : 93907 67614 [G-1323]

వైశ్య (డైవర్సీ) వయసు 56, పిల్లలు లేరు, ఒంటరి, నెలకు 30,000/- సంపాదన కలిగిన వరునికి తగిన వధువు కావలెను. కులప్రసక్తి లేదు, నోబ్రోకర్స్, డైరెక్ట్ ఫోన్: 7386213167 [G-111]

మాల హిందూ వయస్సు 34 సం॥ H-5'.7", B.Tech., బరోడా బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ వరుడుకి వధువు ఎంప్లాయ్ కావలెను. నో బ్రోకర్స్. ✆ 96769 82230 [R-1775]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి Citizen BS, 26, 6' 1", Engineer, 150 K, 100 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5'11", SWE, 130 K, 10 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, PGDM, 29, 5' 8", Sr. Analyst, 30.3 L P/A, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 10", SWE, 120 K, 5 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి Citizen BS, 23, 5' 10", Data Analyst, 25 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 26, 5' 8", SWE, 120 K, 7 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5'7", Sr. SWE, 190 K, 5 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, 25, 5' 5", Hyd Doctor, 50 Crores, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



www.avinashreddy.com
అవినాష్ రెడ్డి మ్యారేజెస్
(రెడ్డిలకు మాత్రమే)
D.V. Koti Reddy
690, Road No.3, Banjara Hills, (TV 9 : Opp. Colony) Hyderabad
98480 11818, 93933 11818

రెడ్డి BE, MS, 29, 5' 8", SWE, 160 K, 7 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE MS (USA) MBA 29, 5' 11", Manager, 36 L P/A, Hyderabad, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 27, 5' 11", PG Doctor, Rich & Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce BE, MS, 34, 5' 10", SWE, 130 K, 12 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BS, 23, 5' 5", Analyst, 85 K, 25 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 26, 5' 5", Sr. SWE, 16 L P/A, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Residency Doctor, 30, 5' 8", 40 Crores, USA, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.


రెడ్డి Divorce BE, 32, 5' 4", SWE, 11 L P/A, 10 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

గవర, ఒంటరి, L.L.B, 52/5'7"/ పిల్లలు లేరు. కుల, కట్నం ప్రసక్తి లేదు. గల వరునికి, విడో, డైవర్స్ వధువు కావలెను. ఫోన్ : 70325 93118, No Brokers [V-776768]

Hindu Balija 39 / 5'6", Assist Professor Seeks Girl UG / PG below 36 years. Ph: 7676369426 [HA-971]

వరుడు కావలెను



రెడ్డి/45 yr / ఫెయిర్/ కుల పట్టింపులేదు/ లేట్ మ్యారేజ్/ Govt. ఎంప్లాయ్, 1 లక్ష (PM), వెల్‌సెటిల్డ్, 2 సొంత ఇల్లులు, బిజినెస్ కలిగిన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం Ok) సంప్ర: 8374802603 [H-797671]

2వ పెళ్లి/కుల ప్రసక్తిలేదు/ 35 yrs/ M.Sc, M.Ed/ Govt. లెక్చరర్, 1 లక్ష (PM), 20 కోట్ల ఆస్తి గల పిల్లలు లేని తెల్లని అందమైన వెల్‌సెటిల్డ్ వధువుకి వరుడు కావలెను. (పిల్లలు ఉన్నా & ఇల్లరికం Ok) సంప్ర: 7729937291 [H-797671]

కుల పట్టింపులేదు/2వ పెళ్లి/36 yrs/ MCA చదివిన 15 కోట్ల ఆస్తి గల బాగా స్థిరపడిన అందమైన వధువుకు వరుడు కావలెను. (పిల్లలు ఉన్నా & ఇల్లరికం Ok) సంప్రదించండి: 9502046384 [H-797671]

యాదవ/CA అకౌంటెంట్/Govt./ 40,000/-PM/5'4" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph 7842467951, 7075953400 [HA-13748]

బ్రాహ్మణ/విడో/ 48y/5'4"/ M.A.B.Ed / Govt.టీచర్ (VRS)/ 60K PM/Own స్కూల్, Business Lands/3L PM/ కోట్ల ప్రాపర్టీ గల ఫ్యామిలీని కోల్పోయిన అందమైన వధువుకు FC/BC ఇల్లరికం వరుడు కావలెను. పిల్లలున్నా OK. Ph: 9160729801 [H-796896]

పద్మశాలి /విడో/47y/5'4"/Govt.Emp/VRS/50K PM/ బట్టల వ్యాపారం/ సొంత ఇల్లు, Rents/3L PM/కోట్ల ప్రాపర్టీ గల అందమైన ఏకైక వధువుకు కులపట్టింపులేని వరుడు కావలెను (పిల్లలున్నా, ఇల్లరికం OK) Ph: 9063710965 [H-796896]

వెలమ /విడో/48y/5'4"/PG/Govt.Emp/VRS / 50K PM/ మాల్స్ & గ్రానైట్ బిజినెస్/Own House Rents/3 L PM కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు మధ్యతరగతి FC/BC ఇల్లరికం వరుడు కావలెను. (పిల్లలున్నా OK) Ph: 9542256979 [H-796896]

నాయుడు /విడో/48y/5'4"/Degree/Govt.Emp/VRS/ 60K PM/Own Business/10 ఎ॥ పొలం, ఇల్లు/3L PM/కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు ఇల్లరికం వరుడు కావలెను. కులప్రసక్తి లేదు (పిల్లలున్నా OK) Ph: 8297318729 [H-796896]

ముదిరాజ్ /విడో/48y/5'4"/B.Sc/Staff Nurse / VRS/ 50K PM/సొంత ఇల్లు, బిజినెస్, Rents/3L PM/సొంత ప్రాపర్టీ పిల్లలులేని ఏకైక బాదరబందీలేని వధువుకు FC/BC ఇల్లరికం వరుడు కావలెను. (పిల్లలున్నా OK) Ph: 7386919413 [H-796896]

రెడ్డి/డైవర్సీ/ 54y/5'4"/ V.Fair/సొంత ఇల్లు, రెంట్స్, ఫైనాన్షియర్, 25 ఎకరాల పొలం గల వధువుకు ఆస్తి, కుల పట్టింపు లేని వరుడు కావలెను. Ph: 8185043391 [H-781415]

రెడ్డి/విడో/60y/Pentioner/ సొంత ఇల్లు / రెంట్స్/కమర్షియల్ కాంప్లెక్స్ గల వెల్ సెటిల్డ్ సాంప్రదాయ వధువుకు వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. Ph: 8125891659 [H-781415]

FC/విడో/60y/5'3"/10th Class/V.Fair/ ఆంధ్రాలో తోటలు/సొంత ఇల్లు గల ఒంటరి వధువుకు మధ్య తరగతి వరుడు కావలెను. CNB. Ph: 8688368288 [H-781415]

రెడ్డి/53y/రెండవ పెళ్లి/విడో/ Govt.Job/ పిల్లలు లేరు/సొంత ఇల్లులు/రెంట్స్/మంచి ఆస్తి గల వధువుకి వరుడు కావలెను (అర్జెంట్) ఇల్లరికం OK/ నో బ్రోకర్స్. Ph: 7799083500, 7386660643 [H-781415]

SC, మాల హిందు/డైవర్సీ, 37 సం॥లు, C. Govt. టీచర్ వధువుకు Any Govt. ఎంప్లాయ్/బిజినెస్ సెటిల్ అయిన 42 సం॥ల లోపు వరుడు కావలెను. డైరెక్ట్ కాల్. Ph: 7013362957 [HA-13772]

రెడ్డి/33 సం॥, B.Tech, సొంత ఇల్లు, 8 ఎకరాల పొలం స్థిరాస్తి కలిగి తండ్రి లేని ఏకైక వధువుకు వరుడు కావలెను. (ఆస్తి, కుల పట్టింపులేదు). SendPhotos Only Whatsapp: 7207516654 [H-797671]

FC/ 59y/ విడో / తక్కువ చదువు / తెల్లని ఛాయ/ సొంత బిజినెస్ & సొంత ఇల్లు/ కొద్దిగా వ్యవసాయం గల సాంప్రదాయ ఒంటరి వధువుకు కుల ప్రసక్తిలేని వరుడు కావలెను. Ph: 8341777480 [H-781478]

OC/ 58y/ ఆయుర్వేదిక్ డాక్టర్/Own Hospital / Medical Shop/ 19 Acres Land/ 15 Lakhs Income/ కోట్ల ప్రాపర్టీ గల FC/BC వధువుకు వరుడు కావలెను. Ph: 9989394054 [H-781478]

వాల్మీకి బోయ/58y/ విడో/5'4"/ Govt. లెక్చరర్/ 80,000/-pm/ 2 సొంత ఇల్లులు/ బిజినెస్/ 1L pm ఎవరూ లేని ఒంటరి వధువుకి వరుడు కావలెను. Ph: 8125999406 [H-781478]

FC/ విడో/ 59y/ ఎర్రని ఛాయ/ ప్రభుత్వ రిటైర్డ్/ 3 చిన్న ఇల్లులు, పంట భూమి గల సాంప్రదాయ వధువుకు మంచి వ్యక్తిత్వం గల వధువుకు వరుడు కావలెను. కుల ప్రసక్తిలేదు. Ph: 9121509718 [H-781478]

యాదవ/విడో/54y/ డిగ్రీ/VRS/ సొంత బిజినెస్ & సొంత ఇల్లు/ 65K pm/ 2 ఎకరాల పొలం గల వధువుకి కుల, ఆస్తి పట్టింపులేని వరుడు కావలెను. Ph: 9121433952 [H-781478]

రెడ్డి/విడో/కుల, ఆస్తి ప్రసక్తి లేదు/ వయసు: 30, చదువు: డిగ్రీ/మంచి వ్యాపారములు గల అందమైన వధువుకు వరుడు కావలెను. (ఇల్లరికం అయినా పరవాలేదు). Ph: 9100717575 [HA-13749]

రెండో పెళ్ళి/డైవర్సీ/40/Dept. of IT & EC/1L PM/సొంత ఇల్లు/10 ఎ॥ ల్యాండ్/కోట్ల ప్రాపర్టీ గల వెల్ సెటిల్ అందమైన వధువుకు కులప్రసక్తిలేని వరుడు కావలెను. Ph: 8977507606 [H-781667]

క్రిస్టియన్ / కన్వర్టెడ్ క్రిస్టియన్ (వడ్డెర) MBA చదివిన అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9390248151 [H-781667]

బ్రాహ్మణ/26/5'3"/ఇంటర్. *28/5'3"/MBA. *30/ 5'2"/B.Sc. *31/5'3"/B.Com కట్నం ఇవ్వలేని మధ్య తరగతి వధువులకు వరులు కావలెను. జాబ్/ బిజినెస్ /చదువుకున్న పురోహితులు అయినా సంప్ర: 7207634758 [HA-13749]

బ్రాహ్మణ/25/ 5'3"/ఇంటర్ *28/5'2"/B.Sc *30/5'3"/ఇంటర్ *27/5'3"/MBA వధువులకు వరులు కావలెను. జాబ్/బిజినెస్ Ok. పురోహితులకు సంబంధాలు కలవు. Ph: 7815999246 [HA-13735]

క్రిస్టియన్ SC మాదిగ వధువులకు వరులు కావలెను. MA, M.Ed. 39 నుండి 42 మధ్య ఒకరు MA, B.Ed. 46 నుండి 49 మధ్య వయస్సు వున్న క్రైస్తవ భక్తిగల కుటుంబ వరులు కావలెను. Whatsapp Biodata : 80086 78969 [L-795038]

బ్రాహ్మణ/25/ఇంటర్/28/బి.కామ్ / 29/ ఇంటర్. మధ్యతరగతి వధువులకు బ్రాహ్మణ వరులు కావలయును. జాబ్/ పురోహితుడు అయిన OK సంప్ర : ✆ 76710 76288 [B-1201888]

క్రిస్టియన్ OC : MBBS, PG (Australia), 5'4/26 Y, V. Fair/ ఆస్ట్రేలియాలో పని చేస్తున్న వధువు కొరకు మెడిసిన్ వరులు (అర్జెంట్‌గా)గా సంప్ర. సెల్ : 81065 01199, 92484 94810. [M-256]

★★

మాల క్రిస్టియన్ వయస్సు 36 సం॥లు, 5'.5", M.Tech. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ నెలకు 1.70 వేలు జీతం వధువుకి వరుడు సాఫ్ట్‌వేర్ ఎంప్లాయ్ కావలెను. నోబ్రోకర్స్ ✆ : 77949 11019 . [R-1776]

వేదికలు



40 సం॥ వేలాది సంబంధాలు కుదిర్చిన సంస్థ కాకతీయ మ్యారేజెస్. అన్ని కులాల/కులాంతర సంబంధాలకై kaakateeya.com. Ph: 9121393060 [HA-10745]

Madiga - Mala పెళ్లి సంబంధాలకై సంప్ర॥ Verified Profiles తో నమ్మకమైన సంస్థ *Srinivas. Ph : 7032018248, Blue Trend Matrimonial (P) Ltd. [HA-13747]

Christian పెళ్లి సంబంధాలకై సంప్ర॥ Verified Profiles తో నమ్మకమైన సంస్థ *Srinivas. Ph : 7032018248, Blue Trend Matrimonial (P) Ltd. [HA-13747]

Brahmin పెళ్లి సంబంధాలకై సంప్ర॥ Verified Profiles తో నమ్మకమైన సంస్థ *Nikhil. Ph : 7032712544, Blue Trend Matrimonial (P) Ltd. [HA-13747]

Kamma-Kapu పెళ్లి సంబంధాలకై సంప్ర॥ Verified Profiles తో నమ్మకమైన సంస్థ *Nikhil. Ph : 7032712544, Blue Trend Matrimonial (P) Ltd. [HA-13747]

Reddy పెళ్లి సంబంధాలకై సంప్ర॥ Verified Profiles తో నమ్మకమైన సంస్థ *Nikhil. Ph : 7032712544, Blue Trend Matrimonial (P) Ltd. [HA-13747]

రెడ్డిలకు మాత్రమే. దేశ, విదేశీ సంబంధాలకు సంప్రదించండి. రెడ్డి వెడ్డింగ్ సర్వీసెస్. సునంద రెడ్డి. 9121439705 [H-793678]

నిత్య మ్యారేజ్ బ్యూరో. 1st, 2nd, లేట్ మ్యారేజెస్, డైవోర్స్, విడోస్, సిటిజెన్స్, అన్ని కులాల వారికి త్వరగా సంబంధాలు చూడబడును. Ph: 85004 27582 [H-781667]

రజక వివాహ వేదిక (1994)/ డాక్టర్స్/ ఇంజనీర్స్/ Abroad/ USA/ UK/ B.Ed/ Govt Job సంబంధాలకై సంప్రదించండి ఫోన్: 8106303155/ 9391265304. [H-781415]

మాదిగ వివాహ పరిచయ వేదిక: ప్రతి శని, ఆదివారాలు, ముందుగా మీ ప్రొఫైల్ రిజిస్టర్ చేసుకోవాలి. సికింద్రాబాద్ స్టేషన్ బ్లూసీ బ్యాక్. Ph: 9347046175 [H-781667]

శెట్టీస్(కోమట్లు)/ 33yrs/5'4"/Govt.జాబ్ వరునికి వధువు (CNB) కావలెను. * క్రిస్టియన్/51yrs/Govt.జాబ్ వధువుకు క్రిస్టియన్ వరుడు కావలెను. అన్ని కులాల సంబంధాలు చూడబడును. ఫ్రీ రిజి. Ph: 72072 11109 [HA-063]

వడ్డెర వధువు వివాహ సంబంధాలు కుదుర్చబడును. దేశ, విదేశ తక్షణ సంబంధాల కొరకు సంప్రదించండి : 9381553423 [HA-13737]

పెళ్లి కాలేదని బాధపడుతున్నారా? సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్, గ్రూప్ 1, 2 ఆఫీసర్స్, అబ్రాడ్ వారికి ఫాస్ట్‌గా పెళ్లి సంబంధాలు చూడబడును. పూర్ణ మాట్రిమోనీ, తిరుపతి, 7093722724 . [T-469]

15 రో॥ అన్ని కులాల వారికి మీకు తగిన సంబంధాలు చూపించగల పెద్ద సంస్థ రోహిణి. info@rohinimarriages.com, ✆ 94418 29644, 94920 33897, 94407 85888 [B-939]

Registration Free. మీకు తగిన సంబంధాలు ఉంటేనే Subscription తీసుకోండి. 25 సంబంధాలు కేవలం రూ. 500/- మాత్రమే. www.jeelakarrabellam.com, 98497 44707 [G-100]

మాల, మాదిగ స్పెషల్ : IAS, IPS, IFS, IRS, గ్రూప్-I, II, PG, డాక్టర్స్, బ్యాంక్ PO, Govt. ఆఫీసర్స్, USA, UK, Ph : 73969 15712 (A). [M-7892]

శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/Est: 1995, గౌడ, శెట్టి, శెట్టి బలిజ, 1st/ 2nd దేశ/విదేశ సంబంధాలకై సం॥ S.రాములు గౌడ్, లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd. వ్యవస్థాపకులు: స్వర్గీయ S.శారదాగౌడ్, Ph: 8790690809 [H-781479]

★★

సెకండ్ మ్యారేజ్‌లకు మాత్రమే. అన్ని కులాల వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. సంప్ర: 9885144375 / 8555980066 [HA-10770]

kalyanimatrimony.in కాపు, కమ్మ, రెడ్డి, గౌడ్, బ్రాహ్మణ, వైశ్య వారి సాంప్రదాయ వివాహ సంబంధాల కొరకు వెంటనే సంప్ర: 8500747535, 9533133969. [H-781456]

శ్రీపద్మావతి పరిణయోత్సవాలు ప్రారంభం

తిరుమల: తిరుమల నారాయణగిరి ఉద్యానవనాల్లో భూలోక వైకుంఠాన్ని తలపించే రీతిలో స్వర్ణకాంతులు విరజిమ్మేలా ఏర్పాటు చేసిన అష్టలక్ష్మి దశావతార మండపంలో శనివారం శ్రీపద్మావతి పరిణయోత్సవాలు శోభాయమానంగా ప్రారంభమయ్యాయి. మే 1వ తేదీ వరకు ఈ ఉత్సవాలు జరుగనున్నాయి. తొలిరోజు శ్రీమలయప్ప స్వామివారు గజవాహనాన్ని అధిరోహించగా, ఉభయనాంచారులు పల్లకిపై పరిణయోత్సవ మండపానికి వేంచేపు చేశారు. పెండ్లి మండపంలో నూతన వధూవరులైన శ్రీస్వామి, అమ్మవార్లకు ఎదుర్కోలు, పూల దండలు మార్చుకోవడం, పూలబంతులాట, నూతన వస్త్ర సమర్పణ కోలాహలంగా జరిగాయి. ఆ తర్వాత స్వామివారికి కొలువు (ఆస్థానం) జరిగింది. అనంతరం మంగళ వాయిద్యాల నడుమ స్వామి, అమ్మవార్ల కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సహితుడైన స్వామి బంగారుతిరుచ్చిపై ఊరేగుతూ ఆలయ ప్రవేశం చేయడంతో తొలిరోజు వివాహ వేడుక ఘనంగా ముగిసింది. శ్రీ పద్మావతి పరిణయ మండపాన్ని ఆపిల్, పైనాపిల్, మొక్కజొన్న కంకులు, ఆస్ట్రేలియా ఆరంజ్, నారింజ, ద్రాక్ష, అరటి, మామిడి కొమ్మలతో అత్యద్భుతంగా తీర్చిదిద్దారు. మండపం అలంకరణకు బంతి, చామంతి, వట్టివేరు, వాడామల్లి, నాలుగు రంగుల రోజాలు, కార్నస్ తదితర పుష్పాలను వినియోగించారు.



విద్యుత్ దీపాల వెలుగులో పద్మావతి పరిణయోత్సవ మండపం (ఇన్‌సెట్‌లో) గజవాహనంపై నారాయణగిరి ఉద్యానవనానికి బయలుదేరిన మలయప్ప స్వామి వారు

శ్రీవారి సేవల్లో మరింత అప్రమత్తంగా వ్యవహరించండి

- టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి

సాక్షి, అమరావతి/తిరుమల: వేసవి సెలవుల రద్దీ ఆదివారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో తిరుమల శ్రీవారి దర్శనార్థం విశేష సంఖ్యలో విచ్చేసే భక్తులకు మరింత మెరుగైన సేవలందించే విషయంలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి ఆయా విభాగాధిపతులను కోరారు. అన్నమయ్య భవనంలో శనివారం టీటీడీ సీనియర్ అధికారులతో ఈవో సమీక్ష నిర్వహించారు. మే 1 నుంచి జూలై 15వ తేదీ వరకు యాత్రికుల అవసరాలను తీర్చడానికి సంబంధిత విభాగాల అధికారులు 24 గంటలు తిరుమలలో అందుబాటులో ఉండాలన్నారు. క్యూలైన్లు, వైకుంఠం కాంప్లెక్స్‌లు, కంపార్ట్‌మెంట్లలో తాగునీరు, అన్నప్రసాదం తదితర సేవలకు ఎలాంటి లోటులేకుండా చూడాలన్నారు. భక్తుల రద్దీకి వీలుగా తగినన్ని లడ్డూలు నిల్వ ఉంచుకోవాలన్నారు. మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కల్యాణకట్ట, సీఆర్వో, పీఏసీల వద్ద ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. అవసరమైన ప్రాంతాలలో ఆదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు.

సౌకర్యవంతంగా శ్రీవారి దర్శనం

దర్శనానికి వచ్చే భక్తులకు వెండి వాకిలి తర్వాత ఎలాంటి ఇబ్బందులు లేకుండా మరింత సౌకర్యవంతంగా శ్రీవారి దర్శనం కల్పించడంపై వివరంగా చర్చించారు. టీటీడీ విశ్రాంత సీఈ, టీటీడీ సలహాదారు రామచంద్రారెడ్డి, రద్దీ నిర్వహణలో అనుభవం ఉన్న విశ్రాంత డిప్యూటీ ఈవో ప్రభాకర్‌రెడ్డి కలిసి ఈ సమస్యను అధిగమించేందుకు కార్యాచరణ ప్రణాళికను రెండు రోజుల్లో అందించాలని ఆయన కోరారు. సమావేశంలో సీవీఎస్‌వో నరసింహకిషోర్, సీఈ నాగేశ్వరరావు, తిరుమల ఏఎస్పీ మునిరామయ్య, డిప్యూటీ ఈవో లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

బహ్రెయిన్‌లో శ్రీనివాస కల్యాణం

టీటీడీ ఆధ్వర్యంలో బహ్రెయిన్‌లో శ్రీదేవి, భూదేవి సమేత మలయప్ప స్వామి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొలిసారి నిర్వహించిన ఈ వేడుకలకు 15 వేల మందికి పైగా భక్తులు హాజరై వివిధ సేవల్లో తరించారు. భక్తులకు లడ్డూ ప్రసాదాలను అందించారు. ఏపీఎన్‌ఆర్టీఎస్, నవభారత్ సంస్థ, తెలుగు సంఘాలతో కలిసి సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జూన్ 4 నుంచి కెనడా, అమెరికా దేశాల్లోని 13 నగరాలలో శ్రీవారి కల్యాణం నిర్వహించనున్నట్టు ఏపీఎన్‌ఆర్టీఎస్ సీఈవో వెంకట్ మేడపాటి తెలిపారు.

'విద్యాకానుక' నాణ్యత లోపిస్తే చర్యలు

- పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాశ్
- బ్యాగ్‌లు, బూట్ల తయారీ కేంద్రంలో ఆకస్మిక తనిఖీ

సాక్షి, అమరావతి: 'జగనన్న విద్యాకానుక'లో భాగంగా విద్యార్థులకు ఇచ్చే కిట్‌లో అన్ని వస్తువులు నాణ్యతతో కూడినవి, మన్నిక గలవి ఇవ్వాలని పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాశ్ కోరారు. కిట్‌లో ఏ వస్తువైనా సరిగా లేకపోయినా.. నాణ్యత లోపించినా సంబంధిత తయారీ కంపెనీని దేశంలోనే లేకుండా నిషేధిస్తామని హెచ్చరించారు. శనివారం ఢిల్లీలోని ఎక్సల్ ఫుట్‌వేర్ కంపెనీకి చెందిన బ్యాగ్‌లు, బూట్ల తయారీ కేంద్రాన్ని, గోడౌన్లను ఆకస్మిక తనిఖీ చేశారు. లార్జ్, మీడియం, స్మాల్ బ్యాగ్‌ల పరిమాణాలను టెండర్‌లో ఇచ్చిన కొలమానాల ప్రకారం ఉన్నాయో లేవో పరిశీలించారు. ఒక బ్యాగ్‌లో 12 కేజీల బరువును ఉంచి పుస్తకాల బరువును తట్టుకోగలదో లేదో మన్నికను, బ్యాగు క్లాత్ నాణ్యతను, జిప్పులు, షోల్డర్ స్ట్రిప్ వంటి వాటిని తనిఖీ చేశారు. అనంతరం బూట్ల తయారీ కంపెనీకి వెళ్లిన ప్రవీణ్ ప్రకాశ్ బూట్లలో కొన్నిటిని తనిఖీ చేశారు. నాణ్యత, గట్టిదనం, బాండింగ్ టెస్టులను పరిశీలించారు. ర్యాండమ్‌గా ఎంపిక చేసిన 9 బ్యాగ్‌లను, మరో 9 బూట్లను ఎంపిక చేసి నాణ్యత పరీక్షల నిమిత్తం క్వాలిటీ కంట్రోల్ ఆఫ్ ఇండియాకు పంపించారు.

నాణ్యత విషయంలో రాజీలేదు

బ్యాగ్‌లు, బూట్లను విద్యార్థులు చక్కగా ఉపయోగించుకునేలా తయారు చేయాలని ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని, కార్మికులను ప్రవీణ్‌ప్రకాశ్ ఆదేశించారు. నాణ్యత లోపిస్తే దేశంలో అన్ని రాష్ట్రాల తోపాటు, ప్రపంచంలో అన్ని ప్రముఖ సంస్థలకు లేఖ రాసి 'బ్లాక్ లిస్ట్'లో చేర్పిస్తామని కఠినంగా హెచ్చరించారు. వచ్చే విద్యా సంవత్సరం ఈ వస్తువులు విద్యార్థులకు సరఫరా చేసిన తర్వాత నాణ్యతలో ఏవైనా లోపాలుంటే విద్యార్థులు లేదా తల్లిదండ్రులు వాటిని ఫోటో తీసి, వివరాలతో తన వ్యక్తిగత వాట్సాప్ నంబర్ (90131-33636)కు సందేశం పంపాలని ప్రిన్సిపల్ సెక్రటరీ సూచించారు. అలాగే.. 14417 టోల్ ఫ్రీ నంబర్‌కు సంబంధిత సమాచారాన్ని ఫిర్యాదు చేయాలని కోరారు. పాఠశాలలు తెరిచే నాటికి ప్రతి విద్యార్థికి 100 శాతం కిట్ అందించాలన్న లక్ష్యంతో తామంతా పని చేస్తున్నామన్నారు.

ప్రకృతి సేద్యం దిశగా రైతులు

- 2018-19 నాటికి రాష్ట్రంలో 2.33 లక్షల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం
- 2022-23 సీజన్‌లో 8.84 లక్షల ఎకరాలకు పెరిగిన ప్రకృతి సాగు విస్తీర్ణం
- ఈ ఏడాది 19.81 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేయించాలని లక్ష్యం

ఐదేళ్లలో ప్రకృతి సాగు విస్తీర్ణం పెరిగిందిలా

సంవత్సరం	రైతులు (లక్షల్లో)	విస్తీర్ణం (లక్షల ఎకరాల్లో)
2018-19	1.76	2.33
2019-20	4.42	4.49
2020-21	5.07	4.79
2021-22	6.30	7.22
2022-23	8.01	8.84



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ప్రకృతి సేద్యం ఏటా విస్తరిస్తోంది. 2018-19 నాటికి రాష్ట్రంలో 2.33 లక్షల ఎకరాల్లో రైతులు ప్రకృతి వ్యవసాయం చేయగా.. 2022-23 నాటికి ప్రకృతి సాగు విస్తీర్ణం 8.84 లక్షల ఎకరాలకు పెరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో ఐదేళ్లలో రైతులు ప్రకృతి సాగు వైపు మళ్లుతున్నారు. గత ఏడాదితో పోలిస్తే.. ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో ప్రకృతి సాగు విస్తీర్ణాన్ని రెట్టింపు చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసింది.

ఈ ఏడాది రెట్టింపు సాగు

2023-24 వ్యవసాయ సీజన్‌లో కనీసం 19.81 లక్షల ఎకరాల్లో ప్రకృతి సాగు చేయించాలని రైతు సాధికార సంస్థ లక్ష్యంగా నిర్దేశించుకుంది. కొత్త రైతులను మళ్లించడం కంటే.. ప్రకృతి సాగు చేస్తున్న వారు సాగు చేసే విస్తీర్ణాన్ని పెంచేలా ప్రత్యేక దృష్టి సారించనున్నారు. సాధారణంగా ప్రకృతి సాగు చేస్తున్న రైతులు తమకున్న విస్తీర్ణంలో మూడు లేదా నాలుగో వంతు విస్తీర్ణంలో ప్రకృతి సాగు చేస్తూ.. మిగిలిన విస్తీర్ణంలో రసాయన ఎరువులు వాడుతున్నారు. ఇలాంటి వారిని గుర్తించి ప్రకృతి సాగు చేసే విస్తీర్ణాన్ని రెట్టింపు చేసేలా చైతన్యపర్చాలని నిర్ణయించారు. ఒకేచోట కనీసం 8 నుంచి 10 ఎకరాల్లో ప్రకృతి సాగు చేసేలా కాంపాక్ట్ బ్లాకులను గుర్తించి ఆ దిశగా రైతులను ప్రోత్సహించేలా ఆర్బీకే స్థాయిలో విస్తృత ప్రచారం చేయనున్నారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన 3,909 బయో ఇన్‌పుట్ షాపుల ద్వారా ప్రకృతి సాగు చేసే రైతులకు అవసరమైన కషాయాలు, జీవామృతం, ఘన జీవామృతం, పంచగవ్య లాంటి ద్రావణాలను రైతులకు అందుబాటులో ఉంచేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ప్రకృతి సాగును ప్రోత్సహించడమే లక్ష్యం

ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహంతో రాష్ట్రంలో ప్రకృతి సాగుకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. రానున్న వ్యవసాయ సీజన్‌లో 10.48 లక్షల మంది రైతులతో 19.81 లక్షల ఎకరాల్లో ప్రకృతి సాగు చేయించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈసారి 15-20 శాతం మంది కొత్త రైతులను ప్రకృతి సాగు వైపు మళ్లించడంతో పాటు పాత రైతులు సాగు చేసే విస్తీర్ణాన్ని రెట్టింపు చేయాలని లక్ష్యంగా ముందుకెళ్తున్నాం.

– టి.విజయకుమార్, కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు, ఏపీ రైతు సాధికార సంస్థ

క్లుప్తంగా...

ఎంఐజీ స్మార్ట్ టౌన్‌షిప్ ప్లాట్ల దరఖాస్తు గడువు పొడిగింపు

సాక్షి, అమరావతి: మధ్య తరగతి ఆదాయ వర్గాల (ఎంఐజీ) కోసం మంగళగిరిలో అభివృద్ధి చేసిన 'ఎంఐజీ జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్'లో ప్లాట్లకు దరఖాస్తు గడువును మే 20 వరకు పొడిగించినట్టు సీఆర్డీఏ కమిషనర్ వివేక్ యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ప్లాట్లు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నందున వారి సౌలభ్యం కోసం ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులకు టౌన్‌షిప్‌లో 10 శాతం ప్లాట్లు రిజర్వు చేయడంతో పాటు ధరలో 20 శాతం రాయితీ కూడా కల్పించామన్నారు. తాడేపల్లి – మంగళగిరి నగర పాలక సంస్థ పరిధిలోని నవులూరు ఎంఐజీ జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్‌లో ప్లాట్లు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఎంఐజీ పోర్టల్ https://migapdtcp.ap.gov.in, ఏపీ సీఆర్డీఏ https://crda.ap.gov.inలో మే 1 నుంచి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇతర వివరాలకు 0866 – 2527124 నంబరులో సంప్రదించవచ్చని తెలిపారు.

టీటీడీలో పారిశుధ్య కార్మికుల సమ్మె సుఖాంతం

- సులభ్ సంస్థ తొలగింపు
- కొత్త కాంట్రాక్టర్ల వద్ద పాత వారికే ఉద్యోగాలు
- టీటీడీ బోర్డు సభ్యుడు చెవిరెడ్డి వెల్లడి



మాట్లాడుతున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

సాక్షి, తిరుపతి: తిరుమల, తిరుపతిలో గత ఐదారు రోజులుగా పారిశుధ్య కార్మికులు చేస్తున్న సమ్మె సుఖాంతమైందని ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యుడు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రకటించారు. తిరుపతి శ్రీ పద్మావతి విశ్రాంతి గృహంలో శనివారం రాత్రి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. సులభ్ సంస్థ తరఫున టీటీడీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు ముందస్తు నోటీసు ఇవ్వకుండా సమ్మెకు దిగడంతో లక్షలాదిమంది భక్తులు ఇబ్బందులు పడ్డారని చెప్పారు. దీంతో టీటీడీ యాజమాన్యం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుందన్నారు. సులభ్ సంస్థ కాంట్రాక్టు రద్దు చేసి మొత్తం ఆరు ప్యాకేజీలుగా విభజించి టెండర్లు పిలిచి కాంట్రాక్టర్లకు పని అప్పగించిందని తెలిపారు. గత 15 నుంచి 20 ఏళ్లుగా పనిచేస్తున్న కార్మికులు నష్టపోతారనే ఉద్దేశంతో తాను, స్థానిక ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి చర్చించుకుని కార్మికులకు న్యాయం జరిగేలా సమస్య పరిష్కరించాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు. కార్మికుల విజ్ఞప్తి మేరకు తాను వారి ప్రతినిధిగా టీటీడీ ఈవో ధర్మారెడ్డి, ఇతర ఉన్నతాధికారులతో మాట్లాడినట్టు చెప్పారు. కొత్త కాంట్రాక్టర్లు ఇప్పటి దాకా పనిచేసిన పారిశుధ్య కార్మికులనే నియమించుకోవాలన్న ప్రతిపాదనకు ఈవో అంగీకరించినట్టు తెలిపారు. అలాగే వారికి వారంలో ఒక రోజు సెలవు, పీఎఫ్, ఈఎస్‌ఐ చెల్లించి దర్శనం, లడ్డూ సదుపాయాలు కల్పించడానికి కూడా ఈవో అంగీకరించారని చెవిరెడ్డి వివరించారు.

బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు.. ఒకరి మృతి

- విజయనగరం జిల్లాలో ఘటన



పేలుడు వల్ల నేలమట్టమైన తయారీ కేంద్రం

చీపురుపల్లి/గుర్ల: విజయనగరం జిల్లా గుర్ల మండలం దేవునికణపాక పంచాయతీ పరిధిలోని శ్రీ కనకదుర్గ ఫైర్‌వర్క్స్ తయారీ కేంద్రంలో శనివారం సాయంత్రం జరిగిన భారీ పేలుడులో వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. తయారీ కేంద్రంలో వాచ్‌మన్‌గా పనిచేస్తున్న గెడ్డపువలస గ్రామానికి చెందిన రెల్లి సీతంనాయుడు(66) మంటల్లో చిక్కుకుని ప్రాణాలు విడిచాడు. బాణసంచా ఎగసిపడడంతో గవిడిపేట గ్రామానికి చెందిన వృద్ధురాలు గవిడి సూరమ్మ గాయపడగా ఆమెను ఆస్పత్రికి తరలించారు. ప్రమాదం ధాటికి తయారీ కేంద్రం భవనాలు కుప్పకూలిపోగా, భవన శకలాలు 40 నుంచి 50 మీటర్ల దూరంలో ఎగిరిపడ్డాయి. ఇక్కడ దాదాపు 300 మంది వరకు పని చేస్తుంటారు. శనివారం సాయంత్రం 5 గంటలకు కార్మికులు తమ పని ముగించుకుని వెళ్లిపోయాక ప్రమాదం జరగడంతో భారీ ప్రాణనష్టం తప్పింది. చీపురుపల్లి సీఐ సంజీవరావు ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితి సమీక్షించారు.

ప్రధాని మోదీకి పవన్‌కళ్యాణ్ శుభాభినందనలు

- నేటితో 100 ఎపిసోడ్లు పూర్తి చేసుకోనున్న 'మన్ కీ బాత్'

సాక్షి, అమరావతి: 'మన్ కీ బాత్' కార్యక్రమం ఆదివారంతో 100 ఎపిసోడ్లు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోదీకి తన శుభాభినందనలు తెలియజేస్తున్నట్లు జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రేడియో మాధ్యమం ద్వారా స్వయంగా ప్రధాని దేశ ప్రజలతో ముచ్చటించే ఈ కార్యక్రమం శ్రోతలు, తదుపరి టీవీ ప్రసారాల్లో చూసే వీక్షకులకు ఎంతో చేరువైందని తెలిపారు. ఈ కార్యక్రమం నిరాటంకంగా కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.



భవిష్యత్తు భరోసాకు దూరంగా...

పొదుపు సూత్రం మర్చిపోతున్న భారతీయ ఉద్యోగులు

- జీవిత, ఆరోగ్య బీమాల గురించి పట్టింపేలేదు
- అత్యవసర పరిస్థితి వస్తే కుటుంబం, స్నేహితులే ఆధారం
- 15 రోజులకే జీతం ఖాళీ..
- 75 శాతం మంది భారతీయ ఉద్యోగుల పరిస్థితి ఇదే
- అకస్మాత్తుగా లే-ఆఫ్‌లు వస్తే ఈఎంఐలు కూడా కట్టలేని దుస్థితి
- ఇండియాస్ మనీ హ్యాబిట్స్‌పై ఫినాలజీ సంస్థ సర్వే

సాక్షి, అమరావతి: ప్రపంచ వ్యాప్తంగా సాంకేతిక విప్లవం, పాశ్చాత్య ధోరణి ప్రభావంతో వ్యక్తుల ఆదాయానికి, ఖర్చుకు మధ్య పెద్ద అగాధాలు ఏర్పడ్డాయి. పేరుకే ఉద్యోగం.. చివరికి మిగిలేది అప్పే అన్నట్లుగా ఉద్యోగుల పరిస్థితి దిగజారింది. సంపాదనకు తగిన విధంగా పొదుపు చేయాలనే ప్రాథమిక సూత్రాన్ని విస్మరిస్తూ చిక్కుల్లో పడుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో నిధుల్లేక నానా అవస్థలు పడుతున్నారు. అకస్మాత్తుగా లే-ఆఫ్‌లు వస్తే కనీసం ఈఎంఐలు కూడా కట్టలేని దుస్థితిలో భారతీయ ఉద్యోగులు ఉండటం శోచనీయం.

ఉద్యోగం కోల్పోతే నెల కూడా ఉండలేరు..

75 శాతం మంది భారతీయ ఉద్యోగులు ఎటువంటి పొదుపు మొత్తాన్ని దాచుకోవట్లేదని దేశీయ ఆర్థిక, పెట్టుబడి, స్టాక్ మార్కెట్ కోర్సులు, రీసెర్చ్ టూల్స్ సంస్థ ఫినాలజీ తాజా సర్వేలో వెల్లడించింది. మూడు లక్షల మంది భారతీయ ఉద్యోగుల నుంచి 'ఇండియాస్ మనీ హ్యాబిట్స్' పేరిట డేటాను సేకరించింది. దీని ప్రకారం.. ఉన్నపళంగా ఉద్యోగం కోల్పోతే ప్రతి నలుగురిలో ఒకరు ఒక నెలపాటు కూడా పరిస్థితులను తట్టుకోలేరని వెల్లడించింది. ప్రతి ముగ్గురిలో ఒకరికి ఆరోగ్య బీమా లేదని.. అనారోగ్య సమస్యలు, అనుకోని సంఘటనలు ఎదురైతే పరిస్థితి అగమ్యగోచరమేనని తెలిపింది.

భద్రత పాలసీలకు దూరంగా..

ఇక దేశంలో కొంతమేర పెరిగిన అవగాహన, కంపెనీల్లో తప్పనిసరి కావడంవల్ల 30-40 ఏళ్ల వయస్సు ఉద్యోగులు బీమా పాలసీలను తీసుకుంటే.. 20-30 ఏళ్ల వయస్సు వారి బీమా పాలసీ స్కోరు చాలా దారుణంగా ఉందని నివేదిక పేర్కొంది. అధిక ఆర్జన కారణంగా విలాసవంతమైన జీవనశైలిపై ఎక్కువ ఖర్చుచేయడం వారి ప్రధాన అంశంగా మారిపోయిందని.. ఫలితంగా పొదుపు సూత్రాన్ని పాటించడమే లేదని సర్వే కుండబద్దలు కొట్టింది. ప్రతీ ఆరుగురు భారతీయ ఉద్యోగుల్లో కనీసం ఒకరికి కూడా ఎటువంటి పాలసీ కవరేజీ లేకపోవడం భవిష్యత్తు ఆలోచనకు దూరంగా ఉండటమేనని చెప్పింది. క్రిటికల్ ఇల్‌నెస్‌లో 69 శాతం మందికి, ప్రమాదవశాత్తూ మరణిస్తే 65 శాతం మందికి సరైన భరోసా దక్కట్లేదని గుర్తించింది. ఈ క్రమంలోనే కరోనా వంటి విపత్కర పరిస్థితులు ఉత్పన్నమైతే 68 శాతం మంది స్టాక్‌మార్కెట్లు నుంచి తమ పెట్టుబడులను వెనక్కి తీసుకోవాలని భావిస్తున్నట్లు పేర్కొంది.

15 రోజులకే జీతం ఖాళీ..

సర్వేలో పాల్గొన్న వారిలో దాదాపు సగం మంది ఉద్యోగుల జీతం 15 రోజులకే ఖాళీ అయిపోతున్నట్టు తెలిపింది. అలాగే..

- ఇక్కడ నలుగురిలో ఒకరు రోజుకు వచ్చే జీతం కంటే ఎక్కువ ఖర్చుచేస్తున్నారు.
- ఆరుగురిలో ఒకరు తమ వద్ద ఉన్నదాని కంటే రెండు రెట్లు బాకీ ఉన్నారు.
- ఈఎంఐలు కట్టడానికి డబ్బులు అందుబాటులో లేకుంటే మెజారిటీ ఉద్యోగులు స్టాక్స్ వెనక్కి తీసుకుంటుంటే.. 24శాతం మంది ఈఎంఐలు కట్టడానికే తిరిగి రుణాలు తీసుకుంటున్నారు.
- ఐదు శాతం మంది స్నేహితులు, కుటుంబ సభ్యులపై ఆధారపడుతున్నారు.
- 15 శాతం మంది ఈఎంఐలు కట్టలేక ఎగ్గొడుతున్నట్లు సర్వే వెల్లడించింది.

అప్పుల ఊబిలో..

మరోవైపు.. ప్రతీ ఐదుగురు భారతీయ ఉద్యోగుల్లో ఇద్దరు ఎప్పటికీ అప్పుల ఊబి నుంచి తప్పించుకోలేరని నివేదిక హెచ్చరించింది. 27 శాతం మంది ప్రస్తుతం అప్పులు తీర్చలేక ఇబ్బందులు పడుతుండగా 68 శాతం మంది పదవీ విరమణ ప్రణాళిక లేకుండా గడిపేస్తున్నారని ప్రస్తావించింది. ఇక 53 శాతం మంది మ్యూచువల్ ఫండ్స్, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, షేర్లు చూసుకుంటున్నారని.. 36 శాతం మంది పెన్షన్ ఫండ్స్, 7 శాతం మంది అద్దె వస్తుందని, నాలుగు శాతం మంది తమ పిల్లలు చూసుకుంటారనే ధీమాలో ఉన్నట్లు నివేదిక తెలిపింది.

జేఈఈ మెయిన్ ఫలితాల్లో తెలుగు తేజాలు

▶ మొదటి పేజీ తరువాయి



అల్లం సుజయ్ (6వ ర్యాంకు)

ర్యాంకు దక్కించుకున్నాడు. 12వ ర్యాంకర్ పునుమల్లి లోహిత్ ఆదిత్యసాయి, 35వ ర్యాంకర్ సి. మిఖిల్, 37వ ర్యాంకు సాధించిన నిమ్మకాయల ధర్మతేజారెడ్డి, 38వ ర్యాంకర్ దుగ్గినేని వెంకట యుగేష్‌లు ఏపీకి చెందిన విద్యార్థులే. ఇక తెలంగాణకు సంబంధించి అల్లం సుజయ్ (6వ ర్యాంకు), వావిలాల చిద్విలాసరెడ్డి (7వ ర్యాంకు), బిక్కిని అభినవ్ చౌదరి (8వ ర్యాంకు), మాజేటి అభినీత్ (10వ ర్యాంకు), గుత్తికొండ అభిరామ్ (17వ ర్యాంకు), ఎంఎల్ మాధవ్ భరద్వాజ్ (18వ ర్యాంకు), పాలూరి జ్ఞాన కౌశిక్‌రెడ్డి (20వ ర్యాంకు), రామేష్ సూర్యతేజ (21వ ర్యాంకు), నందిపాటి సాయి దుర్గేశ్‌రెడ్డి (40వ ర్యాంకు), ఈవూరి శ్రీధరరెడ్డి (41వ ర్యాంకు) సాధించారు.

వెనుకబడ్డ బాలికలు..

ఈసారి జేఈఈ మెయిన్ టాప్ ర్యాంకుల సాధనలో బాలికలు బాగా వెనుకబడ్డారు. టాప్-10లో ఒక్కరూ లేరు. కర్ణాటకకు చెందిన ఒకేఒక్క అమ్మాయి రిధి కమలేష్‌కుమార్ మహేశ్వరి 100 స్కోరు మార్కులతో 16వ ర్యాంకులో నిలిచింది. బాలికల్లో ఏపీ నుంచి మీసాల ప్రణతి శ్రీజ, రామిరెడ్డి మేఘన, పైడల వింధ్య, సువ్వాడ మౌనిష నాయుడు, వాకా శ్రీవర్షిత టాప్ ర్యాంకుల్లో నిలిచారు. తెలంగాణ నుంచి కుక్కల ఆశ్రితరెడ్డి టాప్ ర్యాంకులో ఉన్నారు.

వెయ్యిలోపు ర్యాంకుల్లో తెలుగు విద్యార్థులే అధికం..

టాప్-10లోనే కాకుండా టాప్-500 ఆపై వెయ్యి ర్యాంకుల్లో కూడా తెలుగు విద్యార్థులే అత్యధిక శాతం మంది ఉన్నారు. ఎన్టీఏ విడుదల చేసిన స్కోరు మార్కులు, తుది ర్యాంకుల ఆధారంగా తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ సంస్థల్లో చదువుతున్న విద్యార్థులే ఎక్కువమంది ఈ ర్యాంకులను కైవసం చేసుకున్నట్లు ఆయా విద్యాసంస్థల ప్రతినిధులు పేర్కొంటున్నారు.

గురుకుల విద్యార్థులకు ర్యాంకులు..

ఇక ఏపీలోని వివిధ గురుకులాల్లో, రెసిడెన్షియల్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు మంచి ర్యాంకులే వచ్చాయని ఆయా విభాగాల అధికారులు చెబుతున్నారు. వీరికోసం ప్రభుత్వం ప్రత్యేక కోచింగ్ తరగతులు నిర్వహించడం, తొలినుంచి పోటీ పరీక్షల దృష్టితో వారిని సన్నద్ధం చేయడంతో ర్యాంకులు దక్కాయంటున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాలు, ఇతర సంస్థల్లో ఇంటర్మీడియెట్ చదువుతున్న వారిలో 25 మందికి పైగా మంచి ర్యాంకులు సాధించినట్లు ప్రాథమిక గణాంకాల ప్రకారం చెబుతున్నారు.

ఈసారి పెరిగిన కటాఫ్ మార్కులు..

జేఈఈ మెయిన్‌లో అర్హత సాధించేందుకు ఎన్టీఏ ప్రకటించిన కటాఫ్ మార్కులు ఈసారి గణనీయంగా పెరిగాయి. 2022లో జనరల్ కటాఫ్ 88.41 కాగా.. ఇప్పుడది 90.77కి చేరింది. ఈడబ్ల్యూఎస్ విభాగంలో కటాఫ్ మార్కులు 63.11 నుంచి 75.62కు.. ఓబీసీ కటాఫ్ 67.00 నుంచి 73.61కి.. ఎస్సీలది 43.08 నుంచి 51.97కి, ఎస్టీలది 26.77 నుంచి 37.23కి పెరగడం గమనార్హం. ఈసారి మెయిన్‌లో ప్రశ్నల సరళి మారడంతో కటాఫ్ పెరిగిందని నిపుణులు చెబుతున్నారు.

ఫలితాలపై చివరి వరకు ఉత్కంఠ..

ఈసారి జేఈఈ మెయిన్ తుది ఫలితాల కోసం విద్యార్థులు గత కొన్నిరోజులుగా చాలా ఉత్కంఠతో ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. జేఈఈ మెయిన్ పరీక్షలను ఎన్టీఏ రెండు విడతలుగా నిర్వహించిన సంగతి తెలిసిందే. తొలివిడత పరీక్షలను జనవరి 24 25, 29, 30, 31, ఫిబ్రవరి 1 తేదీల్లో నిర్వహించింది. రెండో సెషన్‌ను ఏప్రిల్ 6, 8, 10, 11, 12, 13, 15 తేదీల్లో పూర్తిచేసింది. రెండు విడతల్లోనూ కలిపి మొత్తం 11,62,398 మంది రిజిస్టర్ కాగా 11,13,325 మంది రాశారు. బాలురు 7,74,359 మంది రాయగా బాలికలు 3,38,963 మంది పరీక్ష రాశారు. బీఆర్క్, బీ ప్లానింగ్‌కు సంబంధించిన పేపర్-2 ఫలితాలను తరువాత ప్రకటిస్తామని ఎన్టీఏ పేర్కొంది.

నేటినుంచి అడ్వాన్స్‌డ్ రిజిస్ట్రేషన్లు

జేఈఈ మెయిన్‌లో టాప్ 2.5 లక్షల మందికి ఐఐటీల్లో ప్రవేశానికి సంబంధించిన జేఈఈ అడ్వాన్సుడ్-2023ని రాసేందుకు అర్హత దక్కుతుంది. వీరు ఆదివారం (నేడు) నుంచి అడ్వాన్స్‌డ్ పరీక్షకు రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను నిర్వహణ సంస్థ అయిన ఐఐటీ గౌహతి ఇప్పటికే ప్రకటించింది. ఈ పరీక్ష జూన్ 4న జరుగుతుంది.

హరిత విప్లవాన్ని మించి క్షీర విప్లవం

గత 25 ఏళ్లలో ప్రపంచ పాల ఉత్పత్తిలో దేశం వాటా రెట్టింపు

- దేశంలో పాల ఉత్పత్తి ఏడాదికి 6 శాతం పెరుగుతుందని అంచనా
- అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చితే దేశంలో రోజువారీ పాల దిగుబడి తక్కువే
- దేశంలో రోజువారీ పాల దిగుబడి ఆవుల్లో 5.15 కిలోలు, గేదెల్లో 5.9 కిలోలు
- అత్యధికంగా పంజాబ్‌లో ఆవుల్లో 13.31 కిలోలు, గేదెల్లో 9.46 కిలోలు
- ఏపీలో రోజువారీ పాల దిగుబడి ఆవుల్లో 7.63 కిలోలు, గేదెల్లో 7.73 కిలోలు
- వర్కింగ్ పత్రంలో వెల్లడించిన నీతిఆయోగ్

వివిధ రాష్ట్రాల్లో ఆవులు, గేదెల పాల దిగుబడి (రోజుకు కిలోల్లో) ఇలా..

రాష్ట్రం	ఆవు పాల దిగుబడి	గేదె పాల దిగుబడి
పంజాబ్	13.31	9.46
కేరళ	9.96	5.20
హరియాణా	8.49	9.63
ఆంధ్రప్రదేశ్	7.63	7.77
తమిళనాడు	6.63	3.54
మహారాష్ట్ర	6.38	5.26
కర్ణాటక	6.32	4.31
తెలంగాణ	4.34	5.60

సాక్షి, అమరావతి: గత పాతికేళ్లలో దేశంలో హరిత విప్లవాన్ని మించి క్షీర విప్లవం వృద్ధి చెందిందని నీతిఆయోగ్ పేర్కొంది. దీంతో ప్రపంచ పాల ఉత్పత్తిలో మనదేశం వాటా రెట్టింపు అయ్యిందని తెలిపింది. ఈ మేరకు దేశంలో క్షీర విప్లవంపై నీతిఆయోగ్ వర్కింగ్ పత్రం విడుదల చేసింది. 1990 మధ్య కాలం వరకు పాల ఉత్పత్తిలో అమెరికా అగ్రస్థానంలో ఉందని వెల్లడించింది. అయితే రాబోయే 25 ఏళ్లలో అమెరికాలో ఉత్పత్తి అయ్యే పాల కంటే దేశంలో రెండు రెట్లు ఎక్కువ ఉత్పత్తి అవుతాయని వివరించింది. అంతేకాకుండా దేశంలో డెయిరీ రంగం వృద్ధి వ్యవసాయ రంగం వృద్ధికి దోహదపడుతోందని పేర్కొంది. పేదలకు, మహిళలకు పాల ఉత్పత్తి రంగం అనుకూలంగా ఉందని తెలిపింది. ఇన్‌పుట్ సబ్సిడీలు లేకుండానే డెయిరీ రంగం అద్భుతమైన వృద్ధిని సాధించిందని వెల్లడించింది. దేశంలో పాడి పరిశ్రమ విజయం నుంచి పాఠాలు నేర్చుకోవచ్చని కొనియాడింది. వ్యవసాయ రంగం మొత్తం ఆదాయంలో నాలుగో వంతు పాలు ద్వారా వచ్చిందేనని వివరించింది.

నాలుగు అంశాలు కారణం..

దేశంలో క్షీర విప్లవం విజయవంతం కావడానికి ప్రధానంగా నాలుగు అంశాలు దోహదపడినట్లు నీతిఆయోగ్ అభిప్రాయపడింది. పాల మార్కెటింగ్ కోసం సహకార సంస్థల ఏర్పాటు, పాల ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులు, ఆవులతో కృత్రిమ గర్భధారణ, పాల మార్కెటింగ్-వాణిజ్యంపై పరిమితులు, నిబంధనలు లేకపోవడం ఇందుకు కారణమని పేర్కొంది. 1950-51లో దేశంలో పాల ఉత్పత్తి సంవత్సరానికి 1.36 శాతం పెరిగింది. 1973-74 వరకు ఇది జనాభా పెరుగుదల రేటు కంటే తక్కువగా ఉంది. దీంతో ఈ కాలంలో తలసరి పాల లభ్యత 15 శాతం పడిపోయింది. దీంతో దేశంలో పాల కొరత పెరగడంతో కొంత వరకు దిగుమతుల ద్వారా పాల పొడి రూపంలో భర్తీ చేసుకున్నారు. 1970లో దేశంలో ఆపరేషన్ ఫ్లడ్‌ను ప్రారంభించడంతో పాల



ఉత్పత్తి పురోగతి సాధించింది. జనాభా పెరుగుదల రేటును అధిగమించి పాల ఉత్పత్తి పెరిగింది. 1973-74లో దేశంలో తలసరి రోజు పాల ఉత్పత్తి 100 గ్రాములుండగా 2020-21 నాటికి ఇది 450 గ్రాములకు పెరిగింది. ఇటీవల కాలంలో దేశంలో పాల ఉత్పత్తి వార్షిక వృద్ధి రేటు 5.3 శాతంగా ఉంది. 2005 తరువాత పాల ఉత్పత్తి వృద్ధి రేటు వేగవంతమైంది. ఇందులో సహకార సంఘాలు ప్రధాన పాత్ర పోషించాయి.

246.7 మిలియన్ల పాడి జంతువులు..

గత 50 ఏళ్లలో పాడి జంతువుల జనాభా కూడా బాగా పెరిగింది. దేశంలో 1972లో 122.7 మిలియన్ల పాడి జంతువులుండగా ఇప్పుడు 246.7 మిలియన్లకు పెరిగాయి. 2017-18 తర్వాత నాలుగేళ్లలో పాల ఉత్పత్తులు నాలుగు రెట్లు పెరిగాయి. అయితే వీటిని విదేశాలకు ఎగుమతులుగా పంపడంలో వెనుకబడి ఉన్నట్లు నీతిఆయోగ్ వర్కింగ్ పత్రం పేర్కొంది. పాల ఎగుమతి 2021-22లో రెండింతలు మాత్రమే పెరిగిందని.. రూ 4,742 కోట్లకే ఎగుమతులు పరిమితమయ్యాయని వివరించింది. ఇప్పటికీ ఎగుమతులు మొత్తం దేశీయ పాల ఉత్పత్తిలో 0.5 శాతం కంటే తక్కువగానే ఉన్నాయని బాంబుపేల్చింది.

మార్కెటింగ్‌పై దృష్టి సారించాలి..

దేశంలో పాల ఉత్పత్తి ఏడాదికి 6 శాతం పెరుగుతుందని నీతిఆయోగ్ అంచనా వేసింది. భవిష్యత్తులో మిగులు పాలను ఎగుమతి చేసేందుకు అవసరమైన మార్కెటింగ్‌పై దృష్టి సారించాలని సూచించింది. భవిష్యత్‌లో దేశాన్ని అతిపెద్ద డెయిరీ ఎగుమతిదారుగా మార్చేందుకు అవసరమైన చర్యలను తీసుకోవాలని కోరింది. అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే దేశంలో రోజు వారీ ఆవు, గేదె పాల దిగుబడి చాలా తక్కువగా ఉందని పేర్కొంది. పాల దిగుబడిని పెంచేందుకు, ఉత్పాదకత పెరుగుదలకు పశు జాతుల అభివృద్ధి, మెరుగైన పెంపకం పద్ధతులు చేపట్టాలని సూచించింది. పంజాబ్, కేరళ, హరియాణా, ఆంధ్రప్రదేశ్‌ల్లో పాల దిగుబడి ఎక్కువగా ఉండగా మిగతా రాష్ట్రాల్లో చాలా తక్కువగా ఉందని పేర్కొంది. ఇక దేశంలో రోజువారీ పాల దిగుబడి ఆవులకు 5.15 కిలోలు, గేదెలకు 5.9 కిలోలుగా ఉందని వెల్లడించింది.

జేఈఈ మెయిన్‌లో శ్రీ చైతన్య టాప్



శ్రీచైతన్య విద్యార్థులతో దుర్గాప్రసాద్ తదితరులు

గుంటూరుఎడ్యుకేషన్: జేఈఈ మెయిన్-2023 ఫలితాల్లో శ్రీచైతన్య విద్యాసంస్థల విద్యార్థులు అఖిల భారత స్థాయిలో టాపర్ ర్యాంకులను కైవసం చేసుకున్నట్లు ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ ఏజీఎం ఈమని దుర్గాప్రసాద్ తెలిపారు. లక్ష్మీపురంలోని సంస్థ ప్రధాన క్యాంపస్‌లో శనివారం జరిగిన విద్యార్థుల అభినందన సభలో దుర్గాప్రసాద్ మాట్లాడుతూ అఖిల భారతస్థాయిలో ఓపెన్ కేటగిరీలో ఒకటో ర్యాంకు సాధించిన ఎస్.వెంకట కౌండిన్య శ్రీచైతన్య విద్యార్థే అని చెప్పారు. గుంటూరు జోన్ నుంచి అన్ని కేటగిరీల్లో కలిపి 47వ ర్యాంకు నుంచి రెండు వేలలోపు 32, ఐదు వేలలోపు 61, 10వేల లోపు103కు పైగా ర్యాంకులు సాధించినట్లు వివరించారు. విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ బొప్పన సుష్మ, ఎగ్జిక్యూటివ్ ఏజీఎం ఈమని దుర్గాప్రసాద్, డీన్లు, అధ్యాపకులు, తల్లిదండ్రులు అభినందించారు.

భాష్యం విద్యార్థుల అసామాన్య ప్రతిభ



భాష్యం విద్యార్థులతో రామకృష్ణ

గుంటూరుఎడ్యుకేషన్: జేఈఈ మెయిన్-2023 ఫలితాల్లో భాష్యం ఐఐటీ జేఈఈ అకాడమీ విద్యార్థులు అఖిల భారతస్థాయిలో అసామాన్య ప్రతిభ కనబర్చినట్లు భాష్యం విద్యాసంస్థల డైరెక్టర్ భాష్యం రామకృష్ణ తెలిపారు. చంద్రమౌళినగర్‌లోని భాష్యం ప్రధాన క్యాంపస్‌లో శనివారం జరిగిన అభినందన సభలో రామకృష్ణ మాట్లాడుతూ జేఈఈ మెయిన్ ఫలితాల్లో తమ విద్యార్థులు అద్భుత విజయాలను అందుకున్నారని చెప్పారు. ఎ.మౌర్య నందన్ అఖిల భారతస్థాయిలో 3వ ర్యాంకు, వై.మణీంధర్‌రెడ్డి 6వ ర్యాంకు, పి.నిశ్చల్ సుభాష్ 7వ ర్యాంకు, టి.బాలకోటయ్య 8వ ర్యాంకు, సీహెచ్ కుందన్‌సాయి 9వ ర్యాంకు, కె.లక్ష్మీసూర్య 14వ ర్యాంకు, ఆర్. అక్షయ్ కార్తీక్ 24వ ర్యాంకు, వి.దీపేష్ 28వ ర్యాంకు, ఐ.శివరామ్ మణికంఠ 39వ ర్యాంకు, బి.లోకేష్ 46వ ర్యాంకుతో పాటు 50 లోపు 10 అత్యుత్తమ ర్యాంకులను కైవసం చేసుకున్నట్లు వివరించారు. విద్యార్థులు, అధ్యాపకులను రామకృష్ణతోపాటు డైరెక్టర్ హనుమంతరావు అభినందించారు.

తిరుమల ప్రభంజనం

రాజమహేంద్రవరం రూరల్: కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహించిన ప్రతిష్టాత్మక జేఈఈ మెయిన్ పరీక్షలో తమ తిరుమల ఐఐటీ అండ్ మెడికల్ అకాడమీ విద్యార్థులు అత్యద్భుత ఫలితాలు సాధించినట్లు తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. వివిధ కేటగిరీలలో జాతీయస్థాయిలో తమ విద్యార్థులు కె.వివేక్‌వర్ధన్ 2వర్యాంకు, పి.శ్రీజ 29వర్యాంకు, వి.నందినీదుర్గ 32వర్యాంకు, డి.యువాన్‌గేట్స్ 46వర్యాంకు సాధించడంతో పాటుగా, 212, 216, 219, 228, 231 ,231,252, 259, 284, 289, 290 ర్యాంకులు సాధించారన్నారు. 1000లోపు 71మంది, 5000లోపు 266మంది ర్యాంకులు సాధించారన్నారు. 94.8శాతం సక్సెస్ రేటు సాధించామని ఆయన వివరించారు.

శ్రీ ప్రకాష్ ప్రతిభ

తుని: కాకినాడ జిల్లా తుని శ్రీప్రకాష్ విద్యార్థులు జేఈఈ మెయిన్ పరీక్షలో ప్రతిభ చూపారని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వీవీఎస్ఎస్ భానుమూర్తి తెలిపారు. ఆల్ ఇండియా లెవెల్ ఎస్సీ కేటగిరిలో ఎస్.సూర్య చరణ్ 61వ ర్యాంకు, జనరల్ కేటగిరీలో ఎస్.ఆశోక్ 5,961వ ర్యాంకు సాధించారన్నారు. శ్రీ ప్రకాష్‌లో ఇస్తున్న జేఈఈ మెయిన్ కోచింగ్ ద్వారా ఈ ఏడాది 17 మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు అర్హత సాధించారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యాసంస్థల అధినేత సీహెచ్‌వీకే నరసింహారావు, సంయుక్త కార్యదర్శి విజయ్‌ప్రకాష్, అధ్యాపకులు అభినందించారు.

ఆదిత్య విజయకేతనం

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): జేఈఈ మెయిన్- 2023 ఫలితాల్లో తమ విద్యార్థులు ప్రతిభ చూపారని కాకినాడ జిల్లా ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి తెలిపారు. ఆలిండియా కేటగిరీలో 100లోపు నలుగురు, 500లోపు 17మంది, వెయ్యిలోపు 28 మంది, 5 వేలలోపు 57 మంది ర్యాంకులు సాధించారన్నారు. ర్యాంకు విజేతలను ఆదిత్య విద్యాసంస్థల కార్యదర్శి దీపక్‌రెడ్డి,హాస్టల్ డైరెక్టర్ లక్ష్మీరాజ్యం, డైరెక్టర్లు శృతి, సుగుణ, కో-ఆర్డినేటర్ కె.లక్ష్మీకుమార్ అభినందించారు.

సత్తాచాటిన నారాయణ విద్యార్థులు



నారాయణ విద్యార్థులను అభినందిస్తున్న వి.శ్రీనివాసరావు తదితరులు

గుంటూరు ఎడ్యుకేషన్: జేఈఈ మెయిన్ ఫలితాల్లో నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు కళాశాల జీఎం విజయభాస్కర్ రెడ్డి, అకడమిక్ ఇన్‌చార్జ్ తార్నాక చంద్రశేఖర్, డీజీఎం శ్రీనివాసరెడ్డి, కోర్ డీన్ వీరగంధం శ్రీనివాసరావు తెలిపారు. గుంటూరు బృందావన్ గార్డెన్స్‌లోని కళాశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వెయ్యిలోపు వరుసగా 360, 492, 884 ర్యాంకులను సాధించామని తెలిపారు. ఇంటర్‌తో పాటు జేఈఈ మెయిన్స్‌లో ఉత్తమ ఫలితాలను సాధించామని చెప్పారు. డీన్‌లు వల్లభరావు, కోటేశ్వరరావు, ఏజీఎం హనుమంతరావు, నరసింహారెడ్డి, సుభానీ, రాజు, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

శశి వేలివెన్ను విద్యార్థుల సత్తా

ఉండ్రాజవరం: జేఈఈ మెయిన్-2023 ఫలితాల్లో తమ విద్యార్థులు జాతీయ స్థాయిలో సత్తా చాటారని తూర్పుగోదావరి జిల్లా వేలివెన్ను శశి విద్యాసంస్థల చైర్మన్ బూరుగుపల్లి రవికుమార్ శనివారం తెలిపారు. పర్సంటైల్ 99.92, 99.89, 99.86, 99.82, 99.79, 99.77(2), 99.73, 99.72, 99.71 పర్సంటైల్‌తోపాటు 99 పర్సంటైల్ పైన 36 మంది, 95 పర్సంటైల్ పైన 127 మంది, 90 పర్సంటైల్ పైన 249 మంది సాధించారని ఆయన వివరించారు. ఆలిండియా ర్యాంకులు వివిధ కేటగిరీల్లో 96, 238, 281, 288, 300, 352వ ర్యాంకుతో పాటు 100లోపు ఒక ర్యాంకు, 500లోపు 9 మంది, 1,000 లోపు 21 మంది ర్యాంకులు సాధించారని తెలిపారు. విద్యార్థులు, అధ్యాపక బృందాన్ని శశి విద్యాసంస్థల వైస్ చైర్మన్ బూరుగుపల్లి లక్ష్మీసుప్రియ అభినందించారు.

వ్యవసాయంతో 'ఉపాధి'ని అనుసంధానం చేస్తాం

- టీడీపీ నేత నారా లోకేశ్

కర్నూలు అగ్రికల్చర్: తాము అధికారంలోకి వస్తే వ్యవసాయంతో ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేసి రాయలసీమలో వలసలను నివారిస్తామని టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తెలిపారు. కర్నూలు జిల్లా నందవరం మండలంలో శనివారం సాయంత్రం ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించినవి తప్ప రాయలసీమలో ఒక్క కొత్త ప్రాజెక్టు కూడా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టలేదన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్‌డీఎస్ కుడి కాలువ పనులు ప్రారంభిస్తామన్నారు. గతంలో మాదిరిగా రైతులకు సబ్సిడీపై డ్రిప్, స్ప్రింక్లర్ల పరికారాలు అందజేస్తామన్నారు. మోటార్లకు మీటర్లతో రైతులకు ఉరితాడు బిగించాలని జగన్ చూస్తున్నారని, టీడీపీ అధికారంలోకి వస్తే ఈ విధానాన్ని రద్దుచేస్తుందన్నారు. జగనన్న జమానాలో దొంగల చేతిలోకి తాళాలు వెళ్లాయని, ప్రభుత్వ ఆస్తులకు దేవుడే దిక్కన్నారు.



ఫైనల్లో సుమీత్ నగాల్

ఏటీపీ చాలెంజర్ యూరోపియన్ క్లే సీజన్‌లో భారత ఆటగాడు సుమీత్ నగాల్ జోరు కొనసాగుతోంది. రోమ్ ఓపెన్ టోర్నీ పురుషుల సింగిల్స్‌లో నగాల్ ఫైనల్లోకి ప్రవేశించాడు. సెమీస్‌లో ప్రపంచ 347వ ర్యాంకర్ నగాల్ 2–6, 7–5, 6–4 స్కోరుతో 198వ ర్యాంకర్ జోరిస్ డి లూర్ (బెల్జియం)పై విజయం సాధించాడు. 2 గంటల 31 నిమిషాల పాటు ఈ పోరు సాగింది. ఫైనల్లో జెస్పర్ డి జోంగ్ (నెదర్లాండ్స్)తో నగాల్ తలపడతాడు. ఇక్కడ విజయం సాధిస్తే యూరోపియన్ క్లే పై ఏటీపీ చాలెంజర్ టైటిల్ గెలిచిన తొలి భారత ఆటగాడిగా నిలుస్తాడు. నగాల్ ఇప్పటి వరకు కెరీర్‌లో 3 ఏటీపీ చాలెంజర్ టోర్నీలు సాధించాడు.

ఫైనల్లో సాత్విక్-చిరాగ్

ఆసియా బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్



దుబాయ్: ప్రతిష్టాత్మక ఆసియా బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో భారత డబుల్స్ జోడి సాత్విక్ సాయి రాజ్ – చిరాగ్ శెట్టి ఫైనల్లోకి ప్రవేశించింది. తద్వారా ఈ ఘనత సాధించిన తొలి భారత జంటగా గుర్తింపు తెచ్చుకుంది. శనివారం జరిగిన సెమీస్‌లో ఆరో సీడ్ సాత్విక్-చిరాగ్...చైనీస్ తైపీకి చెందిన లీ యాంగ్ – వాంగ్ చిన్ లిన్‌పై విజయం సాధించారు. తొలి గేమ్‌ను 21–18తో గెలుచుకున్న భారత జంట రెండో గేమ్‌లో 13–14తో వెనుకబడి ఉన్న దశలో వాంగ్ చిన్ లిన్ గాయం కారణంగా తప్పుకున్నాడు. దాంతో 'వాకోవర్'తో మన ఆటగాళ్లు ముందంజ వేశారు. 41 నిమిషాల్లో ఈ మ్యాచ్ ముగిసింది. నేడు జరిగే ఫైనల్లో ఎనిమిదో సీడ్ ఆంగ్ యూ సిన్ – టియో ఈ యి (మలేసియా)తో భారత జోడి తలపడుతుంది.


కొనసాగుతున్న రెజ్లర్ల నిరసన



రెజ్లర్లకు ప్రియాంక గాంధీ సంఘీభావం

న్యూఢిల్లీ: భారత్ రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ సింగ్‌పై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసినా... తమ నిరసనను ముగించేందుకు రెజ్లర్లు ఇష్టపడటం లేదు. జంతర్‌మంతర్ వద్ద శనివారం కూడా ఈ నిరసన కొనసాగింది. కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సహా పలువురు రాజకీయ నాయకులు దీక్షా శిబిరాన్ని సందర్శించి ఆటగాళ్లకు తమ సంఘీభావం ప్రకటించారు. అయితే కొందరు బయటి వ్యక్తులు నిరసన వేదిక వద్ద వచ్చి దుష్ప్రచారం చేస్తున్నారని రెజ్లర్ బజరంగ్ పూనియా ఆరోపించాడు. తమ ఉద్యమం రెజ్లర్ల సమస్యలకే పరిమితమని, ఇతర రాజకీయ అంశాల జోలికి తాము వెళ్లడం లేదని అతను అన్నాడు. మరో వైపు తాజా అంశంపై 'ఫొగాట్' సోదరీమణుల మధ్య విభేదాలు తలెత్తాయి. నిరసనలోకి రాజకీయ నాయకులను రానివ్వొద్దంటూ బబిత ఫొగాట్ విమర్శించగా... మహిళా రెజ్లర్ల తరఫున నిలవడం ఇష్టం లేకపోతే, కనీసం నిరసనను బలహీనపర్చవద్దని వినేశ్ జవాబిచ్చింది.

గుజరాత్ అదే జోరు



'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' జోష్ లిటిల్

- 7 వికెట్లతో కోల్‌కతాపై విజయం
- రాణించిన గిల్, విజయ్‌శంకర్
- గుర్బాజ్ మెరుపులు వృథా

కోల్‌కతా: సమష్టి ప్రదర్శన డిఫెండింగ్ చాంపియన్ గుజరాత్ టైటాన్స్‌కు 'హ్యాట్రిక్' విజయాన్ని అందించింది. ముందుగా పదునైన బౌలింగ్‌తో ప్రత్యర్థిని కట్టడి చేసిన జట్టు ఆ తర్వాత బలమైన భాగస్వామ్యాలతో లక్ష్యాన్ని ఛేదించింది. గతి తప్పిన బౌలింగ్, పేలవ ఫీల్డింగ్‌తో కోల్‌కతా నైట్‌రైడర్స్ ఓటమిపాలైంది. శనివారం జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ 7 వికెట్ల తేడాతో కోల్‌కతాపై విజయం సాధించింది. ముందుగా కోల్‌కతా 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 179 పరుగులు చేసింది. రహ్మనుల్లా గుర్బాజ్ (39 బంతుల్లో 81; 5 ఫోర్లు, 7 సిక్సర్లు) భారీ షాట్లతో చెలరేగాడు. అనంతరం టైటాన్స్ 17.5 ఓవర్లలో 3 వికెట్లే కోల్పోయి 180 పరుగులు చేసి గెలిచింది. విజయ్ శంకర్ (24 బంతుల్లో 51 నాటౌట్; 2 ఫోర్లు, 5 సిక్సర్లు), శుబ్‌మన్ గిల్ (35 బంతుల్లో 49; 8 ఫోర్లు) కీలక పాత్ర పోషించారు. 2 కీలక వికెట్లు తీసిన జోష్ లిటిల్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు.

సిక్సర్ల పిడుగల్లే గుర్బాజ్...

జగదీశన్ (19; 4 ఫోర్లు) స్పీడ్‌కు షమీ బ్రేకులేసినా...అఫ్గనిస్తాన్ బ్యాటర్ గుర్బాజ్ మేటి బౌలర్లయిన షమీ, పాండ్యా, రషీద్‌ఖాన్ బౌలింగ్‌లో సిక్సర్లతో శివమెత్తాడు. జట్టు పవర్ ప్లేలో 61/2 స్కోరు చేయగా... గుర్బాజ్ ఫిఫ్టీ 27 బంతుల్లో పూర్తయ్యింది. వెంకటేశ్ అయ్యర్ (11), నితీశ్ రాణా (4)లు విఫలమైనా... గుర్బాజ్ ఏ బౌలర్‌ను విడిచిపెట్టకుండా భారీ సిక్సర్లతో చెలరేగిపోవడంతో రన్‌రేట్ ఆద్యంతం దూసుకుపోయింది. 16వ ఓవర్లో గుర్బాజ్‌కు నూర్ అహ్మద్ పెవిలియన్ దారి చూపితే... తర్వాత రసెల్ (19 బంతుల్లో 34; 2 ఫోర్లు, 3 సిక్సర్లు) దంచాడు.

గిల్ వేగం... విజయ్ శరవేగం...

ఛేదనలో అవసరమైన ధాటిని శుబ్‌మన్ గిల్ కనబరిచాడు. సాహా (10) నుంచి సహకారం తక్కువైనా, స్కోరుబోర్డును గిల్ చూడచక్కని బౌండరీలతో పరుగెత్తించాడు. హార్దిక్ పాండ్యా (20 బంతుల్లో 26; 2 ఫోర్లు, 1 సిక్స్) కీలక పరుగులు సాధించగా...2 పరుగుల వ్యవధిలో పాండ్యా, గిల్ నిష్క్రమించారు. ఈ దశలో 52 బంతుల్లో 87 పరుగుల సమీకరణం క్లిష్టమనిపించింది. అయితే ఓవైపు మిల్లర్ (18 బంతుల్లో 32 నాటౌట్; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), మరోవైపు విజయ్ శంకర్ సిక్సర్లతో 13 బంతులు మిగిలుండగానే గుజరాత్ శరవేగంగా లక్ష్యాన్ని అధిగమించింది. చెత్త ఫీల్డింగ్‌తో బౌండరీలు రావడం, కీలకమైన దశలో మిల్లర్ సులువైన క్యాచ్‌ను సుయాశ్ నేలపాలు చేయడం గుజరాత్‌కు కలిసొచ్చింది.

స్కోరు వివరాలు

కోల్‌కతా నైట్‌రైడర్స్ ఇన్నింగ్స్: జగదీశన్ (ఎల్బీ) (బి) షమీ 19; గుర్బాజ్ (సి) రషీద్ (బి) నూర్ అహ్మద్ 81; శార్దుల్ (సి) మోహిత్ (బి) షమీ 0; వెంకటేశ్ (ఎల్బీ) (బి) జోష్ 11; రాణా (సి) తెవాటియా (బి) జోష్ 4; రింకూ (సి) జోష్ (బి) నూర్ అహ్మద్ 19; రసెల్ (సి) తెవాటియా (బి) షమీ 34; వీస్ నాటౌట్ 8; ఎక్స్‌ట్రాలు 3; **మొత్తం** (20 ఓవర్లలో 7 వికెట్లకు) 179. **వికెట్ల పతనం:** 1–23, 2–47, 3–84, 4–88, 5–135, 6–156, 7–179. **బౌలింగ్:** షమీ 4–0–33–3, హార్దిక్ 3–0–34–0, రషీద్ 4–0–54–0, జోష్ 4–0–25–2, నూర్ అహ్మద్ 4–0–21–2, మోహిత్ 1–0–12–0.

గుజరాత్ టైటాన్స్ ఇన్నింగ్స్: సాహా (సి)హర్షిత్ (బి) రసెల్ 10; గిల్ (సి) రసెల్ (బి) నరైన్ 49; హార్దిక్ (ఎల్బీ) హర్షిత్ 26; శంకర్ నాటౌట్ 51; మిల్లర్ నాటౌట్ 32; ఎక్స్‌ట్రాలు 12; **మొత్తం** (17.5 ఓవర్లలో 3 వికెట్లకు) 180.

వికెట్ల పతనం: 1–41, 2–91, 3–93.

బౌలింగ్: హర్షిత్ 3–0–25–1, రసెల్ 3–0–29–1, వరుణ్ 4–0–42–0, సుయాశ్ 4–0–37–0, నరైన్ 3–0–24–1, నితీశ్ రాణా 0.5–0–14–0.



ఐపీఎల్ పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	పా	నె.ర.
గుజరాత్	8	6	2	12	0.638
రాజస్తాన్	8	5	3	10	0.939
లక్నో	8	5	3	10	0.841
చెన్నై	8	5	3	10	0.376
బెంగళూరు	8	4	4	8	-0.139
పంజాబ్	8	4	4	8	-0.510
కోల్‌కతా	9	3	6	6	-0.147
హైదరాబాద్	8	3	5	6	-0.577
ముంబై	7	3	4	6	-0.620
ఢిల్లీ	8	2	6	4	-0.898

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, పా-పాయింట్లు, నె.ర.-నెట్ రన్‌రేట్

ఐపీఎల్‌లో నేడు

చెన్నై × పంజాబ్ (మధ్యాహ్నం గం. 3:30 నుంచి)
ముంబై × రాజస్తాన్ (రాత్రి గం. 7:30 నుంచి)
స్టార్ స్పోర్ట్స్, జియో సినిమాలో ప్రత్యక్ష ప్రసారం

ఢిల్లీని గెలిచిన హైదరాబాద్



అభిషేక్

- 9 పరుగులతో సన్‌రైజర్స్ గెలుపు
- అభిషేక్, క్లాసెన్ అర్ధసెంచరీలు
- రాణించిన సాల్ట్, మార్ష్

ఢిల్లీ: సన్‌రైజర్స్ సొంతగడ్డపై ఆడిన గత మ్యాచ్‌లో ఢిల్లీ చేతిలో ఓడింది. ఇప్పుడు ఢిల్లీకి వెళ్లి ప్రతీకారం తీర్చుకుంది. శనివారం జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ 9 పరుగుల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌పై విజయం సాధించింది. తొలుత సన్‌రైజర్స్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 197 పరుగుల భారీస్కోరు చేసింది. అభిషేక్ శర్మ (36 బంతుల్లో 67; 12 ఫోర్లు, 1 సిక్స్), క్లాసెన్ (27 బంతుల్లో 53 నాటౌట్; 2 ఫోర్లు, 4 సిక్స్‌లు) అర్ధసెంచరీలు సాధించారు. మార్ష్ 4 వికెట్లు తీశాడు. తర్వాత ఢిల్లీ 20 ఓవర్లలో 6 వికెట్లకు 188 పరుగులకే పరిమితమైంది. ఫిల్ సాల్ట్ (35 బంతుల్లో 59; 9 ఫోర్లు), మార్ష్ (39 బంతుల్లో 63; 1 ఫోర్, 6 సిక్సర్లు) మెరుపు అర్ధ సెంచరీలతో అదరగొట్టారు. వీళ్లిద్దరే రెండో వికెట్‌కు 66 బంతుల్లోనే 112 పరుగులు జోడించి ఆశలు పెంచారు. వీరిద్దరు అవుటయ్యాక మిగిలిన బ్యాటర్లు చేతులెత్తేయడంతో ఢిల్లీకి ఓటమి తప్పలేదు.



'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' మార్ష్

స్కోరు వివరాలు

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇన్నింగ్స్: అభిషేక్ (సి) వార్నర్ (బి) అక్షర్ 67; మయాంక్ (సి) సాహా (బి) ఇషాంత్ 5; త్రిపాఠి (సి) పాండే (బి) మార్ష్ 10; మార్క్‌రమ్ (సి) అక్షర్ (బి) మార్ష్ 8; బ్రూక్ (సి) అక్షర్ (బి) మార్ష్ 0; క్లాసెన్ నాటౌట్ 53; సమద్ (సి) సాహా (బి) మార్ష్ 28; అకీల్ నాటౌట్ 16; ఎక్స్‌ట్రాలు 10; **మొత్తం** (20 ఓవర్లలో 6 వికెట్లకు) 197. **వికెట్ల పతనం:** 1–21, 2–44, 3–83, 4–83, 5–109, 6–162. **బౌలింగ్:** ఇషాంత్ 3–0–31–1, నోర్జే 4–0–44–0, ముకేశ్ 2–0–38–0, మార్ష్ 4–1–27–4, కుల్దీప్ 3–0–27–0, అక్షర్ పటేల్ 4–0–29–1.

ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్: వార్నర్ (బి) భువనేశ్వర్ 0; సాల్ట్ (సి అండ్ బి) మార్కండే 59; మార్ష్ (సి) మార్క్‌రమ్ (బి) అకీల్ 63; పాండే (స్టంప్డ్) క్లాసెన్ (బి) అభిషేక్ 1; ప్రియమ్ (బి) మార్కండే 12; సర్ఫరాజ్ (బి) నటరాజన్ 9; అక్షర్ నాటౌట్ 29; రిపాల్ నాటౌట్ 11 ఎక్స్‌ట్రాలు 4; **మొత్తం** (20 ఓవర్లలో 6 వికెట్లకు) 188. **వికెట్ల పతనం:** 1–0, 2–112, 3–115, 4–125, 5–140, 6–148.

బౌలింగ్: భువనేశ్వర్ 4–0–45–1, అకీల్ 4–0–40–1, నటరాజన్ 4–0–34–1, ఉమ్రాన్ 1–0–22–0, మార్కండే 4–0–20–2, అభిషేక్ 3–0–26–1.

సినిమా



● శ్రుతీహాసన్

గోవాలో...

ఈ ఏడాది సంక్రాంతికి విడుదలైన రెండు భారీ సినిమాలు 'వీరసింహారెడ్డి', 'వాల్తేరు వీరయ్య'లో కథానాయికగా అలరించారు శ్రుతీహాసన్. ప్రస్తుతం ప్రభాస్ సరసన 'సలార్' చిత్రంలో నటిస్తున్నారు. అలాగే ఇంగ్లిష్ చిత్రం 'ది ఐ' కూడా ఉంది. తాజాగా నాని సినిమాలో కీలక పాత్ర చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు శ్రుతి. ఇప్పటి వరకూ ప్రత్యేక పాటల్లో కనిపించిన ఈ బ్యూటీ కీ రోల్స్ చేయలేదు. సో.. నాని సినిమాలో చేయనున్నది శ్రుతికి తొలి కీలక పాత్ర అవుతుంది. ప్రస్తుతం గోవాలో జరుగుతున్న ఈ చిత్రం షూటింగ్‌లో జాయిన్ అయ్యారు శ్రుతీహాసన్. ఇక నాని సరసన కథానాయికగా మృణాల్ ఠాకూర్ నటిస్తున్న ఈ చిత్రానికి శౌర్యువ్ దర్శకత్వం వహిస్తున్నారు. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై మోహన్ చెరుకూరి (సీవీఎం), డా. విజయేందర్ రెడ్డి తీగల నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: హేషమ్ అబ్దుల్ వహాబ్, కెమెరా: సాను జాన్ వర్గీస్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: సతీష్ ఈవీవీ.

అప్పుడు ఉగ్రం ఆలోచన వచ్చింది




"హీరోల క్యారెక్టరైజేషన్ చుట్టూ కథలు అల్లడంపై ప్రస్తుతం నాకు ఆసక్తి లేదు. నేను రాసే కథలు హీరో సెంట్రిక్‌గా ఉంటాయి. ఒకవేళ భవిష్యత్తులో పెద్ద హీరోలు అవకాశం ఇస్తే అప్పుడు వారిని దృష్టిలో పెట్టుకుని కథ రాస్తానేమో. ఇప్పుడైతే ఓ అంశంతో కథను అల్లుకుని పాత్రలను సృష్టించుకుంటున్నాను. సామాజిక అంశాలకు వాణిజ్య పరమైన హంగులు జోడించి కథలు చెప్పడం నాకు ఆసక్తి'' అన్నారు దర్శకుడు విజయ్ కనకమేడల. 'నాంది' తర్వాత హీరో 'అల్లరి' నరేశ్, దర్శకుడు విజయ్ కనకమేడల దర్శకత్వంలో రూపొందిన సినిమా 'ఉగ్రం'. ఇందులో మీర్నా మీనన్ హీరోయిన్. హరీష్ పెద్ది, సాహు గారపాటి నిర్మించిన ఈ చిత్రం మే 5న విడుదల కానుంది. ఈ సందర్భంగా జరిగిన విలేకర్ల సమావేశంలో విజయ్ కనకమేడల చెప్పిన విశేషాలు.

- విజయ్ కనకమేడల

● 'నాంది' సినిమా తొలి షెడ్యూల్ చిత్రీకరణ పూర్తయిన తర్వాత లాక్‌డౌన్ వల్ల కొంత సమయం దొరికింది. అప్పుడు 'ఉగ్రం' కథ రాసుకున్నాను. ప్రతిరోజూ మిస్సింగ్ వార్తలను గమనిస్తూనే ఉన్నాం. తెలంగాణ హైకోర్టు మిస్ అవుతున్న వారు ఏమౌతున్నారో నివేదిక ఇవ్వమని పోలీసు డిపార్ట్‌మెంట్‌ని కోరినట్లు ఒక ఆర్టికల్ చదివాను. తప్పిపోతున్న వారి కుటుంబ సభ్యుల బాధ ఎలా ఉంటుందనే అంశంపై కథ చేస్తే బావుంటుందనిపించి, 'ఉగ్రం' కథ రెడీ చేశాం. తూము వెంకట్ నా ఫ్రెండ్. కథల గురించి మేం ఇద్దరం ఆలోచిస్తూనే ఉంటాం. మా కో-ఆర్డినేషన్ చాలా బాగుంటుంది. ఐడియాల షేరింగ్ ఎలా ఉన్నా తనది కథ, నాది స్క్రీన్ ప్లే, డైరెక్షన్ క్రెడిట్ అనుకున్నాం. అలా కొనసాగుతున్నాం. ● 'ఉగ్రం' స్క్రిప్ట్‌లో యాక్షన్ సీక్వెన్స్‌కు ఎక్కువ స్కోప్ ఉంది. కథలో క్యారెక్టరైజేషన్ ప్రకారమే యాక్షన్ సీక్వెన్స్‌లు వస్తాయి. ఈ యాక్షన్ సీక్వెన్స్‌లను చిత్రీకరించడానికి ముందు కొంత రిహార్సల్స్ చేశాం. వీటి వల్ల నరేశ్‌గారి బాడీ లాంగ్వేజ్, ఫిట్‌గా ఉండటం వంటి అంశాలు మరింత మెరుగుపడ్డాయి. ఈ సినిమాలో హీరోయిన్ కాలేజ్ అమ్మాయిగా, భార్యగా, తల్లిగా మూడు భిన్నమైన కోణాల్లో కనిపించాలి. మిర్నా చేసిన గత సినిమాలు చూశాను. ఆడిషన్స్‌కు పిలిచి ఆమెను ఎంపిక చేసుకున్నాం. బాగా యాక్ట్ చేశారు. ● నరేశ్‌గారు ఆల్ రౌండర్ అని ఎప్పుడో అనిపించుకున్నారు. నా దృష్టిలో ఆయన కామెడీ హీరో కాదు. హీరోగా ఎక్కువగా కామెడీ చిత్రాలు చేశారంతే. 'ఉగ్రం'లో ఇంటెన్స్, ఎమోషన్స్ ఉన్న పోలీసాఫీసర్‌గా ఆయన బాగా నటించారు. అలాగే ఈ సినిమాలో ఓ లవ్ సాంగ్, ఫ్యామిలీ, టైటిల్ ట్రాక్స్ ఉన్నాయి. అయితే ఈ పాటలు కథను డిస్టర్బ్ చేయవు. ఈ పాటల్లో కూడా కథ కొనసాగుతుంటుంది.

నాగచైతన్యగారికి ఓ కథ చెప్పాను. క్లయిమాక్స్ ఆయనకు నచ్చలేదు. చైతూగారు కనెక్ట్ అయినప్పుడే సినిమా చేస్తాం. ఇది కూడా సోషల్ డ్రామా సినిమానే. క్లయిమాక్స్ వర్క్ జరుగుతోంది. మరికొన్ని కథలు ఉన్నాయి.

అమరం.. అఖిలం.. సీతారాముల ప్రియనామం



● కృతీ సనన్

ప్రభాస్ హీరోగా ఓం రౌత్ డైరెక్షన్‌లో రూపొందిన పౌరాణిక చిత్రం 'ఆదిపురుష్'. రామాయణం ఆధారంగా రూపొందిన ఈ చిత్రంలో రాముడి పాత్రలో ప్రభాస్, సీత పాత్రలో కృతీ సనన్, లక్ష్మణుడిగా సన్నీ సింగ్, రావణుడిగా సైఫ్ అలీఖాన్ నటించారు. శనివారం 'సీతా నవమి' సందర్భంగా ఈ చిత్రంలోని 'రామ్ సియా రామ్' ఆడియో టీజర్‌ను విడుదల చేశారు. ఈ గీతాన్ని సచేత్ పరంపర స్వరపరిచారు. కాగా ఈ పాటలోని కృతీ సనన్ లుక్‌ని విడుదల చేశారు. ''అమరం, అఖిలం, ఈ నామం.. సీతారాముల ప్రియ నామం' అంటూ చిత్రదర్శకుడు ఓం రౌత్ ఈ పాటను ఉద్దేశించి ట్వీట్ చేశారు. భూషణ్‌కుమార్, క్రిషణ్‌కుమార్, ప్రసాద్ సుతార్, ఓం రౌత్, రాజేష్ నాయర్ నిర్మించిన ఈ చిత్రం జూన్ 16న విడుదల కానుంది.

అన్నీ మన కంట్రోల్‌లో ఉండవు

- మాళవికా నాయర్



"ఓ నటిగా నేను ఎప్పుడూ కొత్తదనం కోరుకుంటుంటాను. రొటీన్ రోల్స్ అయితే కొత్తగా నేను నిరూపించుకోవడానికి ఏమీ ఉండదు. అందుకే క్యారెక్టర్స్ ఎంపిక విషయంలో జాగ్రత్తపడుతుంటాను'' అని అన్నారు హీరోయిన్ మాళవికా నాయర్. సంతోష్ శోభన్, మాళవికా నాయర్ జంటగా నందినీ రెడ్డి దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'అన్నీ మంచి శకునములే'. మిత్ర వింద మూవీస్‌తో కలిసి ప్రియాంక దత్ నిర్మించిన ఈ చిత్రం మే 18న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో మాళవికా నాయర్ మాట్లాడుతూ– "నా గత సినిమాలతో పోల్చితే 'అన్నీ మంచి..' చిత్రంలో నా పాత్ర చాలా వైవిధ్యంగా ఉంటుంది. ఇప్పటివరకు నేను సున్నితమైన పాత్రలు చేశాను. కానీ ఈ చిత్రంలో కాస్త కోపంగా, ధైర్యంగా ఉండే అమ్మాయి పాత్ర చేశాను. అన్నీ తన కంట్రోల్‌లోనే ఉండాలనుకునే వ్యక్తిత్వం ఉన్న అమ్మాయి పాత్ర చేశాను. కాస్త హ్యూమర్ కూడా ఉంటుంది. నందినీ రెడ్డిగారు నాకు చాలా ఇన్‌పుట్స్ ఇచ్చారు. నటీనటుల నుంచి ఆమెకు కావాల్సింది రాబట్టుకుంటారు. 'కల్యాణ వైభోగమే' తర్వాత నందినీ గారితో మళ్ళీ సినిమా చేయాలని వుండేది. అది వైజయంతీ ఫిల్మ్స్‌తో నిజం కావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ సినిమా కోసం రాజేంద్ర ప్రసాద్, గౌతమి, వీకే నరేశ్, వాసుకీగార్ల వంటి అనుభవజ్ఞులైన వారితో నటించడం కొత్త ఎక్స్‌పీరియన్స్. 'ఎవడే సుబ్రహ్మణ్యం' సినిమా చేస్తున్నప్పుడు నాకు అన్నీ మంచి శకునములే అనిపించాయి. ఈ పాత్ బ్రేకింగ్ సినిమా విలువ ఏంటో నాకు తర్వాత తెలిసొచ్చింది. ప్రియాంక, స్వప్నగార్లు నాకు పరిచయం అయ్యింది కూడా 'ఎవడే సుబ్రహ్మణ్యం' నుంచే. ఇండస్ట్రీలో వారు నాకు మెంటర్స్‌లా ఉంటున్నారు. ఓ నటిగా నాకు యాక్షన్ రోల్ చేయాలని ఉంది. ప్రస్తుతం డెవిల్ సినిమాలో ఓ కీ రోల్ చేస్తున్నాను'' అన్నారు.

సక్సెస్‌ల ప్రభావం ఇండస్ట్రీలో ఉంటుంది. సక్సెస్‌లో ఉంటే మాళవికగారు వచ్చారు అంటారు. లేకపోతే మాళవిక వచ్చింది అంటారు. అయినా అన్నీ మన కంట్రోల్‌లో ఉండవు (జయాపజయాలను ఉద్దేశిస్తూ..). ఓ యాక్టర్‌గా నటన మాత్రమే నా కంట్రోల్‌లో ఉంటుంది. కొన్నిసార్లు సినిమా వర్కౌట్ కాకపోతే నేను పర్సనల్‌గా తీసుకోను.

పోరాటం.. పరిరక్షణ



● 'ఉక్కు సత్యాగ్రహం'లో ఓ దృశ్యం

'సర్దార్ చిన్నపరెడ్డి, అయ్యప్ప దీక్ష, ప్రత్యూష, ప్రశ్నిస్తా' వంటి సినిమాలను నిర్మించిన సత్యారెడ్డి కథానాయకుడిగా నటించి, స్వీయదర్శకత్వంలో నిర్మించిన చిత్రం 'ఉక్కు సత్యాగ్రహం'. విశాఖ స్టీల్ ప్లాంట్ నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రాన్ని జనం ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నిర్మించింది. ప్రజాగాయకుడు గద్దర్, వైజాగ్ ఎంపీ ఎంవీవీ సత్యానారాయణ, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, ప్రసన్నకుమార్ కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రంతో పల్సర్ బైక్ ఝాన్సీ కథానాయికగా పరిచయం అవుతున్నారు. ఇటీవలే ఈ సినిమా చివరి షెడ్యూల్ ముగిసింది. విశాఖపట్టణంలోని ఆర్కె బీచ్, ఆరిలోవా, ఆంధ్రా యూనివర్సిటీ, రామానాయుడు స్టూడియో లొకేషన్స్‌లో షూటింగ్ జరిపారు. ఈ సందర్భంగా హీరో – దర్శకనిర్మాత సత్యారెడ్డి మాట్లాడుతూ– "స్టీల్ ప్లాంట్ సాధన కోసం జరిగిన పోరాటం, పరిరక్షణ కోసం జరుగుతున్న పోరాటాల ఇతివృత్తంతో ఈ చిత్రం రూపొందింది. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాట కమిటీ జేఏసీ ఛైర్మన్ అయోధ్య రామ్, మంత్రి రాజశేఖర్, ఆదినారాయణ, కేఎస్ఎన్ రావుతోపాటు యూనియన్ లీడర్లు, ఉద్యోగులు, భూనిర్వాసితులు స్వచ్ఛందంగా ఈ చిత్రంలో నటించారు. రియాలిటీకి దగ్గరగా ఉంటుంది. గద్దర్, గోరటి వెంకన్న, సుద్దాల అశోక్ తేజ, మజ్జి దేవిశ్రీ అద్భుతమైన పాటలు రాశారు. త్వరలో ఆర్కె బీచ్‌లో నిర్వహించనున్న ప్రీ రిలీజ్ వేడుకలో రాష్ట్రంలోని ఓ కీలక వ్యక్తి అతిథిగా హాజరవుతారు'' అని అన్నారు.

జగ్జీవన్ రామ్ జీవితంతో బాబూజి



● ప్రసాద్, మీరాకుమార్, దిలీప్

భారత మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ బయోపిక్‌గా తెరకెక్కుతోన్న చిత్రం 'బాబూజి'. దిలీప్ రాజా దర్శకత్వంలో రూపొందు తున్న ఈ చిత్రం షూటింగ్ గుంటూరులో జరుగుతోంది. కాగా అదే నగరానికి వెళ్లిన జగ్జీవన్‌రామ్ కుమార్తె, లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ ఈ చిత్రంలో జగ్జీవన్‌రామ్ పాత్రధారి మిలటరీ ప్రసాద్‌పై చిత్రీకరిస్తున్న సీన్‌కి క్లాప్ ఇచ్చారు. ఈ సందర్భంగా దిలీప్ రాజా మాట్లాడుతూ – "మహాత్మాగాంధీ ఆహ్వానంతో స్వాతంత్య్ర ఉద్యమంలోకి వచ్చిన జగ్జీవన్‌రామ్ మరెందరినో ఆ ఉద్యమంలోకి తీసుకురావటం, జైలు శిక్ష అనుభవించడం వంటివాటిని 'బాబూజి'లో తప్పనిసరిగా చూపించాలని మీరాకుమార్ సూచించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి, 2024 జనవరి 9న ఈ చిత్రాన్ని విడుదల చేస్తాం'' అన్నారు.

సెల్ఫిష్ బాయ్



● ఆశిష్

'రౌడీ బాయ్స్'తో హీరోగా పరిచయమైన ఆశిష్ రెడ్డి హీరోగా నటిస్తున్న రెండో చిత్రం 'సెల్ఫిష్'. నూతన దర్శకుడు కాశీ విశాల్ దర్శకత్వంలో సుకుమార్ రైటింగ్స్, 'దిల్' రాజు, శిరీష్‌ల శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్‌పై ఈ చిత్రం రూపొందుతోంది. ఇందులో స్వార్థానికి చిరునామాలా ఉండే పాత బస్తీ కుర్రాడి పాత్రలో కనిపిస్తారు హీరో ఆశిష్. ఇవానా హీరోయిన్. ఈ చిత్రంలోని తొలి పాట 'దిల్ ఖుష్..'ను మే 1న విడుదల చేయనున్నట్లు ప్రకటించి, ఆశిష్ కొత్త పోస్టర్‌ని విడుదల చేసింది చిత్రబృందం. ఈ చిత్రానికి సంగీతం: మిక్కీ జె మేయర్, కెమెరా: మణికందన్, సహనిర్మాతలు: హర్షిత్ రెడ్డి, హన్షిత రెడ్డి, అశోక్ బండ్రెడ్డి.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0863-2512581 Fax: No. 0863-2512584. RNI Reg No. APTEL/2008/23794.

EXPERIENCE THE POWER OF SR'S SUCCESS IN JEE-MAIN 2023





ALL INDIA RANK **7**
B.SAMEETH
App No: 230310369648 (R)



ALL INDIA RANK **20**
G.SAATVIK
App No: 230310130537 (R)



ALL INDIA RANK **22**
C.AKHILA
App No: 230310445942 (R)



ALL INDIA RANK **34**
K.SHREE VARSHITH
App No: 230310487026 (R)



ALL INDIA RANK **44**
K.KARTHIK
App No: 230310673139 (R)



ALL INDIA RANK **48**
D.SAI DHEERAJ
App No: 230310738964 (R)



ALL INDIA RANK **92**
B.CHARAN
App No: 230310264879 (R)

All India Rank	Name	App No
109	B.NITHISH	230310134090 (R)
118	SHAIK ABDUL SAMEER	230310887497 (R)
167	P.TEJAVATH	230310272504 (R)
167	P.HORTHIK	230310115870 (R)
203	C.SONIKA	230310304793 (R)
215	Md.MOINUDDIN	230310338895 (R)
232	I.NAVEEN KUMAR	230310728625 (R)
322	P.SREEKARI	230310077859 (R)
324	A.MANIDEEP REDDY	230310066800
343	K.SHIVA TEJA	230310310057 (R)
348	K.KRISHNA KAUSTUBH	230310283142 (R)
357	P.NARMADA	230310121150
372	B.SAHARSH	230310352495 (R)
403	V.DEEKSHITH REDDY	230310312590
419	K.RANJITH REDDY	230310281322 (R)
458	K.RISHIKA	230310302007 (R)
481	S.DATTU	230310742076 (R)
497	K.SRAVAN KUMAR	230310860008 (R)
522	A.AJAY	230310556022 (R)
528	V.SAKETH SHARMA	230310239509 (R)
557	P.HURBANU KHANAM	230310714948 (R)
563	P.RUTHVIK	230310173622 (R)
575	P.HARSHITHA	230310124873 (R)
634	B.SONUSREE	230310319190 (R)
651	L.VISHAL	230310386828 (R)
679	G.ADITHYA	230310385286 (R)
728	V.SAI VIVEK	230310128129 (R)
747	D.MONIYA BEGAM	230310286829 (R)
770	R.RAJESWARI	230310303563 (R)
780	SUNIL KUMAR	230310546872 (R)
784	N.VARUN SRI TEJA	230310307827 (R)
813	K.MAHESH	230310249368 (R)
814	P.NIKHILA	230310135387 (R)
818	M.NITHIN	230310392439 (R)
848	M.NARASIMHA SWAMI	230310247519 (R)
885	B.ANJAN KUMAR	230310285081 (R)
924	SHAIK KODURU ASIF	230310802560 (R)
926	C.MANISHARAN	230310270047 (R)
951	K.ROOP SINGH	230310037403 (R)
980	G.SRISHANTH	230310539893 (R)


LONG TERM (JEE-MAIN/ADVANCED) | ADMISSIONS ARE IN PROGRESS 2023-24

2786 STUDENTS SELECTED FOR - JEE-Advanced 2023

ADILABAD: 9154854690 | **ANANTHAPURM:** 9154854691 | **BHIMAVARAM:** 9642223762, 7331122579 | **GUNTUR:** 9154854694 | **HYDERABAD:** 8886322296, 9121307474 | **KARIMNAGAR:** 9642117367 | **KHAMMAM:** 9121155002 | **KOTHAGUDEM:** 9154854692 | **KURNOOL:** 9154854695 | **NALGONDA:** 9573927070 **NELLORE:** 9154854696 | **NIRMAL:** 9642117835 | **NIZAMABAD:** 9642117110 | **ONGOLE:** 8712609156 | **RAJAHMUNDRY:** 9154854693 | **SRIKAKULAM:** 9154854697 | **TIRUPATI:** 9154854699 | **VIJAYAWADA:** 8142111302 | **VIZAG:** 9052222274, 9154854707 | **WARANGAL:** 9642117378 | **HOSAPETE:** 9154854713.

SR Educational Academy
TELANGANA • ANDHRA PRADESH • KARNATAKA

ఆదివారం 30-4-2023



సత్యమేవ జయతే

సాక్షి


WWW.SAKSHI.COM

పేజీలు: 12+12+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00

సంపుటి: 16 సంచిక: 38

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL


NARAYANA BELOW 100 ALL CATEGORY RANKS
11 11 12 12 13 14 14 14
15 16 18 18 19 19 19 20
21 23 24 25 26 27 27 28
29 30 30 30 32 34 36 36
36 37 38 38 39 40 41 43
44 45 46 49 49 49 50 52
52 55 55 57 58 58 60 62
62 63 63 65 65 66 66 67
67 67 69 70 71 72 73 73
74 76 79 80 81 82 82 84
84 85 85 87 90 92 92 94
95 98 99 100 100
ప్రత్యర్థులెవ్వరు సాధించలేని నారాయణ ఫలితాల వృద్ధిశాతం
10 BELOW ALL CAT.
10 2022 → 17 2023
70% Growth
100 BELOW OPEN CAT.
16 2022 → 25 2023
56% Growth
100 BELOW ALL CAT.
93 2022 → 112 2023
20% Growth
1000 BELOW OPEN CAT.
113 2022 → 158 2023
40% Growth
1000 BELOW ALL CAT.
579 2022 → 675 2023
17% Growth
TOTAL QUALIFIED NARAYANA STUDENTS FOR JEE ADV. 2023
19129
Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice
నారాయణ విద్యాసంస్థలు - ఇండియా



'అవినీతి, అసత్య వార్తలు క్యాన్సర్ కన్నా ప్రమాదకరం'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 12+12+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00

సంపుటి: 16
సంచిక: 38

ఆదివారం 30-4-2023

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

అసాధారణ శిక్షణతో IIT, NITలకు గేట్‌వేగా మారాం

విజయవాడ నుండి లోకాన్ని ఏలే ప్రతిభావంతుల్ని దేశానికి అందిస్తున్నాం

రేపటి JEE-ADVANCED లోనూ టాప్ ర్యాంకర్లం మేమే !

ఇది మాకు శ్రీచైతన్య అందించిన ఆత్మ విశ్వాసం

ఆలిండియా ఆల్ కేటగిరీలో టాప్ 10లోపు ర్యాంకులు

RANK	Name	APPL.No.
1	S VENKAT KOUNDINYA	230310124339 (GEN)
1	D. PRATAP SINGH	230310167803 (DLP) (SC)
2	K SAINADH SRIMANTH	230310286801 (EWS)
2	UDTYAVATH SAI LIKHITH	230310187628 (ST)
3	K. CHANDRASHEN NAYAK	230310421122 (ST)
4	MALPANI TUSHAR	230310246220 (EWS)
5	D P NADHA REDDY	230310072859 (EWS)
5	R G ANGEL BAI	230310545823 (ST)
6	MAYANK SONI	230310210909 (DLP) (OBC)
6	GOWDU CHARISHMA	230310437865 (ST)
8	PONGURU BHANU	230310295181 (PH CAT)
9	B. R. KUMAR REDDY	230310385988 (EWS PH)
10	M AVINASH KUMAR	230310560186 (OBC)



జేఈఈ-మెయిన్ 2023 ఆలిండియా టాపర్స్‌తో శ్రీచైతన్య అకడమిక్ డైరెక్టర్ శ్రీమతి సుష్మ

ఆలిండియా ఓపెన్ కేటగిరీలో టాప్ 1000లోపు ర్యాంకులు

RANK	Name	APPL.No.
106	DOLA SURYA SAI	230310249300
116	VAASU KANSAL	230310349582
117	D PARDHA SARADHI	230310568383
120	SHAIK ASIM SHAREEF	230310466013
121	REUBEN LAWRENCE	230310434265
122	SANAPALA ANIRUDH	230310503625
135	MEDA SADVIK	230310120504
145	MARALA SAI PRAGNAAN	230310280488
151	VAKA SRI VARSHITHA	230310345202
159	S SAKETH MOGILLAPALLI	230310123250
176	ARINJAY GANGULY	230310195296
181	SEEMALA VARSHA	230310375353
184	R HARSHA VARDHAN	230310594344
191	D V V ABHINAV TEJA	230310236479
192	Y LAVANYA VANI	230310618722
193	S AVANEESH SAI	230310557512
196	PRATYAKSH JAIN	230310169243
214	GINJALA SRIVARDHAN	230310114144
215	DASARI SAKETH NAIDU	230310320238
216	BASWA DHANUSH SAI	230310145297
233	M B SUSHANTH	230310530682
236	PARTH AGRAWAL	230310015980 (DLP)
244	Y R MANOJ KUMAR REDDY	230310548456
248	KAKANI SINDHURA	230310330266
265	NADIPALLI SIDDARDHA	230310276861
281	NAMAN GOYAL	230310138245 (DLP)
282	GUNVEEN GILL	230310089074
288	DEVYANSH GUPTA	230310023795 (DLP)
290	KUNCHAKURTHY VIVEK	230310425128
304	Y V S RAGHU VARDHAN	230310340878
305	T NIKHILESH REDDY	230310419109
310	T SUBHASH RAM	230310358653
314	GAMPA RESHWIK	230310329753
319	V SHANVITHA REDDY	230310118015
320	N P BRANHAM REDDY	230310111635
322	P NAGA SAI PRAJITH	230310318320
323	VYSYARAJU SRIKAR NIHAL	230310285110
360	EDUBILLI KARTHIK	230310656012
374	KANITHI SRI KARTHIK	230310436477
376	SAKSHAM VERMA	230310472031
379	SHRAVYA KARNA	230310215011
387	ATHARVA MOGHE	230310138778
398	S JAMEEL UR RAHAMAN	230310476913
401	V KRISHNA SAMEER	230310353383
413	SARODE PRANEETH	230310421250
414	G SREE RAM CHARAN	230310599423
423	KOKKILIGADDA MANASWI	230310117680
435	K AKSHAY REDDY	230310666935
440	PRAKHAR AGRAWAL	230310372870 (DLP)
448	V DSATHVIK REDDY	230310596166
450	M MAHEDAR REDDY	230310244936
451	SUNKI NAGARJUN REDDY	230310663006
452	BILLURI SRINIVASU	230310381816
457	B ANIRUDH SRIVATSA	230310313120
474	S MANISH KUMAR	230310480668
480	GOTTIPARTHI ABHIRAM	230310350712
489	ADITI SINGH	230310319658 (DLP)
491	CH V SAI KOUSHIK	230310220298
500	Y H NIHAR CHOWDARY	230310248271
503	GANGULA HARI CHARANI	230310453007
511	P DHRUV SHIVKANT	230310101751
514	V AJAY KUMAR REDDY	230310146201
523	S S SRI RAM VARUN	230310111906
531	DONDETI SAMHITHA	230310127416
533	GUDURU ADARSH	230310209252
535	A S HANUMA SAKETH	230310108409
542	ETTE HASINI	230310477145
543	POPURI ANIRUDH	230310182635
544	JAYESH NARAYANAN	230310136185
546	P LEKHA YAGNIK	230310544573
549	HARSH TAYA	230310364182
552	U SAI LIKHITH	230310187628
553	C RAKESH KUMAR REDDY	230310628108
561	D KISH AN TEJA	230310352932
568	S R T SAI ESWAR REDDY	230310190674
580	VARALA CHARISHMA	230310405592
589	RONGALI MOHIT NAIDU	230310467863
592	K CHANDRASHEN NAYAK	230310421122
602	GUNTI MURALI KRISHNA	230310597982
614	SANIT JETHWANI	230310200688
626	SRIVATHSA THOTAKURA	230310538853
639	M P KUMAR REDDY	230310416388
674	K SNIGDHA REDDY	230310118751
681	S S KUMAR REDDY	230310352201
697	V RAKESH	230310276989
709	R K KARTHIK NAIDU	230310342028
729	B SANJANA	230310401138
735	N V SANTHOSH	230310623180
742	BHAVESH S	230310312668
749	M HARIHARA VARMA	230310463969
750	A V SUBRAHMANYA MANOJ	230310200089
772	SODUM LEKHANA	230310190036
787	K P SRI KRISHNADITYA	230310620530
788	B N SAI PAVAN KUMAR	230310337460
797	C Y SREE NARAYANA	230310409092
800	N AASISH VARMA	230310178392
804	M SAI MANJUNATH	230310393472
817	S RAGHAV VANGALA	230310125793
818	R GRACE ANGEL BAI	230310545823
828	KOTHA SAI VEEKSHITH	230310430803
856	AKSHAY BOBBALA	230310273949
858	PRANAY REDDY RAGI	230310372871
859	GONA SANJANA	230310373064
868	G V SAI PRANEETH	230310595545
869	B V S SHARMIL KUMAR	230310620245
883	CHALLA KETHAN	230310448360
902	KARTHIK KASHYAP K	230310538607
903	B V VARDHAN VARMA	230310212069
904	ABHINAV KANNEGANTI	230310103450
908	P JAGANNADHAM NAIDU	230310452627
909	S REDDY BHAVANAM	230310127328
910	NAMA SRI SHASHANK	230310145867
924	E SAI VISHESH SHARMA	230310215993
926	P LOKESWARA REDDY	230310360709
927	G MAHENDRA REDDY	230310622109
932	E MIHIR DIVYANSH	230310170913
935	SATYALA MADHU KIRAN	230310562639
984	DESHPANDE SAI PARTHIV	230310329691
993	DIVI POTHUKUCHI	230310175682

Congratulations Students! You Make us proud

*T & C apply | Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice | Note: The information is as per students feedback

Knowledge Hub
NEET | IIT JEE | FOUNDATION
Sri Chaitanya Educational Institutions | Infinity Learn

NEET LONG TERM-2024

అడ్మిషన్ల కొరకు సంప్రదించండి: 040 660 60606

KNOWLEDGE HUB COACHING CENTERS

TELANGANA: Kukatpally: 9177444352, 9177867087
Dilsukhnagar: 9177444326, 9515111048 | Ameerpet: 9177444350, 9177867084
Himayatnagar: 9177444341, 9177867084 | Kondapur: 9515111428, 9177867453
ANDHRA PEADESH: Vizag: 9177444307, 9515111047

శ్రీచైతన్య విద్యాసంస్థలు

JEE-Main & JEE-Advanced 2024
LONG-TERM
అడ్మిషన్ల కొరకు సంప్రదించండి

VIJAYAWADA
RAMAN BHAVAN -2: 96526 99222, 97040 65666
RAMAN BHAVAN-1 (SANTHA): 97019 11666

HYDERABAD
MADHAPUR - 91777 36808, 91000 54074
DD COLONY - 91775 51685

VISHAKAPATNAM
HOSTEL- 89788 37897
DAY SCHOLAR - 91772 06961


'ప్రభుత్వ పథకాలు మరింత వేగంగా మారుమూల పల్లెలకు వెళ్లాలి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 12+12+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00 సంపుటి: 16 సంచిక: 38

SUNDAY Special ఆదివారం 30-4-2023

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



శ్రీవారి సేవలో గవర్నర్

తిరుమల శ్రీవారిని శనివారం ఉదయం రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్‌నజీర్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న గవర్నర్‌కు టీటీడీ ఈఓ ఏవీ ధర్మారెడ్డి స్వాగతం పలకగా, ఆలయ అర్చకులు ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం ఈవో శ్రీవారి తీర్థప్రసాదాలు అందించారు. అంతకుముందు గవర్నర్ కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల క్షేత్ర సాంప్రదాయాన్ని పాటిస్తూ వరాహస్వామివారిని దర్శించుకున్నారు. గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ అనిల్‌కుమార్ సింఘాల్, జిల్లా ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి, సీవీఎస్‌వో నరసింహకిషోర్, డిప్యూటీ ఈవో లోకనాథం, వీజీవో బాలిరెడ్డి పాల్గొన్నారు. - తిరుమల



ఒక్కలిగల కోటలో పాగా ఎవరిదో!

కర్ణాటకలోని అన్ని ప్రధాన పార్టీలు పాత మైసూరుపై కన్నేశాయి. ఒక్కలిగలను ఆకట్టుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి.

వివరాలు 2లో ▸



శతఘ్ని దళంలోకి మహిళలు

భారత సైన్యం మొట్టమొదటి సారిగా ఆర్టిలరీ రెజిమెంట్‌లోకి ఐదుగురు మహిళా అధికారులను ఎంపిక చేసింది.


వివరాలు 2లో ▸



అన్సారీ సోదరులకు జైలు శిక్ష

ఉత్తరప్రదేశ్‌లోని ఓ కేసులో గ్యాంగ్‌స్టర్ ముఖ్తార్ అన్సారీ, బీఎస్పీ ఎంపీ అఫ్జల్ అన్సారీకి కోర్టు జైలు శిక్ష విధించింది.

వివరాలు 2లో ▸



ఆనంద్ విడుదలపై సుప్రీంకు..

ఐఏఎస్ కృష్ణయ్య హత్య కేసులో మాజీ ఎంపీ ఆనంద్ మోహన్‌ను విడుదల చేయడాన్ని సవాల్ చేస్తూ ఉమా కృష్ణయ్య సుప్రీంను ఆశ్రయించారు.

వివరాలు 2లో ▸

న్యూస్‌రీల్

పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టాలి



పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలను గుర్తించి.. వారి అభివృద్ధికి కృషి చేస్తున్న ఘనత సీఎం జగన్‌కు మాత్రమే దక్కుతుందన్నారు. అనకాపల్లిలో 'హలో బీసీ... చలో అనకాపల్లి' పేరుతో సభ నిర్వహించారు.

వివరాలు 2లో ▸

లారీని ఢీకొట్టిన ఆయిల్ ట్యాంకర్లు



శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా మర్రిపాడు సమీపంలో రోడ్డుపై నిలిపి ఉన్న బొగ్గు లారీని రెండు ఆయిల్ ట్యాంకర్లు ఢీకొట్టాయి. దీంతో ట్యాంకర్లు పగిలిపోయి ఆయిల్ రోడ్డుపై పారింది. ఈ ప్రమాదంలో ఇద్దరు డ్రైవర్లు గాయపడ్డారు.

వివరాలు 8లో ▸

రోడ్డు ప్రమాదంలో హార్టికల్చర్ వర్సిటీ వీసీ భార్య మృతి



పశ్చిమగోదావరి జిల్లా చేబ్రోలు వద్ద కారు తెల్లవారుజామున కారు అదుపు తప్పి చెట్టును ఢీకొట్టింది. ఈ ఘటనలో వెంకట్రామన్నగూడెం హార్టికల్చర్ యూనివర్సిటీ వీసీ జానకీరామ్ భార్య ఉషశ్రీ మరణించారు. వీసీ, కారు డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డారు.

వివరాలు 8లో ▸

'నేతన్న నేస్తం'.. చేనేతకు ఊతం

రాష్ట్ర ప్రభుత్వ తోడ్పాటుతో ఊపిరిపోసుకున్న మగ్గాలు

- ఏడాదికి రూ.24 వేల చొప్పున ఆర్థిక సాయం.. 4 విడతల్లో రూ.96 వేలు అందజేత
- మగ్గాల ఆధునికీకరణ.. ఉపాధి మెరుగుదలకు దోహదం
- 94,224 మంది చేనేత లబ్ధిదారులకు పింఛన్
- కోవిడ్ కష్టకాలంలో 82 వేల చేనేత కుటుంబాలకు రూ.వెయ్యి చొప్పున సాయం
- మగ్గం చప్పుడు ఆగకుండా చేసి సీఎం జగన్ తమ గుండెచప్పుడు నిలబెట్టారంటున్న నేతన్నలు



కృష్ణా జిల్లా బ్రహ్మపురంలో మగ్గం నేస్తున్న కూర్మా జగన్‌మోహన్‌రావు

పెడన నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి యిర్రింకి ఉమామహేశ్వరరావు

సాక్షి గ్రౌండ్ రిపోర్ట్

రాష్ట్రంలోని చేనేత కుటుంబాల్లో ఇప్పుడు ఎక్కడ చూసినా మగ్గం కదులుతోంది.. రాట్నం తిరుగుతోంది.. దారాలు ఒడకడంతో కండె పోసుకుంటోంది.. మొత్తంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 'నేతన్న నేస్తం' చేనేతకు ఊతమిస్తోంది. చేనేత కుటుంబాల్లో 2018–19లో నెలవారీ ఆదాయం సగటున రూ.4,680 ఉంటే వైఎస్సార్ నేతన్న నేస్తం అమలుతో ఏకంగా మూడు రెట్లు పెరిగి రూ.15 వేలకు పైగా ఆర్జిస్తూ నేతన్నలు నిలదొక్కుకుంటున్నారు. మరోవైపు.. చేనేత ఉత్పత్తుల విక్రయానికి మార్కెటింగ్ కల్పించడంతోపాటు ఆప్కోను ప్రోత్సహించడం, వారికి నెలవారీగా పెన్షన్ ఇవ్వడం, కోవిడ్ కష్టకాలంలోను ఆదుకోవడం వంటి అనేక చర్యలతో చేనేత రంగాన్ని సీఎం వైఎస్ జగన్ ఆదుకున్నారు. తమ జీవితాల్లో సీఎం జగన్ వెలుగులు నింపుతున్నారనే భావన నేతన్నల్లో ప్రత్యక్షంగా కన్పిస్తోంది. పార్టీలకు అతీతంగా

మిగతా 2వ పేజీలో ▶

మగ్గాన్ని ఆధునికీకరించుకున్నాం

నాలుగు విడతల్లో వచ్చిన నేతన్న నేస్తంతో మగ్గానికి ఆధునిక హంగులు అద్దాను. దీంతో షావుకారుల ఆర్డర్‌కు అనుగుణంగా బట్టను నేసి ఇస్తున్నా. అలాగే, రూ.15వేల ఖర్చుపెట్టి మగ్గానికి లిఫ్టింగ్ మిషన్ ఏర్పాటుచేసుకున్నా. కరెంటు సాయంతో పనిచేసే ఈ లిఫ్టింగ్ మిషన్‌తో మగ్గం నేత తేలికగా, వేగంగా అవుతుంది. కోవిడ్ కష్ట సమయంలో ఉపాధి కోల్పోయిన మాకు ప్రభుత్వం అందించిన నేతన్న నేస్తం ఊపిరిపోసింది. మూడు తరాలుగా చేస్తున్న వృత్తిని వదిలేద్దామనుకునే తరుణంలో ప్రభుత్వం సాయం అందించింది. చేనేతను కాపాడుతున్న సీఎం జగన్ చల్లగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాం.

– కూర్మా జగన్‌మోహన్‌రావు, బ్రహ్మపురం (పెడన), కృష్ణాజిల్లా

యూజీ, పీజీల్లో సనాతన విజ్ఞానం

- ముసాయిదా మార్గదర్శకాలు విడుదల చేసిన యూజీసీ
- యూజీ, పీజీ కోర్సుల్లో అందుబాటులోకి..
- ఆయుర్వేదం, యోగా, ప్రకృతి వైద్యం, హోమియోపతి తదితరాలపై అవగాహన కోర్సులు
- ఇతిహాసాలు, పురాణాలు, వేదాలు, ధర్మశాస్త్రం, వేద గణితంలో కూడా..
- ఈ కోర్సులు చేసేవారికి 5% మేర అదనపు క్రెడిట్లు
- విద్యార్థుల్లో సమగ్ర నైపుణ్యాలు పెంపొందించడమే లక్ష్యం



సాక్షి, అమరావతి: ఉన్నత విద్యాకోర్సుల్లో భారతీయ విజ్ఞాన విధానాన్ని (ఇండియన్ నాలెడ్జి సిస్టమ్–ఐకేఎస్)ను ప్రవేశపెట్టాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నిర్ణయించింది. ఈ మేరకు తాజాగా ముసాయిదా మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ దిశగా ప్రాచీన భారతీయ విజ్ఞాన విధానానికి సంబంధించిన ప్రోగ్రాములు, పాఠ్యప్రణాళికలను రూపొందించాలని యూజీసీ అన్ని యూనివర్సిటీలకు సూచించింది. ఏప్రిల్ 30లోపు ఈ ముసాయిదా మార్గదర్శకాలపై అభిప్రాయాలు తెలియజేయాలని కోరింది. వీటిని www.ugc.ac.nic లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొంది. నిపుణులు, భాగస్వాములు.. ugc.iks@gmail.com కు తమ అభిప్రాయాలను మెయిల్ చేయాలని పేర్కొంది.

సనాతన విజ్ఞాన పరిరక్షణే లక్ష్యం

రెగ్యులర్ కోర్సుల్లో భారతీయ సనాతన విజ్ఞానాన్ని ప్రవేశపెట్టడం ద్వారా వాటి గురించి నేటి తరానికి, భవిష్యత్తు తరాలకు తెలియచేయొచ్చని యూజీసీ భావిస్తోంది. అంతేకాకుండా చిరకాలం ప్రాచీన వారసత్వ విజ్ఞానాన్ని కాపాడుకోవడానికి వీలవుతుందని విశ్వసిస్తోంది. ఈ లక్ష్యం కోసమే ఈ ఐకేఎస్ కోర్సులకు శ్రీకారం చుడుతున్నట్లు పేర్కొంది. నేషనల్ ఎడ్యుకేషన్ ఫ్రేమ్ వర్క్‌కు అనుగుణంగానే ఈ కోర్సులను రూపొందించాల్సి ఉంటుందని అభిప్రాయపడింది. విద్యార్థుల్లో సమగ్ర నైపుణ్యాలను పెంపొందించడం, సమగ్ర భవిష్యత్ కార్యాచరణతో

మిగతా 3వ పేజీలో ▶

బిర్యానీ బిందాస్!

- కుండ.. బకెట్.. బిందె.. దబ్బా బిర్యానీల ట్రెండ్ ఇది
- ధరను బట్టి పరిమాణం మార్పుతో బిర్యానీ విక్రయాలు
- డిస్పోజబుల్ డబ్బాల కంటే ఉపయోగపడే డబ్బాలపైనే జనం మక్కువ
- ఈ తరహా ప్రయోగాలు ఫలిస్తుండటంతో విస్తరిస్తున్న నయా కల్చర్




సాక్షి, అమరావతి: బిర్యానీకి ఉన్న క్రేజ్ ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దేశవ్యాప్తంగా రెస్టారెంట్లు, హోటళ్లలో అత్యధికులు ఆరగిస్తున్న వంటకాల్లో బిర్యానీదే అగ్రస్థానం. వివాహాలు, పుట్టిన రోజు వేడుకల్లోనూ బిర్యానీ తప్పనిసరి ఐటమ్‌గా మారిపోయింది. గల్లీ స్టాల్స్ నుంచి.. మాల్స్ వరకు బిర్యానీ ప్రియులను ఆకట్టుకునేందుకు కొత్త కొత్త పేర్లు ఫ్లేవర్‌లతో బిర్యానీలు మార్కెట్‌లోకి దూసుకొస్తున్నాయి.

కుండల నుంచి డబ్బా వాలా వరకు..

కుండ నుంచి మొదలైన బిర్యానీ విక్రయాల ట్రెండ్ ఇప్పుడు స్టీల్ బిందె.. స్టీల్ బకెట్.. డబ్బాల్లో విక్రయించే వరకు చేరింది. కుండ, రెడ్ బకెట్, గ్రీన్ బకెట్, బ్లూ బకెట్, స్టీల్ బిందె, స్టీల్ డబ్బా, మండీ, బిగ్ థాలీ బిర్యానీ వంటి ఆకట్టుకునే ప్యాకింగ్‌లతో విక్రయాలు ఊపందుకున్నాయి. ఎంత మందికి.. ఎంత ధర అనే కేటగిరీని బట్టి కుండ, బకెట్, స్టీల్ బిందె, స్టీల్ డబ్బాల సైజులను ఎంపిక చేసి పార్శిల్ ఇస్తున్నారు. ఇంటిల్లిపాది ఆరగించాక మిగిలిన బకెట్, బిందె, డబ్బాలను ఇంట్లో వినియోగించుకునేందుకు ఆహార ప్రియులు ఆసక్తి చూపడంతో ఈ తరహా విక్రయాలకు డిమాండ్ పెరిగింది. నిన్న మొన్నటివరకు మెట్రోలకే పరిమితమైన

మిగతా 2వ పేజీలో ▶



చంద్రబాబు, పవన్ మళ్లీ భేటీ

- హైదరాబాద్‌లో టీడీపీ అధినేత ఇంటికెళ్లిన జనసేన అధినేత
- భవిష్యత్తు వ్యూహంపై చర్చకే భేటీ!

సాక్షి, అమరావతి: జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ తన మిత్రుడు చంద్రబాబును మరోసారి కలిశారు. గత కొంతకాలంగా స్తబ్దుగా ఉన్న ఆయన శనివారం అకస్మాత్తుగా హైదరాబాద్‌లోని చంద్రబాబు నివాసంలో ప్రత్యక్షమయ్యారు. 2 నెలలపాటు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్న ఆయన ఇప్పుడు చంద్రబాబును కలవడం చర్చనీయాంశంగా మారింది. అరగంటపాటు

మిగతా 8వ పేజీలో ▶

పాలసీ ప్రకారమే సోలార్ బిల్లింగ్

సోలార్ విద్యుత్‌పై ఈనాడు అసత్య కథనం

- ఏపీఈఆర్సీ నిర్ణయించిన ధర ప్రకారం యూనిట్‌కు రూ.4.60 చెల్లింపు
- నెట్ మీటరింగ్ ప్రకారమే బిల్లింగ్
- టారిఫ్ ఆర్డర్ 2022–23, 2023–24 ప్రకారం గరిష్ట యూనిట్ ధర రూ.9.75
- అది కూడా నెలకు 400 యూనిట్లు పైన వాడిన వారికే
- మార్కెట్లో తక్కువ ధరకే సోలార్ విద్యుత్.. అయినా పాలసీని కచ్చితంగా అమలు చేస్తున్న డిస్కంలు
- సోలార్ రూఫ్ టాప్ పాలసీని సొంతానికి వాడుకుంటున్న వ్యాపారులు
- విద్యుత్ నియంత్రణ మండలి ఆమోదం లేకుండా కరెంటు విక్రయం
- డిస్కంల ప్రమేయం లేకుండా బిల్లుల వసూలు



సాక్షి, అమరావతి: ప్రజలు గృహ, వాణిజ్య అవసరాలకు సౌర విద్యుత్‌ను వినియోగించుకునేందుకు రూపొందించిన సోలార్ రూఫ్ టాప్ పాలసీ (ఎస్ఆర్‌టీ) 2018 ప్రకారమే బిల్లింగ్ చేస్తున్నప్పటికీ ఈనాడు పత్రిక పనిగట్టుకుని తప్పుడు కథనాలు రాస్తోంది. పాలసీకి అనుగుణంగా ఎవరైనా నివాస, వాణిజ్య భవనంపై సోలార్ పలకలు పెట్టుకోవచ్చు. వీటి ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్తును వారి అవసరానికి వాడుకోగా మిగులు విద్యుత్‌ను గ్రిడ్‌కు ఎగుమతి చేస్తారు. దానిని డిస్కంలు మీటరు ద్వారా రికార్డ్ చేస్తాయి. ఇంటి అవసరాల నిమిత్తం వాడుకున్న సోలార్ విద్యుత్ డిస్కం మీటర్లలో నమోదు కాదు. వినియోగదారుడు ఎగుమతి చేసిన యూనిట్లకు

మిగతా 2వ పేజీలో ▶

తెలంగాణ

తెల్లారె.. పొంగిపొర్లె

- భాగ్యనగరాన్ని ముంచెత్తిన వాన
- అరగంటలోనే అతలాకుతలం
- వీధుల్లో పోటెత్తిన వరద.. ఇళ్లలోకి చేరిన నీరు
- కొట్టుకుపోయిన కార్లు, బైకులు
- విరిగి పడిన చెట్లు.. తెగిపడిన విద్యుత్ తీగలు
- ఈ నెలలో సగటున 5 సెం.మీ వర్షపాతం.. రానున్న నాలుగు రోజులూ విస్తారంగా వర్షాలు
- ఆరెంజ్ అలర్ట్ ప్రకటించిన వాతావరణ శాఖ

8లో



మౌనిక (ఫైల్)

పాల ప్యాకెట్ కోసం వెళ్లి.. నాలాలో పడి..

- సికింద్రాబాద్‌లో నాలాలో కొట్టుకుపోయిన చిన్నారి మృతి
- అన్నను కాపాడి తనువు చాలించిన మౌనిక

- వివరాలు 8లో

భూతాపం.. పర్యావరణంపై ప్రతాపం

భూ గ్రహం వేగంగా వేడెక్కుతోంది. మానవ అనుచిత ప్రవర్తన వాతావరణ సంక్షోభాన్ని సృష్టిస్తోంది. పర్యావరణ క్రియాశీలతలో పెనుమార్పులు తీసుకొస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా అడవులు ధ్వంసం కావటం గ్లోబల్ వార్మింగ్ సంకేతాలను బలంగా వినిపిస్తోంది. భూమిపై కర్బన ఉద్గారాల్లో దాదాపు 15 శాతం అటవీ నిర్మూలన కారణంగానే వెలువడుతుండగా.. ఏటా 10 మిలియన్ హెక్టార్లలో ఉష్ణమండల అడవులు తరిగిపోతున్నాయి. దీనిని 2030 నాటికి అరికట్టకుంటే గ్లోబల్ వార్మింగ్‌ను 1.5 డిగ్రీల సెల్సియస్ కంటే పెరగకుండా పరిమితం చేయడం అసాధ్యమని వరల్డ్ ఎకనామిక్ ఫోరం నివేదిక హెచ్చరిస్తోంది. - సాక్షి, అమరావతి




ఉష్ణ మండలంలో 2002 నుంచి 60 మిలియన్ హెక్టార్ల కంటే ఎక్కువ అడవుల్ని కోల్పోయామని.. ఇది ఫ్రాన్స్ దేశ పరిమాణానికి సమానమని డబ్ల్యూఈఎఫ్ నివేదిక పేర్కొంది. ఉష్ణ మండల అడవుల నరికివేతలో 80 శాతం కంటే ఎక్కువ వ్యవసాయం కోసం చేస్తున్నట్టు గుర్తించింది. 2021లోనే 11.0 మిలియన్ హెక్టార్లలో చెట్లు అంతరించిపోగా.. ఇందులో 3.75 మిలియన్ హెక్టార్లు ఉష్ణ మండల ప్రాథమిక వర్షారణ్యాల ధ్వంసం ఫలితంగా 2.5 గిగా టన్నుల కర్బన ఉద్గారాలు వెలువడ్డాయి. ఇవి భారతదేశంలో వెలువడే వార్షిక శిలాజ ఇంధన ఉద్గారాలతో సమానంగా ఉండటం గమనార్హం. గ్రీన్‌హౌస్ వాయువులు, కర్బన ఉద్గారాలను 2030 నాటికి కనీసం 43 శాతానికి, 2035 నాటికి 60 శాతానికి తగ్గించాలని పర్యావరణ నిపుణులు సూచిస్తున్నారు.

భూతాపం కట్టడి చేయకపోతే..

పారిశ్రామిక విప్లవానికి ముందునాటి పరిస్థితులతో పోలిస్తే ప్రపంచంలో సగటున 1.15 డిగ్రీల సెల్సియస్ మేర ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. అంటే.. భూతాపం పెరుగుదలను 1.5 డిగ్రీ సెల్సియస్ కంటే పెరగకుండా కట్టడి చేయకపోతే సముద్ర మట్టాలు అనూహ్యంగా పెరుగుతాయి. ఫలితంగా తీరప్రాంత దేశాలైన భారత్, బంగ్లాదేశ్, చైనా, నెదర్లాండ్స్ వంటి దేశాలకు చాలా ప్రమాదం. కైరో, లాగోస్, మపుటో, బ్యాంకాక్, ఢాకా, జకార్తా, ముంబై, షాంఘై, కోపెన్‌హాగెన్, లండన్, లాస్ ఏంజిల్స్, న్యూయార్క్, బ్యూనస్ ఏరిస్, శాంటియాగో వంటి నగరాలకు ముప్పు వాటిల్లుతుంది. మునుపటి శతాబ్దాల కంటే 1900 నుంచి ప్రపంచ సగటు సముద్ర మట్టాలు వేగంగా పెరుగుతున్నాయి. భూ తాపం 1.5 డిగ్రీల సెల్సియస్ మించి పెరగకుండా పరిమితం చేయగలిగితే.. వచ్చే 2 వేల సంవత్సరాలలో ప్రపంచ సగటు సముద్ర మట్టం 2 నుంచి 3 మీటర్లు పెరుగుతుంది. 2 డిగ్రీల సెల్సియస్ పెరుగుదలతో సముద్రాలు 6 మీటర్లు, 5 డిగ్రీల సెల్సియస్ పెరుగుదలతో సముద్రాలు 22 మీటర్ల వరకు పెరగవచ్చు. దీనివల్ల లోతట్టు ప్రాంతాలు, మొత్తం దేశాలు జలసమాధి అవుతాయి. భూతాపం పెరిగితే అది తీవ్రమైన కరువు, కార్చిచ్చు, వరదలు లాంటి అసహజ వాతావరణ పరిస్థితులు ఏర్పడేలా చేస్తుంది. లక్షలాది మందికి ఆహారం కొరత ఏర్పడేలా చేస్తుంది. ఇది భూతాపంపై 1.50 డిగ్రీల సెల్సియస్ కంటే పెరగకుండా ఉంచేందుకు అడవులను కాపాడాలని డబ్ల్యూఈఎఫ్ సూచిస్తోంది. ఇందుకు 100 బిలియన్ల డాలర్ల నుంచి 390 బిలియన్ల డాలర్ల వరకు ఖర్చవుతుందని భావిస్తోంది. ప్రపంచ జీడీపీలో సగాని కంటే ఎక్కువ.. అంటే దాదాపు 44 ట్రిలియన్ల డాలర్ల ఆర్థిక విలువ ప్రకృతిపై ఆధారపడి ఉంటుందని.. దాదాపు 1.60 బిలియన్ల మంది ప్రజలు ఆహారం, నీరు, కలప, ఉపాధి కోసం అడవులపై ఆధారపడుతున్నారని వెల్లడించింది.

మన దేశంలో ఏటా గ్రీస్ దేశమంత అడవికి నష్టం



2021లో భారతదేశంలో వెలువడిన ఇంధన ఉద్గారాల కంటే వర్షారణ్యాల ధ్వంసం ద్వారా వచ్చిన కార్బన్ డై ఆక్సైడ్ ఎక్కువ ఉన్నట్టు నివేదిక చెబుతోంది. ఇక్కడ ఏటా జరిగే అటవీ నిర్మూలన శాతం గ్రీస్ దేశ పరిమాణానికి దగ్గరగా ఉందని వివరించింది. అటవీ నిర్మూలన, మానవ నివాసాల విస్తరణ, వ్యవసాయం, అడవుల్లో అధికంగా పశువులను మేపడం వంటి కారణాలతో మానవ, జంతువుల మధ్య దాడులకు దారి తీస్తున్నాయి. అడవులు తగ్గిపోతుండటంతో వన్యప్రాణులు తమ భూ భాగాలను కోల్పోతున్నాయి. ఆహారం, ఆశ్రయం లేకపోవడంతో పెద్దఎత్తున బాహ్య ప్రపంచంలోకి వస్తున్నాయి. ఇటీవల కాలంలో ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లోని మూడు ప్రధాన పులుల అభయారణ్యాలలో చుట్టుపక్కల మానవ–జంతు సంఘర్షణ పెరిగినట్టు నివేదిక పేర్కొంది.

క్లుప్తంగా

ఆనంద్ మోహన్ విడుదలపై సుప్రీంకోర్టుకు ఉమా కృష్ణయ్య

న్యూఢిల్లీ: తెలంగాణ ప్రాంతానికి చెందిన ఐఏఎస్ అధికారి జి.కృష్ణయ్య హత్య కేసులో దోషి, రాజకీయనేతగా మారిన గ్యాంగ్‌స్టర్, బిహార్ మాజీ ఎంపీ ఆనంద్ మోహన్‌ను జైలు నుంచి ముందుగానే విడుదల చేయడాన్ని సవాల్ చేస్తూ కృష్ణయ్య భార్య ఉమా కృష్ణయ్య సుప్రీంకోర్టును ఆశ్రయించారు. బిహార్ ప్రభుత్వం జైలు నిబంధనలను మార్చడంతో గురువారం ఆనంద్ మోహన్ సహర్సా జైలు నుంచి విడుదలైన విషయం తెలిసిందే. 1994 నాటి కృష్ణయ్య హత్య కేసులో గ్యాంగ్‌స్టర్, రాజకీయ నాయకుడు ఆనంద్‌మోహన్‌కు జీవిత కాల జైలు పడిందనీ, నిబంధనలను మార్చి ఆ శిక్షను 14 ఏళ్లుగా అన్వయించడం తగదని ఆ పిటిషన్‌లో ఉమా కృష్ణయ్య పేర్కొన్నారు. మరణ శిక్షకు బదులుగా విధించిన జీవిత ఖైదు శిక్షను కోర్టు ఆదేశాల ప్రకారం కచ్చితంగా అమలు చేయాల్సిందేనని, ఇందులో రెమిషన్ ఉండరాదని పేర్కొన్నారు.

బైజూస్ కార్యాలయాల్లో ఈడీ సోదాలు


కీలక పత్రాలు, డిజిటల్ డేటా స్వాధీనం


న్యూఢిల్లీ: ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్(ఫెమా)ను ఉల్లంఘించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రముఖ ఎడ్‌టెక్ సంస్థ బైజూస్ కార్యాలయాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారులు శనివారం సోదాలు నిర్వహించారు. థింక్ అండ్ లెర్న్ ప్రైవేట్ లిమిటెడ్ ఆఫీసులో, బైజూస్ సంస్థ సీఈఓ రవీంద్రన్ బైజూకు సంబంధించిన భవనంలో సోదాలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. మొత్తం రెండు కార్యాలయాలు, ఒక నివాస భవనంలో సోదాలు జరిపామన్నారు. కొన్ని కీలక పత్రాలు, డిజిటల్ డేటాను స్వాధీనం చేసుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. విచారణకు హాజరు కావాలంటూ పలుమార్లు సమన్లు పంపించినా రవీంద్రన్ బైజు స్పందించలేదని ఈడీ ఆరోపించింది. థింక్ అండ్ లెర్న్ ప్రైవేట్ లిమిటెడ్ 2011 నుంచి 2023 మధ్య కాలంలో రూ.28 వేల కోట్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను (ఎఫ్‌డీఐ) పొందినట్లు పేర్కొంది. అలాగే ఈ కంపెనీ ఓవర్సీస్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో వివిధ విదేశీ అధికారులకు దాదాపు రూ.9,754 కోట్లను పంపినట్లు ఈడీ ఆరోపించింది. థింక్ అండ్ లెర్న్ సంస్థ 2020–21 నుంచి ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్లు తయారు చేయడం లేదని, ఖాతాల ఆడిటింగ్ కూడా నిర్వహించడం లేదని ఆరోపించింది. ఇదిలా ఉండగా, ఈడీ సోదాలపై బైజూస్ లీగల్ టీమ్ ప్రతినిధి స్పందించారు. తమ కంపెనీ పూర్తి పారదర్శకంగా పనిచేస్తోందని, అధికారులు అడిగిన సమాచారం అందించామని తెలియజేశారు. ఈ సోదాలు సాధారణంగా జరిగిన వేనని పేర్కొన్నారు.

ఒక్కలిగల కంచుకోటలో పాగా ఎవరిదో...!

పాత మైసూరుపై పార్టీలన్నింటి కన్ను
- ఒక్కలిగల ఓట్ల కోసం తీవ్ర యత్నాలు
- జేడీ(ఎస్)కే జై కొడుతూ వస్తున్న ప్రాంతం

పాత మైసూరు. కర్ణాటకలో అధికార పీఠానికి రాచమార్గంగా భావించే ప్రాంతం. మెజారిటీ కావాలంటే ఇక్కడ అత్యధిక స్థానాలు గెలుపొందాల్సిందేనని పార్టీలన్నింటికీ బాగా తెలుసు. ఈ ప్రాంతంలో ఒక్కలిగ సామాజిక వర్గం ప్రభావం అధికం. వారిని ప్రసన్నం చేసుకోగలిగే పార్టీదే పాత మైసూరు. అందుకోసమే పార్టీలన్నీ వారిని ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డాయి...





సాక్షి బెంగళూరు: కర్ణాటక జనాభాలో ఒక్కలిగ సామాజికవర్గం 15 శాతం ఉంటుందని అంచనా. లింగాయత్ (17 శాతం)ల తర్వాత రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న సామాజికవర్గం వీరే. ఉత్తర కర్ణాటక లింగాయత్ బెల్ట్ కాగా పాత మైసూరు ఒక్కలిగల కంచుకోట. ప్రతి ఎన్నికల్లోనూ ప్రభుత్వ ఏర్పాటులో ఈ వర్గం కీలక పాత్ర పోషిస్తోంది. వీరు కొన్ని దశాబ్దాలుగా ఒక్కలిగలు జేడీ(ఎస్)నే ఆదరిస్తూ వస్తున్నారు. ఈసారి వారిని తమవైపు తిప్పుకునేందుకు కాంగ్రెస్, **బీజేపీలు** తీవ్రంగా శ్రమిస్తున్నాయి.

ఏడుగురు సీఎంలను ఇచ్చిన ప్రాంతం

- రాష్ట్రంలో మొత్తం 224 అసెంబ్లీ స్థానాల్లో పాత మైసూరు ప్రాంతంలో 51 సీట్లున్నాయి. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో జేడీ(ఎస్) పార్టీ 24 స్థానాల్లో, కాంగ్రెస్ 16 స్థానాల్లో, బీజేపీ 9 చోట్ల గెలిచాయి.
- కావేరి వివాదం, రైతు ఆత్మహత్యల వంటి సమస్యలు ఈ ప్రాంతాన్ని పట్టి పీడిస్తున్నాయి.
- మేజిక్ నంబర్ సాధించడంలో ఈ ప్రాంతం కీలకం.
- గతంలో ముఖ్యమంత్రులుగా చేసిన 17 మందిలో ఏకంగా ఏడుగురు ఒక్కలిగ సామాజిక వర్గానికి చెందిన వారే! ఈ సామాజికవర్గానికి చెందిన హెచ్.డి.దేవెగౌడ ప్రధాని పదవి దాకా ఎదిగారు.
- ఈ ప్రాంతంలో ప్రస్తుతానికి జేడీ(ఎస్) చాలా బలంగా ఉంది.
- మండ్య, హసన్, రామనగర, మైసూరు, చామరాజనగర, కోలార్, తుమకూరు, కొడగు జిల్లాల్లో ఒక్కలిగలు అధికంగా ఉంటారు.
- ఒక్కలిగల ఓట్లను ఒడిసిపట్టేందుకు అధికార బీజేపీ తాజాగా వారి రిజర్వేషన్లను **4 శాతం** నుంచి 6 శాతానికి పెంచింది.
- **ఇక కాంగ్రెస్** ఒక్కలిగలకు ఎక్కువగా టికెట్లిచ్చి **అదృష్టా**న్ని పరీక్షించుకుంటోంది.
- **జేడీ**(ఎస్) మాత్రం తన సంప్రదాయ ఓటుబ్యాంకు **మళ్లీ** చెక్కుచెదరబోదని ధీమాగా ఉంది.

కాంగ్రెస్.. గత వైభవమే

పాత మైసూరు ప్రాంతంలో కాంగ్రెస్ ఒకప్పుడు తిరుగులేని పార్టీ. దేవెగౌడ రూపంలో బలమైన ఒక్కలిగ నేత రాకతో ఇక్కడ దాని ప్రభ మసకబారింది. ఈ ప్రాంతా**నికే** చెందిన ముఖ్య ఒక్కలిగ నేత పీసీసీ **చీఫ్** డి.కె.శివకుమార్‌పైనే ఈసారి కాం**గ్రెస్ ఆశ**లన్నీ పెట్టుకుంది.

ఇంటిపోరు జేడీ(ఎస్)ను ముంచేనా...?

దేవెగౌడ కుటుంబంలో వారసత్వ రగడ మొదలైంది. ఆయన కుమారుల్లో జేడీ(ఎస్) నేత హెచ్.డి.కుమారస్వామి రామనగర, మైసూరు, మండ్య జిల్లాల్లో గట్టి నాయకుడు కాగా సోదరుడు హెచ్.డి.రేవణ్ణ హాసన్ జిల్లాలో తిరుగులేని నేత. కొద్ది నెలలుగా వీరి మధ్య విభేదాలు పొడచూపాయి. హాసన్ టికెట్ విషయంలో ఇవి రచ్చకెక్కాయి. అక్కడ రేవణ్ణ భార్య భవానీని కాదని అతి సామాన్య కార్యకర్తకు కుమారస్వామి టికెటిచ్చారు. ఈ గొడవ కొంప ముంచుతుందేమోనని జేడీ(ఎస్) వర్గాల్లో ఆందోళన నెలకొంది.

బీజేపీ...

ఇక బీజేపీది భిన్నమైన పరిస్థితి! పాత మైసూరులో పార్టీకి ఒక్కరంటే ఒక్కరు కూడా **బ**లమైన ఒక్కలిగ నాయకుడు లేడు. దాంతో **ప్ర**తి ఎన్నికల్లోనూ కాంగ్రెస్, జేడీ(ఎస్)ల తర్వాతి **స్థా**నానికే పరిమితమవుతూ వస్తోంది. అయితే 2018 **ఎన్నిక**ల్లో కాస్త పుంజుకున్న నేపథ్యంలో ఈసారీ భారీ**గానే ఆశ**లు పెట్టుకుంది. గత తప్పిదాలను సరిదిద్దుకుం**టూ బలమైన** స్థానిక నేతలను చేర్చుకుని టికెట్లిచ్చింది.

అన్సారీ సోదరులకు జైలు శిక్ష

బీఎస్పీ నేత అఫ్జల్ అన్సారీపై ఎంపీగా అనర్హత వేటు పడే చాన్స్



ఘజియాబాద్(యూపీ): గ్యాంగ్‌స్టర్ చట్టం కింద 2007లో నమోదైన కేసులో ఉత్తరప్రదేశ్‌లోని ఎంపీ/ఎమ్మెల్యే కోర్టు రాజకీయనేతగా ఎదిగిన గ్యాంగ్‌స్టర్ ముఖ్తార్ అన్సారీ, ఆయన సోదరుడు బీఎస్పీ ఎంపీ అఫ్జల్ అన్సారీలను దోషిగా తేలుస్తూ వారికి జైలు శిక్ష విధించింది. ముఖ్తార్‌కు పదేళ్ల జైలు శిక్ష, రూ.5 లక్షల జరిమానా, అఫ్జల్‌కు నాలుగేళ్ల జైలు శిక్ష, రూ.1 లక్ష జరిమానా విధిస్తూ అదనపు సెషన్స్ న్యాయమూర్తి దుర్గేశ్ తీర్పు చెప్పారని అదనపు జిల్లా ప్రభుత్వ న్యాయవాది(నేర) నీరజ్ శ్రీవాస్తవ చెప్పారు. ఘజియాబాద్ బహుజన్ సమాజ్ పార్టీ ఎంపీ అయిన అఫ్జల్‌ను కేసు విచారణ సందర్భంగా కోర్టులో హాజరుపర్చగా ముఖ్తార్‌ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరుపరిచారు. తీర్పు తర్వాత అఫ్జల్‌ను పోలీసులు జైలుకు తరలించారు. ప్రజాప్రతినిధుల చట్టం ప్రకారం ఏదైనా కేసులో దోషిగా తేలి ఎంపీకి రెండేళ్లు, అంతకంటే ఎక్కువ కాలం శిక్ష పడితే ఆ సభ్యుడిని ఎంపీగా అనర్హుడిగా ప్రకటిస్తారు. అఫ్జల్‌కు ఏకంగా నాలుగేళ్ల శిక్ష పడటంతో ఆయన అనర్హత దాదాపు ఖాయమైంది. ప్రజా ప్రతినిధుల చట్టం ప్రకారం దోషులుగా తేలడంతో రాహుల్ గాంధీ(వయనాడ్ స్థానం), ఆజం ఖాన్(రామ్‌పూర్), అతని కుమారుడు అబ్దుల్లా ఆజం(సుఆర్), బీజేపీ నేత విక్రమ్ సైనీ(ఖతౌలీ–ముజఫర్‌నగర్)లు ఇప్పటికే తమ పదవులకు అనర్హులైన విషయం విదితమే. 1997లో వారణాసికి చెందిన వ్యాపారి నంద్‌కిషోర్ అపహరణ, హత్య, 2005లో నాటి ఘాజీపూర్ ఎమ్మెల్యే కృష్ణానంద్ రాయ్‌ను హత్యచేశారనే ఆరోపణలపై అన్సారీ సోదరులపై 2007 నవంబర్ 22న యూపీలోని కొత్వాలీ పోలీస్‌స్టేషన్‌లో యూపీ గ్యాంగ్‌స్టర్స్ చట్టం కింద కేసు నమోదైంది. ఈ కేసులో వీరిని గత సెప్టెంబర్‌లో దోషులుగా తేల్చి తీర్పు రిజర్వ్‌చేసి శనివారం వెలువర్చింది. మవూ సదర్ అసెంబ్లీ స్థానం నుంచి అఫ్జల్ గతంలో ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు.

శతఘ్ని దళంలోకీ మహిళల అడుగు

- మొదటి బ్యాచ్‌లో అయిదుగురిని తీసుకున్న ఆర్మీ
- ముగ్గురికి ఎల్‌ఏసీలో, ఇద్దరికి పాక్ సరిహద్దుల వెంట బాధ్యతలు



న్యూఢిల్లీ: భారత సైన్యం మరో చారిత్రక నిర్ణయం తీసుకుంది. మొట్టమొదటి సారిగా ఆర్టిలరీ రెజిమెంట్‌లోకి అయిదుగురు మహిళా అధికారులను ఎంపిక చేసింది. వీరిలో ముగ్గురికి చైనాతో సరిహద్దుల్లో నియంత్రణ రేఖ(ఎల్‌ఏసీ) వెంబడి, ఇద్దరికి పాక్ సరిహద్దుల్లోని కీలకమైన ప్రాంతాల్లో బాధ్యతలు అప్పగించింది. చెన్నైలోని ఆఫీసర్స్ ట్రెయినింగ్ అకాడమీ(ఓటీఏ)లో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న లెఫ్టినెంట్ మెహక్ సైనీ, లెఫ్టినెంట్ సాక్షి దుబే, లెఫ్టినెంట్ అదితి యాదవ్, లెఫ్టినెంట్ పయిస్ ముద్గిల్, లెఫ్టినెంట్ ఆకాంక్షలను ప్రతిష్టాత్మక ఆర్మీ ఆర్టిలరీ విభాగంలోకి ఎంపిక చేసినట్లు శనివారం సైనిక వర్గాలు వెల్లడించాయి. ప్రధాన పోరాట విభాగమైన రెజిమెంట్ ఆఫ్ ఆర్టిలరీలో 280 యూనిట్లుంటాయి. ఇందులో బోఫోర్స్ హొవిట్జర్లు, ధనుష్, ఎం–777 హొవిట్జర్లు, కె–9 వజ్ర వంటి శతఘ్ని ఆయుధ వ్యవస్థల నిర్వహణలో పనిచేయాల్సి ఉంటుంది. ఆర్టిలరీలోని అన్ని విభాగాల్లోనూ కొత్త మహిళా అధికారులకు బాధ్యతలు అప్పగిస్తామని, వీరు అత్యంత క్లిష్టతరమైన పరిస్థితుల్లో వివిధ వ్యవస్థల నిర్వహణకు అవసరమైన శిక్షణను పొందుతారని ఆర్మీ వర్గాలు వెల్లడించాయి. ఈ అయిదుగురితోపాటు ఓటీఏలో శిక్షణ పూర్తి చేసుకున్న మరో 19 మంది పురుష అధికారులను తాజాగా వేర్వేరు ప్రాంతాల్లోని ఆర్టిలరీ విభాగాల్లోకి తీసుకున్నట్లు వివరించాయి. మొదటిసారిగా ఆర్మీ 2019లో మహిళలను మిలటరీ పోలీస్ విభాగంలోకి రిక్రూట్ చేసుకుంది. ఈ ఏడాది జనవరిలో ఆర్మీ కార్ప్స్ ఇంజనీర్స్ విభాగానికి చెందిన కెప్టెన్ శివ చౌహాన్‌కు మొట్టమొదటిసారిగా ప్రపంచంలోని ఎత్తైన యుద్ధక్షేత్రంగా భావించే సియాచిన్ గ్లేసియర్‌లో ఫ్రంట్‌లైన్ బాధ్యతలు అప్పగించారు.

కేజ్రీవాల్ నివాసానికి మరమ్మతులపై నివేదిక కోరిన ఎల్జీ

న్యూఢిల్లీ: ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ అధికార నివాసానికి రూ.49 కోట్లతో చేయించిన మరమ్మతుల్లో అవకతవకలు జరిగాయంటూ వచ్చిన వార్తలపై ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా స్పందించారు. దీనిపై సవివర నివేదిక ఇవ్వాలని, మరమ్మతులకు సంబంధించిన అన్ని రికార్డులను 15 రోజుల్లోగా తన ముందుంచాలని శనివారం చీఫ్ సెక్రటరీని ఆదేశించారు. 2020–22 సంవత్సరాల్లో అధికార నివాసంలో అదనపు పనులు, మరమ్మతుల కోసం కేటాయింపులు రూ43.70 కోట్లు కాగా, రూ.44.78 కోట్లు వెచ్చించినట్లు రికార్డులు చెబుతున్నాయి. సమస్యల నుంచి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే అవకతవకలు జరిగాయంటూ బీజేపీ ఆరోపణలు చేస్తోందని ఆప్ అంటోంది.

'నేతన్న నేస్తం'.. చేనేతకు ఊతం

▶ మొదటి పేజీ తరువాయి

ఆర్థిక సాయం అందిందని, ప్రభుత్వ ఆర్థిక సాయం తమ బతుకులను మారుస్తోందని లబ్ధిదారులు సంతోషంతో చెబుతున్నారు.

'చేనేత'కు పూర్వవైభవం తెచ్చిన ప్రధాన చర్యలివే..

- సొంత మగ్గం కలిగిన ప్రతి చేనేత కుటుంబానికి వైఎస్సార్ నేతన్న నేస్తం ద్వారా ఏడాదికి రూ.24వేలు చొప్పున ప్రభుత్వం అందిస్తోంది. గతేడాది ఆగస్టు 25న రాష్ట్రవ్యాప్తంగా 80,546 మంది నేతన్నలకు, నాలుగో విడతగా రూ.193.31 కోట్లను సీఎం జగన్ బటన్ నొక్కి వారి ఖాతాలకే నేరుగా నగదు జమచేశారు.
- నాలుగు విడతల్లో రూ.776.13 కోట్లు జమచేసింది.
- ఇప్పటివరకు నాలుగు విడతల్లో కలిపి ఒక్కో లబ్ధిదారుడికి రూ.96వేల ఆర్థిక సాయం అందించగా మొత్తం ఐదేళ్లలో ఒక్కొక్కరికి రూ.1.20 లక్షలు అందించేలా ప్రభుత్వం నేతన్న నేస్తంను అమలుచేస్తోంది.
- కోవిడ్ కష్టకాలంలోను 82వేల చేనేత కుటుంబాలకు ప్రభుత్వం రూ.వెయ్యి చొప్పున జమచేయడంతోపాటు బియ్యం, కందిపప్పు, నూనె వంటి నిత్యావసర సరుకులు అందించి ఆదుకుంది.
- అర్హులైన 94,224 మంది చేనేత కార్మికులకు రూ.2,750 చొప్పున పెన్షన్ అందిస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో దాదాపు రూ.26కోట్లు పెన్షన్ మొత్తాన్ని చేనేతలకు అందించడం గమనార్హం.
- గత టీడీపీ ప్రభుత్వం బకాయిపడ్డ రూ.103 కోట్లతో కలిపి మొత్తం రూ.393.3 కోట్లను ఆప్కోకు ప్రస్తుత ప్రభుత్వం చెల్లించి చేనేత ఉత్పత్తుల కొనుగోలు, అమ్మకాలకు ఊపిరిపోసింది.
- చేనేత కుటుంబాలకు మరింత ఆదాయం పెంచేలా ఆప్కో షోరూమ్‌ల ద్వారా చేనేత ఉత్పత్తుల విక్రయాలను పెంచారు.
- అంతేకాదు.. ఈ–కామర్స్ దిగ్గజాలైన అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మింత్ర, గోకూప్, లూమ్‌ఫోక్స్ తదితర సంస్థలతో ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుని చేనేత ఉత్పత్తుల ఆన్‌లైన్ విక్రయాలను పెద్దఎత్తున ప్రోత్సహిస్తోంది.

సొంతంగా మరో మగ్గం కొన్నాం



గత నాలుగేళ్లుగా ఏటా రూ.24వేలు చొప్పున మొత్తం రూ.96వేలు రావడంతో మరో మగ్గాన్ని సమకూర్చుకున్నాం. 'నేతన్న నేస్తం' ఆదుకోకముందు కూలికి నేత నేసిన మేం ఇప్పుడు సొంతంగా వస్త్రాలను నేస్తున్నాం. గతంలో వ్యాపారులు అప్పగించిన పనికి ఒక చీరకు సగటున రూ.400 వస్తే ఇప్పుడు సొంతంగా నేయడంతో రూ.600–రూ.700 వరకు గిట్టుబాటు అవుతోంది. సీఎం వైఎస్ జగన్ పుణ్యమాని మాకు ఆదాయం పెరిగింది. దీనికితోడు నాకు వైఎస్సార్ ఆసరా ద్వారా ఏడాదికి రూ.18,750, నా భర్తకు చేనేత పింఛన్ నెలకు రూ.2,750 వస్తోంది.

– బొడ్డు సత్యవతి, మంగళగిరి, గుంటూరు జిల్లా



కృష్ణాజిల్లా కేంద్రమైన మచిలీపట్నానికి పక్కనే ఉన్న పెడన పట్టణంలోని బ్రహ్మపురం ప్రాంతానికి వెళ్లగానే.. ఇళ్ల నుంచి లయబద్ధంగా టకా.. టకా.. టకామనే చప్పుడు విన్పించింది. ఏమిటా అని ఒక ఇంట్లోకి వెళ్తే నేలకు సమాంతరంగా ఉన్న మగ్గం ముందు గుంతలో కూర్చొని వార్త తారకేశ్వరరావు నేత పనిలో నిమగ్నమయ్యాడు. అతన్ని పలకరిస్తే.. మగ్గం చప్పుడు ఆగకుండా చేసి తమ కుటుంబ గుండెచప్పుడును 'వైఎస్సార్ నేతన్న నేస్తం' నిలిపిందని చెప్పారు. తారకేశ్వరరావు మూడు తరాలుగా చేనేతనే వృత్తిగా చేసుకుని జీవిస్తున్నారు. రాను రాను చేనేత వృత్తితో మనుగడ కష్టమని వదిలేద్దామనుకునే తరుణంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న 'వైఎస్సార్ నేతన్న నేస్తం'తో మగ్గం చప్పుడుకు ఊపిరొచ్చింది. ఏడాదికి రూ.24 వేలు చొప్పున ఇప్పటికి నాలుగు విడతల్లో మొత్తం రూ.96వేలు అందుకున్న తారకేశ్వరరావు కొత్త జాకార్డు మిషన్, చైస్‌డాబీ వంటి పరికరాలతో తన మగ్గాన్ని ఆధునీకరించుకున్నాడు. కోవిడ్ సమయంలో ఉపాధి కోల్పోయి ఇంట్లోనే భయం భయంగా గడిపిన సమయంలోను ప్రభుత్వం ఇచ్చిన నేతన్న నేస్తం తమ జీవితాలను నిలబెట్టిందని చెబుతున్నాడు. అంతేకాదు.. 8వ తరగతి చదువుతున్న తన బిడ్డ హేమ మల్లికకు రెండేళ్లుగా అమ్మఒడి సాయం అందించడంతోపాటు విద్యాకానుకలో బ్యాగ్, షూ, యూనిఫాం, బుక్స్ వంటి పది రకాల విద్యా సామగ్రి ప్రభుత్వం అందించిందని తెలిపాడు. ఇలా.. తారకేశ్వరరావు మాత్రమే కాదు.. కలంకారి చేనేత వస్త్రాల తయారీకి కేంద్రంగా భాసిల్లే పెడనలోనే 4,478 మంది చేనేత కుటుంబాలకు వైఎస్సార్ నేతన్న నేస్తం అందించడం విశేషం. ఒక్క పెడనలోనే నాలుగు విడతల్లో మొత్తం రూ.40,86,24,000 ఆర్థిక సాయం అందించడం గమనార్హం.



గుంటూరు జిల్లా మంగళగిరిలో ఉంటున్న బూదాటి భారతిది కూడా చేనేతపైనే ఆధారపడి జీవించే కుటుంబమే. సొంత మగ్గాన్ని సమకూర్చుకోవడంతో ప్రభుత్వం గతేడాది వైఎస్సార్ నేతన్న నేస్తం అందించింది. ముడి సరుకులు కొనుగోలుకు కూడా డబ్బుల్లేని పరిస్థితి. అప్పులపాలు కాకుండా తమ కుటుంబాన్ని సీఎం జగన్ 'నేస్తం'లా ఆదుకున్నారని ఆమె చెబుతోంది. ప్రభుత్వం అందించిన రూ.24వేలతో ముడిసరుకులు సమకూర్చుకుంది. గతంలో కూలికి నేత పనిచేసిన ఆ కుటుంబం ఇప్పుడు సొంతంగా నేత నేసిన వస్త్రాలను విక్రయించి ఆదాయం పొందుతోంది. దీంతో గతం కంటే తమ పరిస్థితి బాగుందని భారతి గర్వంగా చెబుతోంది. ఈ ఏడాది టెన్త్ పరీక్షలు రాసిన తమ కుమారుడు దుర్గాలక్ష్మణ్‌కు మూడేళ్లుగా అమ్మఒడి, విద్యాకానుక అందాయి.

పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టాలి

చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి
- కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలి
- జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్

అనకాపల్లి టౌన్: పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనకాపల్లిలో శనివారం 'హలో బీసీ... చలో అనకాపల్లి' పేరుతో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య విలేకరులతో మాట్లాడుతూ బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలోని బీసీల అభివృద్ధికి ప్రధాని మోదీ కృషి చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, ఢిల్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా 75 కోట్ల మంది బీసీలు ఉన్నారన్నారు. గత 45 సంవత్సరాలుగా ఏ రాజకీయపార్టీ తమకు ఉన్నత స్థానాన్ని కల్పించలేదని చెప్పారు. కానీ, తనకు వైఎస్సార్‌సీపీలో సభ్యత్వం లేకపోయినప్పటికీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజ్యసభకు పంపించారని తెలిపారు. దేశంలో ఎక్కడాలేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే 32 లక్షల గృహాలను బడుగు, బలహీనవర్గాలకు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందని ప్రశంసించారు.

జూలైలో 50వ వసంతంలోకి బీసీ సంఘం

జాతీయ బీసీ సంఘాన్ని ఏర్పాటు చేసి జూలై నెలకు 50 ఏళ్లు అవుతుందని ఆర్.కృష్ణయ్య చెప్పారు. అప్పట్లో బీసీలకు తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్టలు ఉండేవి కాదని, చదువు కూడా లేక చాలా వెనుకబాటుతనంలో ఉండేవారని గుర్తుచేశారు. బీసీ సంక్షేమ సంఘాన్ని స్థాపించిన అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిధిలో పెద్ద ఎత్తున పోరాటాలు సాగించి ఆరు వేలకు పైగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతిగృహాలను స్థాపించేలా చేశామన్నారు. 1,500 గురుకుల పాఠశాలలు సాధించిన ఘనత బీసీ సంఘానికే దక్కుతుందన్నారు. బీసీ సంఘాన్ని గుర్తించినది మాజీ ముఖ్యమంత్రులు ఎన్టీఆర్, వైఎస్ రాజశేఖరరెడ్డి, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అని తెలిపారు.

రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కమిటీల నియామకం

బీసీ సంక్షేమ సంఘ విద్యార్థి విభాగం రాష్ట్ర కన్వీనర్ కశిరెడ్డి మురళీకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షుడిగా కాండ్రేగుల చందు, యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కశిరెడ్డి నరసింగరావు, ప్రధాన కార్యదర్శిగా తుమ్మపాల గణేష్, కార్యదర్శిగా లాలం బాలమురళీకృష్ణ, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గుడివాడ పూర్ణపృథ్వీ, కార్యదర్శిగా దుంగా నవీన్‌ను ఎంపిక చేశారు.

పాలసీ ప్రకారమే సోలార్ బిల్లింగ్

▶ మొదటి పేజీ తరువాయి

ఏపీఈఆర్‌సీ నిర్ణయించిన పూల్డ్ కాస్ట్ ధర ప్రకారం రూ.4.60 డిస్కంలు చెల్లిస్తుంటాయి. ఎస్ఆర్‌టీ పాలసీలో చెప్పిన నెట్ మీటరింగ్ ప్రకారం మాత్రమే బిల్లింగ్ జరుగుతుంది. కానీ యూనిట్‌కు డిస్కం రూ.10 లెక్క కడుతుందని 'సౌర ఇళ్లకు వాత' శీర్షికతో ఈనాడు శనివారం మరో అబద్ధాల కథ అల్లింది. నిజానికి టారిఫ్ ఆర్డర్ 2022–23, 2023–24 ప్రకారం..గరిష్ఠ యూనిట్ ధర రూ.9.75గా ఉంది. ఈ ధర కూడా నెలకు 400 యూనిట్లు పైన వాడిన వారికి మాత్రమే. వాస్తవానికి మార్కెట్లో సోలార్ పవర్ తక్కువ ధరకు దొరుకుతున్నప్పటికీ, పాలసీని తూచా తప్పకుండా అమలు చేస్తున్నారు. ఇటీవల వ్యవసాయానికి 9 గంటల విద్యుత్ సరఫరాను పగటి పూట అందించడం కోసం సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకీ)తో రాష్ట్ర ప్రభుత్వం, డిస్కంలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. దాని ప్రకారం 7 వేల మెగావాట్లు యూనిట్ కేవలం రూ.2.49కే లభిస్తుంది. దీనితో పోల్చుకున్నా పాలసీ మేరకు రూఫ్ టాప్ సోలార్ ఉత్పత్తిదారులకు రూ.2.11 పైసలు ఎక్కువే ఇస్తున్నారు.

నిబంధనలు బేఖాతరు చేయడంతోనే

రాష్ట్రంలో వినియోగదారులకు విద్యుత్‌ను విక్రయించేందుకు ఆంధ్రప్రదేశ్ తూర్పు, మధ్య, దక్షిణ ప్రాంత పంపిణీ సంస్థ (డిస్కం)లకు మాత్రమే ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్‌సీ) నుంచి అనుమతి ఉంది. కానీ ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు వ్యాపారులు ప్రైవేటు డిస్కంలను నడుపుతున్న వైనం వెలుగులోకి వచ్చింది. తమ ప్రమేయం లేకుండా వినియోగదారులకు కరెంటు అమ్మి, బిల్లులు వసూలు చేస్తున్నట్లు డిస్కంలు గుర్తించాయి. దీంతో పలు వ్యాపార సంస్థలకు తాజాగా నోటీసులు కూడా జారీ చేశాయి. వాణిజ్య భవనాలు, అపార్ట్‌మెంట్లు, ఫ్యాక్టరీలపై స్థలాలను వాటి యజమానుల నుంచి అద్దెకు తీసుకుని వారికే విద్యుత్‌ను విక్రయిస్తున్నారు. దీనిని గుర్తించిన డిస్కంలు పాలసీలోని నిబంధనలను పక్కాగా అమలు చేయాలని నిర్ణయించాయి. దాని ప్రకారం.. రూఫ్ టాప్ నుంచి గ్రిడ్‌కు ఇచ్చిన విద్యుత్‌కు, వినియోగదారుడు వాడుకున్న విద్యుత్‌కు వేర్వేరుగా యూనిట్లు లెక్కిస్తున్నారు. దీనివల్ల అనుమతులు లేకుండా విద్యుత్‌ను విక్రయిస్తున్న వ్యాపారులకు గట్టి షాక్ తగిలింది. వినియోగదారులకు ఇన్నాళ్లు ఇచ్చిన ధరకు వారు విద్యుత్‌ను ఇవ్వలేని పరిస్థితి వచ్చింది. స్థలాలిచ్చిన వినియోగదారులకు పాలసీ ప్రకారం బిల్లులు రావడంతో వారు వ్యాపారులను నిలదీసే పరిస్థితి వచ్చింది. దీనివల్ల అక్రమ విద్యుత్ అమ్మకాలకు అడ్డుకట్ట పడుతుందని డిస్కంల అధికారులు చెబుతున్నారు.

భారం కాకూడదనే

సౌర ఇళ్లకు వాత' శీర్షికతో ఓ దినపత్రికలో ప్రచురితమైన వార్త అవాస్తవం. సోలార్ విద్యుత్ విధానంపై సమీక్ష చేసి ఆ విధానంలోని తేడాలను గమనించి ఎస్ఆర్‌టీ 2018 పాలసీని ఈ ఏడాది జనవరి బిల్లింగ్ నుంచి అమలు చేస్తున్నాం. సోలార్ విద్యుత్ వినియోగదారుడు ఎగుమతి చేసిన యూనిట్లకు ఏపీఈఆర్‌సీ నిర్ణయించిన ధర ప్రకారం రూ.4.60 పైసలు చెల్లిస్తున్నాం. రూ. 4 చెల్లిస్తున్నారనడం పూర్తిగా తప్పు. నెట్ మీటరింగ్ ప్రకారం మాత్రమే బిల్లింగ్ చేస్తున్నాం. ఏపీసీపీడీసీఎల్ యూనిట్‌కు రూ.10 లెక్క కడుతోందన్న మాట సత్యదూరం. సోలార్ నెట్ మీటరింగ్ పాలసీపై ఎలాంటి అపోహలకు ఆస్కారం లేదు. ఇతర వినియోగదారులపై భారం పడకుండా ఉండటం కోసం మాత్రమే పాలసీని ఖచ్చితంగా అమలు చేస్తూ బిల్లింగ్ విధానాన్ని మార్చాం. కొందరు సోలార్ పలకలు అమ్ముకునే వ్యాపారులు చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. వారిపైన విచారణ జరుపుతున్నాం. ఇప్పటికే కొందరికి నోటీసులు జారీ చేశాం. విచారణ పూర్తయిన వెంటనే వారిపైన చర్యలు తీసుకుంటాం. వినియోగదారులు కూడా వ్యాపారుల మాటలు నమ్మి మోసపోతున్నారు. దీనికి సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా ప్రజలు సమీపంలోని విద్యుత్ కార్యాలయం, డిస్కం కార్పొరేట్ కార్యాలయంలో సంప్రదించవచ్చు.

– జె.పద్మ జనార్దనరెడ్డి, సీఎండీ, ఏపీసీపీడీసీఎల్

బిర్యానీ బిందాస్!

▶ మొదటి పేజీ తరువాయి

ఈ కల్చర్ ఇప్పుడు గ్రామాలకూ పాకింది. స్విగ్గీ, జొమాటో తదితర ఆన్‌లైన్ సర్వీసుల ద్వారా కూడా కుండ, బకెట్, బిందె బిర్యానీలు ఆర్డర్ ఇస్తున్న వారి సంఖ్య పెరుగుతోంది.

కుండ బిర్యానీ క్రేజే వేరు

మట్టి కుండలో వండే బిర్యానీకి ఉండే క్రేజే వేరు. తొలినాళ్లలో కుండలోనే బిర్యానీ వండి విక్రయిస్తే.. ఇప్పుడు భారీ గిన్నెల్లో వండిన బిర్యానీని కుండల్లో నింపి విక్రయిస్తున్నారు. కోనసీమలోని రావులపాలెంలో కుండ బిర్యానీ ప్రాచుర్యం పొందింది. ఇప్పుడు విజయవాడ, విశాఖపట్నంతోపాటు రాష్ట్రంలోని ప్రముఖ పట్టణాలకు కుండ బిర్యానీ విక్రయాలు విస్తరించాయి. ఇప్పుడు ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు పంజాబ్, బిహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లోనూ కుండ బిర్యానీ చాలా ఫేమస్ అయిపోయింది. కాగా.. రెడ్, గ్రీన్, బ్లూ బకెట్ బిర్యానీల ట్రెండ్ కూడా రాష్ట్రంలో ఇప్పుడు నడుస్తోంది. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ తదితర నగరాల్లో వీటి విక్రయాలు పెరిగాయి. ఎంత మందికి బిర్యానీ కావాలో చెప్పి అందుకు తగిన ధర చెల్లిస్తే సరిపడా సైజు బకెట్‌లో బిర్యానీ పార్శిల్ ఇస్తున్నారు. కొన్ని రోజుల క్రితం విశాఖపట్నంలో స్టీల్ బిందె, స్టీల్ డబ్బా బిర్యానీలు రంగప్రవేశం చేయగా.. వాటికి మంచి డిమాండ్ ఏర్పడింది.



బిర్యానీ ఏటీఎం వచ్చేసింది

దేశంలో తొలిసారిగా తమిళనాడులోని కొలత్తూర్‌లో ఓ స్టార్టప్ కంపెనీ బిర్యానీ ఏటీఎం తెరిచింది. ఏటీఎం మెషిన్‌లో 32 అంగుళాలతో ఏర్పాటు చేసిన టచ్ స్క్రీన్‌పై వినియోగదారుడి పేరు, ఫోన్ నంబర్ నమోదు చేస్తే మెనూ వస్తుంది. కావాల్సిన బిర్యానీని ఎంపిక చేసి.. ధర మొత్తాన్ని క్రెడిట్ కార్డు లేదా యూపీఐ స్కాన్ ద్వారా చెల్లిస్తే.. మనం ఆర్డర్ ఇచ్చిన బిర్యానీ పార్శిల్ ఏటీఎం నుంచి అందుబాటులోకి వస్తుంది.

'పులిచింతల' చకచకా

వివిధ పనుల నిమిత్తం రూ.22.04 కోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం

- 16వ నంబర్ రేడియల్ గేట్ పునర్నిర్మాణానికి రూ.7.54 కోట్లు
- స్టాప్ లాగ్ గేట్ స్థానంలో కొత్త రేడియల్ గేట్ నిర్మాణం
- పిల్లర్ల పటిష్టతకు రూ.1.73 కోట్లు
- ఇతర పనులు, నిర్వహణకు మరో రూ.9.57 కోట్లు
- డ్యామ్‌పై నడక దారి క్రమబద్ధీకరణకు రూ.3.20 కోట్లు

సాక్షి, నరసరావుపేట/అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టు మరమ్మతు పనులు చకచకా సాగుతున్నాయి. ప్రాజెక్టు మరమ్మతులు, నిర్వహణ పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.22.04 కోట్లు వెచ్చిస్తోంది. వచ్చే వర్షాకాలం నాటికి అన్ని పనులు పూర్తి చేసి ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 45.77 టీఎంసీలు నిల్వ చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. పులిచింతలలో 2019–20లో 45.77 టీఎంసీలు, 2020–21లో 45.77 టీఎంసీలు, 2021–22లో 44.53 టీఎంసీలు, 2022–23లో 45.77 టీఎంసీలు నీటిని నిల్వ చేశారు. ప్రాజెక్టులో నీటిని నిల్వ చేయడం ప్రారంభించిన నాటినుంచి కేవలం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మాత్రమే పూర్తిస్థాయిలో నీటిని నిల్వ చేయడం విశేషం.


పులిచింతల ప్రాజెక్టు వద్ద చేపట్టిన నిర్మాణ పనులు

పులిచింతల ప్రాజెక్టుకు మొత్తం 24 రేడియల్ గేట్లు ఉన్నాయి. వీటి నిర్వహణకు తరచూ వివిధ చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. నాలుగేళ్లుగా గరిష్ట స్థాయిలో నీటిని నిల్వ చేస్తుండటం, వందలాది టీఎంసీల నీరు ప్రాజెక్టు నుంచి కిందకు వెళుతున్న నేపథ్యంలో కొన్ని మరమ్మతులు చేయాల్సి వస్తోంది. వీటన్నింటికి ప్రభుత్వం రూ.9.57 కోట్లు ఖర్చు చేస్తోంది. రేడియల్, స్లూయిజ్ గేట్లు, క్రేన్లకు గ్రీజు, పెయింట్, గడ్డర్ల పటిష్టం వంటి పనులు చేపడుతున్నారు. ముఖ్యంగా డ్యామ్ గేట్ల పిల్లర్ల పటిష్టానికి రూ.1.73 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ పనులు సైతం ముమ్మరంగా సాగుతున్నాయి.

మరమ్మతులు, నిర్వహణకు రూ.9.57 కోట్లు

డ్యామ్ రేడియల్ గేట్లకు చేరుకునే నడక దారి పునరుద్ధరణకు రూ.3.20 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ప్రాజెక్టు పునర్నిర్మాణ పనులు జరుగుతున్న సమయంలో ప్రాజెక్టు పైనుంచి వాహనాల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నారు. గతంలో ఈ మార్గం నుంచి పల్నాడు జిల్లా అచ్చంపేట మండలం మాదిపాడు నుంచి తెలంగాణ రాష్ట్రానికి రాకపోకలు కొనసాగేవి.

16వ గేట్ స్థానంలో రేడియల్ గేట్ నిర్మాణం

గత ప్రభుత్వాలు నిర్మాణం, నిర్వహణలో అలసత్వం వల్ల డ్యామ్ 16వ గేట్ 2021 ఆగస్టు 5న వరద ఉధృతికి కొట్టుకుపోయిన విషయం తెలిసిందే. వెంటనే స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం 16వ గేట్ స్థానంలో స్టాప్ లాగ్ గేట్‌ను యుద్ధప్రాతిపదికన అమర్చి నీటిని నింపి రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంది. తర్వాత 40 టీఎంసీలకు పైగా నీటితో ప్రాజెక్టు కళకళలాడింది. ఈ గేటు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం రూ.7.54 కోట్లు విడుదల చేసింది. ఈ నిధులతో రేడియల్ గేట్ ఏర్పాటు, దాన్ని అమర్చేందుకు అవసరమైన కాంక్రీటు దిమ్మెలు, క్రేన్స్ నిర్మాణాలు చేపడుతున్నారు.

మే చివరి నాటికి అన్ని పనులు పూర్తి

పులిచింతల ప్రాజెక్టు 16వ రేడియల్ గేట్ పునర్నిర్మాణ పనులు వేగవంతంగా సాగుతున్నాయి. గేట్ల అమరికకు అవసరమైన పనులు పూర్తయ్యాయి. ఇక గేట్లను ఆ స్థానంలో అమర్చి ఏర్పాటు పూర్తి చేయాల్సి ఉంది. అన్ని పనులు మే చివరి నాటికి పూర్తి చేస్తాం. రానున్న వర్షాకాలంలో ప్రాజెక్టులో నీటి నిల్వకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నాం
– రామకృష్ణ, ఎస్ఈ, పులిచింతల ప్రాజెక్టు

యూజీ, పీజీల్లో భారతీయ సనాతన విజ్ఞానం

▶ మొదటి పేజీ తరువాయి

ముందుకు తీసుకవెళ్లాలన్నదే ఈ ఐకేఎస్ కోర్సుల ప్రధానోద్దేశమని పేర్కొంది.

యూజీ, పీజీ కోర్సులు రెండింటిలోనూ..

విద్యార్థులు.. అండర్ గ్రాడ్యుయేషన్ (యూజీ), పోస్టు గ్రాడ్యుయేషన్ (పీజీ) కోర్సులు చేస్తూనే ఈ ఐకేఎస్ కోర్సులను అభ్యసించేందుకు వీలు కల్పించనున్నారు. ఇందుకనుగుణంగా కోర్సుల రూపకల్పన చేయనున్నట్లు యూజీసీ తెలిపింది. అంతేకాకుండా ఈ ఐకేఎస్ కోర్సులను నేర్చుకునే విద్యార్థులకు రెగ్యులర్ కోర్సుల క్రెడిట్లకు అదనంగా 5 శాతం మేర క్రెడిట్ పాయింట్లు కూడా ఇవ్వనున్నట్లు ప్రకటించింది.

- నాలుగేళ్ల యూజీ డిగ్రీ కోర్సుల్లో చేరిన విద్యార్థులంతా భారతీయ విజ్ఞాన విధాన కోర్సుల్లో చేరేలా ప్రోత్సహించాలని యూజీసీ అన్ని విశ్వవిద్యాలయాలకు, ఉన్నత విద్యాసంస్థలకు సూచించింది.
- డిగ్రీ మొదటి నాలుగు సెమిస్టర్ల సమయంలో ఎప్పుడైనా విద్యార్థులు ఈ కోర్సుల్లో చేరడానికి అవకాశముంటుంది.
- యూజీ కోర్సుల కరిక్యులమ్‌ను అనుసరిస్తూనే ఐకేఎస్‌పై పునాది కోర్సును విద్యార్థులందరూ అభ్యసించాల్సి ఉంటుంది.
- విద్యార్థులంతా ఐకేఎస్ కోర్సులు అభ్యసించడానికి, క్రెడిట్‌ల సంఖ్యను పెంచుకోవడానికి వీలుగా అవసరమైన అన్ని ఐకేఎస్ కోర్సులను విద్యాసంస్థలు అందుబాటులో ఉంచాలని యూజీసీ సూచించింది.
- ఐకేఎస్ పరిధిలోకి వచ్చే సబ్జెక్టుల్లో ఏదైనా ఒకదానిలో ఇంటర్న్‌షిప్/అప్రెంటీస్‌షిప్‌ని చేసుకొనే అవకాశం కూడా విద్యార్థులకు ఉంటుంది.
- విద్యార్థులు ఈ ఐకేఎస్ కోర్సులకు సంబంధించి డిగ్రీలో 7 లేదా 8వ సెమిస్టర్‌లో సంబంధిత అంశాల్లో ప్రాజెక్టు వర్క్ కూడా చేయొచ్చు.
- యూజీ వైద్య విద్యార్థులకు వారి కోర్సు మొదటి సంవత్సరంలో భారతీయ సనాతన వైద్య వ్యవస్థలపై క్రెడిట్ కోర్సు అందుబాటులో ఉంటుంది. ఆయుర్వేదం, యోగా, ప్రకృతివైద్యం, యునాని, సిద్ధ, హోమియోపతిపై ప్రాథమిక అవగాహన కోసం ఇవి ఉంటాయి.
- వైద్య విద్యార్థులు రెండో సంవత్సరంలో భారతీయ వైద్య వ్యవస్థ సిద్ధాంతానికి సంబంధించిన అంశాల్లో రెండు సెమిస్టర్ క్రెడిట్ కోర్సులను కూడా అభ్యసించేందుకు వీలుంది.
- ఇతిహాసాలు, పురాణాలు, వేదాలు, ధర్మశాస్త్రం, ఛందస్సు, వేద గణితం తదితర అంశాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించేలా ఐకేఎస్ కోర్సులను అందుబాటులో ఉంచుతారు.
- వేదాంగాలు, భారతీయ భాషా శాస్త్రాలు, భారతీయ గణిత శాస్త్రం, జ్యోతిష్యం, ఇండియన్ హెల్త్ సైన్సెస్, సంస్కృతం, ఇతర భారతీయ భాషల్లోని క్లాసికల్ లిటరేచర్, భారతీయ విద్యావిధానం, భారతీయ నిర్మాణాలు, టౌన్‌ప్లానింగ్, భారతీయ కళలు, భారతీయ వ్యవసాయం, ఇండియన్ టెక్స్‌టైల్స్, ఇండియన్ మెటలర్జీ, ఇండియన్ పాలిటీ, ఎకానమీ, వేదాల్లో గణితం, పాణిని అష్టాధ్యాయి, ఛందశ్శాస్త్రం, ప్లేస్ ఆఫ్ వ్యాల్యూ సిస్టమ్, ఆర్యభట్ట పరిశోధనలు తదితర అంశాల్లో ఐకేఎస్ కోర్సులను అందుబాటులోకి తేనున్నారు.

కొత్త కాలేజీలు, కోర్సులపై
మారటోరియం ఎత్తివేత

2023–24 మార్గదర్శకాలను విడుదల చేసిన ఏఐసీటీఈ

- కొత్తగా అందుబాటులోకి మరిన్ని ఇంజనీరింగ్ కాలేజీలు, సీట్లు
- బీఈ, బీటెక్‌లలో గరిష్ట సీట్ల సంఖ్య 300 నుంచి 360కి పెంపు
- విద్యార్థుల నమోదు శాతంతో సంబంధం లేకుండా నూతన కోర్సులకు అనుమతి
- మరింత పెరగనున్న విదేశీ విద్యా సంస్థల సహకారం
- బీటెక్‌లో ఇకపై మైనర్ డిగ్రీలకు అనుమతి

సాక్షి, అమరావతి: దేశంలో ప్రొఫెషనల్ కోర్సులకు సంబంధించి కొత్త కాలేజీలు, కోర్సులపై ఉన్న మారటోరియాన్ని అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) ఎత్తివేసింది. ఇంజనీరింగ్ సహా ప్రొఫెషనల్ కోర్సులను బోధించే కాలేజీలకు అనుమ తులు జారీ చేయాలని నిర్ణయించింది. ఈమేరకు 2023 – 24 మార్గదర్శకాలను విడుదల చేసింది. దీంతో కొత్తగా మరిన్ని ఇంజనీరింగ్ కాలేజీలు, సీట్లు అందు బాటులోకి రానున్నాయి. నూతన విద్యావిధానం 2020ని దృష్టిలో పెట్టుకొని అనుమతులకు సంబంధించి కొన్ని సడలింపులతో పాటు కొత్త మార్పులను ప్రకటించారు.

మూడేళ్ల తరువాత...

కొత్తగా ఇంజనీరింగ్ కాలేజీలు, కోర్సులకు అనుమతులపై ఏఐసీటీఈ 2020–21లో మారటోరియాన్ని విధించింది. కాలేజీలు, సీట్లు ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోవడం, నాణ్యతా ప్రమాణాలు దెబ్బతింటున్న నేపథ్యంలో ప్రొఫెసర్ మోహన్‌రెడ్డి (ఐఐటీ– హైదరాబాద్) కమిటీ సిఫార్సుల మేరకు ఈ నిర్ణయం తీసుకుంది. గతంలో ఏఐసీటీఈ ప్రాంతీయ కార్యాలయాల ద్వారా అనుమతుల మంజూరు ప్రక్రియ కొనసాగగా ఇప్పుడు దాన్ని రద్దుచేసి నేషనల్ సింగిల్ విండో సిస్టమ్ పోర్టల్ ద్వారా నిర్వహించనున్నారు.

- ఏఐసీటీఈ అనుమతి ప్రక్రియలో ముఖ్యమైన నిపుణుల కమిటీ సందర్శనను రద్దు చేసింది. కాలేజీలపై ఒత్తిడి తగ్గించడానికి వీలుగా ఈ నిర్ణయం తీసుకుంది. అవసరమైనప్పుడు, ఫిర్యాదులు అందినప్పుడు మాత్రమే తనిఖీలు చేపడతారు.
- అండర్ గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ ప్రోగ్రామ్‌లలో (బీఈ, బీటెక్) గరిష్ట సీట్ల సంఖ్యను 300 నుంచి 360కి పెంచింది. కొత్త నిబంధనల ప్రకారం కంప్యూటర్ అప్లికేషన్ ప్రోగ్రామ్‌లలో ఇన్‌టేక్‌ను 180 నుంచి 300కి పెంచుకునే అవకాశం కల్పించారు.
- కొత్తగా ఫార్మసీ, ఆర్కిటెక్చర్ కాలేజీలకు ఆమోదం, అనుమతుల పొడిగింపు ఈ విద్యా సంవత్సరంలో చేపట్టే అవకాశం లేదు. ఇందుకు సంబంధించిన వ్యాజ్యం సుప్రీంకోర్టులో ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నారు.
- నూతన మార్గదర్శకాల ప్రకారం అన్ని ఇంజనీరింగ్ కళాశాలలు మూడు విభాగాలకు మించకుండా డిగ్రీ, డిప్లొమా లేదా పోస్ట్ గ్రాడ్యుయేట్ స్థాయిలలో కొత్త కోర్సులకు దరఖాస్తు చేసుకోవచ్చు. గతంలో మొదటి బ్యాచ్ పూర్తయ్యాకే కొత్త ప్రోగ్రాముకు దరఖాస్తుకు అవకాశం ఉంది. ఇప్పుడు బహుళ ప్రోగ్రాములకు ఒకేసారి దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందుకు మూడు కోర్ బ్రాంచ్ కోర్సులను నిర్వహించి ఉండాలి. ఈ జాబితాలో ఎలక్ట్రానిక్స్, టెలి కమ్యూనికేషన్స్‌తో సహా మెకానికల్, సివిల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ఉన్నాయి.
- విద్యార్థుల నమోదు శాతంతో సంబంధం లేకుండా అభివృద్ధి చెందుతున్న విభాగాలలో నూతన కోర్సులను ప్రారంభించేందుకు అనుమతించనున్నారు.
- గ్లోబల్ ర్యాంకింగ్స్‌లో అగ్రశ్రేణి 1,000 సంస్థలను దేశీయ సంస్థలతో కలసి పని చేయడానికి అనుమతించనున్నారు. కనీసం 650 నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ (ఎన్‌బీఏ) స్కోర్‌తో ఏఐసీటీఈ ఆమోదించిన లేదా ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకుల్లో టాప్ 100లో ఉన్న దేశీయ విద్యా సంస్థలను విదేశీ సంస్థలతో కలిసి పనిచేయడానికి అనుమతించనున్నారు.
- నేషనల్ అక్రిడిటేషన్ అండ్ అసెస్‌మెంట్ కౌన్సిల్ (న్యాక్)లో 3.1 స్కోర్‌తో ఉన్న దేశీయ విశ్వవిద్యాలయాలు కూడా డ్యూయల్, జాయింట్ లేదా ట్వినింగ్ ప్రోగ్రామ్‌లను అందించడానికి వీలుంటుంది. అలాంటి సంస్థలకు కొత్త నిబంధనల ప్రకారం 60 సీట్లతో అదనపు బ్యాచ్‌ల ఏర్పాటుకు అనుమతిస్తారు.
- విద్యార్థుల ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు వీలుగా ఏఐసీటీఈ వచ్చే విద్యాసంవత్సరం నుంచి కొత్త మైనర్ డిగ్రీలను ప్రవేశపెడుతోంది. వీఎల్ఎస్ఐ డిజైన్, 5జీ, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సహా ఇంజనీరింగ్‌లో మైనర్ డిగ్రీ ప్రోగ్రామ్‌లను అందించేలా కాలేజీలను అనుమతిస్తారు.
- విద్యార్థులు, అధ్యాపకుల్లో మానసిక ఆరోగ్య సమస్యలను పరిష్కరించేందుకు ఫోరమ్ లేదా కౌన్సెలర్‌ను నియమించుకోవాలి. మహిళల కోసం 24 గంటల పాటు పనిచేసేలా హెల్ప్‌లైన్ నంబర్ ఏర్పాటు చేయాలి. విద్యార్థులతోపాటు బోధన, బోధనేతర మహిళా సిబ్బందికి భద్రతా వ్యవస్థ తప్పనిసరిగా ఉండాలి.
- 2023లో కొత్త ఇంజనీరింగ్ కళాశాలలను ప్రారంభించడానికి తరగతి గదుల కనీస అవసరాన్ని కూడా ఏఐసీటీఈ సడలించింది. మొత్తం తరగతి గదుల సంఖ్య కళాశాలలోని డివిజన్ల సంఖ్య కంటే 0.5 రెట్లుంటే చాలు. గతంలో 15 తరగతి గదులు కలిగి ఉండాల్సిన కళాశాల ఈసారి పది గదులతో విద్యా సంవత్సరాన్ని ప్రారంభించవచ్చు.
- పాలిటెక్నిక్ ఇన్‌స్టిట్యూట్‌లలో పీఎం కేర్ సూపర్ న్యూమరీ సీట్లను ఇకపై కొనసాగించరాదని నిర్ణయించారు.

జిల్లా వార్తలు

నటరాజు ఆనంద తాండవం


నర్తకీమణులు నృత్య ప్రదర్శన


శివపార్వతుల నృత్య విన్యాసం

- ఘనంగా అంతర్జాతీయ నృత్య దినోత్సవం
- ఆకట్టుకున్న కళా ప్రదర్శనలు

విజయవాడ కల్చరల్: ఆ అడుగుల సవ్వడి అమోఘం.. కాలి అందెయల గలగలలు, నర్తకీ మణుల సంకీర్తనల రాగాల సవ్వడులు .. వెరసి ఎన్టీఆర్ జిల్లా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం నటరాజుకు నాట్య వినోదమైంది. అంతర్జాతీయ నృత్య దినోత్సవం, నాట్యాచార్యుడు నటరాజ రామకృష్ణ శత జయంతి సందర్భంగా శనివారం రాత్రి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఏపీ సృజనాత్మక సమితి ఆధ్వర్యంలో నృత్య కళాకారులు చేసిన ప్రదర్శనలు మనోహరంగా సాగాయి. ప్రముఖ నృత్య కళాకారులు స్వాతి సోమనాథ్, కళాకృష్ణ నటరాజ రామకృష్ణతో అనుబంధం గుర్తు చేసుకున్నారు. విజయవాడ నగరానికి చెందిన ఆంధ్ర నాట్య ఆచార్యులు పిళ్ళా ఉమామహేశ్వర పాత్రుడు, శారదా రామకృష్ణ, రాయన శ్రీనివాసరావు బృందాలు ఆంధ్రనాట్యంలోని పలు అంశాలను ప్రదర్శించారు. ప్రఖ్యాత నాట్యాచార్యులు వెంపటి చిన సత్యం కుటుంబానికి చెందిన వెంపటి మోయి, వెంపటి కామేశ్వరి తదితరులు కూచిపూడి సంప్రదాయంలోని అంశాలను ప్రదర్శించారు. ఈ నృత్య కార్యక్రమంలో పాల్గొన్న నాట్యాచార్యులను, యువ కళాకారులను పర్యాటకశాఖ మంత్రి ఆర్‌కె రోజా చేతుల మీదుగా ఆత్మీయంగా సత్కరించారు.

కిరణ్‌పాల్ సేవలు చిరస్మరణీయం

విజయవాడ స్పోర్ట్స్: రవాణా శాఖ ఉద్యోగుల సంక్షేమం కోసం వర్ధనపు కిరణ్‌పాల్ చేసిన సేవలు మరువలేనివని డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ (టీడీసీ) ఎం.పురేంద్ర అన్నారు. విజయవాడ రవాణా శాఖ కార్యాలయం ట్రాన్స్‌పోర్ట్ భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏపీ రవాణా శాఖ ఉద్యోగుల సంక్షేమ సంఘ సమావేశ మందిరాన్ని డీటీసీ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమావేశ మందిరానికి కిరణ్‌పాల్ పేరు పెట్టడం అభినందనీయమన్నారు. ఉద్యోగులందరూ సమన్వయంతో పని చేస్తేనే ప్రజలను పూర్తి స్థాయి సంతృప్తికరమైన సేవలను అందించగలమని సూచించారు. సంఘ భవన్ చైర్మన్ ఎం. రాజబాబు మాట్లాడుతూ కిరణ్‌పాల్ రవాణా శాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పని చేశారన్నారు. ఆయన హయాంలోనే ఈ భవన నిర్మాణం జరిగిందన్నారు. కిరణ్‌పాల్ గౌరవార్థం ఈ మందిరానికి ఆయన పేరును పెట్టామన్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు ఐ.రఘుబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో అన్ని జోన్‌ల ఉద్యోగులు పాల్గొని వారి అభిప్రాయాలను వెల్లడించారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లుగా ఉద్యోగోన్నతులు పొంది నాలుగేళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు సర్వీసు క్రమబద్ధీకరణ జరగలేదని, పలు ప్రాంతాల్లో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ల పోస్టులు ఖాళీలున్నా ఉద్యోగోన్నతులు కల్పించడంలో ఆలస్యమవుతుందని, ఈ విషయాన్ని రాష్ట్ర కమిషనర్ దృష్టికి తీసుకెళ్లాలని ఉద్యోగులు కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర సంఘ ప్రతినిధులు వి.ఉమా మహేశ్వరి, ఎం.ఆనంద్‌కుమార్, డి.శ్రీనివాసరావు, రాకేష్, మధుకర్‌బాబు, అనిత, జోనల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ప్రతిష్ట దిగజార్చిన టీడీపీ

ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి


పెనమలూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పార్థసారథి

పెనమలూరు: ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల సభను అట్టర్ ఫ్లాప్‌చేసి ఆయన ప్రతిష్టను తెలుగు దేశం పార్టీ దెబ్బ తీసిందని ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. పెనమలూరు మండల పరిషత్ కార్యాలయంలో పార్థసారథి శనివారం విలేకరులతో మాట్లాడారు. శత జయంతి ఉత్సవాలను రేకులు అడ్డు పెట్టి ఖాళీ కుర్చీలు కనబడకుండా నిర్వహించడం ఎన్టీఆర్‌ను అవమానించిట్లేనని అన్నారు. రజినీకాంత్ వంటి ప్రముఖ నటుడిని తీసుకొచ్చినా సభకు జనం రాలేదన్నారు. రజినీకాంత్ వాస్తవాలను తెలుసుకుని ప్రసంగిస్తే బాగుండేదన్నారు. చంద్రబాబు అంతర్జాతీయ నాయకుడని, ఆయన వల్లే హైదరాబాద్ అమెరికాలా అభివృద్ధి చెందిందని రజినీ చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. చంద్రబాబు అభివృద్ధి చేస్తే రెండు సార్లు అక్కడి ప్రజలు ఎందుకు ఛీత్కరించారని ప్రశ్నించారు. తెలుగు ప్రజలు మనోగతాన్ని రజనీకాంత్ తెలుసుకోవాలని సూచించారు. ఆర్టీసీ జోనల్ చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి, సర్పంచులు కాకర్ల వెంకటరత్నం, గుంగూరు శ్రీనివాసచౌదరి, లింగాల భాస్కరరావు, సంగెపు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వైభవం.. మహా మంజీరనాదం

పాత గుంటూరు: గుంటూరులోని బృందావన్‌గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని వేదికలపై సాయి మంజీర కూచిపూడి ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో మహా మంజీరనాదం పేరున నిర్వహిస్తున్న నృత్యోత్సవాలు వైభవంగా ముగిశాయి. శనివారం అంతర్జాతీయ నృత్య దినోత్సవం సందర్భంగా పద్మావతీ కల్యాణ వేదికపై సుమారు 200 మంది కళాకారులు నృత్య పూజలో భాగంగా మహాగణపతి మనసాస్మరామి అన్న కీర్తనకు నర్తించారు. సాయంత్రం అన్నమయ్య కళావేదికపై ఆలయ అధ్యక్షుడు సీహెచ్ మస్తానయ్య దీప ప్రకాశనం చేసి ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా సంచాలకులు జి.సత్యసాయిబాబు, గీతాలక్ష్మి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు గ్రహీత, ప్రముఖ నృత్య దర్శకుడు డాక్టర్ కృష్ణకుమార్‌కు సంస్థ కార్యదర్శి డాక్టర్ కాజ వెంకట సుబ్రహ్మణ్యం పసుమర్తి కృష్ణమూర్తి జీవిత సాఫల్య పురస్కారాన్ని అందించి ఘనంగా సత్కరించారు. అనంతరం న్యూఢిల్లీకి చెందిన వి.యస్.ఎల్.సింధూర, భువనేశ్వర్‌కు చెందిన సత్యప్రకాష్ సాహో, విజయనగరంకు చెందిన అన్నా నేహాథామస్, శ్రీరామ కౌండిన్య నృత్య ప్రదర్శనలు చేసి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. వారికి యువకళారత్న పురస్కారం అందించి సత్కరించారు. కార్యక్రమాన్ని సంస్థ కోశాధికారి వెంకట నాగలక్ష్మి, సభ్యుడు కాజా శ్యామ్ సందర్ పర్యవేక్షించారు.

ప్రభుత్వాస్పత్రులపై నమ్మకం పెంచాలి

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు


సమావేశంలో వైద్యాధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ప్రభుత్వాస్పత్రులపై ప్రజల్లో నమ్మకం పెంచాలని వైద్య అధికారులను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు ఆదేశించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల ద్వారా కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించాలని ఆయన ఆదేశించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల ద్వారా అందిస్తున్న వైద్య సేవలపై తన క్యాంపు కార్యాలయంలో వైద్యాధికారులతో ఆయన శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నిరుపేదలకు ఉచిత వైద్యం అందించాలని ఉద్దేశంతో జిల్లాలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేశామని కలెక్టర్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వాస్పత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చూడాలని, మాత, శిశు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. డీఎంహెచ్ఓ డాక్టర్ ఎం.సుహాసిని, డెప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ నళినిదేవి, డాక్టర్ ఉషారాణి, డీసీహెచ్ఎస్ డాక్టర్ జి.స్వప్న, నరసింహనాయక్ పాల్గొన్నారు.

త్వరలో కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపు..

జిల్లాలోని జగనన్న కాలనీలో పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు త్వరలో బిల్లులు చెల్లించి, వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. జగనన్న కాలనీల్లో నీటి సరఫరా పనులపై గ్రామీణ నీటి సరఫరా అధికారులు, కాంట్రాక్టర్లతో ఆయన శనివారం సమావేశం నిర్వహించారు. కాలనీల్లో నీటి సరఫరా పనులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న రూ.5.65 కోట్లు త్వరలో చెల్లిస్తామన్నారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. జగనన్న కాలనీల్లో తాగునీటి సరఫరా పనులు చేపట్టేందుకు ప్రభుత్వం రూ.13,528.39 లక్షలు మంజూరు చేసిందన్నారు. హౌసింగ్ పీడీ ఎం.రజినీకుమారి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ దేవినేని వెంకటరమణ, కాంట్రాక్టర్లు బి.ఎస్.భరద్వాజ, సీహెచ్.కృష్ణదాస్, ఎం.సుభాకర్, వేణు, రాజశేఖర్, పి.హరిబాబు, పి.సతీష్ పాల్గొన్నారు.

కరుమారి అమ్మన్‌ను దర్శించుకున్న న్యాయమూర్తులు

భవానీపురం(విజయవాడపశ్చిమ): నైనవరం ఫ్లైఓవర్ సమీపంలోని కరుమారి అమ్మన్ శక్తిపీఠంలో నిర్వహిస్తున్న సహస్ర చండీ యాగానికి భక్తులు విశేషంగా తరలి వచ్చారు. ఉత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం హైకోర్ట్ న్యాయమూర్తులు శంకరరావు, మానవేంద్రరాయ్ కరుమారి అమ్మన్‌ను దర్శించుకున్నారు. వారిని శక్తిపీఠం పీఠాధిపతి కరుమారి దాసు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించారు. సకల మానవాళి సౌభాగ్యం కోసం చండీయాగం నిర్వహిస్తున్నామని తెలిపారు. కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి సూచనలు, సలహాల మేరకు ఈ యాగాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వాసుదేవనంద గిరిస్వామి ప్రవచనాలు భక్తులను ఆకట్టుకున్నాయి. అనూష నాయుడు శిష్య బృందం సంప్రదాయ నృత్యాలు అలరించాయి.

హాయ్ రే హాయ్... బడికి సెలవులురోయ్!





వేసవి సెలవులంటే విద్యార్థుల ఆనందానికి హద్దులుండవు. మరో రెండు నెలల దాకా పొద్దున్నే నిద్ర కళ్లతో లేచి హడావుడిగా బడికి పరుగెట్టాల్సిన అవసరం ఉండదు. పిల్లలకు అంతకంటే ఆనందం ఇంకేముంటుంది. శనివారం నుంచి పాఠశాలలకు వేసవి సెలవులు ఇవ్వడంతో బడి నుంచి ఇళ్లకు వెళ్తూ స్నేహితులతో కలిసి కాగితాలు చింపి ఎగరేస్తూ ఆనందడోలికల్లో మునిగితేలారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని బీఆర్‌టీఎస్ రోడ్డుపై శనివారం కనిపించిన దృశ్యాలివి.

–సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ



దేవుడు నాకు ఎత్తయిన కోటగా ఉన్నాడు.
నా బలమా, నిన్నే కీర్తించెదను.
– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంత ఋతువు, వైశాఖ మాసం, **తిథి:** శు.దశమి సా.6.55 వరకు, తదుపరి ఏకాదశి, **నక్షత్రం:** మఖ ప.2.17 వరకు, తదుపరి పుబ్బ, **వర్జ్యం:** రా.11.03 నుండి 12.48 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.32 నుండి 5.23 వరకు, **అమృతఘడియలు:** ఉ.11.36 నుండి 12.23 వరకు.

సూర్యోదయం : 5.39
సూర్యాస్తమయం : 6.14
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

వ్యధార్థ జీవుల యథార్థ కవి

శ్రీశ్రీ 20వ శతాబ్ది ద్వితీయార్ధంలో నాటి కాలపు సామాజికార్థిక రాజకీయ అంశాలను, ఆకలి పేదరికపు కోరల్లో నలుగుతున్న వ్యధార్థ జీవితాలను కవిత్వీకరించాడు. దేశీయంగా జాతీయ ఉద్యమాన్ని నడుపుతున్న గాంధీ ప్రభావంతో, అంతర్జాతీయంగా మార్క్సిస్ట్ సైద్ధాంతిక ప్రభావంతో సాహిత్య సృజన చేశాడు. ఈ విధంగా శ్రీశ్రీపై జాతీయ ఉద్యమ ప్రభావం దాన్ని నడిపిస్తున్న గాంధీ ప్రభావం, ప్రపంచ పవనంగా వీస్తున్న మార్క్సిస్ట్ దృక్పథాలతో శ్రీశ్రీ కవిత్వం ముందుకు సాగిందని నేను భావిస్తున్నాను. గాంధీ స్వాతంత్ర్యోద్యమ తాత్విక పునాదిపై కవిత్వమే కాదు... నాటికలు, వ్యాసాలు, కవితలు, వ్యాఖ్యానాలు, అనువాదాలు, ఇంటర్వ్యూలు, ఇలా వివిధ ప్రక్రియల్లో రచనా వ్యాసంగం చేశాడు.

'మహాసంకల్పం' కవిత ద్వారా గాంధీ సైద్ధాంతిక భూమికను వ్యక్తం చేస్తూ... 'ఇదిగో నా స్వాతంత్ర్య స్వప్నం... జన సందోహం కరిగి/ ఒకే వ్యక్తిగా రూపుధరిస్తే/ ఇదేం చిత్రమని చూశాను/ ఒక పెద్ద కాంస్య విగ్రహానికి ప్రాణం వచ్చినట్టుగా/ ఒక మేఘం గగనపథం



దిగి మానవుడై నిలిచినట్టుగా/... ఒకే ఒక్క మానవ మూర్తి నా కళ్ళ ముందు కనిపించాడు/... అతని బాధ్యత వహిస్తామని అందరూ హామీ ఇవ్వండి...' అంటూ గాంధీ తాత్వికతకు బావుటా పట్టాడు. మహాత్ముడి ఆదర్శాల వెలుగులో దేశ ప్రజలు పయనించాలని కాంక్షిస్తూ ఈ రచన చేశాడు. మహాత్ముడి నిర్యాణం తర్వాత శ్రీశ్రీ రాసిన 'సంభవామి యుగేయుగే' వంటి రచన తెలుగులోనే కాదు, మరే ప్రాంతీయ భాషలోనూ రాలేదని ప్రముఖ పాత్రికేయులు నార్ల చిరంజీవి వ్యాఖ్యానించారు. ఓ మహాత్మా ఓ మహర్షీ/ ఏది చీకటి ఏది వెలుతురు/ ఏది జీవితమేది మృత్యువు/ ఏది పుణ్యం ఏది పాపం/ ఏది నరకం ఏది నాకం... అంటూ రాసిన 'ఓ మహాత్మా' కవితా ఖండిక ప్రజల నాలుకలపై నిలిచి ఉంది.

స్వభావరీత్యా శ్రీశ్రీ పసిపాప లాంటి వాడుగా కనిపిస్తాడు. ప్రతిదానికీ స్పందించే లక్షణం ఉంటుంది. 'అభిప్రాయాల కోసం బాధల్ని లక్ష్యపెట్టని వాళ్లు మాలోకి వస్తారు. అభిప్రాయాలు మార్చుకొని సుఖాల్ని కామించే వాళ్లు మీలోకి వస్తారు'– అని సాహిత్య లోకాన్ని రెండుగా విభజించి ఒక స్పష్టమైన గీత గీసి ప్రజాశిబిరం, ప్రజా వ్యతిరేక శిబిరంగా విడగొట్టాడు. స్వాతంత్ర్యానంతరం ధనిక పేదల మధ్య పెరిగిన అంతరాలు ఆకలి జీవుల, అన్నార్తుల హాహాకారాలను 'పేదలు' కవితలో వ్యక్తపరుస్తాడు. 'ఉద్యోగం ఇవ్వని చదువు/ నిలకడ లేని బతుకు వ్యాపకాలు/ స్వరాజ్య దుఃస్థితిని చూపుతున్నాయి' అంటాడు. చెదిరిపోయిన కలల్ని 'బాటసారి' కవితలో కూటి కోసం, కూలి కోసం, పట్టణంలో బ్రతుకుదామని తల్లి మాటలు చెవిని పెట్టక బయలుదేరిన బాటసారికి ఎదురైన సంక్షోభాన్ని కళ్ళకు కట్టినట్లు చూపుతాడు. గాంధీ గ్రామ స్వరాజ్యంపై అపార నమ్మకం ఉన్న శ్రీశ్రీ గ్రామీణ జీవితంలో ముసురుతున్న రోదనలకు అక్షర రూపం ఇచ్చాడు.

అయితే ఇటీవల దళిత సాహితీవేత్తలు శ్రీశ్రీ సాహిత్యం పట్ల నిర్లక్ష్యంగా ఉన్నట్టు నేను భావిస్తున్నాను. సమస్త కార్మిక, కర్షక, అభాగ్యుల, అన్నార్తుల అనాథల, వ్యధార్థజీవుల, యథార్థ బతుకుల్ని తన సాహిత్యంలో చూపిన శ్రీశ్రీని మన క్యాంపులోనే పెట్టుకోవాలి. అవతలి పక్షాలకు అప్పజెప్పి మనం బలహీనులం కాకూడదు. తెలుగు సాహిత్యంలో జాషువాని, శ్రీశ్రీని రెండు కళ్ళుగా స్వీకరించాల్సిన సందర్భం. తద్వారానే సామాజిక పరివర్తనకు మార్గదర్శకులమవుతాం. ఇది నేటి చారిత్రక అవసరం. సామాజిక సంస్కరణ లేకుండా భారతదేశ అభివృద్ధిని కాంక్షించలేము. ఈ సామాజిక లక్ష్యానికి ఒక సాంస్కృతిక కార్యాచరణను ప్రకటించిన వాళ్లు శ్రీశ్రీ, జాషువా.

– డొక్కా మాణిక్య వరప్రసాద్
వ్యాసకర్త ఏపీ ప్రభుత్వ విప్, మాజీ మంత్రి
(నేడు శ్రీశ్రీ జయంతి)

మోదీ మనోధర్మ వాణి 'మన్ కీ బాత్'

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజలను భాగస్వామ్యం చేయడం ప్రజాస్వామ్య విధానం. ప్రజాస్వామ్యానికి పుట్టినిల్లయిన భారతదేశంలో ఈ విధానం ఈనాటిది కాదు. అదే పరంపరను అనుసరిస్తూ మొదలైన ప్రధాని నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' కార్యక్రమం విజయవంతం కావడంలోని రహస్యం అదే. రేడియో ద్వారా ప్రజలతో సంభాషిస్తూ, దేశాభివృద్ధిలో వారందరినీ భాగస్వాముల్ని చేస్తూ, దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలనే లక్ష్యంతో 2014 అక్టోబర్ 3న ప్రధానమంత్రి ఈ కార్యక్రమం ప్రారంభించారు. రాజకీయాలకు అతీతంగా దేశంలోని సామాన్యుల అసామాన్య గాథలను ఇందులో ప్రస్తావిస్తుండటం దేశ పౌరులపై లోతైన ప్రభావం చూపిందనడంలో సందేహం లేదు. ప్రధానమంత్రిగా కాకుండా... స్నేహితుడిగా, సంరక్షకుడిగా, సన్నిహితుడిగా... వివిధ సందర్భాల్లో, వివిధ పాత్రల్లో ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే విధంగా 'మన్ కీ బాత్' కార్యక్రమం కొనసాగుతోంది. ప్రతి నెలా చివరి ఆదివారం వచ్చే ఈ కార్యక్రమం ఈ రోజు వందో ఎపిసోడ్ పూర్తి చేసుకోనుండటం చరిత్రాత్మకం!

సందర్భం



జి. కిషన్ రెడ్డి

ప్రజల కొరకు, ప్రజల చేత, ప్రజలే ఎన్నుకునే ప్రభుత్వమే ప్రజాస్వామ్యం. అందుకే... ప్రజల భాగస్వామ్యంతో జరిగే ఏ పనికైనా ప్రజాస్వామ్యంలో అదే స్థాయిలో గౌరవ మర్యాదలు, ఆదరణ లభిస్తాయి. తమ సంక్షేమం, మంచి చెడ్డల గురించి ఆలోచించి, సమయానుగుణంగా మార్గదర్శనం చేసే వ్యక్తిని ప్రజలు తమ గుండెల్లో పెట్టుకుంటారు.

భారతదేశంలో ఈ సంప్రదాయం ఈనాటిది కాదు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజలను భాగస్వామ్యం చేసిన సందర్భాలెన్నో ఉన్నాయి. చోళుల కాలంలో తమిళనాడులోని ఉత్తర మెరూర్‌లో గ్రామసభ, మన పక్కనున్న కర్ణాటకలోని బీదర్ జిల్లాల్లో బసవేశ్వరుడి 'అనుభవ మండపం' వంటివి పురాతన కాలం నుంచే దేశంలో ఉన్న ప్రజాస్వామ్య వ్యవస్థకు అద్దం పడతాయి. అందుకే ప్రజాస్వామ్యానికి పుట్టినిల్లయిన భారతదేశంలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ జరిగే కార్యక్రమాలు విజయవంతం అయ్యాయి. సాంకేతికత కొత్తపుంతలు తొక్కుతున్న 21వ శతాబ్దంలోనూ ఇదే ప్రజాస్వామ్య పద్ధతిని అవలంబిస్తూ... రేడియో ద్వారా నిరంతరం ప్రజలతో సంభాషించడం, తద్వారా వారందరినీ భాగస్వామ్యం చేస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలనే లక్ష్యంతో 2014 అక్టోబర్ 3న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్'ను ప్రారంభించారు. ప్రతినెలా చివరి ఆదివారం గ్రామాల్లో, విద్యాసంస్థల్లో, వీధుల్లో, ప్రభుత్వ ఆఫీసుల్లో, పార్టీ కార్యాలయాల్లో... ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకొస్తున్న 'మన్ కీ బాత్' వందో ఎపిసోడ్ పూర్తి చేసుకోనుండటం చరిత్రాత్మకమే.

మీ మాట... నా నోట!

దేశ ప్రజల శక్తిసామర్థ్యాలు, సాహసం, శౌర్యం, ఆత్మవిశ్వాసం, స్ఫూర్తిదాయక గాథల గురించి చర్చిస్తూనే... ప్రజాసమస్యలు, సవాళ్లను ప్రస్తావిస్తూ వారిని చైతన్య పరచడం, ఆ సమస్యలపై వారిని పోరాటానికి సిద్ధం చేయడం... దేశ ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేస్తాయి. ఈ పనిని 'మన్ కీ బాత్' కార్యక్రమం ద్వారా ప్రధానమంత్రి స్వయంగా నిరంతరాయంగా చేస్తుండటమే ప్రజల్లో ఈ కార్యక్రమం పట్ల ఆదరణకు కారణం.

'మన్ కీ బాత్' అనేది మీది, నాది, మనందరి మనసులోని మాట. ప్రధాని వాక్కు ద్వారా దేశం మొత్తానికి తెలియజెప్పబడుతున్న 'మన మాట'. 'గొంతు నాదే కానీ భావన మీ అందరిదీ' అని ప్రధాని కూడా తరచుగా చెబుతుంటారు. అందుకే ప్రధాని మాటలు, దేశంలోని 90 శాతం ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉంటాయి. మారుమూల ప్రాంతాల్లో జరుగుతున్న అద్భుతమైన కార్యక్రమాలను, అక్కడి సామాన్యుల అసామాన్యమైన ఆలోచనను గుర్తుచేస్తూ... దేశ ప్రజల్లో స్ఫూర్తి నింపడం; కరోనా రూపంలో 'తాత్కాలిక గ్రహణం' పట్టిన సమయంలో 'జాగ్రత్తగా ఉండండి, మేమున్నాం' అనే భరోసా ఇవ్వడం...వంటి ఎన్నో సానుకూలమైన మార్పులకు వేదిక ఈ 'మన్ కీ బాత్'.

ప్రతి నెలా చివరి ఆదివారం ప్రధాని మాట్లాడిన మాటల గురించి.. తర్వాతి రోజు పేపర్లలో, టీవీ ఛానళ్లలో చర్చ జరగడం ద్వారా ఎందరో సాధారణ వ్యక్తుల అసాధారణ ప్రతిభ ప్రపంచానికి పరిచయమైంది. ప్రధానమంత్రికి కోట్ల సంఖ్యలో ఉత్తరాలు వస్తాయి. వాటిలోని అంశాలను ఆయన తన ప్రసంగంలో ప్రస్తావిస్తూ, ప్రజలు తమ అభిప్రాయాలను దేశ ప్రజలతో పంచుకునేలా ప్రోత్సహిస్తున్నారు. విద్యార్థులు రాసిన లేఖలను కూడా వీలున్నప్పుడు చదువుతూ, నేరుగా వారితో మాట్లాడిన సందర్భాలెన్నో ఉన్నాయి. ఓ ప్రధానమంత్రిగా కాకుండా... స్నేహితుడిగా, సంరక్షకుడిగా, సన్నిహితుడిగా... వివిధ సందర్భాల్లో వివిధ పాత్రల్లో ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే విధంగా 'మన్ కీ బాత్' కార్యక్రమం కొనసాగుతోంది. అందుకే ప్రజలు ప్రధానిని గుండెల్లో పెట్టుకున్నారు.

ప్రధానినైనా.. మీలో ఒకడినే!

ఓ రకంగా చెప్పాలంటే 'మన్ కీ బాత్'... భారతదేశపు నెలవారీ సమీక్షగా భావించవచ్చు. ఇందులో ప్రజలు, వారి సమస్యలు, పరిష్కారాలు, సమాజాభివృద్ధి కోసం అక్కడక్కడ వ్యక్తులు చేస్తున్న మహోన్నతమైన పనులు పేర్కొంటూనే... కేంద్రప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ వీటి ద్వారా లబ్ధి పొందేందుకు అవసరమైన మార్గదర్శనం చేస్తున్నారు. స్వచ్ఛ భారత్, సెల్ఫీ విత్ డాక్టర్ (కరోనా సమయంలో), జల సంరక్షణ, అవినీతి రహిత, మత్తుపదార్థాల ప్రభావం లేని భారత్ నిర్మాణంతో పాటుగా కుంభమేళా, ఇన్‌క్రెడిబుల్ ఇండియా, ఫిట్ ఇండియా, బేటీ బచావో – బేటీ పఢావో, యోగా, ఖాదీకి ప్రోత్సాహం వంటి ఎన్నో విషయాలను చర్చిస్తున్నారు. గత ఎనిమిదేళ్లలో ఖాదీ రంగం ఉత్పత్తి 191 శాతం, కొనుగోళ్లు 332 శాతం పెరగడం, స్వచ్ఛందంగా ఎల్పీజీ సబ్సిడీని వదులుకోవడం, కరోనా సమయంలో నిబంధనలను పాటించడం వంటివి... ప్రధాని మోదీ మాటలను ప్రజలు విశ్వసించి భాగస్వాములు అవుతున్నారని చెప్పేందుకు నిదర్శనం.

అందుకే చాలా కేంద్ర ప్రభుత్వ విభాగాలు తమ మంత్రిత్వ శాఖలో జరుగుతున్న పురోగతిని, కొత్త పథకాలను మోదీ నోటి ద్వారా నేరుగా యావద్దేశానికి అందించాలని ప్రయత్నిస్తుంటాయి. యాడ్ ఏజెన్సీలను పెట్టుకుని ప్రచారం చేసినదానికంటే... 'మన్ కీ బాత్' ద్వారా ప్రజలకు నేరుగా పథకాల గురించి చేరుతుండటమే ఇందుకు కారణం. భారతదేశంలోని ప్రజల కోసం వివిధ భాషల్లో, మాండలికాల్లో ప్రసారం కావడంతో పాటు ఇంగ్లిష్ సహా 11 అంతర్జాతీయ భాషల్లోనూ ఇది ప్రసారం అవుతోంది. విదేశాల్లో ఉంటున్న భారతీయులకు కూడా... దేశంలో ఈ నెలరోజుల్లో ఏం జరిగింది? భవిష్యత్ కార్యాచరణ ఏంటి అనే అంశాలపై స్పష్టత లభిస్తోంది. భారతదేశంలో సామాజిక పరమైన విప్లవం తీసుకురావడంలో ఈ కార్యక్రమం విజయవంతం అయిందనే చెప్పాలి.



'నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీ రాజ్' సంస్థ చేసిన ఓ స్టడీ ప్రకారం... సమాజంలోని ప్రతి వర్గంపై, ప్రతి రంగంపై ఇది స్పష్టమైన ప్రభావాన్ని చూపిస్తోంది. ముఖ్యంగా గ్రామాల్లో, యువత, స్వయం సహాయక బృందాలపై ఈ ప్రభావం కనబడుతోంది. తద్వారా గ్రామీణాభివృద్ధి పథకాల సద్వినియోగం, అమృత్ సరోవర్ మిషన్ వంటి వాటిలో ప్రజల భాగస్వామ్యం పెరిగింది.

రాజకీయాలకు అతీతంగా, భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత ఉన్నతస్థితికి తీసుకెళ్లేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ద్వారా జరుగుతున్న ప్రయత్నంలో ఉత్సాహంగా పాల్గొంటున్న ప్రజలందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రజల భాగస్వామ్యం లేకుండా అభివృద్ధి పథంలో ఒక్క అడుగు కూడా ముందుకు పడదు. ఇదే ప్రజాస్వామ్యం గొప్పదనం.

వ్యాసకర్త కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి

సందర్భం



శ్రీ ఎం.

భారతదేశ సుసంపన్న వారసత్వం, యోగా, ధ్యానం వైపు నేను బాల్యంలోనే ఆకర్షితుడనయ్యాను. అలా నా 18 ఏళ్ల వయసులో సత్య–జ్ఞానాన్వేషణలో హిమాలయాలకు వెళ్లాను. సుదీర్ఘ కాలం సంచారిగా కొనసాగిన సమయంలో జీవితంలోని విభిన్న కోణాలను దర్శించే అవకాశం లభించింది. ఇందులో భాగంగా చాలా కాలం సాధుసంతుల సత్సంగంలో గడపగలగడం నా అదృష్టం. ఎందరో మహనీయులు, యోగులు సమాజ సంస్కరణకే తమ జీవితాలను అంకితం చేయడం చూశాను. వారి బోధనలతో సమాజం స్వీయశక్తిని ఎలా గుర్తించగలదో గ్రహించాను.

సాధుసంతుల కరుణా తత్పరత

నా ఆరాధ్య గురుదేవునితోపాటు గొప్ప యోగులందరి నుంచీ నేను కూడా ఇదంతా నేర్చుకున్నాను. ఈ నేపథ్యంలో మన ప్రధాని నరేంద్ర మోదీని చూసినప్పుడు, ఆయన నిర్వహించే 'మన్ కీ బాత్' కార్యక్రమ ప్రసంగం వింటూ, ఆయా అంశాలపై స్పందించే వేళ మన సాధుసంతులు ప్రబోధించే 'కరుణా తత్పరత'ను ఆయన కూడా అనుసరిస్తున్నట్లు తోస్తుంది.

ఈ కార్యక్రమం మొదలైన రోజున నేను యాదృచ్ఛికంగా విన్నప్పటికీ, అదొక అలవాటుగా మారింది. ఎందుకంటే– 'మన్ కీ బాత్' ప్రధానంగా రాజకీయాలకు తావులేనిది... అంతేగాక దేశం, సమాజం, సంస్కృతి, యోగా, సమాజంలోని శ్రమజీవుల విజయాలను మాత్రమే అది ప్రస్తావిస్తుంది. నేను ఈ ప్రసంగం వినడం ప్రారంభించినపుడు– అసలు 'మన్ కీ బాత్' వల్ల ప్రయోజనం ఏమిటనే ఆసక్తి నాలో ఉదయించింది. అయితే, ఈ రేడియో కార్యక్రమం ప్రధాని మోదీ శ్రీకారం చుట్టిన ఒక వినూత్న ప్రయోగమనే వాస్తవాన్ని నేను గుర్తించాను. అయినప్పటికీ– ఈ కొత్తదనం, ఆసక్తి, రాజకీయరహిత స్వభావం ఈ వేదికపై కొనసాగడం సాధ్యమేనా అని కించిత్ సందేహం కూడా కలిగింది. కానీ, అశేష ప్రజాదరణతో ఈ కార్యక్రమం నేడు 100వ భాగం పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో ఆ భయాలన్నీ నిరాధారమని నిరూపిస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నా సందేహాలను పటాపంచలు చేశారని చెప్పడానికి నేనెంత మాత్రం సంకోచించను.

మనసుతో మనసు సంభాషణ

ప్రధానమంత్రి చొరవతో ప్రపంచం అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించడం యోగాభ్యాసానికి విశ్వగురువైన భారతదేశానికి గర్వకారణం. ఈ సందర్భంగా 2022 సెప్టెంబరు నెలలో 'మన్ కీ బాత్' కార్యక్రమం అంశం నాకు గుర్తుకొస్తోంది. ఆనాటి ప్రసంగంలో భాగంగా సూరత్ నగరానికి చెందిన బాలిక 'అన్వి' గురించి ప్రధానమంత్రి ప్రస్తావించారు. పుట్టుకతోనే గుండె జబ్బుతో బాధపడుతూ వచ్చిన ఆ చిన్నారికి 'ఓపెన్ హార్ట్ సర్జరీ' చేశారు. ఆ తర్వాత ఆత్మస్థైర్యంతో, యోగాభ్యాసంతో ఆ బాలిక సంపూర్ణ ఆరోగ్యం సంతరించుకుంది. యోగాభ్యాసంలో అనేక పతకాలు కూడా సాధించడాన్ని ప్రధాని ఉదాహరించారు. అటవీ విధ్వంసాన్ని నిలువరిస్తూ, నక్సలైట్లను ఎదుర్కొన్న జార్ఖండ్ వీరవనిత 'జమునా తుడు' కథను ప్రధాని మోదీ 'మన్ కీ బాత్' ద్వారా పంచుకున్నారు. బిహార్‌లోని ముజఫర్‌పూర్‌లో 'రైతు పిన్ని'గా ప్రసిద్ధురాలైన రాజకుమారి దేవి కథను కూడా ఆయన ప్రస్తావించారు. గుజరాత్ వాస్తవ్యురాలైన దివ్యాంగురాలు ముక్తాబెన్ పంకజ్‌కుమార్ డాగ్లీ కథను కూడా ప్రజలతో పంచుకున్నారు. పట్టుదారం వడకడంలో గిరిజన మహిళలకు శిక్షణ ఇస్తున్న ఒడిశా మహిళ కున్ని దేవూరి గురించి కూడా ఈ కార్యక్రమం ద్వారా తెలుసుకున్నాం. అదేవిధంగా మారుమూల ప్రాంతాల్లో గర్భిణులకు ప్రసవ సమయంలో అండగా నిలిచే పద్మశ్రీ సూలగిత్తి నరసమ్మ గురించి కూడా పౌరులు తెలుసుకున్నారు. సిద్ధగంగ మఠానికి చెందిన డాక్టర్ శ్రీ శ్రీ శివకుమార్ స్వామీజీ రచనల గురించి తెలుసుకునే అవకాశం కూడా లభించింది. ఈ తరహాలో 'మన్ కీ బాత్' ద్వారా ఎన్నో స్ఫూర్తిదాయక గాథలు మనకు చేరాయి.

సామాన్యులతో విస్తృత స్థాయిలో మమేకమవుతూ ప్రధాని ఆత్మీయ అనుబంధం ఏర్పరచుకున్నారు. కాబట్టే ఆయన నిర్వహించే ప్రతి కార్యక్రమంలోనూ మీ కుటుంబ పెద్ద లేదా సంరక్షకుడు స్వయంగా మీతో మాట్లాడుతున్నట్లు మీరు భావిస్తారు. మనసుతో మనసు సంభాషణే 'మన్ కీ బాత్' అన్నది నా నిశ్చితాభిప్రాయం.

వ్యాసకర్త ఆధ్యాత్మిక గురువు, 'పద్మభూషణ్' పురస్కార గ్రహీత

జనతంత్రం



వర్ధెల్లి మురళి

విజనరీ వేషధారి!

మాజీ సూపర్‌స్టార్ రజనీకాంత్ ఒక విషయాన్నయితే కుండ బద్దలు కొట్టారు. ఇరవయ్యేళ్ల తర్వాత ఆయన ఈ మధ్యనే హైదరాబాద్‌లో పర్యటించారట. అప్పటికీ ఇప్పటికీ పోలికే లేదు. న్యూయార్క్‌లో ఉన్నానా? ఇండియాలో ఉన్నానా అనే అనుమానం వచ్చిందట! ఇరవయ్యేళ్ల కిందట అంటే ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు పాలిస్తున్న కాలం. ఆయన తర్వాత రెండు దశాబ్దాలకు హైదరాబాద్ అభివృద్ధి సాధించిందని రజనీ భావన. చంద్రబాబు విజనరీయే అని చెబుతూ హైదరాబాద్ అభివృద్ధి మాత్రం ఆయనది కాదని రజనీకాంత్ చెప్పకనే చెప్పారు.

ఆయన నటించిన 'నరసింహ' అనే సూపర్‌హిట్ సినిమా చాలామందికి గుర్తుండే ఉంటుంది. అందులో ఓ కామెడీ పాత్రధారి పెళ్లిచూపులకు బయల్దేరుతాడు. వెంట మిత్రబృందం కూడా ఉంటుంది. ఆ బృందంలో రజనీకాంత్ కూడా ఉంటారు. దారిలో ఎదురైన ప్రతివారికీ అడిగినా అడక్కపోయినా పెళ్లికొడుకును రజనీకాంత్ పరిచయం చేస్తుంటాడు. అదిగో ఆయనే పెళ్లికొడుకు, వేసుకున్న డ్రస్ మాత్రం అతనిది కాదని చెబుతుంటాడు. ఇలా ముగ్గురు నలుగురికి చెప్పేసరికి సదరు పెళ్లికొడుక్కి సిగ్గుతో చచ్చినంత పనవుతుంది. ఆ డ్రస్‌ను విప్పి పారేసి పెళ్లిచూపులకు వెళ్లకుండా వెనక్కి వెళ్లిపోతాడు. మొన్న జరిగిన ఎన్టీఆర్ శత జయంతి సభలో రజనీకాంత్ మాటలను చంద్రబాబు పాజిటివ్‌గానే తీసుకున్నారు. అస్సలు సిగ్గుపడలేదు.

తనది కాని ఘనతను ఎవరైనా తనకు ఆపాదించి పొగిడినప్పుడు అభ్యంతరం పెట్టే అలవాటు బాబుకు బొత్తిగాలేదు. పైగా ఆ ఘనత తనకు లభించిన పేటెంట్ హక్కు కింద భావిస్తారు. చేతనైన మేరకు తానూ ప్రచారంలో పెట్టుకుంటారు. సెల్‌ఫోన్‌ను దేశానికి తీసుకురావడం, కంప్యూటర్‌ను కనిపెట్టడం, హైదరాబాద్‌ను నిర్మించడం వంటివన్నీ ఈ కోవకు చెందినవే.

మొబైల్ ఫోన్ దాని ప్రాథమిక రూపంలో ప్రారంభమై యాభయ్యేళ్లు పూర్తయిన సందర్భంగా చాలా విషయాలు బయటకొస్తున్నాయి. కమర్షియల్‌గా ప్రజావినియోగంలోకి రావడానికి ఆ తర్వాత చాలాకాలం పట్టింది. భారత్‌లో మరింత ఆలస్యంగా ప్రారంభమైంది. 1995లో అప్పటి బెంగాల్ ముఖ్యమంత్రి జ్యోతిబసు కలకత్తా నుంచి ఢిల్లీలోని కేంద్రమంత్రి సుఖ్‌రామ్‌కు కాల్ చేయడంతో మనదేశంలో మొబైల్ ఫోన్ల వినియోగం ప్రారంభమైంది. ఆ తర్వాత నాలుగేళ్లకు చంద్ర బాబు భాగస్వామిగా ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడింది. తాను అప్పటి ప్రధాని వాజ్ పేయిని ఎడ్యుకేట్ చేసి ఒప్పించిన తర్వాతనే దేశంలో మొబైల్ ఫోన్లు ప్రారంభమయ్యాయని బాబు, ఆయన అనుంగు యెల్లో మీడియా ప్రచారం చేసుకోవడం తెలిసిందే.

ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలకు నిండా ఏడాది కూడా సమయం లేదు. భారీ శాంపుల్స్‌తో పెద్ద పెద్ద జాతీయ సంస్థలు నిర్వహిస్తున్న సర్వేలు మరోసారి బాబు పార్టీకి చావు డప్పు మోగిస్తున్నాయి. తన పార్టీకి ఏదో ఒక ఎజెండా తక్షణావసరం. ఇంకో రెండు మూడు జెండాలు అండగా నిలబడాలి. ఈ రెండు కర్తవ్యాలను నిర్వహించడం కోసం ఆయన బ్యాక్ ఆఫీసు బ్రోకర్లూ, ఢిల్లీ లాబీయిస్టులూ రౌండ్ ది క్లాక్ చెమటలు కక్కుతున్నట్టు భోగట్టా. జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రారంభించిన కార్యక్రమాలను బాబు విమర్శించలేదు. పైగా ఏమాత్రం సంకోచం లేకుండా వాటిని కొనసాగిస్తానని కూడా చెప్పుకొస్తున్నాడు. ఇది సరిపోదు. చంద్రబాబుకు ఇంకేదో మేకోవర్ కావాలి. మొన్నటి పదవీకాలంలో చెప్పుకోవడానికి చేసిందేమీ లేదు. పాతికేళ్ల కింద యెల్లో మీడియా చంద్రబాబుకు వేసిన విజనరీ వేషాన్నే మళ్లీ వేయాలని సంకల్పించారు. గొప్ప విజన్ (దూరదృష్టి) గలవాడిగా ప్రచారం చేయడానికి అట్టహాసంగా కొన్ని కార్యక్రమాలను ప్లాన్ చేశారు.

ఎంతసేపూ యెల్లో మీడియా పొగిడితేనే సరిపోదు కనుక, కొంచెం పాపులర్ వ్యక్తులను కూడా రంగంలోకి దింపడానికి ఏర్పాట్లు చేసుకున్నారు. ఎన్టీఆర్ శతజయంతిని ఇందుకోసం వాడుకున్నారు. ఎన్టీఆర్ మీద ప్రేమ ఉంటే శతజయంతి సభను గొప్పగానే నిర్వహించేవారు. నిండా నాలుగు వేలమంది కూడా రాని సభతో మమ అనిపించారు. కానీ, వారి ప్రయోజనం వేరు. బాబుకు విజనరీ (దార్శనికుడు)గా డప్పేయడం కోసం ఈ వేదికను వాడుకోవడం. ఆ డప్పు వాయించే పనిని రజనీకాంత్‌కు అప్పగించాలని నిర్ణయించారు. వృద్ధనారీ పతివ్రతల్లాంటి ఇద్దరు సినీ ప్రముఖులు నడుం కట్టి రజనీకాంత్ చేతికి స్క్రిప్టును అందచేశారట. ఈ ఇద్దరూ కృష్ణా జిల్లా నేపథ్యం కలిగినవారే. ఒకరు రిటైర్డ్ దర్శకుడు. మరొకరు రిటైర్డ్ నిర్మాత. ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచినప్పుడు హైదరాబాద్‌కు వచ్చి మరీ చంద్రబాబును ఆశీర్వదించిన చరిత్ర రజనీకాంత్‌ది. కానీ నిన్నటి సభలో ఎన్టీఆర్‌ను ఆకాశానికెత్తేయడం ఆశ్చర్యం కలిగించింది. అంతకంటే ఆశ్చర్యం ఎన్టీఆర్ కోసం చంద్రబాబు నటించిన ఆరాటం. ఎన్టీఆర్‌కు భారతరత్న వచ్చే వరకు పోరాటం ఆపడట! ఇటువంటి సందర్భాలను బట్టే సామెతలు పుడతాయి. 'చెప్పేవాడికి లేకపోతే వినేవాడికన్నా సిగ్గుండాలి కదా' అనే సామెత కూడా ఇలాంటిదే.

చంద్రబాబు వాజ్‌పేయి ప్రభుత్వంలో భాగస్వామి. ఆయన చెవిలో చెప్పి ఇండియాకు సెల్‌ఫోన్లు తెప్పించారు. కలామ్‌ను రాష్ట్రపతిగా చేశారు. స్వర్ణ చతుర్భుజి వంటి భారీ రహదారులను నిర్మింపజేశారు (ఆయన చెప్పుకున్నవే). ఎన్టీఆర్‌కు 'భారతరత్న' ఎందుకు ఇప్పించలేదో అనే అనుమానం ఎవరికీ రాదని ఆయన నమ్మకం. ప్రజల వివేచనాశక్తి మీద, జ్ఞాపకశక్తి మీద ఆయనకున్న చులకన భావానికి ఇది నిదర్శనం. రజనీకాంత్ ప్రసంగం మాత్రం ఎన్టీఆర్ కోసం వచ్చినట్టనిపించలేదు. చంద్రబాబుపై చేసిన పొగడ్తలు కూడా సహజంగా లేవు. బాలకృష్ణపై చేసిన ప్రశంసలు వెటకారంలా ధ్వనించాయి. సినిమా రక్తి కట్టలేదు. 'బాషా'ను తీయబోతే 'బాబా' తయారైంది.

> రజనీకాంత్‌తో చంద్రబాబు దూతలు కుదిర్చిన ఒప్పందం ఎన్టీఆర్ శత జయంతి సభతో పూర్తి కాలేదు. ఇంకా పెద్ద టాస్క్‌ను ఆయనకు అప్పగించినట్టు విశ్వసనీయ సమాచారం. బీజేపీ కేంద్ర నాయకులతో రజనీకాంత్‌కు ఉన్న సత్సంబంధాలను ఉపయోగించి టీడీపీతో ఎన్నికల పొత్తును కుదర్చాలి. కరకట్ట నివాసంలో జరిగిన తేనీటి విందులో ఈ అంశంపైనే చర్చ జరిగింది. ఇదే అంశం మీద ఢిల్లీలో నడ్డాతో మాట్లాడి వచ్చిన పవన్ కల్యాణ్ శనివారం నాడు జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో చంద్రబాబును కలిసి ప్రోగ్రెస్ రిపోర్టును అందజేశారు. అయితే ఆ రిపోర్టు అంత ఆశాజనకంగా లేదట. ఒక వేళ బీజేపీ కలవకపోయినా తామిద్దరం కలిసి పనిచేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తున్నది. బీజేపీపై ఒత్తిడి పెంచుతూనే ఉండాలని కూడా నిర్ణయించారట.

రజనీకాంత్‌తో చంద్రబాబు దూతలు కుదిర్చిన ఒప్పందం ఎన్టీఆర్ శత జయంతి సభతో పూర్తి కాలేదు. ఇంకా పెద్ద టాస్క్‌ను ఆయనకు అప్పగించినట్టు విశ్వసనీయ సమాచారం. బీజేపీ కేంద్ర నాయకులతో రజనీకాంత్‌కు ఉన్న సత్సంబంధాలను ఉపయోగించి టీడీపీతో ఎన్నికల పొత్తును కుదర్చాలి. కరకట్ట నివాసంలో జరిగిన తేనీటి విందులో ఈ అంశంపైనే చర్చ జరిగింది. ఇదే అంశం మీద ఢిల్లీలో నడ్డాతో మాట్లాడి వచ్చిన పవన్ కల్యాణ్ శనివారం నాడు జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో చంద్రబాబును కలిసి ప్రోగ్రెస్ రిపోర్టును అందజేశారు. అయితే ఆ రిపోర్టు అంత ఆశాజనకంగా లేదట. ఒక వేళ బీజేపీ కలవకపోయినా తామిద్దరం కలిసి పనిచేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తున్నది. బీజేపీపై ఒత్తిడి పెంచుతూనే ఉండాలని కూడా నిర్ణయించారట.

విజనరీ మేకోవర్ కోసం ఈ వారంలోనే మరో కార్యక్రమాన్ని ఢిల్లీ లాబీయిస్టులు కుదిర్చారు. రిపబ్లిక్ టీవీ వారు గత మంగళవారం నాడు ఒక సదస్సును నిర్వహించారు. ఇందులో చంద్రబాబుతో ప్రశ్నలు–జవాబుల కార్యక్రమం ఉండేలా లాబీయిస్టులు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముందే ఓ రెండుసార్లు ఛానల్ హెడ్‌తో బాబు చేత మాట్లాడించారట! కార్యక్రమంలో చంద్రబాబునుద్దేశించి యాంకర్ అడిగిన ప్రశ్నలు చూస్తే హాస్యాస్పదంగా ఉంటాయి. ప్రశ్నలూ–జవాబులూ లాబీయిస్టులే తయారు చేసినట్టు చిన్నపిల్లవాడికైనా అర్థమవుతుంది. 'మీరు గొప్ప దార్శనికులు. ప్రధాని కూడా దార్శనికుడు. ఇద్దరూ కలిస్తే మంచిదే కదా?', 'మీ మాటల్ని బట్టి చూస్తే మోదీ అంటే మీకు చాలా ఇష్టమని తెలుస్తున్నది. ఎన్డీఏ నుంచి బయటకు వచ్చినందుకు చింతిస్తున్నారా?', 'ఎన్డీఏ మేనిఫెస్టో, మీ మేనిఫెస్టో ఒకే రకంగా ఉంటాయి. మీరిద్దరూ దేశం కోసం పనిచేస్తున్నారు. భవిష్యత్తులో ఇద్దరూ కలిసి పనిచేయడం మీకు సమ్మతమేనా?' ఇలా ఉన్నాయి యాంకర్ ప్రశ్నలు.

ప్రధానమంత్రి కటాక్షం కోసం, బీజేపీ పొత్తు కోసం రిపబ్లిక్ టీవీ ఛానల్ ద్వారా దరఖాస్తు పెట్టుకున్నట్టుగా సాగిందా కార్యక్రమం. వాస్తవంగా దాని ఉద్దేశం కూడా అదే! బీజేపీతో పొత్తు విజ్ఞాపనతో పాటు చంద్రబాబు ఒక దార్శనికుడని పలుమార్లు పలకడం మేకోవర్ వ్యూహంలో ఒక భాగం. ఇంతకూ ఏమిటి చంద్రబాబు విజన్? తన దార్శనికతకు దర్పణంగా ఆయన రాసుకున్న 'మనసులో మాట' అనే పుస్తకాన్ని ఎందుకు దాచిపెట్టారు? వ్యవసాయ రంగాన్ని సంక్షోభం పాల్జేసి వేలాది మంది రైతులను ఆత్మహత్యలకు పురికొల్పినది చంద్రబాబు విజన్ కాదా? ప్రభుత్వ పాఠశాలలను శిథిలం చేసి పేద బిడ్డల్ని చదువులకు దూరం చేసిన విజన్ చంద్రబాబుదే కాదా? ప్రభుత్వాసుపత్రుల్లోకి వెళ్లే నిరుపేదల గోళ్లూడగొట్టి యూజర్ చార్జీలు వసూలు చేసిన దార్శనికత ఆయనదే కదా? వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌ను వ్యతిరేకించింది ఆయన విజనే కదా? ప్రభుత్వ ఉద్యోగులెందుకు దండగని ఔట్‌సోర్సింగ్ బాటలు వేసిన విజన్ ఆయనదే కదా! అదిగో అదే విజన్‌తో మళ్లీ ముందుకొస్తున్నాడు విజనరీ. ప్రజలను మభ్యపెట్టేందుకు మాత్రం జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తానని చెబుతున్నాడు. ముఖ్యమంత్రి మొన్న ఒక సభలో చెప్పినట్టు చెరువు పక్కన ముసలి పులి పొంచి కూర్చున్నది. బంగారు కడియాన్ని చూపెట్టి కవ్విస్తున్నది. అఖిలాంధ్ర జనులారా తస్మాత్ జాగ్రత్త!

vardhelli1959@gmail.com



ఇళ్ల నిర్మాణం పరిశీలన

గన్నవరం: కేసరపల్లి శివారులో ఉన్న జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాన్ని కృష్ణా జిల్లా కలెక్టర్ రాజాబాబు శనివారం పరిశీలించారు. నిర్మాణాన్ని వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.



నృత్య నీరాజనం

విజయవాడ కల్చరల్: అంతర్జాతీయ నృత్య దినోత్సవం, నాట్యాచార్యుడు నటరాజ రామకృష్ణ శత జయంతి సందర్భంగా శనివారం కళాకారుల నృత్య ప్రదర్శనలు మనోహరంగా సాగాయి.



సుబ్రహ్మణ్యేశ్వరస్వామి సేవలో..

మోపిదేవి: స్థానిక శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని విశాఖపట్నం శ్రీ శారదా పీఠాధిపతి శ్రీ రామానంద భారతీ స్వామి శనివారం దర్శించుకున్నారు.

న్యూస్‌రీల్

ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష



కంకిపాడు(పెనమలూరు): జవహర్ నవోదయ (వేలేరు) విద్యాలయ ప్రవేశ పరీక్ష–2023 ప్రశాంతంగా జరిగింది. నవోదయ విద్యాలయలో ఆరో తరగతిలో విద్యార్థులకు ప్రవేశం కల్పించేందుకు జిల్లా విద్యాశాఖ పర్యవేక్షణలో ఉమ్మడి ప్రభుత్వ పరీక్షల విభాగం శనివారం పరీక్ష నిర్వహించింది. ఉమ్మడి కృష్ణా జిల్లాలో 22 పరీక్ష కేంద్రాలను ఏర్పాటుచేశారు. కృష్ణా జిల్లాలో పది, ఎన్టీఆర్ జిల్లాలో తొమ్మిది, ఏలూరు జిల్లాలో మూడు కేంద్రాల్లో పరీక్ష జరిగింది. 3,032 మంది విద్యార్థులకు 2,678 మంది పరీక్ష రాశారు. 354 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు పరీక్ష కొనసాగింది. గన్నవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(బాలురు)లో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాన్ని కృష్ణా డీఈఓ తాహెరా సుల్తానా తనిఖీ చేశారు. విద్యార్థులకు కల్పించిన వసతులను పరిశీలించారు. మచిలీపట్నంలోని ప్రభుత్వ రాంజీ ఉన్నత పాఠశాలను ఉమ్మడి ప్రభుత్వ పరీక్షల విభాగం సహాయ కమిషనర్ ఎం.డేవిడ్‌రాజు సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రవేశ పరీక్ష నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పరీక్షలను సమర్థంగా నిర్వహించామని తాహెరా సుల్తానా తెలిపారు.

శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రాణించాలి



గాంధీనగర్(విజయవాడసెంట్రల్): శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రాణించి ఎన్టీఆర్ జిల్లాకు మంచి పేరు తేవాలని జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు డీఈఓ సి.వి.రేణుక సూచించారు. ఇన్‌స్పైర్ మనాక్ అవార్డ్స్ ప్రోగ్రాంలో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన నలుగురు విద్యార్థులను ఆమె అభినందించారు. తన కార్యాలయంలో విద్యార్థులకు శనివారం సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డీఈఓ రేణుక మాట్లాడుతూ.. 2021– 22 సంవత్సరంలో ఇన్‌స్పైర్ మనాక్ అవార్డ్స్‌కు 14 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని పేర్కొన్నారు. కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో నాలుగు ప్రాజెక్టులు జాతీయ స్థాయికి ఎంపికయ్యాయని తెలిపారు. జాతీయస్థాయి పోటీలు వచ్చే జూన్ నెలలో జరిగే అవకాశం ఉందన్నారు. ఈ ప్రాజెక్టుల వివరాలను సైన్స్ అధికారి హుస్సేన్‌ను అడిగి తెలుసుకున్నారు.

ఏసీఏ సెంట్రల్ జోన్ విజేత కృష్ణా

విజయవాడ స్పోర్ట్స్: ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్(ఏసీఏ) అండర్–23 సెంట్రల్ జోన్ అంతర్ జిల్లాల వన్డే లీగ్ క్రికెట్ మ్యాచ్‌ల విజేతగా కృష్ణాజిల్లా జట్టు నిలిచింది. ఈ నెల 26వ తేదీ నుంచి మూలపాడు ఏసీఏ మైదానాల్లో నిర్వహిస్తున్న ఈ మ్యాచ్‌లు శనివారం ముగిశాయి. కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి, ప్రకాశం జిల్లా జట్లు ఈ టోర్నీకి ప్రాతినిధ్యం వహించారు. లీగ్ మ్యాచ్‌లు అన్నింటిల్లోనూ కృష్ణా జిల్లా జట్టు గెలుపొంది 12 పాయింట్లు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. గుంటూరు జట్టు ఎనిమిది పాయింట్లతో రెండో స్థానంలో, పశ్చిమగోదావరి, ప్రకాశం జట్లు చెరో నాలుగు పాయింట్లతో మూడు, నాలుగు స్థానాల్లో నిలిచాయి. ప్రథమ స్థానం సాధించిన జట్టును కృష్ణాజిల్లా క్రికెట్ అసోసియేషన్ అడహాక్ కమిటీ ఛైర్మన్ త్రినాథరాజు, కన్వీనర్ రవిశంకర్, కోచ్ ఎస్.రాంకుమార్, మూలపాడు గ్రౌండ్స్ కన్వీనర్ ఎ.శ్రీధర్ తదితరులు అభినందించారు.

వలస జీవితాల్లో వెలుగు రేఖలు

- సంచార జాతులకు సర్కారు బాసట
- అక్కున చేర్చుకున్న పునాదిపాడు పంచాయతీ
- గుర్తింపు కార్డులు, స్థిర ఆవాసాలతో గౌరవం
- ఇళ్ల స్థలాలు మంజూరు.. సొంతింటి నిర్మాణాలు
- ఆనందోత్సాహాల్లో వలస జీవులు

పునాదిపాడులో చురుగ్గా సాగుతున్న జగనన్న ఇళ్ల నిర్మాణాలు (ఇన్‌సెట్) చెరువు కట్టపై వలసజీవులు నివసిస్తున్న పాకలు







ఈ చిత్రంలోని వ్యక్తిపేరు మానికల శ్రీను. సొంత ఇంటి నిర్మాణం అతని ఎన్నో ఏళ్ల కల. ఎక్కడి నుంచో వలస వచ్చి కంకిపాడు మండలం పునాదిపాడులో స్థిరపడ్డాడు. ఏళ్ల తరబడి ఇక్కడ నివసిస్తున్నా గతంలో ఏ ఒక్క పథకమూ అందలేదు. వైఎస్సార్ హయాంలో రేషన్‌కార్డు, ఆ తరువాత ఆధార్ కార్డు వచ్చింది. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక ఇళ్ల స్థలం కోసం దరఖాస్తు చేసుకున్నాడు. అర్హతలు ఉండటంతో అధికారులు ఇంటి స్థలాన్ని కేటాయించి, పక్కా ఇల్లు కూడా మంజూరు చేశారు. ప్రస్తుతం అతని ఇల్లు శ్లాబు దశకు చేరింది. 'జగన్ సారు వచ్చాక ఇళ్ల స్థలం వచ్చింది. సొంతిల్లు సమకూరుతోంది' అని శ్రీను సంతోషం వ్యక్తంచేస్తున్నారు.



బడికి వెళ్లొచ్చి ఇంటి వద్ద చదువుతున్న బాలలు

'మా పూర్వీకులు నెల్లూరు నుంచి గ్రామాలు తిరుగుతూ పునాదిపాడు చెరువు వద్దకు వచ్చి స్థిరపడ్డారు. ఏళ్ల తరబడి ఇక్కడే జీవిస్తున్నాం. పంచాయతీ అధికారులు స్పందించి పారిశుద్ధ్య కార్మికులుగా చేర్చుకుని ఉపాధి చూపారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక మాకు రేషన్‌కార్డు, ఆధార్ కార్డు వచ్చాయి. మా పిల్లల బడుల్లో చేరారు. అన్ని సంక్షేమ పథకాలు పథకాలు అందుతున్నాయి. ఇన్నేళ్లకు మాకు గుర్తింపు లభించింది' అని కత్తి పోలయ్య ఆనందం వ్యక్తంచేస్తున్నారు.

కృష్ణా డెస్క్: నెల్లూరు పరిసర ప్రాంతాలకు చెందిన సంచార జాతుల (ఎస్టీ) వారు ఏడు దశాబ్దాల క్రితం కంకిపాడు మండలం పునాదిపాడు గ్రామానికి వలస వచ్చారు. పాత ప్లాస్టిక్ డబ్బాలు, సీసాలు ఏరుకోవటం, చేపలు, నత్తలు పట్టి విక్రయించడం, వ్యవసాయ పనుల సీజన్‌లో పంటపొలాల్లో ఎలుకలు పట్టడం వారి ప్రధాన జీవనాధారం. పునాదిపాడు పరిధిలోని శారదానగర్, చెరువు కట్టపై పాకలు వేసుకుని జీవిస్తున్నారు. ఉపాధి కోసం నెలలో 20 రోజుల పాటు వలస వెళ్లడం వారి జీవనశైలిలో భాగం. ఏళ్ల తరబడి గ్రామంలోనే నివసిస్తున్నా సరైన గుర్తింపు కార్డులు లేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందక అభివృద్ధికి దూరంగా బతుకీడుస్తున్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక వలస జీవితాల్లో వచ్చిన అభ్యుదయంపై ప్రత్యేక కథనం ఇదీ..



శారదానగర్‌లో నివసిస్తున్న సంచార జాతికి చెందిన పేదలు

చీకటి జీవితాల్లో చిరునవ్వులు

తొలుత మూడు కుటుంబాలే వలస వచ్చాయి. ప్రస్తుతం వారి కుటుంబాల సంఖ్య 14కు చేరింది. జనాభా 40 మంది. చెరువు కట్ట వద్ద ఐదు, శారదా నగర్ వద్ద తొమ్మిది కుటుంబాలు పాకలు వేసుకుని జీవిస్తున్నాయి. పూరి పాకలు, టార్పాలిన్, పరదాలతో కట్టిన పాకల్లో ఏళ్ల తరబడి చీకటి జీవితాన్నే అనుభవిస్తున్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నాలుగు కుటుంబాలకు రేషన్‌కార్డులు అందాయి. దీంతో కొంత గుర్తింపు లభించినట్లయింది. ఆ తరువాత వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాకే వారి జీవితాల్లో వెలుగులు నిండాయి. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పంచాయతీ పాలకవర్గం, అధికారులు సంచార జాతుల కుటుంబాలకు ఆలంబనగా నిలిచాయి. శారదానగర్ కట్టపై ఉన్న సామాజిక స్థలాన్ని వారు ఇళ్లు నిర్మించుకునేందుకు కేటాయించారు. దీంతో అక్కడ పాకలు వేసుకుని నివసిస్తున్నారు. ఆరుగురిని పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులుగా చేర్చుకుని నెలకు ఒక్కొక్కరికి రూ.10,800 చెల్లిస్తున్నారు. ఇద్దరు వృద్ధులకు పింఛన్లు ఇస్తున్నారు. రెండు ప్రాంతాల్లోని ఆరుగురు చిన్నారులు ప్రభుత్వ పాఠశాలకు వెళ్తున్నారు. జగనన్న విద్యాకానుక కింద వారికి పుస్తకాలు, యూనిఫాం, బూట్లు అందాయి. దీర్ఘకాలికంగా గ్రామంలో నివసిస్తూ గుర్తింపు కార్డులు పొందిన ఎనిమిది కుటుంబాలకు కేపీ సారథి నగర్‌లో ఇళ్లస్థలాలు కేటాయించి, పక్కా ఇళ్లు మంజూరు చేశారు. ఎనిమిది కుటుంబాల వారు ప్రస్తుతం పక్కా ఇళ్ల నిర్మాణం చేపట్టారు. వలస జీవులకు ప్రతి నెలా ఇంటి వద్దే రేషన్ సరుకుల పంపిణీ చేస్తున్నారు. మరో ఐదుగురికి వ్యక్తిగత ప్రాతిపదికన స్థానికంగా ఆధార్‌కార్డులు అందించారు. వారికి రేషన్ కార్డులు మంజూరైతే ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం లభిస్తుంది. అర్హులకు సంక్షేమ పథకాలు వర్తింప చేయాలనే ప్రభుత్వ మార్గదర్శకాలను ఇక్కడి అధికారులు సమర్థంగా అమలు చేస్తున్నారు. దీంతో వలస జీవుల మోముల్లో చిరునవ్వులు చిందుతున్నాయి.

ఇళ్ల స్థలం వచ్చింది



ఎంతో కాలంగా ఈ ప్రాంతంలో నివసిస్తున్నాం. గుర్తింపు కార్డులు ఇచ్చిన అధికారులు ఇళ్ల స్థలం కూడా కేటాయించారు. ప్రస్తుతం ఇంటి నిర్మాణ పనులు చేపడుతున్నాం. ఎన్నో ఏళ్ల కలయిన సొంతిల్లు త్వరలోనే సమకూరనుంది. మాలో కొందరికి గుర్తింపు కార్డులు, ఇళ్ల స్థలాలు రావాలి. వారికి కూడా వస్తే మా కుటుంబాల్లో పూర్తి ఆనందం నెలకొంటుంది.

– మేడా రమణ, పునాదిపాడు

పథకాలు అందుతున్నాయి



ప్రభుత్వం నుంచి అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయి. నెల నెలా రేషన్ సరుకులు ఇచ్చే వాహనం మా ఇళ్ల వద్దకే వచ్చి ఇస్తోంది. చెరువు కట్ట వద్ద నుంచి ఇద్దరు పిల్లలు రోజూ బడికి వెళ్లి చదువుకుంటున్నారు. నాకు ప్రభుత్వం ఇంటి స్థలం ఇచ్చింది. ఇంటి నిర్మాణం పునాదుల దశ దాటింది. త్వరత్వరగా ఇంటి పని పూర్తి చేసుకుని గృహ ప్రవేశం చేయాలి.

– జయంపు కన్నమ్మ, పునాదిపాడు

అర్హులందరికీ పథకాలు



అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలని ప్రభుత్వం నిర్దేశించింది. గుర్తింపు కార్డులు ఉన్న ప్రతి ఒక్కరికీ పథకాలు అందిస్తున్నాం. కొందరికి స్థానిక గుర్తింపు కార్డులు లేవు. వాటి కోసం వారితో అర్జీలు పెట్టిస్తున్నాం. మ్యాపింగ్ సమయంలో స్థానికంగా ఉండకపోవటంతో సమస్యగా మారింది. సమస్యలను అధిగమించి పథకాలు అందేలా చూస్తాం.

– బి.వెంకటేశ్వరరావు, ఈఓ, పునాదిపాడు పంచాయతీ

కేడీసీసీ బ్యాంక్ నికర ఆదాయం రూ.42 కోట్లు

- రూ.10 వేల కోట్ల టర్నోవర్ సాధించిన బ్యాంక్
- బ్యాంక్ ఆడిట్ రిపోర్టులో ఏ–కేటగిరీ

చిలకలపూడి(మచిలీపట్నం): కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ 2022–23 ఆర్థిక సంవత్సరంలో రూ.42 కోట్ల నికర ఆదాయం సాధించిందని ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు తెలిపారు. రూ.10,150 కోట్ల వ్యాపారం చేసి దేశంలోనే అతి పెద్ద సహకార కేంద్ర బ్యాంకుల్లో ఐదో స్థానంలో నిలిచిందన్నారు. కేడీసీసీ బ్యాంక్ కేంద్ర కార్యాలయంలో శనివారం పాలకవర్గ సమావేశం జరిగింది. అనంతరం ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు విలేకరులతో మాట్లాడారు. గత ఏడాది బ్యాంక్ నికర ఆదాయం, కార్యకలాపాలకు కేంద్ర మంత్రి అమిత్‌షా నుంచి అవార్డు తీసుకున్నామని తెలిపారు.

త్వరితగతిన రుణాలు

కేడీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు, విజయవాడ, నందిగామ, నూజివీడు, తిరువూరు ప్రాంతాల్లో డివిజనల్ క్రెడిట్ ప్రాసెసింగ్ సెంటర్ల (డీసీపీసీ)ను ఏర్పాటు చేసి ఆయా కేంద్రాల్లో త్వరితగతిన రుణాలు మంజూరు చేస్తున్నామని తన్నీరు నాగేశ్వరరావు తెలిపారు. ఇటీవల బ్యాంకు నిర్వహించిన ఆడిట్‌లో ఏ–కేటగిరీ క్లాసిఫికేషన్ వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తమ పాలకవర్గాన్ని నియమించిన అనంతరం 20 నెలల్లో రూ.3 వేల కోట్ల వ్యాపారం చేశామన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న కేడీసీసీబీ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు

వాణిజ్య బ్యాంకులకు దీటుగా రుణాలు

వాణిజ్య బ్యాంకులకు దీటుగా రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు రుణాలు ఇస్తున్నామని పేర్కొన్నారు. గ్రామీణ రైతులు పిల్లలను విదేశీ విద్యకు పంపించేందుకు రూ.40 లక్షల వరకు రుణం ఇస్తున్నామని తెలిపారు. జగనన్న తోడు రుణాలు, టిడ్కో లబ్ధిదారులకు రూ.3 లక్షల వరకు రుణం సదుపాయం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో 57 బ్రాంచ్‌లు ఉండగా, 35 బ్రాంచ్‌లు సొంత భవనాల్లో ఏర్పాటయ్యాయన్నారు. మరో పది బ్రాంచ్‌లకు స్థలాలు సేకరించి, భవన నిర్మాణం చేస్తామని వివరించారు. కేడీసీసీ బ్యాంకు ఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని జూలై ఎనిమిదో తేదీన రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని ఛైర్మన్ తెలిపారు. పాలకవర్గ సభ్యులు కొమ్మినేని రవిశంకర్, గడిదేశి పెదవెంకయ్య, ఎన్.కె.ఎస్.ప్రకాశరావు, గుమ్మడపు రవీంద్రరాణా, పడమట సుజాత, భూక్యా రాణి, బ్యాంక్ సీఈఓ ఎ.శ్యామ్ మనోహర్ పాల్గొన్నారు.

'జగనన్న విదేశీ విద్యా దీవెన'కు దరఖాస్తుల ఆహ్వానం

చిలకలపూడి(మచిలీపట్నం): వెనుకబడిన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ, ఈ–బీసీ, కాపు విద్యార్థినీ విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించేందుకు జగనన్న విదేశీ విద్యా దీవెన పథకానికి దరఖాస్తు చేసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం ఇన్‌చార్జ్ అధికారి ఎ.శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రుల సంవత్సర ఆదాయం రూ.8 లక్షల్లోపు ఉండాలని పేర్కొన్నారు. మే 31వ తేదీలోగా దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని, మరిన్ని వివరాలకు 08672–252653 ఫోన్ నంబరులో సంప్రదించాలని సూచించారు.

నోరూరేలా రుచుల పండగ





ఫుడ్ ఫెస్టివల్‌లో సందర్శకుల సందడి (ఇన్‌సెట్) సోడా కొడుతున్న ఎమ్మెల్యే వెలంపల్లి. చిత్రంలో మేయర్ భాగ్యలక్ష్మి, అవినాష్, వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్

భవానీపురం(విజయవాడపశ్చిమ): కృష్ణా నదీ తీరాన భవానీపురం పున్నమి ఘాట్‌లో కొలువుదీరిన ఫుడ్ ఫెస్టివల్ సరికొత్త రుచులను పరిచయం చేసింది. 'ఫ్లేవర్స్ ఆఫ్ ఇండియా' థీమ్‌తో విజయవాడ నగర పాలక సంస్థ ఏర్పాటు చేసిన ఈ ఫుడ్ ఫెస్టివల్‌లో నగరంలో ప్రసిద్ధి చెందిన నోవోటెల్, ఫార్చ్యూన్ మురళి పార్క్, స్వీట్ మేజిక్, డీవీ మేనర్ వంటి హోటళ్లు భాగస్వామ్యం వహించాయి. పంజాబీ, రాజస్థాన్, ఢిల్లీ, కేరళతోపాటు రెండు తెలుగు రాష్ట్రాల సంప్రదాయ వంటకాలు ఆహార ప్రియులను మెప్పించాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. మాస్టర్ చెర్రి డ్రమ్స్ వాయించి అందరినీ ఆకట్టుకున్నాడు. ఫుడ్ ఫెస్టివల్ మే ఏడో తేదీ వరకు రోజూ సాయంత్రం ఐదు నుంచి రాత్రి 11 గంటల వరకు కొనసాగుతుంది. ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్, వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, స్థానిక కార్పొరేటర్ యర్రబ్ల ఆంజనేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● ద్విచక్ర వాహనం ఢీకొని వృద్ధుడు మృతి

కృష్ణలంక(విజయవాడతూర్పు): ద్విచక్ర వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ వృద్ధుడు మృతి చెందాడు. రామచంద్రనగర్‌లోని ఆచార్య రంగా వీధిలో నివాసం ఉంటున్న రాజపుత్ర రూప్‌సింగ్(80) శుక్రవారం బెంజిసర్కిల్‌లో రోడ్డు దాడుతుండగా ద్విచక్ర వాహనం ఢీకొని తీవ్ర గాయాలపాలయ్యాడు. చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు.

ఏకలవ్య గురుకుల ప్రవేశానికి నేడు అర్హత పరీక్ష

- ఉమ్మడి జిల్లాలో రెండు పరీక్ష కేంద్రాలు
- ఆరో తరగతి ప్రవేశానికి...
- 7, 8, 9 తరగతుల్లో బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీకి పరీక్ష

కంకిపాడు: ఆంధ్రప్రదేశ్ ఏకలవ్య గురుకుల విద్యాలయాల్లో ప్రవేశానికి ఆదివారం అర్హత పరీక్ష నిర్వహించేందుకు గురుకుల విద్యాలయ సంస్థ ఏర్పాట్లు చేసింది. ఆరో తరగతిలో ప్రవేశానికి, 7, 8, 9 తరగతుల్లో బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీకి అర్హత పరీక్ష నిర్వహించనుంది.

ఉమ్మడి కృష్ణాజిల్లాలో రెండు పరీక్ష కేంద్రాలు

ఏకలవ్య గురుకుల విద్యాలయాలు జిల్లాలో లేవు. పశ్చిమ గోదావరి, తూర్పుగోదావరి, విశాఖ ఏజెన్సీ ప్రాంతాల్లో 28 వరకూ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో ఆరో తరగతిలో ప్రవేశానికి, 7, 8, 9 తరగతుల్లో బ్యాక్ లాగ్ సీట్ల భర్తీకి రాష్ట్ర వ్యాప్తంగా 10 వేల మందికి పైగా విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరికి అర్హత పరీక్షలు నిర్వహించేందుకు గురుకుల విద్యాలయ సంస్థ చర్యలు తీసుకుంది. ఏకలవ్య విద్యాలయాలు లేని జిల్లాల్లో ఎస్టీలకు ఏకలవ్య పాఠశాలల్లో చేరేందుకు అవసరమైన అర్హత పరీక్షను నిర్వహించేందుకు స్థానికంగా ఉన్న గిరిజన సంక్షేమ పాఠశాలలను గుర్తించింది. దీనిలో భాగంగా కృష్ణాజిల్లాలోని ఉయ్యూరు, ఎన్టీఆర్ జిల్లాలోని కొండపల్లిలో గల గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాలను పరీక్ష కేంద్రాలుగా ఎంపిక చేసింది. ఉయ్యూరులో 25 మంది, కొండపల్లిలో 65 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.



ఉయ్యూరులోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల

పకడ్బందీగా పరీక్షలు



ఆరో తరగతి, 7, 8, 9 తరగతుల్లో ఖాళీ సీట్ల భర్తీకి అర్హత పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేశాం. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ పరీక్ష కొనసాగుతుంది.

–కందాల కృష్ణమోహన్,
ప్రిన్సిపాల్, చీఫ్ సూపరింటెండెంట్, ఉయ్యూరు

మతిస్థిమితం లేని మహిళపై లైంగికదాడికి యత్నం

- విజయవాడ జీజీహెచ్‌లో నిర్మానుష్యంగా ఉన్న ప్రాంతంలో ఘటన
- అప్రమత్తమైన సెక్యూరిటీ సిబ్బంది, ప్రయివేటు అంబులెన్స్ డ్రైవర్లు

లబ్బీపేట(విజయవాడతూర్పు): మద్యం మత్తులో ఉన్న ఓ వ్యక్తి మతిస్థిమితం లేని మహిళ (20)పై లైంగిక దాడికి యత్నించగా సెక్యూరిటీ సిబ్బంది, ప్రైవేటు అంబులెన్స్ డ్రైవర్లు అప్రమత్తమై నిందితుడిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈ ఘటన విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో జనసంచారం లేని ప్రదేశంలో శుక్రవారం అర్ధరాత్రి 12 గంటలకు జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం.. కృష్ణాజిల్లా మచిలీపట్నంకు చెందిన మతిస్థిమితం లేని మహిళ రైళ్లలో యాచన చేస్తూ ఉంటుందని తెలిసింది. రెండు రోజులుగా ప్రభుత్వాస్పత్రి పరిసర ప్రాంతాల్లో తిరుగుతోంది. గుంటూరు జిల్లా పెద వడ్లపూడికి చెందిన కె.చంద్రశేఖరరావు(40) తాపీ పనులు చేస్తూ, రాత్రివేళ షెల్టర్స్‌లో పడుకుంటాడు. రెండు రోజుల కిందట కాలికి దెబ్బ తగలడంతో వైద్య పరీక్షల కోసం ప్రభుత్వాస్పత్రికి వచ్చి అక్కడే తిరుగుతున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి మద్యం తాగిన చంద్రశేఖరరావు ఆస్పత్రి మెయిన్ గేటు బయట తిరుగుతున్న మతిస్థిమితం లేని మహిళను గుర్తించాడు. ఆమెను అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఆస్పత్రి ఆవరణలో నిర్మానుష్యంగా ఉన్న (కాంపౌండ్‌వాల్ పక్కన ఆక్సిజన్ ట్యాంక్‌ల వెనుక ఖాళీ స్థలం) ప్రాంతానికి తీసుకెళ్లాడు. వారు అటుగా వెళ్లడం గమనించిన సెక్యూరిటీ సిబ్బంది, అంబులెన్స్ డ్రైవర్లు వెనుక వెంబడించారు. చీకట్లోకి తీసుకెళ్లి లైంగిక దాడికి యత్నిస్తుండగా నిందితుడిని పట్టుకున్నారు. అనంతరం వారిద్దరినీ తీసుకెళ్లి అవుట్‌పోస్టులో ఉన్న పోలీసులకు అప్పగించారు. వారు నిందితుడిని మాచవరం పోలీస్‌స్టేషన్‌కి తరలించారు. బాధిత మహిళకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆమె ఇచ్చిన నంబరుకు ఫోన్ చేయగా, బంధువులు స్పందించలేదని ఆస్పత్రి అధికారులు, పోలీసులు చెబుతున్నారు.

22 కిలోల గంజాయి స్వాధీనం

మైలవరం: గంజాయి అక్రమ రవాణా చేస్తున్న కొండా రమేష్, సిలారపు అజయ్‌లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 22 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు డీసీపీ అజిత వేజండ్ల తెలిపారు. మైలవరం పోలీస్ స్టేషన్‌లో శనివారం విలేకరుల సమావేశంలో డీసీపీ మాట్లాడుతూ ఇప్పటి వరకు 50 మంది గంజాయి రవాణాదారులను అరెస్టు చేశామని చెప్పారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

క్లుప్తంగా

ఫార్మసీ విద్యార్థిని అనసూర్యకు అరుదైన గౌరవం



లబ్బీపేట(విజయవాడతూర్పు): నగరంలోని కేవీఎస్ఆర్ సిద్దార్థ ఫార్మసీ కళాశాలలో బీ ఫార్మసీ నాల్గవ సంవత్సరం చదువుతున్న తన్నీరు అనసూర్యకు అరుదైన గౌరవం లభించింది. చెన్నైకు చెందిన ఎడ్యువర్సిటీ అడ్మిషన్ ఎక్స్‌పో 2023 నిర్వహించిన జర్నీ టు ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్ పోటీల్లో బెస్ట్ స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ ఇన్ ఫార్మసీ 2023 అవార్డును అందుకుంది. ఈ పోటీల్లో వివిధ రాష్ట్రాల నుంచి 75 మంది విద్యార్థులు పోటీ పడగా అనసూర్యకు ఆ ఘనత దక్కింది. ఈ సందర్భంగా శనివారం కళాశాల ప్రిన్సిపాల్ ఎ.సునీత, ఇతర అధ్యాపకులు అవార్డు పొందిన అనసూర్యకు అభినందనలు తెలిపారు.

ఎయిర్‌పోర్టు కారిడార్ పనులు పరిశీలన



పటమట(విజయవాడతూర్పు): రామవరప్పాడు రింగ్ నుంచి గన్నవరం వరకు జాతీయ రహదారి వెంబడి ఎయిర్‌పోర్టు కారిడార్ పనుల్లో నాణ్యత లోపాలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా రామవరప్పాడు రింగు, ప్రసాదంపాడు వద్ద జరుగుతున్న కారిడార్ పనుల్లో నూతన మోడల్ ఫ్లోరింగ్ టైల్స్‌లను పరిశీలించారు. టైల్స్ ఆకర్షణీయంగా కనిపించే విధంగా చేయాలని ఆదేశించారు. రోడ్డు వెంబడి ఉన్న షాపుల ముందు వేసిన ర్యాంపులను పరిశీలించారు.

సెక్యూరిటీ గార్డు కుటుంబానికి ఆర్థిక సాయం



లబ్బీపేట(విజయవాడతూర్పు): ప్రభుత్వ సిద్ధార్థ వైద్య కళాశాలలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తూ ఇటీవల గుండెపోటుతో మరణించిన వి. నాగేశ్వరరావు కుటుంబ సభ్యులకు శనివారం ఆర్థిక సాయం అందచేశారు. సహచర సెక్యూరిటీ గార్డులు, ఇతర సిబ్బంది కలిసి సేకరించిన మొత్తాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కంచర్ల సుధాకర్ చేతుల మీదగా నాగేశ్వరరావు భార్యకు అందచేశారు. అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. సుమైల తదితరులు పాల్గొన్నారు.

నగరాభివృద్ధికి నిబద్ధతతో కృషి



పటమట(విజయవాడతూర్పు): విజయవాడ నగరాన్ని అభివృద్ధి చేయటానికి తాము నిబద్ధతతో కృషి చేస్తున్నామని మేయర్ రాయన భాగ్యలక్ష్మి తెలిపారు. కమాండ్ కంట్రోల్ రూంలో శనివారం స్థాయీ సంఘం సమావేశం నిర్వహించారు. మొత్తం 18 అంశాలు ఎజెండాలోకి రాగా అందులో 16 అంశాలను ఆమోదిస్తూ తీర్మానం చేశారు. ఒక అంశాన్ని రికార్డు చేయగా, మరొకటి ర్యాటిఫై చేశారు. స్థాయీ సంఘం సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

శ్రీశ్రీనివాస గ్రావిటి విద్యార్థులకు ర్యాంకులు

మొగల్రాజపురం(విజయవాడతూర్పు):జేఈఈ మెయిన్స్–2023 ఫలితాల్లో తమ విద్యా సంస్థకు చెందిన విద్యార్థులు ఆలిండియా స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించారని శ్రీ శ్రీనివాస గ్రావిటీ విద్యాసంస్థల చైర్మన్ పరుచూరి శ్రీనివాసరావు చెప్పారు. జమ్మిచెట్టు సెంటర్ సమీపంలోని సంస్థ కార్యాలయంలో జేఈఈ–మెయిన్స్–2023లో ర్యాంకులు పొందిన విద్యార్థులను శనివారం అభినందించారు. ఎస్.రాహుల్ కౌశిక్ ఆలిండియా స్థాయిలో 34వ ర్యాంకు, కె.సిద్దార్థ 597వ ర్యాంకు, మోనాలి 726వ ర్యాంకు సాధించారని శ్రీనివాసరావు చెప్పారు. ఇంటర్మీడియట్ ఫలితాల్లో కూడా తమ విద్యాసంస్థకు చెందిన విద్యార్థులు మంచి ఫలితాలను పొందారన్నారు. ప్రతి ఏడాది తమ విద్యాసంస్థకు చెందిన విద్యార్థులు జేఈఈ–మెయిన్స్‌లో అత్యుత్తమ ర్యాంకులు పొందుతున్నారని వివరించారు. కళాశాల డైరెక్టర్ పరుచూరి నీలిమ, ప్రిన్సిపాల్ వై.ఫణి రాజ్ కుమార్‌తోపాటుగా అధ్యాపకులు ర్యాంకులు పొందిన విద్యార్థులను అభినందించారు.

పార్టీకి కార్యకర్తలే అతి పెద్ద సైన్యం

పటమట(విజయవాడతూర్పు): వైఎస్సార్ సీపీకి కార్యకర్తలే అతిపెద్ద సైన్యమని, ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయ సాధనకు అందరూ బాసటగా నిలవాల్సిన అవసరం ఉందని వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ తెలిపారు. 14 డివిజన్లో శనివారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే రోజుల్లో పార్టీ పటిష్టతకు తీసుకోవాల్సిన చర్యలు, భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికను వివరించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 14వ డివిజన్‌లో గతంలో ఎన్నడూ లేని అభివృద్ధి జరిగిందని చెప్పారు. అభివృద్ధిని తామే చేశామని అసత్యాలు ప్రచారం చేసే స్థానిక ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌కు 20 ఏళ్లగా ఇక్కడ ఉన్న సమస్యలు కనిపించలేదా అని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చాక దర్శిపేటలో ఎన్నో ఏళ్లగా ఉన్న ప్రధాన సమస్య అయిన వాటర్ పైప్ లైన్ ను పునరుద్ధరించడం, ఎన్టీఆర్ సర్కిల్ రోడ్, ఎన్ఎస్ఎమ్ స్కూల్ రోడ్, పుట్ట రోడ్డు అంబేడ్కర్ నగర్‌లో నిరుపయోగంగా ఉన్న కమ్యూనిటీ హాల్‌ని అభివృద్ధి చేసి స్థానిక ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ప్రతిపక్ష పార్టీలు చేసే అసత్య ప్రచారాలు తిప్పికొట్టే విధంగా ప్రభుత్వం చేసిన సంక్షేమం –అభివృద్ధి గురించి ప్రజలకు కార్యకర్తలు వివరించాలని సూచించారు. ఈ సందర్భంగా మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన క్లస్టర్ ఇన్‌చార్జిలకు, కన్వీనర్లకు, గృహ సారథులకు అభినందనలు తెలిపారు. సీనియర్ నాయకులు కడియాల బుచ్చిబాబు, 14వ డివిజన్ కార్పొరేటర్ చింతల సాంబయ్య, అధ్యక్షుడు శెట్టిఖం దుర్గా ప్రసాద్, చిమాట బుజ్జి, సుబ్బరాజు, చెలపాటి సన్నీ, పర్వతనేని గోవర్ధన్, ఊకోటి రమేష్, మరీదు ఉమా, మల్లెల లక్ష్మీనారాయణ, షేక్ భాదులా, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దేవినేని అవినాష్ , చిత్రంలో పార్టీ నాయకులు

జగనన్న హయాంలో జనరంజక పాలన

మేయర్ రాయన భాగ్యలక్ష్మి

కృష్ణలంక(విజయవాడతూర్పు): సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా చేసుకుని సీఎం జగనన్న జనరంజక పాలన అందిస్తున్నారని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. కృష్ణలంక 22వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ తాటిపర్తి కొండారెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన శంకుస్థాపనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ దోబీ ఖానాలో రూ.27లక్షలతో వృత్తిదారుల నివసించే షెడ్డు ఆధునికీకరణ పనులకు, రూ.7లక్షలతో స్వర్గపురి అవుట్‌పాల్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశామని పేర్కొన్నారు. అలాగే రూ.15 లక్షలతో నూతన పరికరాలతో ఆధునికీకరించిన జిమ్‌ను ప్రారంభించామని చెప్పారు. అవినాష్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో కోట్లాది రూపాయలు వెచ్చించి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో మాయమాటలు చెప్పి కాలం గడిపారే తప్పా ఏ రోజు కూడా ప్రజల కష్టసుఖాలు గురించి కానీ, వారికి ఏమి కావాలో ఎప్పుడైనా తెలుసుకునే ప్రయత్నం గానీ చేయలేదని విమర్శించారు. వైఎస్సార్ సీపీ పేదల ప్రభుత్వమని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. కేవలం శంకుస్థాపనలకే పరిమితం కాకుండా వెనువెంటనే పనులు ప్రారంభించి ఎలాంటి నాణ్యతా లోపం లేకుండా వీలైనంత త్వరగా పనులు పూర్తి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, వైఎస్సార్ సీపీ నాయకులు జోగారాజు, పులి రమణారెడ్డి, నాగిరెడ్డి, ఫజులుద్దీన్, జావీద్, బుజ్జి, గోపిరెడ్డి, చెన్నయ్య, కార్పొరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ భాగ్యలక్ష్మి, దేవినేని అవినాష్

విద్యార్థుల్లో రక్తహీనత నివారణకు చర్యలు

కలెక్టర్ ఢిల్లీరావు

పటమట(విజయవాడతూర్పు): విద్యార్థుల్లో రక్తహీనత నివారించేందుకు ఐరన్ మాత్రలు క్రమం తప్పకుండా అందించాలని కలెక్టర్ ఢిల్లీరావు తెలిపారు. పటమటలంకలోని కేఎస్ఆర్ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో విద్యార్థులకు ఐరన్‌ఫోలిక్ యాసిడ్ మాత్రలను శనివారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పారు. ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించి విద్యార్థుల్లో రక్తహీనత తగ్గించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. విద్యాసంస్థలకు దాదాపు 45 రోజుల పాటు వేసవి సెలవులు ప్రకటించిన నేపథ్యంలో మాత్రల వాడకం నిరంతరం జరగాలని, ఆరు వారాలకు సరిపడా మాత్రలు తల్లిదండ్రులకు అందిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థుల ఆరోగ్యానికి కోట్ల నిధులు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. నాడు–నేడు పథకం ద్వారా పాఠశాలల రూపురేఖలు పూర్తిగా మార్చారన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి సి. రేణుక మాట్లాడుతూ జిల్లాలో 728 పాఠశాలల్లో స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించి 13,491 మంది విద్యార్థులకు మైల్డ్, 15,648 మంది విద్యార్థులకు మోడరేట్, 129 మంది విద్యార్థులకు సివియర్ రక్తహీనత ఉన్నట్లు గుర్తించామని వెల్లడించారు. వేసవి సెలవుల్లో వినియోగించేలా ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు అందిస్తున్నామన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం. సుహాసిని, ఆర్‌బీఎస్‌కె ప్రోగ్రాం అధికారి డాక్టర్ జి. మాధవి, విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కేవి ఎల్ఎన్ కుమార్, డెప్యూటీ డీఈవో కొండ రవికుమార్, ఎస్‌పిహెచ్‌వో నరసింహానాయుడు, పీహెచ్‌సీ డాక్టర్ మొబిన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. పద్మ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినులకు మాత్రలు అందిస్తున్న జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు తదితరులు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): రింగ్‌రోడ్డు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 8 నుంచి 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని ఏపీసీపీడీసీఎల్ గుణదల డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు పి.హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. జేపీనగర్, ఎల్ఐసీ కాలనీ, మిథులా నగర్, క్రీస్తురాజుపురం కొండ ప్రాంతం, అమ్మ కళ్యాణమండపం ఏరియా, సున్నపుబట్టీల సెంటర్, ఆర్‌సీఎం చర్చి ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఆయా ప్రాంతాల్లోని విద్యుత్ వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని కోరారు.

పుస్తకాలన్నీ విద్యార్థులకు అందించాలి

ఆటోనగర్: ఈ విద్యాసంవత్సరంలో వచ్చిన ప్రతి పుస్తకాన్ని విద్యార్థులకు అందించే బాధ్యత ఉపాధ్యాయులదేనని కృష్ణా జిల్లా డీఈవో తాహెరా సుల్తానా అన్నారు. శనివారం జవహర్ ఆటోనగర్‌లోని జిల్లా ప్రభుత్వ పాఠ్యపుస్తకముల విక్రయ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. కృష్ణా జిల్లాకు సంబంధించి ఎన్ని పాఠ్యపుస్తకాలు వచ్చాయని ఆ విక్రయ కేంద్రం మేనేజర్ ఆంజనేయులును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు ఇచ్చే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

దాహార్తి తీర్చడం అభినందనీయం

లబ్బీపేట(విజయవాడతూర్పు): వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. మాజీ కార్పొరేటర్ బుర్రి శామ్యూల్ జ్ఞాపకార్థం మహాత్మాగాంధీరోడ్డులోని జార్జిపేట వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం అవినాష్ ప్రారంభించి, ప్రజలకు మజ్జిగ అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం వేలాది మంది రాకపోకలు సాగించే మహాత్మాగాంధీరోడ్డులో చలివేంద్రం ఏర్పాటు చేయడం మంచి పరిణామం అన్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ స్వచ్ఛంద సంస్థలు ముందుకు వస్తూ ఏర్పాటు చేస్తున్నాయన్నారు. శామ్యూల్ కుమారులు ఎస్సీ యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు బుర్రి బాబూరావు, 19వ డివిజన్ వైఎస్సార్ సీపీ అధ్యక్షులు బుర్రి జగజ్జీవన్‌రావు, డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, కార్పొరేటర్ రెహానా నాహీద్, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అలీం, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ఎండీ అబీద్, ఉలసాల జక్రయ్య, దేవదానం, పచ్చగోళ్ల ప్రసాద్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభించి మజ్జిగ పంపిణీ చేస్తున్న దేవినేని అవినాష్, బుర్రి బాబూరావు, జగజ్జీవన్‌రావు

అడ్వాన్స్ టాక్స్‌పై వీఎంసీకి ఆదాయం

పటమట(విజయవాడతూర్పు): విజయవాడ నగరపాలక సంస్థకు 2023–24 ఆర్థిక సంవత్సరంలో ఆస్తి, ఖాళీ స్థలాల పన్నుల్లో ముందస్తు పన్నుల చెల్లింపులు ఆశాజనకంగా వచ్చాయి. నగరంలోని 64 డివిజన్లలో 2,12,413 ఎసెస్‌మెంట్‌లకు రూ.169.58 కోట్లు డిమాండ్ ఉండగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మందస్తు పన్నులపై 5 శాతం రాయితీ పథకంతో రూ. 50.84 కోట్లు వసూలయ్యాయి. ఇంకా రూ. 118.73 కోట్లు వసూలు కావాల్సి ఉంది. 5 శాతం రాయితీ పథకం ఆదివారంతో ముగుస్తుందని డెప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) డి. వెంకటలక్ష్మి తెలిపారు. నగరంలోని అన్ని డివిజన్లలో ఉన్న వీఎంసీ క్యాష్ కౌంటర్లు ఉదయం 9 గంటల నుంచి రాత్రి 11గంటల వరకు పనిచేస్తాయని తెలిపారు. ఈ అవకాశాన్ని పన్నుల చెల్లింపుదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎన్టీఆర్‌కు చంద్రబాబు వెన్నుపోటు

దేవినేని అవినాష్

గుణదల(విజయవాడ తూర్పు): టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్.టి.రామారావుకు వెన్నుపోటు పొడిచి, ఆయన చివరి రోజుల్లో ఎంతో క్షోభకు గురి చేసిన వ్యక్తి చంద్రబాబు అని వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్ అన్నారు. గుణదలలోని వైఎస్సార్ సీపీ కార్యాయలంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో అవినాష్ మాట్లాడారు. రాజకీయంగా లబ్ధి పొందేందుకే ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను నిర్వహించారని దుయ్యబట్టారు. ఎన్టీఆర్‌ను మానసిక వేదనకు గురి చేసిన టీడీపీ నాయకులకు ఆయన శతజయంతి ఉత్సవాలు నిర్వహించే అర్హత లేదన్నారు. టీడీపీ అధికారంలో లేనప్పుడు మాత్రమే చంద్రబాబు, టీడీపీ నాయకులకు ఎన్టీఆర్ గుర్తుకు రావడం బాధాకరమన్నారు. శత జయంతి ఉత్సవాల్లో పౌరాణిక నాటకాలతో పాటు ఎన్టీఆర్ చివరి రోజుల్లో చంద్రబాబు గురించి మాట్లాడిన మాటల వీడియోలను ప్రదర్శిస్తే బాగుండేదన్నారు. ఎన్టీఆర్ ఆయన చివరి రోజుల్లో అనుభవించిన మానసిక వేదన, అందుకు కారణమైన వ్యక్తుల గురించి ప్రజలకు తెలిసేదన్నారు. ఎన్టీఆర్ పేరును రాష్ట్ర ప్రజలు మర్చిపోవాలని చంద్రబాబు ఎన్నో కుట్రలు చేశారన్నారు. రాష్ట్రంలో ప్రజా బలంతో గెలిచిన వ్యక్తులు ఎన్టీఆర్, వైఎస్ రాజశేఖరరెడ్డి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేన్నారు. ఎన్టీఆర్ పెట్టిన పార్టీని బలవంతంగా ఆయన నుంచి లాక్కున్న నీచుడు చంద్రబాబు అన్నారు. ఎన్టీఆర్ పేరును జిల్లాకు పెట్టిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కుతుందని చెప్పారు. శతజయంతి ఉత్సవాల్లో జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తావన లేకపోవడం అత్యంత విచారకరమన్నారు. జూనియర్ ఎన్టీఆర్, హరికృష్ణను చంద్రబాబు వాడుకుని వదిలేశారని గుర్తు చేశారు. తమిళ నటుడు రజనీకాంత్, దేవినేని నెహ్రూ మంచి స్నేహితులన్నారు. చంద్రబాబు ఇచ్చిన స్క్రిప్ట్‌నే రజనీకాంత్ చదివాడన్నారు. శత జయంతి ఉత్సవాల్లో జూనియర్ ఎన్టీఆర్ ఫ్లెక్సీలు, బ్యానర్లు కట్టకుండా చంద్రబాబు అడ్డుకున్నాడన్నారు. వాడుకుని వదిలేయడం చంద్రబాబు నైజమన్నారు. రాబోయే రోజుల్లో ఎన్టీఆర్ అభిమానులే టీడీపీకి బుద్ధి చెబుతారన్నారు. డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ, కార్పొరేటర్లు బి.ప్రవల్లిక, తంగిరాల రామిరెడ్డి, కె.అంబేద్కర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దేవినేని అవినాష్

రేపు గురు విశ్వస్ఫూర్తి జయంతి



మాట్లాడుతున్న ఉమానాథశర్మ, చిత్రంలో రాజేష్, సురేంద్ర

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): సైంటిఫిక్ సెయింట్ గురు విశ్వస్ఫూర్తి 83వ జయంతి పెనుగంచిప్రోలు గ్రామంలోని స్ఫూర్తి ధామంలో సోమవారం నిర్వహిస్తున్నామని స్ఫూర్తి కుటుంబం ప్రతినిధులు ఉమానాథశర్మ, ఎ.రాజేష్ తెలిపారు. శనివారం పాలిక్లీనిక్ రోడ్డులోని ఫంక్షన్ హాల్లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమానాథ శర్మ మాట్లాడుతూ కుల, మత, వర్గ, ప్రాంత భేదాలు లేకుండా మనిషి–మానవత్వం మాత్రమే కేంద్రంగా గురు విశ్వస్ఫూర్తి ప్రతిపాదించారన్నారు. ఊహలు, కల్పనలకు తావులేని ఆచరణ సిద్ధాంతం ఆయనదని చెప్పారు. మమత, అప్యాయత, ఆదరణ నిండిన మానవతా రక్షతి రక్షితా అనే నినాదంతో ఆయన అనేక పుస్తకాలను రచనలు చేశారని వివరించారు. గురువిశ్వస్ఫూర్తి వారు ఇటీవలే కన్నుమూశారన్నారు. సర్వమానవాళికి నవ జీవన మార్గం చూపిన ఆధ్యాత్మిక విశ్వ గురువు విశ్వస్ఫూర్తి 83వ జయంతిని ఆయన శాశ్వతంగా కొలువై ఉన్న స్ఫూర్తి ధామంలో ఘనంగా నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఆయన ఆశయాలను ప్రవచనాలను ఏవిధంగా ముందుకు తీసుకువెళ్లాలనే అంశంపై చర్చలు, సమావేశాలు సోమవారం నిర్వహిస్తామని చెప్పారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని భక్తులు సంయుక్తంగా గురువిశ్వస్ఫూర్తి జయంతి నిర్వహిస్తున్నామన్నారు. సురేంద్ర పాల్గొన్నారు.

బాలల రక్షణకు భరోసా చైల్డ్‌లైన్



మాట్లాడుతున్న జిల్లా బాలల సంరక్షణ అధికారి జాన్సన్

కృష్ణలంక(విజయవాడతూర్పు): ఆపదలో ఉన్న బాలల రక్షణకు భరోసాగా చైల్డ్‌లైన్–1098 ఉంటుందని జిల్లా బాలల సంరక్షణ అధికారి వై.జాన్సన్ అన్నారు. కృష్ణలంకలోని పొట్టి శ్రీరాములు నగర పాలక సంస్థ పాఠశాల ఆవరణంలో చైల్డ్‌లైన్–1098, ఫోరం ఫర్ చైల్డ్‌రైట్స్ ఆధ్వర్యంలో శనివారం సచివాలయ మహిళా పోలీసు సిబ్బంది, మహిళా శిశు సంక్షేమ శాఖ సహకారంతో బాలల అవగాహన కోసం ఓపెన్ హౌస్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జాన్సన్ మాట్లాడుతూ బాలలందరూ ఆనందంగా ఉండే సమాజాన్ని, బాల్య వివాహాలు లేని సమాజాన్ని అందరూ కలిసి నిర్మించుకోవాలన్నారు. ఆపదలో ఉన్న బాలల రక్షణకు చైల్డ్‌లైన్–1098 టీం చేస్తున్న సేవలను అభినందించారు. బాలలు ఆపదలో ఉంటే వెంటనే చైల్డ్‌లైన్–1098కు గానీ, 100కు గానీ, 112కు గానీ, ఉమెన్ హెల్ప్‌లైన్ 181కు గానీ ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. చైల్డ్‌లైన్ జిల్లా కో ఆర్డినేటర్ అరవ రమేష్ మాట్లాడారు. బర్డ్స్ ఎన్‌జీవో సంస్థ కార్యదర్శి కె.ప్రకాష్ మాట్లాడుతూ బాలలు చదువు ద్వారానే జీవితంలో ఉన్నతస్థితికి చేరుకోగలరని తెలిపారు. సెంటర్ కో ఆర్డినేటర్ పి.నాగరాజు, సభ్యులు సూరిబాబు, అబ్రహం, ప్రవీణ్, సచివాలయ మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో శారద విద్యార్థుల ప్రతిభ

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): జేఈఈ–మెయిన్స్–2023 ప్రవేశ పరీక్షా ఫలితాల్లో తమ విద్యా సంస్థకు చెందిన విద్యార్థులు వివిధ కేటగిరిల్లో మంచి ర్యాంకులు సాధించారని శారద విద్యాసంస్థల చైర్మన్ వై.రమేష్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయిలో యు.లిఖిత (902), డి.బద్రినాథ్ (916), యం.గణేష్ పవన్ గోకుల్(1296), కె.విధాత్రి (1926), యం.కీర్తన (2302), జి.షణ్ముఖరెడ్డి(2435), వి.అభిఘ్నశ్రీ (3322), వి.కీర్తన (4486), జి.తేజస్విని (2824), వై.రూన్సీలక్ష్మీ (3686) ర్యాంకులు పొందారని పేర్కొన్నారు. తమ విద్యాసంస్థ నుంచి మొత్తం 650 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరు కాగా వారిలో 350 మందికి పైగా మంచి ర్యాంకులు పొందారని విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ వై.శారదాదేవి పేర్కొన్నారు. ఒత్తిడి లేని విలువలతో కూడిన విద్య, విద్యార్థుల క్రమశిక్షణ, ఆన్‌లైన్ పరీక్షా ప్రణాళిక విద్యార్థులకు ఎంతో అనుకూలించిందని తెలిపారు. ర్యాంకులు పొందిన విద్యార్థులకు కళాశాల సలహాదారుడు ఈఎస్ఆర్‌కే ప్రసాద్, కళాశాల జనరల్ మేనేజర్ జీవీ రావు అభినందించారు.



యు.లిఖిత(902) డి.బద్రినాథ్(916) జి.తేజస్విని(1024)

జేఈఈ మెయిన్స్‌లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): జేఈఈ మెయిన్స్–2023 ఫలితాల్లో శ్రీచైతన్య ఐఐటీ అకాడమీ విద్యార్థులు అత్యధిక సంఖ్యలో ఆలిండియా ర్యాంకులు సాధించి జాతీయ స్థాయిలో సత్తా చాటారని శ్రీచైతన్య విద్యాసంస్థల ఈజీఎం ఎం.మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయిలో ఓపెన్ కేటగిరిలో ఆలిండియాలో మొదటి నుంచి పది ర్యాంకులతో పాటుగా 100లోపు 23 ర్యాంక్‌లు తమ విద్యాసంస్థ కైవసం చేసుకుందని పేర్కొన్నారు. ఆలిండియా ఓపెన్ కేటగిరిలో విజయవాడ నగరానికి చెందిన కె.సాయినాథ్ శ్రీమంత్ 10వ ర్యాంకు పొందారని తెలిపారు. వంద లోపు 9 ర్యాంకులు, 200 లోపు 19 ర్యాంకులు, 500 లోపు 37 ర్యాంకులు, 1000 లోపు 65 ర్యాంకులు పొందారని తెలియజేశారు. ఈ విజయాలు ఒక్క విజయవాడ శ్రీచైతన్య విద్యార్థులవేనన్నారు. ఇంతటి ఘన విజయం మరే ఏ ఇతర విద్యాసంస్థలకు రాలేదని తెలిపారు. అపూర్వ విజయాన్ని సాధించడంలో దోహదపడిన విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందికి, తల్లిదండ్రులకు శ్రీచైతన్య విదాసంస్థల చైర్మన్ బీఎస్.రావు, అకడమిక్ డైరెక్టర్ సుష్మతో పాటుగా విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డీన్స్ పి.వెంకటేశ్వరరావు, పి.మురళీరావు, కె.శ్రీనివాసరావు, కృష్ణారెడ్డి అభినందనలు తెలిపారు.




విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు



సాయినాథ్ శ్రీమంత్ 10వ ర్యాంకు | ఎన్.ధరమ్‌తేజ్‌రెడ్డి 42వ ర్యాంకు | డి.వెంకట యోగేష్ 43వ ర్యాంకు

జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి

ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు



చర్చావేదికలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

కృష్ణలంక(విజయవాడతూర్పు): ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు డిమాండ్ చేశారు. గవర్నర్‌పేటలోని బాలోత్సవ్ భవన్‌లో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని కోరుతూ చర్చా వేదిక నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న లక్ష్మణరావు మాట్లాడుతూ గ్రూప్ 1,2,3,4 నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయనందున వయోపరిమితిని 47 ఏళ్లకు పెంచాలని విన్నవించారు. లైబ్రేరియన్ పోస్టులను గత ఎనిమిదేళ్లుగా భర్తీ చేయడం లేదని, వాటికి కూడా నోటిఫికేషన్ విడుదల చేయాలని తెలిపారు. డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి లెనిన్‌బాబు మాట్లాడుతూ గ్రూప్ ఉద్యోగాలకు నెగిటివ్ మార్కుల తీసివేయాలని, ఎస్సై, పోలీస్ కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహించాలన్నారు. డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రాము, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లెనిన్‌బాబు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసన్నకుమార్, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వరరావు, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆంధ్ర మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

తెల్లారె... పొంగిపొర్లె

భాగ్యనగరాన్ని ముంచెత్తిన వాన.. అరగంటలోనే అతలాకుతలం

• వీధుల్లో పోటెత్తిన వరద.. ఇళ్లలోకి చేరిన నీరు • కొట్టుకుపోయిన కార్లు, బైకులు



సాక్షి, హైదరాబాద్: వేకువజామున ఒక్కసారిగా కుండపోతగా కురిసిన వర్షం మహా నగరాన్ని అతలాకుతలం చేసింది. అరగంటపాటు ఏకధాటిగా భారీ వర్షం రాజధానిని ముంచెత్తింది. ప్రధాన రహదారులు గోదావరిని తలపించగా.. నాలాలు వాగులై ఉప్పొంగి ప్రవహించాయి. వీధుల్లో వరద సునామీలా విరుచుకుపడింది. వరద ఉధృతికి కొన్ని ప్రాంతాల్లో కార్లు, బైకులు కొట్టుకుపోయాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమై.. ఇళ్లలోకి నీరు చేరింది. చెట్లు విరిగిపడ్డాయి. కరెంట్ వైర్లు తెగిపడ్డాయి. భారీగా కురిసిన వాన జనాన్ని అవస్థల పాలుచేసింది. తెల్లవారుజామున 5.30 గంటల ప్రాంతంలో ఉరుములు మెరుపులు ఈదురుగాలులు ప్రారంభం కాగా, 6 గంటల నుంచి అరగంటపాటు కుండపోతగా వర్షం కురిసింది. ఆ తర్వాత తగ్గుముఖం పట్టి రెండు గంటలపాటు తేలికపాటిగా కురిసిన వర్షంతో హైదరాబాద్ నగరం తడిసి ముద్దయింది.

రికార్డు స్థాయిలో...

➡ హైదరాబాద్‌లోని హయత్‌నగర్ విఠల్‌వాడిలో అత్యధికంగా 7.8 సెం.మీ. శేరిలింగంపల్లి ఖాజాగూడలో 7.3 సెం.మీ., మల్కాజిగిరి ప్రశాంత్‌నగర్‌లో 6.8 సెం.మీ., ముషీరాబాద్ చిలకలగూడలో 6.5, అంబర్‌పేట బతుకమ్మ కుంట, షేక్‌పేట 6.3, ఎల్బీస్టేడియం, కూకట్‌పల్లిలో 6.2 సెం.మీ చొప్పున వర్షపాతం నమోదైంది. మిగతా ప్రాంతాల్లో 5 సెం.మీ. వరకు వర్షపాతం నమోదైంది.

➡ నల్లకుంట పద్మకాలనీ వీధుల్లో వరద ప్రవాహం కాలనీవాసులను భయాందోళనలకు గురిచేసింది. అపార్ట్‌మెంట్ సెల్లార్లలోకి నీళ్లు వచ్చాయి. వర్షం తగ్గిన తర్వాత ఇళ్లల్లోకి భారీగా మురుగు వచ్చి చేరింది. నాలా పనులు జరుగుతుండటంతో.. రోడ్ల పక్కన ఉన్న కరెంట్ స్తంభాలు కూలిపోయాయి. వరద ప్రవాహానికి బైకులు, కార్లు నాలాలోకి కొట్టుకొచ్చాయి. గంటపాటు ఏం జరుగుతుందో అర్థం కాక.. ఇళ్లు కూలిపోతాయా అన్న భయంతో ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని తల్లడిల్లిపోయారు.

➡ బండ్లగూడ జాగీర్ పరిధిలోని హైదర్ షాకోట్‌లో వర్షానికి పార్కు నీటిమయంగా మారింది. రంగారెడ్డి జిల్లా మణికొండ మున్సిపాలిటీ పంచవటి కాలనీలో వర్షానికి రోడ్లన్నీ జలమయం అయ్యాయి.

➡ భారీ వర్షానికి లక్డీకాపూల్ మెట్రో స్టేషన్ కింద వర్షపు నీరు నిలిచిపోయింది. ఉప్పల్, రామంతపూర్, అంబర్‌పేట్‌లో భారీ వర్షం కురిసింది. బషీర్‌బాగ్, అబిడ్స్, నారాయణగూడ, ముషీరాబాద్ తదితర ప్రాంతాల్లో వాన బీభత్సం సృష్టించింది. చెట్లు విరిగిపడ్డాయి. లోతట్టు ప్రాంతాల్లో వాన నీరుచేరడంతో నదులను తలపిస్తున్నాయి.

మరో నాలుగు రోజులు

రాష్ట్రంలో రానున్న నాలుగు రోజులపాటు విస్తారంగా వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆదివారం వడగళ్లతో కూడిన భారీ వర్షాలు పడతాయని తెలిపింది. దీంతో హైదరాబాద్‌లో ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. మొత్తం మీద ఏప్రిల్‌లోసాధారణ వర్షపాతం 15.5 మి.మీ. ఉండగా 50.8 మిల్లీమీటర్లు నమోదై రికార్డు సృష్టించింది.

సికింద్రాబాద్‌లో నాలాలో కొట్టుకుపోయి చిన్నారి మృతి

రాంగోపాల్‌పేట్ : పాల ప్యాకెట్ కొనేందుకు సోదరుడితో కలిసి దుకాణానికి వెళ్లిన ఓ చిన్నారి ప్రమాదవశాత్తు నాలాలో పడి మరణించింది. ఈ ఘటన సికింద్రాబాద్‌లోని మహంకాళి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. కళాసిగూడ ధన్‌బజార్‌కు చెందిన శ్రీనివాసులు, రేణుక దంపతులకు కార్తీక్ (15), మౌనిక (11) సంతాన. శ్రీనివాసులు గోల్డ్‌స్మిత్ వద్ద పని చేస్తూ జీవనం సాగిస్తుంటారు. భార్య ఇంటి వద్దే చిన్న దుకాణం నడిపిస్తుంది. కుమారుడు కార్తీక్ మానసిక వికలాంగుడు. శనివారం ఉదయం తనకు ఆకలిగా ఉందని కార్తీక్ చెప్పడంతో బయటకు వెళ్లి పాల ప్యాకెట్ తీసుకురమ్మని తల్లి మౌనికకు చెప్పింది. తాను కూడా వెళ్తానని కార్తీక్ చెప్పడంతో తల్లి ఇద్దరినీ పంపింది. ఉదయం 6 గంటల నుంచే సికింద్రాబాద్‌లో భారీ వర్షం కురుస్తోంది. అప్పటికే కళాసీగూడ ప్రభుత్వ పాఠశాల వద్ద పెద్దఎత్తున వర్షం నీరు చేరింది. 6.30 ప్రాంతంలో ఇద్దరూ స్కూలు వద్దకు చేరుకుని రోడ్డు పక్క నుంచి నడుచుకుంటూ వెళ్తున్నారు. అయితే సీసీ రోడ్డు కోసం గుంత తవ్వి ఉంచడంతో కార్తీక్ కింద పడిపోయాడు. అయితే మౌనిక అన్నను లేపి నిల్చోబెట్టే క్రమంలో నీళ్లతో నిండిన గుంతలో పడి నాలాలోకి కొట్టుకుపోయింది. వెంటనే చుట్టుపక్కల వాళ్లు వచ్చి ప్రయత్నించినా వరదనీటి ఉధృతికి క్షణాల్లో కొట్టుకుని పోయింది. ఆ తర్వాత సహాయక సిబ్బంది నాలాలో వెతుకుతుండగా అర కిలో మీటర్ దూరంలో పార్క్‌లేన్ వద్ద భారీ మ్యాన్ హోల్‌లో తట్టుకుని ఆగిపోయింది. సహాయక బృందాలు బాలికను బయటకు తీయగా, అప్పటికే మరణించింది. అధికారుల నిర్లక్ష్యం, సమన్వయలోపమే చిన్నారిని బలి తీసుకుందని స్థానికులు ఆరోపిస్తున్నారు.



వ్యాయామమే మంచి మందు

మానసిక ఆరోగ్యానికి దీన్ని మించింది లేదు

• మందుల కంటే వ్యాయామంతోనే 1.5 రెట్లు ఎక్కువ ప్రయోజనం
• శారీరకంగా చురుకుగా ఉంటే నిరాశ, విచారం, ఆందోళన తక్కువే
• సౌత్ ఆస్ట్రేలియా విశ్వవిద్యాలయం పరిశోధన
• 1.28 లక్షల మందిపై అధ్యయనం
• బ్రిటిష్ జర్నల్ ఆఫ్ స్పోర్ట్స్ మెడిసిన్‌లో కథనం

సాక్షి, అమరావతి: ప్రతి రోజూ అర గంటపాటు నడక, పరుగు, సైక్లింగ్, ఈత.. ఇలా ఏదో ఒకదాన్ని నిత్యకృత్యంగా చేసుకున్నవారు మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని వైద్య నిపుణులు చెబుతున్నారు. నిత్యం వ్యాయామాన్ని ఒక అలవాటుగా మార్చుకుంటే చాలా వరకు వ్యాధులను దరి చేరకుండా చూసుకోవచ్చని పేర్కొంటున్నారు. కేవలం శారీరకంగానే కాకుండా మానసిక ఆరోగ్యానికి సైతం వ్యాయామాన్ని మించిన మందు లేదని వివరిస్తున్నారు. ఈ మేరకు అధ్యయనాలు సైతం ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయని అంటున్నారు. మందుల కంటే కూడా వ్యాయామంతోనే 1.5 రెట్లు ఎక్కువ ప్రయోజనం ఉంటుందని స్పష్టం చేస్తున్నారు. శారీరకంగా చురుకుగా ఉంటే విచారం, ఆందోళన, బాధ తదితరాలు తక్కువ స్థాయిలోనే ఉంటాయని పేర్కొంటున్నారు. ఈ మేరకు సౌత్ ఆస్ట్రేలియా యూనివర్సిటీ పరిశోధకులు ఓ అధ్యయనం నిర్వహించారు. ఇందులో భాగంగా 1.28 లక్షల మందిని పరిశీలించారు. ఆయా మానసిక సమస్యలను అధిగమించడానికి మందులు, కౌన్సెలింగ్ కంటే కూడా శారీరక శ్రమ చేస్తే 1.5 రెట్లు ఎక్కువ ప్రభావవంతంగా ఉంటోందని వెల్లడించారు. ఈ అధ్యయనం ఆధారంగా గుర్తించిన అంశాలను బ్రిటిష్ జర్నల్ ఆఫ్ స్పోర్ట్స్ మెడిసిన్‌లో తాజాగా ప్రచురించారు.

మానసిక ఆరోగ్యంపై సానుకూల ప్రభావం

పరిశోధకులు తమ అధ్యయనంలో భాగంగా దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, గర్భిణులు, నిరాశ, ఆందోళన, ఆత్మన్యూనతతో బాధపడే వారిని పరిశీలించారు. ఈ క్రమంలో శారీరక శ్రమ/వ్యాయామం చేసేవారిలో నిరాశ, ఒత్తిడి, ఆందోళన వంటివి తగ్గుముఖం పట్టాయని గుర్తించారు. తీవ్ర డిప్రెషన్‌తో బాధపడుతున్న గర్భిణులు, హెచ్ఐవీ, కిడ్నీ వ్యాధిగ్రస్తులు వ్యాయామంతో ఎక్కువ ప్రయోజనాలు పొందుతున్నట్టు స్పష్టమైంది.

ప్రతి ఎనిమిది మందిలో ఒకరు

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) ప్రకారం .. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఎనిమిది మందిలో ఒకరు మానసిక రుగ్మతతో బాధపడుతున్నారు. దీంతో మానసిక ఆరోగ్య సంరక్షణకు ప్రపంచవ్యాప్తంగా ఏటా దాదాపు 2.5 ట్రిలియన్ డాలర్ల వ్యయం చేస్తున్నారు. ఈ వ్యయం 2030 నాటికి 6 ట్రిలియన్ డాలర్‌లకు పెరుగుతుందని అంచనా.

మంచి హార్మోన్‌లు పెరుగుతాయి

నడక, వ్యాయామం, పరుగు, ఏరోబిక్స్ వంటివాటితో శరీరానికి మంచి చేసే హార్మోన్‌లు విడుదల అవుతాయని నిపుణులు చెబుతున్నారు. ఈ వ్యాయామం వల్ల శరీరంలోని అడ్రినాలిన్, కార్టిసాల్ వంటి ఒత్తిడి హార్మోన్ల స్థాయిలు తగ్గుతాయని పేర్కొంటున్నారు. శారీరక శ్రమ ఒత్తిడిని తగ్గించే ఎండార్ఫిన్‌ల ఉత్పత్తిని ప్రేరేపిస్తుందని అంటున్నారు.

రోజూ అరగంట చేసినా మంచి ఫలితాలు..



ప్రస్తుతం అన్ని వయసులవారు తీవ్ర ఒత్తిడితో కూడిన జీవితాన్ని గడుపుతున్నారు. ఈ క్రమంలో రోజూ కనీసం అరగంటపాటు నడక, స్విమ్మింగ్, రన్నింగ్, సైక్లింగ్, జాగింగ్, డ్యాన్సింగ్, ఏరోబిక్స్ వంటి వాటికి సమయం కేటాయించాలి. ఈ వ్యాయామం బీపీ, షుగర్, ఊబకాయం వంటివి రాకుండా శారీరక, మానసిక ఆరోగ్యాలకు మేలు చేకూరుస్తుంది. రోజూ శారీరక శ్రమ చేయడం వల్ల శరీరంలో మంచి హార్మోన్ల ఉత్పత్తి పెరుగుతుంది. ఒత్తిడి, నిరాశ, ఆందోళనల నుంచి దూరం కావచ్చు.

– డాక్టర్ రాధికారెడ్డి, రిజిస్ట్రార్,
డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయం, విజయవాడ

రోడ్డు ప్రమాదంలో హార్టికల్చర్ వర్సిటీ వీసీ భార్య మృతి

కారు చెట్టును ఢీకొట్టడంతో ప్రమాదం

ఉంగుటూరు: కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టిన ఘటనలో వెంకట్రామన్నగూడెం హార్టికల్చర్ యూనివర్సిటీ వీసీ తోలేటి జానకీరామ్ భార్య ఉషశ్రీ(54) మృతిచెందారు. వీసీ జానకీరామ్, కారు డ్రైవర్ శ్రీనివాస్‌ప్రసాద్‌లు తీవ్రంగా గాయపడ్డారు. పశ్చిమగోదావరి జిల్లా ఉంగుటూరు మండలం చేబ్రోలు వద్ద శనివారం వేకువజామున 3.40 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. డ్రైవర్ నిద్ర మత్తులో ఉండటం వల్ల ఈ ప్రమాదం జరిగినట్టు పోలీసులు తెలిపారు. తాడేపల్లిగూడెం శివారు వెంకట్రామన్నగూడెం వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ వీసీ జానకీరామ్, భార్య ఉషశ్రీ కడప జిల్లా అనంతరాజుపేటలో జరిగిన అగ్రి ల్యాబ్ ప్రారంభోత్సవంలో శుక్రవారం పాల్గొన్నారు. అక్కడి నుంచి తిరిగి వస్తుండగా చేబ్రోలు వద్ద ఈ ప్రమాదం జరిగింది. జానకీరామ్, ఉషశ్రీ, శ్రీనివాస్‌ప్రసాద్‌లు తీవ్ర గాయాలపాలవడంతో వారిని 108లో తాడేపల్లిగూడెం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ఉషశ్రీని రాజమండ్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో ఆమె ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఆమె మృతదేహాన్ని తిరిగి తాడేపల్లిగూడెం ప్రభుత్వాస్పత్రికి తీసుకొచ్చి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. అంత్యక్రియల నిమిత్తం ఆమె మృతదేహాన్ని గుంటూరుకు తరలించారు. డ్రైవర్ శ్రీనివాస్‌ను రాజమండ్రి ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. చేబ్రోలు ఎస్ఐ స్వామి కేసు దర్యాప్తు చేస్తున్నారు.



గాయాలైన వీసీ జానకీరామ్, ఉషశ్రీ, డ్రైవర్లను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలిస్తున్న దృశ్యం

లారీని ఢీకొట్టిన ఆయిల్ ట్యాంకర్లు

నూనె నేలపాలు.. నూనె కోసం ఎగబడ్డ జనం

ఆత్మకూరు రూరల్: శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా మర్రిపాడు సమీపంలో 67వ నంబర్ జాతీయ రహదారిపై నిలిపి ఉన్న బొగ్గు లారీని శనివారం తెల్లవారుజామున రెండు ఆయిల్ ట్యాంకర్లు ఢీకొట్టాయి. దీంతో ట్యాంకర్లు పగిలిపోయి ఆయిల్ రోడ్డుపై పారింది. దీంతో స్థానికులు తండోపతండాలుగా వచ్చి ట్యాంకర్ల నుంచి కారిన వంట నూనెను బిందెలు, బకెట్లలో తోడుకుని వెళ్లారు. ప్రమాదంలో గాయపడిన ఇద్దరు లారీ డ్రైవర్లను పోలీసులు ఆత్మకూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మర్రిపాడు ఎస్ఐ విశ్వనాథరెడ్డి సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు. రోడ్డుపై పడిన ఆయిల్ కారణంగా వాహన ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున జేసీబీతో తొలగించి రహదారిపై రాకపోకలు సాఫీగా జరిగేలా చర్యలు చేపట్టారు. కాగా, శనివారం జరిగిన మరో ఘటనలో ఇదే జాతీయ రహదారిపై గంగుంట సమీపంలో ఆగి ఉన్న లారీని వెనుక నుంచి వచ్చిన మరో రెండు లారీలు ఒకదాని తర్వాత ఒకటి ఢీకొట్టడంతో వాటిలో ఉన్న ఇద్దరు డ్రైవర్లు స్వల్పంగా గాయపడ్డారు.

చంద్రబాబు, పవన్ మళ్లీ భేటీ

▶ మొదటి పేజీ తరువాయి

ఏకాంతంగా సమావేశమైన ఇరువురు ఆ వివరాలను మాత్రం బయటకు వెల్లడించలేదు. గతంలో విజయవాడ, హైదరాబాద్‌లో ఒకరినొకరు కలుసుకున్నప్పుడు సంయుక్తంగా మీడియా సమావేశాలు నిర్వహించారు. కానీ, ఇప్పుడు మాత్రం మీడియాకు మొహం చాటేశారు. పవన్‌కళ్యాణ్ మీడియా కంటపడకుండా చంద్రబాబు నివాసం నుంచి వెళ్లిపోయారు. ఇటీవలే పవన్ ఢిల్లీ వెళ్లి పలువురు బీజేపీ ముఖ్యనేతలను కలిసి వచ్చిన విషయం తెలిసిందే. చంద్రబాబుతో కలిసి పనిచేద్దామని వారితో పవన్ చెప్పినట్లు జనసేన నేత నాదెండ్ల మనోహర్ అప్పట్లో వెల్లడించారు. కానీ, బీజేపీ మాత్రం ఆ విషయాన్ని పట్టించుకోలేదు. మరోవైపు.. చంద్రబాబు కూడా బీజేపీకి దగ్గరయ్యేందుకు రకరకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా.. రిపబ్లిక్ టీవీ చర్చా కార్యక్రమంలో ఆయన పాల్గొని మోదీని కీర్తించారు. కానీ, బీజేపీ పెద్దలు ఆయన్ను పట్టించుకోకపోగా దానిపై సోషల్ మీడియాలో బాబు అప్పుడు, ఇప్పుడు చేసిన కామెంట్లపై సెటైర్లు హోరెత్తాయి. మొత్తంగా టీడీపీని బీజేపీకి దగ్గర చేసేందుకు అటు పవన్, ఇటు చంద్రబాబు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఈ నేపథ్యంలో.. భవిష్యత్ వ్యూహంపై చర్చించడానికే ఇరువురు నేతలూ సమావేశమైనట్లు తెలిసింది.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0863-2512581 Fax: No. 0863-2512584. RNI Reg No. APTEL/2008/23794.